




# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక








ప్రచురణ:-విశాఖపట్నం:- పబ్లిషర్ కంచర్ల ఉపేంద్ర :- సంపుటి:1 సంచిక:69:- బుధవారం 29 అక్టోబర్ 2025:- ఎడిటర్ కంచర్ల అచ్యుతరావు:-పేజీలు25:- వెలరూ/ 7-

శ్రీకాకుళం : విజయనగరం : విశాఖపట్నం: తూర్పుగోదావరి : పశ్చిమగోదావరి : కృష్ణా: గుంటూరు : ప్రకాశం : నెల్లూరు : కర్నూలు: కడప: హైదరాబాద్




## పారిశ్రామిక వాడగా దొనకొండ

బిడిఎల్ సంస్థను నిర్మించనున్న కేంద్రం

తరలివస్తున్న బడా పరిశ్రమలు

పరిశ్రమల స్థాపలనకు అన్నీ అనుకూలతలు

వెంటనే అనుమతులు ఇస్తామని చెపుతోన్న సిఎం

అందరి చూపు దొనకొండ వైపు

నాడు విస్మరణ..నేడు అనుకూలత అంటోన్న సర్కార్

అమరావతి,అక్టోబర్ 27(మనసులో మాట)

రాష్ట్రంలో మరో పారిశ్రామిక వాడ రానుంది. ఇప్పటికే అనేక పరిశమ్రల స్థాపనకు శ్రీసిటిని నెలకొల్పిన ప్రభుత్వం మరో పారిశ్రామిక వాడను నెలకొల్పేందుకు శ్రీకారం చుట్టింది.అనేక సౌకౌర్యాలను కలబోసిన ప్రకాశం జిల్లా దొనకొండ ప్రాంతాన్ని రెండవ పారిశ్రామిక వాడగా మార్చబోతుంది. ఇందుకు కేంద్రప్రభుత్వం బిడిఎల్(భారత డ్యెనమిక్ లిమిటెడ్) ఆయుధాల తయారి సంస్థను నెలకొల్పాలనుకోవడమే. దీంతో అనేక మంది పరిశ్రమదారుల కన్ను పడింది. ఇప్పటికే ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పాలన్న దృక్పదంలో పరిశ్రమదారులు భూములను సేకరిస్తున్నాట్లుగా సమాచారం అందుతుంది .ఇదిఇలావుండగా, వ్యవసాయానికి అనువులేని ఈ ప్రాంతం పరిశ్రమల స్థాపనకు అనువుగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పాటుకు ముందు శ్రీకృష్ణకమిటి సైతం దొనకొండ రాజధాని ఏర్పాటుకు అనువుగా ఉంటుందని సూచించిన విషయం విధితమే. అయితే రాజధాని ప్రాంతం కృష్ణానది పక్కనే ఉండాలన్న భావనతో ప్రభుత్వం అమరావతిని ఎంచుకుంది. కేంద్రం ఇక్కడ బీడిఎల్ పరిశ్రమ ఏర్పాటుకు తగిన విధంగా దొనకొండ ఉందని భావించి అక్కడ పరిశమ్రను నెలకొల్పేందుకు

మిగతా 2





## ముగ్గురు కొత్త జడ్జీల ప్రమాణ స్వీకారం

ఢిల్లీ,అక్టోబర్ 28 (మనసులో మాట)

హైకోర్టులో మంగళవారం ముగ్గురు కొత్త జడ్జీలు జస్టిస్ దినేష్ మెహతా, జస్టిస్ అవనీష్ జింగాన్, జస్టిస్ చంద్రశేఖరన్ సుధలు ప్రమాణస్వీకారం చేశారు. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ

2 లో

## సినిమా టికెట్లు పెంపు 20 శాతం కార్మికులకు ఇవ్వాలి

ప్రపంచ చిత్ర పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతేనని వ్యాఖ్య

హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్ సిటీ, హైదరాబాద్‌లో చిత్రీకరణ జరిగేలా బాధ్యత తీసుకుంటానన్న సీఎం



2 లో

## అలజడి సృష్టించిన మొంథా





అంతర్వేది వద్ద తీరాన్ని దాటిన తుపాను

ముందుకొచ్చిన సముద్రం, ఆందోళనలో ప్రజలు

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు,

నేడూ కొనసాగనున్న వానలు

-బలమైన ఈదురు గాలులతో నేలకొరిగిన భారీ వృక్షాలు

-అంధకారంలో కోస్తాంధ్ర ప్రజలు!

నిండుకుండలా ఏలేరు, పంపా జలాశయాలు

-చేతికొచ్చే సమయంలో పంట నష్టపోతామని ఆందోళనతో రైతులు

-మరింత అప్రమత్తమైన యంత్రాంగం, ప్రత్యేకాధికారుల సమీక్ష

గత నాలుగైదు రోజులుగా అందర్నీ గడగడలాడించిన 'మొంథా' తుపాను మంగళవారం రాత్రి 12:30 ప్రాంతంలో అంతర్వేది వద్ద తీరం దాటింది. ఆ సమయంలో సముద్రం ఉప్పొంగింది. కొంత ముందుకు వచ్చింది. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. తుపాను తీరం దాటే క్రమంలో బలమైన ఈదురు గాలులు, అతిభారీ వర్షం సంభవించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ నిరంతర పర్యవేక్షిస్తూ ప్రభుత్వ యంత్రాంగం ప్రత్యేకాధికారులకు దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వం తీసుకున్న ముందస్తు జాగ్రత్త చర్యలతో ప్రాణ నష్టాన్ని, ఆస్తి నష్టాన్ని తగ్గించగలిగారు. రెండ్రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పంట పొలాలు నీటిలో మునిగిపోయాయి. చాలా జిల్లాలలో పంట నష్టం సంభవించింది. నష్ట నివారణ తెలుసుకునేందుకు అధికార యంత్రాంగం సిద్ధమవుతుంది.

కాకినాడ/అమలాపురం (మనసులో మాట), ఈదురు గాలులు, భారీ వర్షాలతో మొంథా తుపాను రాష్ట్ర వ్యాప్తంగా అలజడి సృష్టించింది. మంగళవారం అర్ధరాత్రి అంతర్వేది వద్ద తుపాను తీరాన్ని దాటింది. తుపాను తీరం దాటాక మరో రెండు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. బుధవారం విస్తృతంగాను, గురువారం స్వల్పంగాను వర్షాలు పడతాయని పేర్కొంది. కాకినాడ పోర్టులో ప్రకటించిన పదవ ప్రమాద హెచ్చరిక ప్రస్తుతం కొనసాగుతోందని వాతావరణ శాఖ తెలిపింది. కాగా తుపాను తీరాన్ని తాకిన తర్వాత మరింత బలంగా గాలులు వీయడం ప్రారంభమైంది. తీరం దాటిన తరువాత ప్రచండ గాలుల్లో వేగం హెచ్చయింది. విద్యుత్తు సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. కాకినాడ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ తదితర జిల్లాలలో అంధకారం అలుముకుంది. ఒక వైపు కుంభవృష్టి, మరోవైపు విద్యుత్తు నిలిచిపోవటంతో ప్రజలు తీవ్ర అవస్థలకు గురయ్యారు. సోమ, మంగళ వారం..ఈ రెండు రోజులూ ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి

మిగతా 2

## 8వ వేతన కమిషన్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం



- కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తీపి కబురు
- 50 లక్షల మంది ఉద్యోగులు, 69 లక్షల మంది పెన్షనర్లకు లబ్ధి
- కమిషన్ చైర్‌పర్సన్‌గా జస్టిస్ రంజనదేశాయ్ నియామకం
- ఎరువులపై రూ.3 వేల కోట్ల రాయితీకీ క్యాబినెట్ ఆమోదం

3

## కాలుష్య నివారణకు కృత్రిమ వర్షం

-ఢిల్లీలో క్లౌడ్ సీడింగ్ ప్రక్రియ పూర్తి

-నగరంలో ఐదు చోట్ల ట్రయల్స్

న్యూఢిల్లీ, **(మనసులో మాట), అక్టోబరు 28:** దేశ రాజధాని ఢిల్లీ లో తీవ్ర వాయు కాలుష్యాన్ని అరికట్టేం దుకు ఢిల్లీ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. వాయు కాలుష్య నివారణకు స్థానికం గా కృత్రిమ వ ర్షం కురిపించేందుకు సిద్ధమైం ది. ఇం దులో భాగంగా 'క్లౌడ్ సీడింగ్' ప్రక్రియను పూర్తి చేసింది. ఐఐటీ కా న్పూర్ నుంచి బయలుదేరిన ఎయిర్ క్రాఫ్ట్ సిల్వర్ అయోడైడ్, పొటా షియం అయోడైడ్ లాంటి రసా యన ఉత్ప్రేరకాలను వివిధ ప్రాంతాల్లోని మేఘాలపై చల్లి క్లౌడ్ సీడింగ్ ప్రక్రియను పూర్తి చేసింది.దీంతో మరికొన్ని

మిగతా 2



## టక్కరీలో తీవ్రతతో భూకంపం..

రిక్టర్ స్కేలుపై 6.1గా నమోదైన తీవ్రత

తెల్లవారుజామున భూమి కంపించడంతో భయాందోళనలు

ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీసిన ప్రజలు



అంకారా, టర్కీ: పశ్చిమ టర్కీలో భారీ భూకంపం( సంభవించింది. దీని ఫలితంగా మునుపటి భూకంపంలో దెబ్బతిన్న కనీసం మూడు భవనాలు కూలిపోయాయని అధికారులు తెలిపారు. ఈ భూకంపం ధాటికి ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు నివేదికలు లేవని పేర్కొన్నారు. విపత్తు, అత్యవసర నిర్వహణ సంస్థ, ఏఎఫ్ఏడీ ప్రకారం, 6.1 తీవ్రతతో సంభవించిన

మిగతా 2

## విపత్తును ఎదుర్కొంటాం

సచివాలయంలో నిరంతరం పర్యవేక్షిస్తున్న చంద్రబాబు, లోకేష్

- ప్రజలంతా చైతన్యవంతులై అప్రమత్తంగా వ్యవహరించాలి
- మంత్రులు, ఎమ్మెల్యేలంతా క్షేత్రస్థాయిలోనే ఉండి పర్యవేక్షిస్తున్నారు
- ప్రతి 2 గంటలకోసారి ముఖ్యమంత్రి పరిస్థితిని సమీక్షిస్తున్నారు
- ప్రధానమంత్రి కార్యాలయానికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తున్నాం
- మొంథా తుపాను ముందస్తు



అమరావతి, **(మనసులో మాట), అక్టోబరు 28:** మొంథా తుపాను వల్ల రాష్ట్రంలో సుమారు 40లక్షల మంది ప్రజలు ప్రభావితమవుతున్నారు. కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు అత్యధిక తీవ్రత కలిగిన ప్రాంతాలుగా గుర్తించాం. ఆ ప్రాంతాల్లో ఎక్కువ ప్రభావం చూపే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలు రెడ్ అలర్ట్ లో ఉన్నాయి. ప్రజాప్రభుత్వం లక్ష్యం ఒక్కటే, ఎటువంటి ప్రాణ నష్టం ఉండకూడదు, ముఖ్యమంత్రి గారి ఆదేశాలపై పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ చెప్పారు. సచివాలయంలోని

మిగతా 2




## టక్కరీలో తీవ్రతతో భూకంపం..

**మొదటి పేజీ తరువాయి**

భూకంపం బలికేసిర్ ప్రావిన్స్‌లోని సిందిర్గి పట్టణంలో కేంద్రీకృతమై ఉంది. స్థానిక కాలమానం ప్రకారం రాత్రి 10.48 గంటలకు 5.99 కి.మీ లోతులో సంభవించింఇస్తాంబుల్ సమీపంలోని బుర్సా, మానిసా, ఇజ్మీర్ ప్రావిన్సులలో సంభవించిన భూకంపం(తరువాత అనేక ప్రాంతాల్లో ప్రకంపనలు సంభవించాయి. సిండిర్గిలో కనీసం మూడు ఖాళీ భవనాలు, రెండంతస్తుల దుకాణం కూలిపోయాయని అంతర్గత మంత్రి అలీ యెర్లికాయ తెలిపారు. మునుపటి భూకంపంలో ఈ నిర్మాణాలు ఇప్పటికే దెబ్బతిన్నాయి. బలికేసిర్ గవర్నర్ ఇస్మాయిల్ ఉస్తావోగ్లు ప్రకారం, భయాందోళనలకు సంబంధించిన జలపాతాల కారణంగా మొత్తం 22 మంది గాయపడ్డారు. భూకంపాల శారీరక మానసిక ప్రభావం కారణంగా ఇది సంభవించవచ్చు. "ఇప్పటివరకు, మేము ఎటువంటి ప్రాణనష్టాన్ని గుర్తించలేదు, కానీ మేము మా అంచనాను కొనసాగిస్తున్నాము" అని సిండిర్గి జిల్లా నిర్వాహకుడు డోగుకాన్ కోయుంకు రాష్ట్ర నిర్వహణలోని అనడోలు ఏజెన్సీకి తెలిపారు. చాలా మంది తమ ఇళ్లకు తిరిగి వెళ్లడానికి భయపడి బయటే ఉన్నారని హబెర్‌టర్క్ టెలివిజన్ వెల్లడించింది. వర్షం పడటం ప్రారంభించడంతో, తిరిగి వెళ్లడానికి ఇష్టపడని ప్రజలకు ఆశ్రయం కల్పించడానికి మసీదులు, పాఠశాలలు, క్రీడా మందిరాలను తెరిచి ఉంచినట్లు ఉస్తాయోగ్లు చెప్పారు. ఆగస్టులో సిండిర్గిలో కూడా 6.1 తీవ్రతతో భూకంపం సంభవించింది. దీంతో ఒకరు మరణించగా, డజన్ల కొద్దీ ప్రజలు గాయపడ్డారు. అప్పటి నుండి, బలికేసిర్ చుట్టుపక్కల ప్రాంతం చిన్న చిన్న ప్రకంపనలకు గురైంది. టర్కీ ప్రధాన భూభంగ రేఖల పైన ఉంది. భూకంపాలు తరచుగా జరుగుతాయి. 2023లో టర్కీలో 7.8 తీవ్రతతో సంభవించిన భూకంపం 53,000 మందికి పైగా మృతి చెందారు. 11 దక్షిణ, ఆగ్నేయ ప్రావిన్సులలో లక్షలాది భవనాలు ధ్వంసమయ్యాయి. పొరుగున ఉన్న సిరియా ఉత్తర ప్రాంతాలలో మరో 6,000 మంది మరణించారు.

## సినిమా టికెట్లు పెంపు.. 20 శాతం కార్మికులకు ఇవ్వాలి

హైదరాబాద్: హైదరాబాద్ నగరం ప్రపంచ సినీ పరిశ్రమకు వేదిక కావాలనేది నా సంకల్పం అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యనించారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీకి కూడా అంతే అని, మీరు అండగా ఉంటే హాలీవుడ్ ను కూడా హైదరాబాద్ కు తీసుకువస్తామని తెలిపారు. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్ సిటీలో, హైదరాబాద్ లో షూటింగ్ లు జరిగేలా బాధ్యత తీసుకుంటామన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీలో సినీపరిశ్రమకు ప్రాధాన్యత ఉండేలా చర్యలు తీసుకుంటామని, సినీకార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మించి నర్సరీ నుంచి ఇంటర్ వరకు ఉచితంగా చదువు చెప్పిస్తామని, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు.సినీ కార్మికుల కోసం ప్రభుత్వం తరుపున చేయగలిగిన పనులు చేస్తామని, వారికి వెల్ఫేర్ ఫండ్ ఏర్పాటు చేసి ప్రభుత్వ తరపున రూ.10 కోట్లు డిపాజిట్ చేస్తామని చెప్పారు. సినిమా టికెట్లు పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20 శాతం కార్మికులకు ఇస్తానంటే ప్రభుత్వ తరుపున జీవో ఇస్తామని ఆయన పేర్కొన్నారు. త్వరలోనే సినీ కార్మికుల అసోషియేషన్ తో మాట్లాడి వారి ఇళ్ల స్థలాలు ఇస్తామని, సిని కార్మికుల భవన్ నిర్మాణానికి స్థలం ఇస్తామన్నారు. ఫైటర్స్, సినీ కార్మికుల ప్రాక్టీస్ కు ఫ్యూచర్ సిటీలో ఏర్పాట్లు చేసి వారి సమస్యలు పరిష్కరించే బాధ్యత నాది అని సీఎం వెల్లడించారు. నిర్ణయం తీసుకునే వరకే ఆలోచిస్తా.. నిర్ణయం తీసుకున్నాక ఆలోచించను అమలు చేస్తామని తెలిపారు. నవంబర్ చివరి వారంలో సినీ కార్మికులతో మాట్లాడతామని సీఎ రేవంత్ రెడ్డి వివరించారు.

## ముగ్గురు కొత్త జడ్జీలకొత్త జడ్జీల

**మొదటి పేజీ తరువాయి**

వారితో ప్రమాణం చేయించారు. జస్టీస్ మెహతా, జస్టిస్ జింగాన్‌లు రాజస్థాన్ హైకోర్టు నుండి ఢిల్లీకి బదిలీ కాగా, జస్టిస్ సుధ కేరళ హైకోర్టు నుండి బదిలీ అయ్యారు. అంతకు ముందు, ఆరుగురు జడ్జీలు జస్టీస్ వి.కామేశ్వరరావు, జస్టీస్ నితిన్ వాసుదేవ్ సాంబ్రే, జస్టిస్ వివేక్ చౌదరి, జస్టిస్ ఓం ప్రకాష్ శుక్లా, జస్టిస్ అనిల్ క్షేత్రర్పాల్ మరియు జస్టిస్ అరుణ్‌కుమార్ మోంగాలు ఇతర రాష్ట్రాల హైకోర్టుల నుండి ఢిల్లీకి బదిలీ అయిన సంగతి తెలిసిందే.

## పారిశ్రామిక వాడగా దొనకొండ

**మొదటి పేజీ తరువాయి**

సిద్ధమైంది.దీంతో దొనకొండ మళ్ళీ వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే పరిశ్రమలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం పరిశ్రమదారులను కోరుతున్న కోరుతున్న నేపథ్యంలో పరిశ్రమదారులే దొనకొండలో పరిశ్రమలను స్థాపిస్తామని ముందుకు వస్తోన్న పరిశ్రమదారులకు సింగిల్ ఎజెండాతో అనుమతులు మంజూరు చేస్తామని ప్రభుత్వం చెపుతోంది. కాగా, కేంద్రం దొనకొండలోనే బీడిఎల్ పరిశ్రమను ఎందుకు నెలకొల్పాని భావించింది. దొనకొండలో ఉన్న అనుకూలతలు ఏమిటీ..? అన్న ప్రశ్న తలెత్తుతోంది. దీంతో అందరి దృష్టి దొనకొండపై పడిందన్న కోణంలో దొనకొండ చరిత్రను ఒక సారి పరిశీలిస్తే దొనకొండలో ఉన్న అనుకూలతలు ఇతర ప్రాంతాలలో లేవన్న భావన స్పురిస్తుంది.దానిని ఒక సారి పరిశీలిస్తే..

**బ్రిటీష్ పాలకులకు నచ్చిన ప్రాంతం:**

బ్రిటీష్ పాలకులకు దొనకొండ నచ్చిన ప్రాంతంగా చెపుతారు.చుట్టూ నల్లమల ఫారెస్టు,అహల్లాదకరమైన ప్రాంతం. ఇక్కడి నుంచే బ్రిటీష్ పాలకులు రవాణా సౌకౌర్యాలు ఏర్పాటు చేశారు. గట్టినేల కావడంతో రైలు, ఎయిర్‌పోర్టులను ఏర్పాటు చేశారు.బ్రిటీష్ వారు మద్రాస్ ప్రావింస్‌ను పాలిస్తున్న సమయంలోనే 1934లోనే 135 ఎకరాల వైశాల్యం కలిగిన ఎయిర్ పోర్టును నిర్మించారు. అదే విధంగా రైల్వే సౌకౌర్యాలను ఏర్పాటు చేశారు. దీనిని ఒక పారిశ్రామిక ప్రాంతంగా బ్రిటీట్ పాలకులే తీర్చి దిద్దారు.1965%-%70 ప్రాంతంలో ఇక్కడ విమాన సర్వీసులను నడిపిన ఘనత దొనకొండకు ఉంది.కాగా, విమాశ్రయం ఆక్రమణలకు గురికాకుండా కేంద్రం 2013లో సుమారు రూ.43 లక్షల వ్యయంతో ఎయిర్ పోర్టు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేసింది.

పరిశ్రమలకు అనువైన ప్రాంతం:

ప్రకాశం జిల్లాలోని దొనకొండ ప్రాంతం అన్నీ విధాలుగా బాగుటుందని రాష్ట్ర రాజధాని ఏర్పాటే చేయడానికి నియమించిన శ్రీకృష్ణ కమిటి తెలిపిన విషయం విధితమే. దొండకొండ ప్రాంతంలో సుమారు 34 వేల ఎకరాల అసైన్డ్ భూమి ఉంది.కంభం%-%మార్కాపురం%-%పొదిలి మధ్య 1.35 లక్షల ఎకరాల అటవీ భూమి ఉంది. అదే విధంగా మార్కాపురం ప్రాంతంలోని నల్లమల అటమీ ప్రాంతం 1.11 లక్షల ఎకరాల అటవీ భూములు ఉన్నాయి.మార్కాపురం మండలం రాయవరం ప్రాంతంలోని సుమారు 15 కిలోమీటర్ల పరిధిలో పలకల ఘనులు విస్తరించి ఉన్నాయి. గట్టి నేల కావడంతో ఇక్కడ భూకంపాలు వచ్చే అవకాశం లేదని నిపుణుల ఉ చెపుతున్నారు.

**బీడిఎల్ పరిశ్రమ అంటే ఏమిటీ..? ఉపయోగం ఉందా..!**

భారత డ్కెనమిక్ లిమిటెడ్(బీడిఎల్) పరిశ్రమను నెలకొల్పుతున్న కేంద్రం ఏ అనుకూలతలు చూసి పరిశ్రమను స్థాపిస్తుంది అన్న కోణంలో అనేక మందిలో ప్రశ్న ఉదయిస్తుంది. గట్టి నేలతో పాటుగా అన్నీ సౌకౌర్యాలను ఇక్కడి నుంచి పొందవచ్చు.బీడిఎల్ పరిశ్రమలో ఆయుధాలకు సంభందిచిన పరికరాలు తయారు చేస్తారు. ఇక్కడ పరిశ్రమలో పనిచేందుకు ప్రత్యక్షంగా 10 వేల మంది కార్మికుల అవసరం అవుతారు. పరోక్షంగా మరో 20 వేల మందికి పని దొరుకుందని ప్రభుత్వం చెపుతోంది. ఇంత పెద్ద పరిశ్రమ దొనకొండలో ఏర్పాటు కానున్న నేపథ్యంలో అనేక సౌకౌర్యాలు ప్రభుత్వం కల్పించే అవకాశం ఉంది. దీంతో పరిశ్రమదారులు ముందుకు వస్తున్నారు

## కాలుష్య నివారణకు కృత్రిమ వర్షం

**మొదటి పేజీ తరువాయి**

గంటల్లో వర్షం పడే అవకాశం ఉంది. నగరంలో ఐదు క్లౌడ్ సీడింగ్ ట్రయల్స్ నిర్వహించడానికి ఢిల్లీ ప్రభుత్వం సెప్టెంబర్ 25న ఐఐటీ కాన్పూర్ తో ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం అక్టోబర్ 1 నవంబర్ 30 మధ్య ఎప్పుడైనా ట్రయల్స్ నిర్వహించేందుకు పౌర విమానయాన శాఖ డైరెక్టరేట్ జనరల్ అనుమతి చ్చింది. ఈ ప్రక్రియను నిర్వహించడానికి కావాల్సిన రూ.3.21 కోట్ల బడ్జెట్‌ను ఢిల్లీ మంత్రివర్గం మేలో ఆమోదించింది. అయితే ప్రతికూల వాతా వరణం, రుతుపవన పరిస్థితుల కారణంగా ఈ ప్రక్రియ పలు మార్లు వాయిదాపడింది. కొన్నేళ్లుగా ఢిల్లీ ప్రజలు తీవ్ర వా యు కాలుష్యంతో ఇబ్బందులు పడుతున్నారు. దీపావళి పండుగ పరిస్థితులు మరింత అధ్వానంగా తయారయ్యాయి. మంగళవారం వాయు నాణ్యత సూచీ 306గా నమోదవడం ఆందోన కలిగిస్తున్నది.

## ముచ్చటగా మూడు జీతాలు!

**ఖమ్మం, అక్టోబర్ 28(మనసులో మాట):** అవసరమైన ఉద్యోగులను ప్రభుత్వం భర్తీ చేయని పక్షంలో ఆయా శాఖలు అవుట్ సో ర్సింగ్ ద్వారా ఉద్యోగులు, సిబ్బందిని నియమించుకుంటాయి. అన్ని క్వాలిఫికేషన్లు అర్హ తలు ఉన్నవారికి కూడా ఈ అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు అంతా సులభంగా రావు. కానీ, ఆహార భద్రత జిల్లా శాఖలో ఓ వ్యక్తి ఏకంగా మూడు రకాలైన విధులు నిర్వహిస్తున్నాడు. అతనికి ఉన్న అర్హతలు ఏ పాటివో, అసలు స్థానికుడు అవునో కాదో సరిగ్గా తెలియకపోయినా సంబంధిత శాఖలో పాగా వేశాడు.



## విపత్తును ఎదుర్కొంటాం

**మొదటి పేజీ తరువాయి**

కంట్రోల్ సెంటర్ నుంచి హోంమంత్రి అనితతో కలిసి మంగళవారం సాయంత్రం మంత్రి లోకేష్ విలేకరులతో మాట్లాడుతూ.... తుపాను సహాయ చర్యల కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను వివరించారు. ఒకపక్క డిజాస్టర్ మేనేజర్ మెంట్ మంత్రి అనిత గారు, మరోవైపు ఆర్టీజీఎస్ మంత్రిగా నేను సమన్వయంతో గత 24గంటలుగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నాం. గత ఐదు రోజులుగా మొంథా తుపాను గమనాన్ని పరిశీలిస్తూ తుపాను ప్రభావిత ప్రాంతాలపై దృష్టిసారిస్తున్నాం. ఈ రోజు రాత్రి 11.30 గం.లకు అమలాపురం సమీపంలో తుపాను తీరం దాటబోతోంది. ఈ సందర్భంగా 90 నుంచి 100 కి.మీల వేగంతో అక్కడ ఈదురు గాలులు వీచే అవకాశం ఉంది. పరిసర ప్రాంతాల్లో భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది.

**1906 తాత్కాలిక షెల్టర్ల ఏర్పాటు**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఈ నెల 23వ తేదీ నుంచి నేరుగా పర్యవేక్షిస్తున్నారు. యుఏఈకి వెళ్లే ముందు, అక్కడ నుంచి వచ్చిన తర్వాత 12 రివ్యూ మీటింగ్ లు, టెలీ కాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్ ల ద్వారా తుపాను పరిస్థితులపై సమీక్ష చేశారు. ప్రధాని నరేంద్రమోడీ గారు సీఎంతో మాట్లాడి ముందస్తు ఏర్పాట్లపై వాకబు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి రియల్ టైమ్ రిపోర్టులు పంపించింది. రాష్ట్రానికి ఏం కావాలన్నా సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రధానమంత్రి చెప్పారు. తుపాను ప్రభావం, ముంపు తీవ్రత అధికంగా ఉండే 1,328 గ్రామాల్లోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాం. 3,465 గర్భిణీలను తరలించి, వారికి కావాల్సిన పౌష్టికాహారం, నిత్యావసరాలను అందజేస్తున్నాం. 1,906 తాత్కాలిక షెల్టర్లు ఏర్పాటుచేసి పునరావాసానికి అవసరమైన సామగ్రి అంతా పంపించాం. శానిటేషన్ కు అవసరమైన బ్లీచింగ్ పౌడర్, లైమ్, ఇతర సామగ్రిని ఆయా గ్రామాలకు చేరవేశాం.

**ఎన్ డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధం**

14,798 పాఠశాలలకు సెలవులు ప్రకటించాం, 364 స్కూళ్లను పునరావాస కేంద్రాలుగా మార్చాం. ఈ నెల 29వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీచేసి, నిషేధాజ్ఞలు విధించాం. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యల కోసం 11 ఎన్ డీఆర్ఎఫ్, 12 ఎస్ డీఆర్ ఎఫ్ టీమ్ లు, రిజర్వ్ టీమ్ లు కూడా సిద్ధంగా ఉన్నాయి. అవసరమైతే రావడానికి ఆర్మీ కూడా హైదరాబాద్ లో సిద్ధంగా ఉన్నారు. 145 ఉడ్ కటింగ్ టీమ్స్ సిద్ధంగా ఉన్నారు, ఇప్పటికే విశాఖపట్నం, తదితర ప్రాంతాల్లో చెట్లు పడిపోయిన చోట వారు సేవలందిస్తున్నారు. మెడికల్ అండ్ హెల్త్ కు సంబంధించి 325 శిబిరాలు సిద్ధం చేశాం,

876 ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ కూడా రెడీగా ఉన్నాయి.

**సహాయ చర్యలపై ముందస్తు ఏర్పాట్లు**

తుపాను తీరం దాటిన తర్వాత పునరుద్ధరణ కార్యక్రమాలు చాలా కీలకం. ముఖ్యంగా విద్యుత్ శాఖకు సంబంధించి 11,347 స్తంభాలు, 1210 ట్రాన్స్ ఫార్మర్లు రెడీ చేశాం. సైక్లోన్ డైరెక్షన్ ను బట్టి సేవలందించేందుకు 772 రిస్టోరేషన్ టీమ్స్ ను కూడా సిద్ధంగా ఉంచాం. హాస్పటల్స్ కు కూడా ఎటువంటి అంతరాయం లేకుండా యుద్ధప్రాతిపదికన విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటాం. ఎక్కడైన రోడ్లు కోతకు గురైతే వెంటనే పునరుద్ధరించి, ట్రాఫిక్ కు ఇబ్బందులు లేకుండా చూసేందుకు ఆర్ అండ్ బి శాఖకు సంబంధించి 7,289 జేసీబీ, క్రేన్స్, వాహనాలు సిద్ధంగా ఉంచాం. తాగునీటికి సంబంధించి వాటర్ ట్యాంకర్లను రెడీ చేశాం. తుపాను సమయంలో ప్రధానంగా ప్రభావితమయ్యేది సీపీ డబ్ల్యూ స్కీమ్స్. తిత్లీ అనుభవాలతో ముందస్తు చర్యలు తీసుకున్నాం. ఉప ముఖ్యమంత్రి నేతృత్వంలో పక్కాగా చర్యలు చేపట్టి 1,037 డీజిల్ జనరేటర్లను ఆయా ప్రాంతాలకు పంపించాం. ఎయిర్ టెల్, జియో, ఇతర సర్వీసు ప్రొవైడర్లు సెల్ ఫోన్ టవర్లకు అవసరమైన డీజి సెట్లు సిద్ధం చేశారు, డీజిల్ కూడా అందుబాటులో ఉంచాం.

**రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తున్నాం**

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యల కోసం కలెక్టర్లందరికీ నిధులు విడుదల చేశాం. ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ప్రధాన లక్ష్యంతో పనిచేస్తున్నాం. ఆర్టీజీఎస్ లో రాత్రంతా బసచేసి రియల్ టైమ్ మానిటరింగ్ చేస్తాం. ముఖ్యమంత్రిగారు ప్రతి 2గంటలకు ఒకసారి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహిస్తూ పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మొంథా తుపాను తీరందాటాక వెనువెంటనే డ్రోన్స్, లోలెవల్ ఫ్లయింగ్ వెహికల్స్ తో పంట నష్టం, ఇళ్లు, ఆస్తి నష్టంపై రియల్ టైమ్ ట్రాకింగ్ పెట్టి యుద్ధప్రాతిపదికన సహాయ, పునరావాస చర్యలు ప్రారంభిస్తాం. ప్రభుత్వం ఇందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసింది. దయచేసి ప్రజలంతా ఇళ్లలోనే ఉండండి. బీచ్ లు, లోతట్టు ప్రాంతాలకు వెళ్లవద్దు. అధికారులు చెప్పిన జాగ్రత్తలు పాటించండి. 100 కి.మీ.ల వేగంతో తుపాను వస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బంది పడతాం. ఈ సమయంలో బీచ్ ల దగ్గరకు వెళ్లడం మంచిది కాదు. ఈ రాత్రి 11.30 గంటల నుంచి పరిస్థితి చాలా క్రిటికల్ గా ఉండే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్నిచోట్ల భారీవర్షాలు పడుతున్నాయి. తీరం దాటాక కూడా భారీవర్షాలు కురిసే అవకాశం ఉంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం.

**ప్రజాప్రతినిధులంతా క్షేత్రస్థాయిలోనే**

ఈ రోజు ఉదయం హోంమంత్రి, నేను ఎమ్మెల్యేలు, ఎంపీలతో మాట్లాడాం, వారివద్ద నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకున్నాం. గోపాలపురం ఎమ్మెల్యే ఎర్రకాలువ సమస్య ఉందన్నారు. వెంటనే తగు చర్యలు చేపట్టాం. తుపాను తీరం దాటాక క్షేత్రస్థాయిలో గ్రామాలు, పంటపొలాలకు వెళ్లి సహాయ, పునరావాస చర్యల్లో పాల్గొనాల్సిందిగా ప్రజాప్రతినిధులకు సూచించాం. ఇప్పుడు మా దృష్టి అంతా ప్రజలను చైతన్యవంతం చేసి, అప్రమత్తం చేయడమే. ప్రభుత్వం ఈ నెల 23నుంచే అప్రమత్తంగా ఉంది. ముఖ్యమంత్రిగారు ఇప్పటికి 12సార్లు సమీక్షలు నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ప్రజాప్రతినిధులంతా ఫీల్డ్ లోనే ఉన్నారు. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవితో సహా మంత్రులంతా తుపాను ప్రభావిత ప్రాంతాల్లోనే ఉండి పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. మంత్రులతోపాటు అందరూ అప్రమత్తంగా ఉన్నారు. దీనిని తేలిగ్గా తీసుకోకుండా సీరియస్ గా పనిచేస్తున్నాం.

**ఆర్టీజీఎస్ లో అవేర్ ప్లాట్ ఫాం**

తుపాను తీరం దాటిన తర్వాత యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరిస్తాం. తుపాన్లను ఎదుర్కోవడంలో ముఖ్యమంత్రి గారికి ఎంతో అనుభవం ఉంది. ఆయన 1996 కోనసీమ తుపాను, హుద్ హుద్, తిత్లీ సమయంలో సమర్థవంతమైన సేవలు అందించారు. గత 5 రోజుల నుంచి మేమంతా ప్రిపరేషన్ లో ఉన్నాం. చెట్లు కూలిపోయినపుడు వాటిని తొలగించే వరకు ఫాలో అప్ మెకానిజం ఏర్పాటుచేశాం. హోం మంత్రి మానిటర్ చేస్తున్నారు. 10 నిమిషాల్లో క్లియర్ చేయాలని సీఎం గారు ఆదేశించారు. ప్రజాప్రతినిధులతో నేను మాట్లాడాను. అందరూ సిద్ధంగా, అప్రమత్తంగా ఉన్నారు. ప్రమాదం సంభవించకుండా చాలాప్రాంతాల్లో భారీ ఫ్లెక్సీలు తొలగించాం. తుపానుకు సంబంధించి పూర్తిస్థాయి డేటా మాకు ఎప్పటికపుడు వస్తోంది. ఆర్టీజీఎస్ లో అవేర్ ప్లాట్ ఫాం ఏర్పాటుచేశాం. రియల్ టైమ్ మానిటర్ చేస్తున్నాం. డిజాస్టర్ మేనేజ్ మెంట్, రిలీఫ్, రిహాబిలిటేషన్ ఇంటిగ్రేషన్ చేస్తున్నాం. వాట్సాప్, ఎస్ఎంఎస్, వాయిస్ రెస్పాన్స్ సిస్టమ్ ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం.

**అన్నిశాఖలూ సర్వసన్నద్ధం**

సహాయ చర్యల్లో ఎక్కడా అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నాం. 99 శాతం కచ్చితత్వంతో మాకు సమాచారం అందుతోంది. రియల్ టైం సమాచారాన్ని, ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రధాని కార్యాలయానికి ఎప్పటికప్పుడు తెలియజేస్తున్నాం. ప్రధానిమంత్రి స్వయంగా ఫోన్ చేసి మాట్లాడారు. పీఎంఓ వారు కూడా మానిటర్ చేస్తున్నారు. గ్రామస్థాయిలో ప్రజాప్రతినిధులంతా తుపాను పరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. వివిధ రకాల సోర్స్ ద్వారా డేటా సేకరిస్తున్నాం. శాటిలైట్ మ్యాప్స్ కూడా తీసుకుంటున్నాం. ప్రజలను అప్రమత్తం చేసి చైతన్యం తేవడమే మా లక్ష్యం. ఇది రాజకీయాలకు సమయం కాదు. ప్రజలకు సేవలందించేందుకు అన్నిశాఖలు సర్వసన్నద్ధంగా ఉన్నాయని మంత్రి నారా లోకేష్ చెప్పారు. విలేకరుల సమావేశంలో హోం మంత్రి అనిత పాల్గొన్నారు.

## అలజడి సృష్టించిన మొంథా

**మొదటి పేజీ తరువాయి**

గురయ్యారు. ముఖ్యంగా మంగళవారం ఒకవైపు బలమైన గాలులు, మరో వైపు వర్షం కారణంగా జనజీవనం స్తంభించింది. జిల్లాలో చాలా వరకూ దుకాణాలు తెరవలేదు. మంగళవారం ఉదయం నుంచి గంటకు 10-15 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచడం ప్రారంభమై..ప్రతి గంట గంటకూ గాలి వేగం పెరుగుతూ వచ్చింది. మంగళవారం రాత్రి కాకినాడ- మచిలీపట్నం సమీపంలో గల అంతర్వేది వద్ద తీరం తాకే సమయానికి ప్రచండ గాలులు గంటకు 60 కిలోమీటర్ల వేగానికి పెరిగింది. తుపాను తీరం దాటాక గంటకు 90 కిలోమీటర్లు ఆ పైనే బలమైన గాలులు వీచాయి. ఈ సమయంలో అనేక చోట్ల మహా వృక్షాలు నేలకొరిగాయి. కొన్ని చోట్ల విద్యుత్తు వైర్లపైన పడ్డాయి. మరికొన్ని చోట్ల రహదారికి అడ్డంగా, అలాగే వాహనాలపైన, ఇళ్ళపైన వృక్షాలు పడ్డాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మాకన్నపాలెం గ్రామంలో జీ వీరమణి అనే మహిళపై తాటి చెట్టు విరిగి పడటంతో మృతిచెందింది. ఏకథాటిగా కురుస్తున్న వర్షాల కారణంగా పంట పొలాలు, కొబ్బరి, అరటి తదితర తోటలకు తీవ్ర నష్టం సంభవించింది. తుపాను నేపథ్యంలో కాకినాడ జిల్లాలో రెడ్ అలర్ట్ ప్రకటించారు. ఈ నెల 31 వరకూ విద్యా సంస్థలకు సెలవులను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కాగా ప్రభుత్వ అధికారులు, సిబ్బందికి సెలవులను రద్దు చేశారు. 30 మందితో ఎన్డీఆర్ఎస్, 30 మందితో ఎస్డీఆర్ఎస్ బృందాలు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విశేషమైన సేవలు అందించారు. ముంపు ప్రాంతాల నుంచి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో కీలకంగా వ్యవహరించారు. అత్యవసర సేవలకు 40 బోట్లను, 100 మంది గజ ఈతగాళ్ళను ముందస్తు జాగ్రత్తగా అధికారులు నియమించారు. పిఠాపురం నియోజకవర్గం యూ. కొత్తపల్లి మండలం సముద్ర తీరం వెంబడి గల ఉప్పాడ తదితర గ్రామాలకు అలల తాకిడి పెరిగింది. కాకినాడ-ఉప్పాడ బీచ్ రోడ్డును పూర్తిగా మూసి వేశారు. మంగళవారం అలల ఉధృతికి బీచ్ రోడ్డు పై బండరాళ్ళు గాలిలో నుంచి లేచి రోడ్డుపై పడ్డాయి. బీచ్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. పెరుమాళ్లపురం నుంచి అద్దరిపేట, ఉప్పాడ, కాకినాడ రూరల్ తీర గ్రామాలలో ఈదురు గాలుల ప్రభావం మంగళవారం రాత్రి మరింత ఎక్కువైంది.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అంతర్వేది వద్ద 300 మీటర్ల మేర సముద్రం వెనక్కి వెళ్లింది. తీవ్ర తుపాన సమయంలో మాత్రమే ఇలా జరుగుతుందని స్థానిక మత్స్యకారులు తెలిపారు.

తుపాను నేపథ్యంలో కాకినాడ జిల్లాలో 260 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. పాఠశాల భవనాలు, కమ్యూనిటీ హాళ్ళు ప్రభుత్వ వసతి గృహాల్లో తాత్కాలిక పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రతి పునరావాస కేంద్రానికి ఇంచార్జ్ లను నియమించడంతో పాటు ప్రతి కేంద్రం వద్ద వారం రోజులకు సరిపడా నిత్యావసరాలు, మందుల నిల్వలు ఏర్పాటు చేశారు. ఉప్పాడ, మూలపేట కోనపాపపేటల్లో పునరావాస కేంద్రాలకు అన్నవరం దేవస్థానం నుంచి అల్లూరి సీతారామరాజు ఫౌండేషన్ల ద్వారా 10 వేలు చొప్పున ఆహార ప్యాకెట్లు సరఫరా చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు రిజర్వాయరుకు వరద నీరు పోటెత్తుతోంది. ఏలేరు ప్రాజెక్టు నుంచి దిగువకు 2 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. సామర్లకోట పిఠాపురం రోడ్డులో ఉన్న పెద్ద ఏలేరు బ్రిడ్జి వద్ద ఏలేరు నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వరదల కారణంగా 30 వేల ఎకరాల్లో పంటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంట చేతికొచ్చే సమయంలో నీట పాలవుతోందన్న ఆవేదన రైతులు వ్యక్తం చేశారు

## 'మనసులో మాట' వార్తకు స్పందన

విజయనగరం: (మనసులో మాట): ఈనెల 25వ తేదీన మనసులో మాట దినపత్రికలో విజయనగరం కేంద్రంగా 'కాకమ్మ కబుర్లు..కాకి లెక్కలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి జిల్లా యంత్రాగం స్పందించింది. కళాకారుల ప్రదర్శనలకు రావలసిన పారితోషకాన్ని బ్యాంకులో జమచేసింది. అయితే గత రెండేళ్ళుగా ఒక్కొక్కకళాకారునికి 10వేలు, 8వేలు వంతున పారితోషకం అందించే నిర్వహణ కమిటీ ఈ సారి 7వేల రూపాయలతో సరిపెట్టింది. రానురాను పారితోషకాన్ని తగ్గించిన యంత్రాంగంపై కళాకారులు అసంతృప్తి వ్యక్తం చేశారు. అదిగాకా ఈ ఏడాది 2కోట్ల 2లక్షల 51 వేయి 904 రూపాయలు పబ్లిక్ నుంచి విరాళాల రూపంలో వసూలు చేసి..అందులో 61 లక్షల 12వేల 885 రూపాయలు వెనకేసి వచ్చే ఏడాదికి బ్యాంకులో జమ చేసినట్లు అధికార యంత్రాంగం ప్రకటించింది. ఎప్పుడూ ఈ వసూళ్ళ భాగోతం లేదు. అయినా కళాకారుల కడుపుకొట్టి వచ్చిన సొమ్ములో కూడా కొంత మిగల్చి వచ్చే ఏడాదికి జమ చేయడం పట్ల పలువురు విస్మయం వ్యక్తం చేశారు. వార్త ప్రచురితమవగానే ఆఘమేఘాలమీద ఫైల్స్ కదిలాయి.. బాగానే ఉంది. అయితే 'కోత' ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కళాకారులలో కొందరు ప్రభుత్వ ఉద్యోగులున్నారు. వారు తగ్గిన పారితోషకం గూర్చి నిలదీయలేరు. కానీ, కళనే వృత్తిగా నమ్ముకున్న వారి పరిస్థితి ఏమిటని అదీగాక మాచేత ముందుగా రెవిన్యూ స్టాంపుల మీద సంతకాలు పెట్టించుకున్నారు. కొందరికి బ్యాంకు అకౌంట్లు లేకపోవచ్చు. మరి మా స్టాంపులమీద మాకు వచ్చినదే రాస్తారా?లేదా? అన్న సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఆడిట్ విభాగం కూడా మెతకవైఖరి అవలంబించకుండా కాస్త జాగ్రత్తగా తనిఖీ చేయాలని




కోరుతున్నారు. కనీసం ఇచ్చిన పారితోషకం..కళాకారుల వివరాలు 'డిస్‌ప్లే' చేయాలని కొందరు కోరుతున్నారు. కళాకారుల మనో వేదనను అర్థం చేసుకుని, అధికారులు స్పందించే విధంగా 'మనసులో మాట' దిన పత్రికలో ప్రచురించి తమకు రావాల్సిన బకాయిలు విడుదల కావడానికి దోహదం చేసిన మనసులో మాట ఎడిటర్ కు, యాజమాన్యానికి, రిపోర్టర్ కు కళాకారులు ధన్యవాదాలు తెలిపారు.

## గంటా కిషోర్ కుమార్ కు అబ్దుల్ కలాం జాతీయ అవార్డు

గుంటూరు, అక్టోబర్ 28(మనసులో మాట):

విద్యా రంగం లో అంకితభావంతో పని చేస్తున్న పల్నాడు జిల్లా , గురజాల జె. ఆర్. ఆర్. నవోదయ డిగ్రీ కళాశాల,రసాయనశాస్త్ర అధ్యాపకుడు గంటా కిషోర్ కుమార్ ప్రతిష్టాత్మక ఏపీజే అబ్దుల్ కలాం 2025 పురస్కారాన్ని అందుకున్నారు. గుంటూరులో జరిగిన కార్యక్రమంలో గంట కిషోర్ కుమార్ %నిబ%దేశ వ్యాప్తంగా వివిధ రంగా లలో ప్రతిభావంతులైన వారికి ఈ ప్రతిష్టాత్మక అవార్డు అందజేస్తారు. ఇందులో భాగంగా ఈ ఏడాది గురజాలలో నవోదయ కళాశాలలో రసాయన అధ్యాపకులుగా పనిచేస్తున్న గంటా కిషోర్ కుమార్ మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు .ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ షేక్ వహీద్ హుస్సేన్ , ఎస్ పి ఎల్ టి ఓ సభ్యులు పాల్గొన్నారు. ఈ అవార్డు వచ్చినందుకు గాను కళాశాల ప్రిన్సిపాల్ పేరం వెంకటేశ్వరరెడ్డి, డైరెక్టర్ లు సీతారామయ్య, అంకిరెడ్డి ,కోటిరెడ్డి, అధ్యాపకులు , విద్యార్థులు అభినందించారు.




# 12 రాష్ట్రాలు యూటీల్లో సర్

### రెండోదశ 'సర్' నిర్వహించే రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు



–న్యూఢిల్లీ, అక్టోబర్ 28,(మనసులో మాట): మొదటి దశలో బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) విజయవంతమైన తర్వాత కేంద్ర ఎన్నికల సంఘంమరో కీలక ప్రకటన చేసింది. రెండో దశలో 12 రాష్ట్రాలు/ కేంద్ర పాలిత ప్రాంతా(యూటీ)ల్లో సర్ ప్రక్రియ చేపట్టనున్నట్లు ప్రకటించింది. కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ సోమవారం న్యూఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. పారదర్శకమైన ఓటర్ల జాబితాను సిద్ధం చేసేందుకే ఎన్నికల సంఘం సర్ చేపడుతున్నదని తెలిపారబీహార్‌లో చేపట్టిన ప్రక్రియలో 7.5 కోట్ల మంది భాగస్వాములయ్యారని తెలిపారు. ఆ దశ విజయవంతమైన తర్వాత 36 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల ఎన్నికల అధికారులతో సమావేశాలు నిర్వహించామని వివరించారు. ఈ సమావేశాల్లో రెండో విడతగా దేశవ్యాప్తంగా12 రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రక్రియ నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తమిళనాడు, పుదుచ్చేరి, కేరళ, పశ్చిమ బెంగాల్‌తో పాటు ఇతర రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రక్రియ చేపడతామని తెలిపారు. రెండో దశలో 51 కోట్లమంది ఓటర్లు భాగస్వాములు కానున్నారని స్పష్టం చేశారు. ప్రక్రియ నిర్వహణకు మంగళవారం నుంచే ఎన్యూమరేటర్లు, యంత్రాంగానికి శిక్షణ ప్రారంభమతుందని వివరించారనవంబర్ 4 నుంచి ఈ ప్రక్రియ ప్రారంభం కానుందని, దీనికి సంబంధించి డిసెంబర్ 9న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటిస్తామని, తుది జాబితాను ఫిబ్రవరి 7న విడుదల చేస్తామని తేల్చిచెప్పారు. 1951లో మొదటిసారి ఎన్నికల సంఘం ఎస్ఐఆర్ చేపట్టిందని గుర్తుచేశారు. అప్పటినుంచి ఇప్పటివరకు ఎనిమిది సార్లు ప్రక్రియ చేపట్టామని వివరించారు. చివరిసారిగా 2002 04 మధ్య సర్ నిర్వహించామని తెలిపారు. 2002 నుంచి ఓటర్లెవరైనా మరణించి ఉంటే, వారి ఓట్లు ప్రక్రియలో తొలగిపోతాయని తెలిపారు. పౌరసత్వానికి ఆధార్ ఒక ధ్రువపత్రం కాదని, ప్రక్రియలో మాత్రం ఆధార్‌ను గుర్తింపుగా సమర్పించవచ్చని స్పష్టం చేశాంబెంగాల్‌లో రాష్ట్రపతి పాలనమమత పాలనలో ఓటర్ల జాబితా సవరణ సాధ్యమేనా? పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) జరిగేనా..? రాష్ట్రంలో దశాబ్దాలుగా ఉంటున్న బంగ్లాదేశ్ వలసదారులు భారతదేశ పౌరులుగా, ఓటర్లుగా నమోదు కానున్నారా..? కేంద్ర ఎన్నికల కమిషన్ 'సర్'ను బెంగాల్‌లో పూర్తిచేయగలుగుతుందా..? రానున్న కొద్ది నెలల్లో పశ్చిమ బెంగాల్ రాజకీయాలు ఎలా మారనున్నా యి..? అనే ప్రశ్నలు ఇప్పుడు పరిశీలకుల మదిలో మెదులుతున్నాయి. రానున్న కొ ద్ది నెలల్లో ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో 'సర్'ను చేపట్టాలని కేంద్ర ఎన్నికల కమిషన్ కొద్ది రోజులుగా కసరత్తు చేస్తున్నది. అందులోభాగంగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 'సర్'ను ప్రారంభించేందుకు సోమవారం కేంద్ర ఎన్నికల సం ఘం షెడ్యూల్‌ను ప్రకటించింఅయితే, సీఈసీ షెడ్యూల్ ప్రకటనకు కొద్ది గంటల ముందుగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తన పావులు కదిపింది. సోమవారం ఉదయమే బెంగాల్‌లోని 10 జిల్లాల మెజిస్ట్రేట్లతో కలిపి 64 మంది ఐఏఎస్ అధికారులను బదిలీచేసింది. ప్రత్యేక ఓటర్ల జాబితా ప్రక్రియ మొదలైతే, రాష్ట్ర ప్రభుత్వం ఇలా బదిలీ చేయడం సాధ్యం కాదు. అందుకే, ఈసీఐ విలేకరుల సమావేశానికి కొద్ది గంటల ముందుగానే మమతా బెనర్జీ తమ పని కానిచ్చారు. ఇలా బదిలీ చేయటం వల్ల మొత్తం 457 మంది సివిల్ సర్వెంట్లకు స్థానచలనం జరిగింది. ఇక్కడే అసలు కథ మొదలుకానుంది. దేశంలో చట్టవిరుద్ధంగా బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చిన వారు వేల సంఖ్యలో ఉన్నారు. అధికార పత్రాల పోర్జరీతోనూ, తప్పుడు గుర్తింపు కార్డులతోనూ వారు భారత్‌లో కొనసాగుతున్నారుఇటీవల చట్టవిరుద్ధంగా ఉంటున్న బంగ్లాదేశీయులను గుర్తించి, పలు రాష్ట్రాల నుంచి వారిని వెనక్కి పంపించడంపై కొద్ది వారాలుగా మమతా బెనర్జీ విమర్శలు గుప్పిస్తున్నారు. ఒడిషా, అస్సాం, మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి బంగ్లాదేశీ ముస్లింలను వెనక్కి పంపడంపై ఆమె గుర్రుగా ఉన్నారు. ఇప్పుడు జిల్లాల్లో కేంద్ర ఎన్నికల కమిషన్ 'సర్' మొదలుపెడితే, బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చినవారి పరిస్థితి ఏమిటనేది ప్రశ్నగా మారింది. ఇలా చట్టవిరుద్ధంగా బెంగాల్‌లో ఉంటున్నవారు 2016 లెక్కల ప్రకారం దాదాపు 5 మిలియన్ల మంది ఉంటారని అంచనా. ఈ సంఖ్య కాస్త ఎక్కువేనని, సమస్యను పెద్దదిగా చేసి మమతను ఇరుకున పెట్టేందుకే కొందరు చూస్తున్నారని అనేవారూ ఉన్నారుదశాబ్దాలుగా బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చి చట్టవిరుద్ధంగా దేశంలోనే ఉంటున్నవారి సంఖ్య భారత ప్రభుత్వం వద్ద కూడా లేదు. దేశంలో ఇలా చట్టవిరుద్ధంగా ఉంటున్నవారు 10 మిలియన్లేనని, పశ్చిమ బెంగాల్‌లో వారి సంఖ్య 5.4 మిలియన్లు ఉంటుందని 1997లోని ఒక లెక్క. బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చిన రోహింగ్యాల వల్ల దేశంలో ఆర్థికపరమైన ఒత్తిడి పడటమే కాకుండా, వారి తీవ్రవాద కార్యకలాపాలు దేశభద్రతకే ముప్పుగా పరిణమించాయి. బెంగాల్ విభజన, తూర్పు బంగ్లాదేశ్ స్వాతంత్య్ర కాలం నుంచి నిరంతరాయంగా చట్టవిరుద్ధ వలసలు కొనసాగాయి. ఈ పరిస్థితుల్లో పశ్చిమ బెంగాల్‌లో బంగ్లాదేశ్ నుంచి వలస వచ్చినవారిని సమగ్ర ఓటర్ల జాబితా తయారీలో ఏరివేయడం సాధ్యమవుతుందా? అందుకు మమతా బెనర్జీ నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందా? అంటే, అందుకు మమత సిద్ధంగా లేదనేది తాజాగా అధికార బదిలీలతో స్పష్టమవుతోంరాష్ట్ర ఓటర్లలో 5 శాతం వరకు బోగస్ ఓట్లేనని ఇప్పటికే ప్రతిపక్షాలు నిందిస్తున్నాయి. త్రుణమూల్ కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా 'సర్'ను అడ్డుకుంటే, అది శాంతిభద్రల సమస్యగా పరిణమించవచ్చు. వచ్చే సంవత్సరం మేలో బెంగాల్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనుండగా పరిస్థితి చేయిదాటినా ఆశ్చర్యంలేదు. ఆ పరిస్థితుల్లో వచ్చే ఫిబ్రవరిలోనే కేంద్రం, రాష్ట్రపతి పాలన విధించవచ్చు. అప్పట్నుంచి 3 నెలల పాటు కేంద్ర పాలన పరిస్థితులను చక్కదిద్ది అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించవచ్చు. కేంద్ర ఎన్నికల కమిషన్ తలపెట్టిన 'సర్', బెంగాల్‌లో మరోసారి రాజకీయ తేనెతుట్టెను కదుపనున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

# 2న నింగిలోకి ఎల్వీఎం3ఎం5



న్యూఢిల్లీ,అక్టోబర్ 28,(మనసులో మాట): అతిభారీ రాకెట్ ఎల్వీం3ఎం5 ను నవంబర్ 2వ తేదీన అంతరిక్ష్యంలోకి ప్రయోగించేందుకు భారత అంత రిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) సిద్ధమవుతుంది. ఈ ప్రయోగాన్ని తిరుపతి జిల్లా సతీష్ ధావ న్ స్పేస్ సెంట్ శ్రీహరికోటలోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ఇస్రోశాస్త్రవేత్తలు నిర్వంచనున్నారు. 4,400 కేజీల(4.4టన్నులు) బరువు కలిగిన 'జీసాట్ సెవెన్ ఆర్' అనే ఉపగ్రహాన్ని భూమి నుంచి 36 వేల కిలోమీటర్ల ఎత్తున ఉన్న 'జీటీఓ ఆర్బిట్'(జియో సింక్రోనస్ ట్రాన్సఫర్ ఆర్బిట్) భూబదిలీ కక్షలోకి ప్రవేశపెట్టనున్నారుఎల్‌వీఎం3ఎం5 రాకెట్‌ను సతీష్‌ధావన్ స్పేస్ సెంట్ షార్ నుంచి ప్రయోగించేందుకు ఇప్పటికే శాస్త్రవేత్తలు రాకెట్ అనుసంధాన పనులను పూర్తి చేశారు. దీనిలో భాగంగా వాహక నౌకను శ్రీహరికోటలోని రెండో లాంచ్‌ప్యాడ్‌కు రెండు రోజుల క్రతమే (అక్టోబర్26న) సురక్షితంగా తరలించారు. 2025 నవంబర్2న సాయంత్రం ఎల్వీఎం3ఎం5 రాకెట్ ద్వారా 'జిసాట్ సెవెన్ఆర్' ఉపగ్రహాన్ని విజయవంతంగా ఆర్బిట్‌లోకి పంపేందుకు ఇస్రో శాస్త్ర వేత్తలు శ్రీహరికోటలోని రెండో లాంచ్‌ప్యాడ్ వద్ద రాకెట్ అనుసంధాన పక్రియను వేగం గా పూర్తి చేసి, రాకెట్ ప్రయోగానికి సిద్ధమవుతున్నారువాతావరణం అనుకూలిస్తే శాస్త్రవేత్తలు అనుకున్న ప్రకారం భారీ బాహుబలి రాకెట్ ప్రయోగాన్ని నవంబర్2న పూర్తి చేయనున్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు షార్ నుంచి ఇప్పటి వరకు ఇంత బరువు గల భారీ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపడం ఇదే మొదటి సారి కావడం విశేషం. ఈ ప్రయో గం సక్సస్ అయితే ఇస్రో మరో మైలురాయి అధిగమించనుంది.మెరుగైన ఇంటర్నెట్ సేవలే లక్ష్యంఈ జీసాట్ సెవెన్ ఉపగ్రహాన్ని ఇస్రోశాస్త్రవేత్తలు 2013 సంవత్సరంలో ఫ్రెంచ్ గయానా నుంచి కమర్షియల్ రాకెట్ ను ప్రయోగించారు. ఆ రోజు నుంచి భారత దేశానికి జీసాట్7 శాటిలైట్ ఇంటర్నెట్ సేవలు అందిస్తూ ఉన్న ఈ ఉపగ్రహం కాలపరిమితి ముగిసింది. దీంతో ఇస్రోశాస్త్రవేత్తలు సరికొత్త టెక్నాలజీతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 'జీసాట్ సెవెన్ఆర్' అనే ఉపగ్ర హాన్ని తయారు చేశారు. ఈ ఉపగ్రహాన్ని నవంబర్2న నింగిలోకి పంపేందుకు సిద్ధమయ్యారు. "జీసాట్ 7ఆర్'.. ప్రయోగించిన రోజు నుంచి మరో 10 ఏళ్ల పాటు భారతదేశానికి మెరుగైన ఇంటర్నెట్ సేవలు అందిం చ నుంది. అయితే భారత దేశంలోని పలు మారుమూలప్రాంతాల్లోని ప్రజలు పూర్తిగా సరిపడనంత ఇంటర్నెట్ సేవలు లేక నానా రకాలుగా పడుతున్న ఇబ్బందులకు 'జీసాట్7ఆర్' చెక్‌పెడుతుందని ఇస్రో శాస్త్ర వేత్తలు అభిప్రాయపడుతున్నారు.

## విమానం పక్కనే దగ్ధమైన బస్సు.. ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఘటన



ఢిల్లీ: దేశ రాజధాని ఢిల్లీలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎయిరిండియాకు చెందిన ఓ బస్సు దగ్ధమైంది. ఎయిర్‌పోర్టులోని మూడో టర్మినల్ వద్ద ఈ ప్రమాదం జరిగింది. ట్యాక్సీయింగ్ ఏరియాలో నిలిపి ఉంచిన విమానానికి అత్యంత సమీపంలో ఈ ఘటన (%దీబం జుఫ్షెష్టవం చోటుచేసుకుందిఅయితే, ఆ సమయంలో బస్సు (%ూఅతీజూశీతీ దీబం%)లో ప్రయాణికులెవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. గమనించిన ఎయిర్‌పోర్టు సిబ్బంది వెంటనే మంటలు ఆర్పివేశారు. బస్సు సమీపంలో ఉన్న విమానం దెబ్బతినలేదని, అందులోని ప్రయాణికులంతా సురక్షితమేనని అధికారిక వర్గాలు వెల్లడించాయిఎయిర్‌పోర్ట్ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ అనే థర్డ్ పార్టీ ప్రొవైడర్ ఎయిరిండియాకు ఈ బస్సు సర్వీసులను అందిస్తోంది. షార్ట్ సర్క్యూట్ వల్లే బస్సుకు మంటలు అంటుకున్నట్లు తెలుస్తోంది. ప్రమాదంపై ఎయిర్‌పోర్టు అధికారులు దర్యాప్తు చేపట్టారు. దీనిపై ఎయిరిండియా ఇంకా స్పందించలేదు.

## భారత్‌లో విమానాల తయారీ.. హెచ్ఏఎల్‌తో రష్యా సంస్థ ఒప్పందం




: విమానాల విడిభాగాలు, హెలికాప్టర్ల తయారీలో ఎంతో పురోగతి సాధిస్తోన్న భారత్.. పూర్తి స్థాయి ప్రయాణికుల విమానాల ఉత్పత్తి వైపు అడుగులు వేస్తోంది. దేశంలో ఎస్‌జే-100 జెట్‌లను తయారు చేసేందుకు రష్యా యునైటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ కార్పొరేషన్ సిద్ధమైంది. ఈ మేరకు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ తో యూఏసీ ఒప్పందం చేసుకుంది"భారత్‌లో పూర్తి ప్రయాణికుల విమానం తయారు చేయనుండడం ఇదే తొలిసారి. గతంలో ఏవీఆర్‌ఓ హెచ్ఎస్-748 విమానాలను 1961లో తయారు చేయగా.. 1988లో ఆ ప్రాజెక్టు ముగిసింది. రానున్న పదేళ్లలో స్థానిక కనెక్టివిటీ కోసం ఎస్‌జే-100 వంటి చిన్న పరిమాణం కలిగిన 200 విమానాలు అవసరం. పౌర విమానయాన రంగంలో భారత్ ఆత్మనిర్భరత సాధించేందుకు ఈ ఒప్పందం కీలకంగా మారుతుంది" అని హెచ్ఏఎల్ ఓ ప్రకటనలో వెల్లడించింది. దేశంలో ఉడాన్ పథకం కింద స్వల్ప దూర ప్రయాణాలకు గేమ్ ఛేంజర్‌గా మారనుందని ఆశాభావం వ్యక్తం చేసిందిఎస్‌జే-100 రెండు ఇంజిన్లతో కూడిన చిన్న పరిమాణం కలిగిన విమానం. 103 మంది ప్రయాణికుల సామర్థ్యం ఉన్న ఈ విమానం.. స్వల్ప దూరం ప్యాసింజర్ సేవలకు అనువుగా ఉంటుంది. నిర్వహణ ఖర్చు కూడా తక్కువే. తాజా ఒప్పందంతో దేశీయ అవసరాలకు అనుగుణంగా ప్రయాణికుల విమానం తయారు చేసేందుకు హెచ్ఏఎల్‌కు వీలు ఉంటుంది. ఇప్పటికే రష్యా సంస్థ 200 విమానాలను తయారు చేయగా.. ప్రపంచవ్యాప్తంగా 16 ఎయిర్‌లైన్ సంస్థలు వీటిని నడిపిస్తున్నట్లు తెలిసింది.

# 8వ వేతన కమిషన్‌కుకేంద్ర క్యాబినెట్ ఆమోదం



దిల్లీ,అక్టోబర్ 28,(మనసులో మాట):: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు మోదీ సర్కారు గుడ్ న్యూస్ చెప్పింది. కోటీ పదిహేను లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల, పింఛనుదారుల.. జీతాలు, పింఛన్లు పెంచేందుకు వీలుగా 8వ వేతన కమిషన్‌కు కేంద్ర కేబినెట్ మంగళవారం ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ రంజన దేశాయ్ ఈ పే కమిషన్‌కు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరించనున్నారుప్రస్తుత 7వ వేతన సవరణ సంఘం కాలపరిమితి 2026తో ముగుస్తోంది. ఈ నేపథ్యంలో ఆ తర్వాత కొత్త వేతన సవరణ అమలు చేయడానికి వీలుగా 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఈ ఏడాది జనవరిలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. దీనిపై పలువురు కేంద్ర మంత్రులు, మంత్రిత్వ విభాగాల సిబ్బందితో విస్తృత స్థాయిలో సంప్రదింపులు జరిపింది. అనంతరం కమిషన్‌ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్‌లో ఛైర్‌పర్సన్, ఇద్దరు సభ్యులు ఉండనున్నారు. ఈ సంఘం 18 నెలల్లో సిఫార్సులు ఇవ్వనుందని కేంద్రం ఓ ప్రకటనలో వెల్లడించివేతన సంఘం అంటే.దేశంలో సుమారు 50 లక్షల మంది కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, 65 లక్షల మంది పింఛనుదారుల వేతనాలు, భత్యాలు ఎంత ఉండాలో నిర్ణయించడంలో వేతన సంఘం కీలక పాత్ర పోషిస్తుంది. ప్రస్తుత ఆర్థిక పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ప్రస్తుతమున్న జీతాలు, పింఛన్లను ఎంత మేర పెంచాలో ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. ఈ నివేదిక ఆధారంగా కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ చేపడుతుంది.

## బీహార్ ఎన్నికల వేళ.. ఇద్దరు ఎమ్మెల్యేలతో సహా 27 మంది నాయకులపై ఆర్జేడీ వేటు



అక్టోబర్ 28,(మనసులో మాట): రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీహార్ లో రాజకీయం వేడెక్కింది. ఈ క్రమంలో ప్రతిపక్ష ఆర్జేడీ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే కారణంతో ఇద్దరు ఎమ్మెల్యేలతో సహా 27 మంది నాయకులపై వేటు వేసింపార్టీ చీఫ్ మంగని లాల్ మండల్ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. బహిష్కరణకు గురైన నాయకులను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి కూడా సస్పెండ్ చేసినట్లు తెలిపారు. మహాగఠ్‌బంధన్ అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్న కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ తెలిపింది. బహిష్కరణకు గురైన 27 మందిలో ఇద్దరు ఎమ్మెల్యేలు చోటే లాల్‌రాయ్, మహ్మద్ కమ్రాన్‌తో పాటు నలుగురు మాజీ ఎమ్మెల్యేలు, ఒక ఎమ్మెల్సీ ఉన్నారు. దీనికి ముందు భాజపా కూడా ఇలాంటి చర్యలే చేపట్టింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారనే కారణంతో ఆరుగురు నేతలపై బహిష్కరణ వేటు వేసింది. ఎన్డీయే అభ్యర్థులకు వ్యతిరేకంగా పనిచేస్తున్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిందిభాజపా బహిష్కరించిన వారిలో ప్రస్తుత ఎమ్మెల్యే పవన్‌యాదవ్ కూడా ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ నుంచి టికెట్ రాకపోవడంతో ఆయన స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలోకి దిగారు. రాష్ట్రంలో వచ్చేనెల 6, 11వ తేదీల్లో రెండు విడతల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. నవంబరు 14వ తేదీన ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

## అఫ్గాన్‌లో డ్రోన్ దాడుల వెనక విదేశీ శక్తి.. అంగీకరించిన పాక్..



**అఫ్గానిస్థాన్, అక్టోబర్ 28,(మనసులో మాట):** సరిహద్దు వెంబడి ఉగ్రవాద చర్యలకు అడ్డుకట్ట వేసే లక్ష్యంతో పాకిస్థాన్-అఫ్గానిస్థాన్ మధ్య కొనసాగుతోన్న చర్చల్లో ప్రతిష్టంభన కొనసాగుతోంది. ఈ తరుణంలో ఒక సంచలన విషయం వెలుగులోకి వచ్చింది. అఫ్గాన్‌పై డ్రోన్ దాడుల వెనక విదేశీ శక్తి ఉందని పాక్ అంగీకరించినట్లు తెలుస్తోంది. దానితో ఉన్న ఒప్పందం కారణంగా ఆ దాడులు ఆపలేమని నిస్సహాయత వ్యక్తంచేసిందని సమాచారం. ఈ మేరకు అఫ్గాన్ మీడియాను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాన్ని ప్రచురించిందిపాక్ నుంచి అఫ్గాన్ డ్రోన్ దాడులు నిర్వహించేందుకు అనుమతించేలా ఆ దేశంతో ఒప్పందం ఉందని, దానికి తాము కట్టుబడి ఉన్నామని పాక్ చెప్పినట్లు ఆ కథనం పేర్కొంది. ఆ అగ్రిమెంట్‌ను ఉల్లంఘించడం సాధ్యంకాదు కాబట్టి ఆ దాడుల్ని నిరోధించలేమని అంగీకరించిందని వెల్లడించింది. అయితే ఆ విదేశం పేరు మాత్రం పాక్ బయటపెట్టలేదని తెలిపింది. ఇదిలా ఉంటే.. ఇటీవల పాక్-అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో తీవ్ర ఘర్షణలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. రెండువారాల క్రితం అఫ్గాన్ రాజధాని కాబుల్‌లో సంభవించిన పేలుళ్లతో అవి తీవ్ర రూపం దాల్చాయి. పాకిస్థానీ తాలిబన్ ఫైటర్ల(%ఖూ%)కు ఆశ్రయం కల్పించేవారిపై తీవ్ర చర్యలు ఉంటాయని పాక్ హెచ్చరించిన నేపథ్యంలో ఈ పేలుళ్లు జరిగాయి. ఇటీవల కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినా అది నామమాత్రమే. పాక్-అఫ్గాన్ మధ్య దీర్ఘకాలిక శాంతి ఒప్పందం కోసం వీరి మధ్య తుర్కియేలోని ఇస్తాంబుల్‌లో రెండోదశ చర్చలు ప్రారంభమైన సంగతి తెలిసిందే. అవి ఇంతవరకు ఒక కొలిక్కి రాలేదు. ఈ తరుణంలో పాక్ రహస్య ఒప్పందం గురించి బయటకు

# దుబాయ్‌లో ఎన్ఆర్ఐల కోసం.. పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్



**దిల్లీ, అక్టోబర్ 28,(మనసులో మాట):** ఎన్ఆర్ఐల కోసం దుబాయ్‌లోని భారత కాన్సులేట్ జనరల్.. పాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ 2.0 2.0)ను ఆవిష్కరించింది. ఆధునికీకరించిన ఈ ప్రోగ్రామ్ మంగళవారం నుంచి అమల్లోకి వచ్చింది. పాస్‌పోర్టు సేవలను రిజిస్టర్ చేసుకోవడానికి, దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తుదారులు కొత్తగా లాంచ్ అయిన ఆన్‌లైన్ పోర్టల్‌ను వినియోగించాల్సి ఉంటుంది. అప్లికేషన్ ప్రాసెస్, సర్వీస్ సెంటర్లలో ఎదురుచూపులు తగ్గించేందుకు ఈ సేవను అందుబాటులోకి తీసుకువచ్చారుపాస్‌పోర్ట్ సేవా ప్రోగ్రామ్ 2.0 కింద ఈ-పాస్‌పోర్టులను తీసుకువచ్చారు. ఈ సాంకేతికతతో ఇమిగ్రేషన్ క్లియరెన్స్‌లు వేగవంతం కానున్నాయి. భారత్ అందించే సేవలు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా మారనున్నాయి. వీసా అవసరాలకు తగ్గట్టుగా ఫొటో, సంతకం, ఇతర పత్రాలను నేరుగా ఆ పోర్టల్‌లోకి అప్‌లోడ్ చేసుకోవచ్చు. దాంతో బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ సెంటర్లలో ప్రాసెసింగ్ టైమ్ తగ్గే అవకాశం ఉంటుంది. యూఏఈలో ఉన్న ప్రవాస భారతీయుల కోసం ఈ ప్రోగ్రామ్ ఆధునికీకరణ చేపట్టినట్లు కాన్సులేట్ వెల్లడించింది. ఈ సరికొత్త సేవలు పొందేందుకు యూజర్లు ఈ పోర్టల్‌లో రిజిస్టర్ అయి, లాగిన్ కావాల్సి ఉంటుంది. కొత్త అప్లికేషన్‌ను జనరేట్ చేసి, ఫార్మ్‌ను ప్రింట్ తీసుకోవాలి. తర్వాత బీఎల్ఎస్ ఇంటర్నేషనల్ ద్వారా అపాయింట్‌మెంట్ బుక్ చేసుకోవాలి.

# గాజాకు పాక్ సైనికులు




**ఇజ్రాయెల్- అక్టోబర్ 28,(మనసులో మాట):** హమాస్‌ల మధ్య అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ) నేతృత్వంలో శాంతి ఒప్పందం జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో గాజాలో పాకిస్థాన్ తన దళాలను మోహరించేందుకు సిద్ధమైంది. శాంతి ఒప్పందంలోని అంతర్జాతీయ దళాల లో భాగంగా పలు దేశాలు తమ బలగాలను పంపనున్నాయి. ఇటీవల పాక్ ఆర్మీచీఫ్ జనరల్ ఆసిం మునీర్, ఇజ్రాయెల్‌కు చెందిన మొసాద్, యూఎస్‌కు చెందిన సీఐఏ సీనియర్ అధికారుల మధ్య రహస్య సమావేశాలు జరిగాయి. ఈ క్రమంలో పాక్ సైనికుల మోహరింపునకు సంబంధించిన ఓ నిర్ణయం వెలువడినట్లు తెలుస్తోంది. ఇందులోభాగంగా దాదాపు 20వేల మంది సైనికులను పాక్ అక్కడకు పంపనుంది. దీనికి సంబంధించి ఇస్లామాబాద్ నుంచి త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. పాక్ దళాలు గాజాలో అంతర్గత భద్రతను కట్టుదిట్టం చేయడం, మానవతా సాయం, పునర్నిర్మాణానికి సంబంధించిన సేవలు అందిస్తాయి. దీంతో పాటు హమాస్‌ను ఆయుధరహితంగా మార్చడంతో సహా సరిహద్దుల్లో భద్రత బాధ్యతలు చేపడుతాయిపాక్ దళాలు.. ఇజ్రాయెల్, గాజాలోని మిగిలిన మిలిటెంట్ వర్గాల మధ్య బఫర్ ఫోర్స్‌గా పనిచేస్తాయని అధికార వర్గాలు తెలిపాయి. ఈ మోహరింపునకు ప్రతిగా.. ఇజ్రాయెల్, అమెరికాల నుంచి పాక్‌కు ఆర్థిక ప్రోత్సాహకాలకు సంబంధించిన హామీలు లభించినట్లు తెలుస్తోంది. పాక్ దళాల ప్రమేయం సున్నితమైనదని, కానీ వ్యూహాత్మకంగా ప్రయోజనం చేకూరేదని ఇజ్రాయెల్ మీడియా అభివర్ణించింది. ఐక్యరాజ్యసమితి శాంతి కార్యకలాపాలకు ఎక్కువగా దళాలను అందించే దేశాల్లో పాక్ ఒకటి. ఆఫ్రికా, ఆసియా అంతటా ఐరాస కార్యకలాపాలకు 2లక్షల కంటే ఎక్కువ మంది దళాలను ఇప్పటికే మోహరించింది.

మనసులో మాట KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# సంపాదకీయం

## మొద్దునిద్ర వదిలేది ఎప్పుడో?

రెండు తెలుగు రాష్ట్రాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగి అమాయక ప్రజలు తమ ప్రాణాలు కోల్పోయి నప్పుడే రవాణా శాఖ అధికారులకు, ప్రభుత్వాలకు తనిఖీలు గుర్తుకొస్తున్నాయా అనేది ఆలోచించాల్సిన అంశం. కేవలం పత్రికా ప్రకటనల కోసం తూతూ మంత్రం గా నిర్వహిస్తున్న తనిఖీలతో నిత్యం జరుగుతున్న ప్రమాదాలను ఎలా అరికట్టగ లుగుతున్నారో ప్రభుత్వాలు, సంబంధిత శాఖలు సమాధానం ఇవ్వాల్సిన అవసరముందని పౌర సమాజం, మేధావులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారఏదైనా పెద్ద ప్రమాదం జరిగినప్పుడే రవాణా శాఖ అధికారులైనా, ప్రభుత్వమైనా నిత్యం రోడ్లపై తిరుగుతున్న ప్రైవేట్ బస్సులు, ట్రావెల్స్‌ను తనిఖీ చేయడమేంటని ప్రజ లు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా, ప్రభుత్వంలో ఉన్న నాయకులకు సంబంధించిన ట్రావెల్స్, 90 శాతం ప్రైవేట్ స్కూల్ బస్సులు రాజకీయ నాయకులకు చెందినవే అయినప్పుడు నిబంధనలు అమల్లోకి రావుఇలా ప్రమాదాలు జరిగితే మాత్రం అప్పటిదాకా గుర్తుకు రాని నిబంధనలైనా, తనిఖీలైనా అప్పుడే ఎందుకు మొదలు పెడుతారనేది అర్థం కాని విషయం. ప్రమాదాల ద్వారా సంభవిస్తున్న ఈ ప్రాణనష్టాలన్నింటినీ ప్రభుత్వ హత్యల కిందనే నమోదు చేయాలని ప్రజలు పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. చట్ట ప్రకారం నడుచుకోవాల్సిన అధికారులు, రాజకీయ ఒత్తిళ్లకు లొంగిపోయి, నిబంధనల ఉల్లంఘనలను చూసీ చూడనట్లు వదిలేయడం అత్యంత బాధాకరంహత్యలు ఎవరివీఅధికారులు తనిఖీలు నిర్వహించడానికి ప్రయత్నించిన ప్రతి సందర్భంలోనూ రాజకీయ ఒత్తిళ్లతో వాటిని నిలిపివేసిన సందర్భాలు చాలానే ఉన్నాయి. అందువల్ల ఈ మరణాలను రాజకీయ హత్యలు అందామా? లేక అధికారుల విధి నిర్వహణలో చేస్తున్న నిర్లక్ష్యం కావడంతో వీటిని ప్రభుత్వ హత్యలు అందామా? అనే గందరగోళం అందరిలోనూ నెలకొంది. అధికారులు మత్తు వీడి ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడితే తప్ప ప్రమాదాలు అరికట్టలేని పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయిప్రమాదాలు జరిగినప్పుడు కూడా బస్సు ల్లో తప్పనిసరిగా ఉండాల్సిన అగ్నిమాపక పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, లైఫ్ సేవింగ్ కిట్స్ వంటి అత్యవసర అంశాలను అధికారులు పరిశీలించడం లేదనేది బహిరంగ రహస్యం. ఇప్పటికీ ఏ బస్సులో కూడా అవి సరిగా అందుబాటులో కనిపించడం లేదంటే రవాణా శాఖ ఏం చేస్తున్నట్లు అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయిఇలా ఏదో ఒకరోజు పెద్ద యాక్సిడెంట్ అయినప్పుడు మాత్రమే బాధ్యతలు గుర్తొచ్చి అప్పటి నుంచి వారం రోజుల దాకా తమ నిజాయితీని చూపించుకునేందుకు తనిఖీల పేరు తో హడావిడి చేయడం షరామాములే. ఈ విషయాన్ని అందరూ మరిచిపోయిన తర్వాత అధికారులు కూడా తనిఖీలు ఆపేయడం అలవాటైపోయింది. చట్టాన్ని అతి క్రమించి, నిబంధనలను ఉల్లఘింస్తున్న అధికారులకు ప్రభుత్వం కూడా వంత పాడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నాయనడంలో సందేహం లేదు.శాశ్వత వ్యవస్థ అవసరఇలా నాణ్యత లేని బస్సులను ప్రైవేట్ ట్రావెల్స్ యాజమానులు యథేచ్ఛగా రో డ్ల మీద తిప్పడంపై కఠిన చర్యలు తీసుకునేలా దేశంలోని రాష్ట్ర ప్రభుత్వాలన్నీ మే ల్కొనాలని పౌర సమాజం డిమాండ్ చే స్తోంది. ప్రైవేట్ ట్రావెల్స్, విద్యాసంస్థల బస్సులపై నిరంతరాయంగా, పారదర్శకంగా తనిఖీలు నిర్వహించడానికి శాశ్వత వ్యవస్థను ఏర్పాటు చేయాలి. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన, చట్టపరమైన చర్యలు తీసుకోవాకేవలం ప్రమాదాలు జరిగినప్పుడు మాత్రమే తనిఖీలు చేసి, చేతులు దులుపుకోవడమనే విషయాన్ని పక్కనబెట్టాలి. రవాణా శాఖ అధికారులు మత్తు వీడి నిరంతరం ట్రావెల్స్ పై నిఘా ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిర్ల క్ష్యం వల్ల జరిగే ప్రతి ప్రాణ నష్టాన్ని ప్రభు త్వ హత్యగా పరిగణించాల్సిన పరిస్థితిని సృష్టించవద్దని పౌర సమాజం తీవ్ర స్థాయిలో హెచ్చరిస్తోందిఈ నేపథ్యంలో గతంలో తెలంగాణలోని పలు జిల్లాల్లో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు చెందిన బస్సులపై పోలీసులు, రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల భద్రత, రక్షణను అత్యంత ప్రాధాన్యంగా పరిగణిస్తూ ఈ ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ఈ తనిఖీలలో బస్సుల ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌లు (ఎఫ్‌సి), ఇన్సూరెన్స్ పత్రాలు, డ్రైవర్ల లైసెన్సులు, వాహనాల రిజిస్ట్రేషన్ పత్రాలు తదితరాలను అధికారులు పరిశీలించాంఅంతేకా కుండా, బస్సుల్లో ఉండే అగ్నిమాపక పరికరాలు, ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లు, ఎమర్జెన్సీ ఎగ్జిట్‌లు, సీటింగ్ సామర్థ్యం వంటి అంశాలను కూడా అధికారులు తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా కొన్ని వాహనాలు నిబంధనలు ఉల్లఘించినట్లు తేలడం తో వాటిపై చట్టపరమైన చర్యలు తీసు కున్నారు. అంతేకాదు ఈ చర్యల తర్వాత కూడా పౌర సమాజం, ప్రజలతో.. విద్యా సంస్థల యాజమాన్యాలకు, డ్రైవర్లకు జరుగుతున్న ప్రమాదాలపై కొన్ని కీలక సూచనలు ఇప్పించారు.కఠిన చర్యవిద్యార్థుల భద్రత విషయంలో రాజీపడటం జరగదని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చ ర్యలు తప్పవని పౌర సంఘాలు కూడా హె చ్చరికలు జారీ చేస్తున్నాయి. డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పా టించాలని, అతివేగం వల్ల కలిగే ప్రమాదాలు వంటి అంశాలపై స్వీయ నియంత్ర ణ పాటించాలని ప్రజలు కోరుకుంటున్నాండ్రైవర్‌లు ఎప్పటికప్పుడు తగిన విశ్రాం తి తీసుకోవడం, మద్యం లేదా మత్తు పదార్థాల ప్రభావంలో వాహనాలు నడపకూడ దనే నిబంధనను తప్పక పాటించాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు తమ విద్యార్థుల ర వాణా బాధ్యతను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని, వాహనాలపై రవాణా ని బంధనలను తప్పనిసరిగా పాటించాలని తల్లిదండ్రులు కోరుతున్నారఉదయం, సాయంత్రం సమయంలో డ్రైవర్ వాహనం తీసుకుని విద్యార్థుల కోసం వెళుతున్న సమయంలో స్కూల్ యాజమాన్యం తప్పకుండా చెక్ చేసి పంపాలనే విజ్ఞప్తులు వస్తు న్నాయి. ప్రైవేటు సంస్థలు, ట్రావెల్స్ ఏ ఒక్క నిబంధన, అతిక్రమణలను ఉల్లంఘిస్తే సదరు యాజమాన్యా లపై ప్రభుత్వాలు చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.



డాక్టర్ కంచర్ల అచ్యుతరావు
ఎడిటర్, మనసులో మాట దిన పత్రిక

# విదేశీ సంస్థల చేతికి ప్రభుత్వ బ్యాంక్‌లు..!

న్యూఢిల్లీ : దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోన్న ప్రభుత్వ రంగ బ్యాంక్‌లను క్రమంగా ప్రయివేటు, విదేశీపరం చేసేలా మోడీ సర్కార్ కుట్రలు చేస్తోంది. ఇందుకోసం ప్రభుత్వ బ్యాంకులలో విదేశీ పెట్టుబడుల పరిమితిని 49 శాతానికి పెంచేలా కొత్త ప్రతిపాదనలు చేసింది. ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)ల్లో ప్రస్తుతం ఎఫ్‌డిఐల పరిమితి 20 శాతంగా ఉంది. దీన్ని రెట్టింపు పైగా చేయడానికి వీలుగా భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ)తో ఆర్థిక మంత్రిత్వ శాఖ చర్చలు జరుపుతోంది. ప్రయివేటు బ్యాంక్‌ల కంటే పిఎస్‌బిలు బలహీనంగా ఉన్నాయని.. వాటికి మరింత మూలధనం అవసరమని మోడీ సర్కార్ తప్పుడు ప్రచారాన్ని చేస్తూ ఈ రంగంలో ఎఫ్‌డిఐలకు రెడ్‌కార్పెట్ వేస్తోందిదేశంలో 12 ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు ఉన్నాయి. వీటి మొత్తం ఆస్తులు 1.95 లక్షల కోట్ల డాలర్లుగా (దాదాపు రూ.170 లక్షల కోట్లు) ఉంది. ఇవి బ్యాంకింగ్ రంగంలో 55 శాతం వాటాను కలిగి ఉన్నాయి. ప్రభుత్వం ఈ బ్యాంకుల్లో కనీసం 49 శాతం వాటాకు తగ్గించుకోవాలనేది లక్ష్యం. ప్రస్తుతం కెనరా బ్యాంక్‌లో విదేశీ యాజమాన్యం వాటా 12 శాతం ఉండగా, యూకో బ్యాంక్‌లో దాదాపు సున్నాకి దగ్గరగా ఉంఎన్ని ఆర్థిక సంక్షోభాలు వచ్చినా భారత బ్యాంక్‌లు పటిష్టంగా పని చేయడంతో విదేశీ సంస్థలు ఇక్కడి విత్త సంస్థల్లో పెట్టుబడులకు ఆసక్తి చూపుతున్నాయి. ఇటీవల ఆర్‌బిఎల్ బ్యాంక్‌లో 60 శాతం



వాటాను 3 బిలియన్ డాలర్ల (రూ.26వేల కోట్లు)కు దుబారుకు చెందిన ఎమిరేట్స్ ఎన్‌బిడి కొనుగోలు చేసింది. యెస్ బ్యాంక్‌లో 20 శాతం వాటాను 1.6 బిలియన్ డాలర్ల (రూ.14వేల కోట్లు)కు జపాన్‌కు చెందిన సుమిటోమో మిత్సురు బ్యాంక్ స్వాధీనం చేసుకుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వ బ్యాంకులలో వాటాలను విదేశీ సంస్థలకు విక్రయించడం ద్వారా ఖజానా నింపుకోవాలని కేంద్రం యోచిస్తోందిసాధారణంగా ప్రయివేటు బ్యాంక్‌లు ప్రజలకు చౌక బ్యాంకింగ్ సేవలను అందించడం లేదు. పేద, మధ్య తరగతి ప్రజలకు జన్‌ధన్ లాంటి ఖాతాలను ఇవ్వడానికి కూడా నిరాకరిస్తున్నాయి. సామాజిక బాధ్యతలకంటే లాభాలే పరమవదిగా పని చేస్తున్నాయి. పలు బ్యాంక్‌లు సేవింగ్ ఖాతాల్లోనూ రూ.10వేల డిపాజిట్ ఉండాలని షరతులు విధిస్తోన్నాయి. ఇలాంటి పరిణామాల మధ్య ఇంకా విదేశీ సంస్థలకు భారత బ్యాంక్‌ల్లో పెట్టుబడులకు అనుమతిస్తే.. సాధారణ ప్రజలకు బ్యాంకింగ్ సేవలను దూరం చేయడమే అవుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తోన్నారు. ప్రస్తుతం ప్రయివేటు బ్యాంక్‌ల్లో విదేశీ పెట్టుబడుల పరిమితి 74 శాతంగా ఉంసవాళ్లులాటిన్ అమెరికా, ఆసియా దేశాల్లో బ్యాంకింగ్ రంగంలో ఎక్కువ ఎఫ్‌డిఐలను అనుమతించడం ద్వారా అక్కడి స్థానిక ఆర్థిక విధానాలపై ప్రభుత్వాలు నియంత్రణ కోల్పోయాయి. దీంతో ఆర్థిక సంక్షోభాలు ఏర్పాడిన ఘటనలు ఉన్నాయి. భారత్‌లోని ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు వ్యవసాయ, ఇతర ప్రాధాన్యత రంగాల రుణాల జారీలో కీలకంగా ఉన్నాయి. గ్రామీణ ఆర్థిక వ్యవస్థల అభివృద్ధిలో ప్రధాన పాత్ర పోశిస్తోన్నాయి. పిఎస్‌బిల్లో ఎఫ్‌డిఐలు పెరిగితే ఈ లక్ష్యాలు నీరుగారనున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నాయి. ప్రభుత్వ బ్యాంక్‌ల్లో ప్రయివేటు, విదేశీ వాటాలు పెరిగితే లాభదాయకత పరమవదిగా పని చేస్తాయి. దీంతో సామాజిక లక్ష్యాలు దెబ్బతినడం ద్వారా ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లనుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఇదిగో గుండమ్మ కథ..!

తెలుగు వారి గొప్ప అత్త..
గయ్యాళి పాత్రల పోట్లగిత్త..
తిట్ల పురాణ గజకర్ణ..
తెలుగింటి వంటల అన్నపూర్ణ..
పేరు సూర్యకాంతం..
ఎనలేని ప్రతిభ
ఆమె సొంతం..
మాట సూటి..
వ్యవహారం ధాటి
ఒక తరహా పాత్రలలో
ఆమెకు ఎప్పటికీ
లేనేలేదు పోటీ..
అటు ఎన్టీఆర్...
ఇటు ఏయెన్నార్..
మధ్యలో గుండమ్మ..
ఇద్దరు మహానటులున్న కథకు
ఆమే నాయిక..
ఆ సినిమాతోనే అయింది
ఆమె తెలుగు సినిమాకి
తిరుగులేని ఏలిక..
ఈ గుండుబోగుల
గుండమ్మకి
కావాలి అందరి బాగోగులు..
ఆరళ్లు పెట్టింది
మారుటి కూతురు సావిత్రికి
నిజజీవితంలో
తల్లిప్రేమను చూపిందట
అదే అభినేత్రికి..
జమున నుంచి
యమున వరకు
కాంతమ్మే అమ్మ
రామారావు మొదలు
చిరంజీవి దాకా
ఈ కాంతమే అయస్కాంతం..!
పరిశ్రమలో ఎస్వీఆర్
అంటే అందరికీ దడ
ఆ మహానటుడికి
సూర్యకాంతంతోనే రగడ..
చూస్తేనే గడబిడ..
మాయాబజార్ లో
ఆ ఘటోత్కచుడికి మాత
దసరాబుల్లోడులో
మన సూర్యకాంతమ్మ
గొంతు వింటేనే
ఆ బాబాయికి
నిద్ర పట్టని కలత..
ఆమెతో గుమ్మడికి గుండెపోటు
నాగయ్యకు నగుబాటు
రమణారెడ్డికి
పొడుగు సర్దుబాటు..
ఆయన హైటు..
ఈమె వెయిటు
మాస్టార్ మాస్టార్
నీటి వంకాయ్
మాస్టారి పెళ్ళాం ముళ్లవంకాయ్..
ఈ గంటయ్యకు
ఆమె గుండక్క..
ఈయన కోటు డొల్ల వాటం
ఆమె ఎడం చేతి వాటం..
విజయా వారి పతాకం
రెపరెపల గాలివాటం..!

రేలంగికి ఆమె సరిజోడు
వెంకట్రామయ్య నడక
ఆయనంటే
కాంతమ్మకు పడక
జనం నవ్వలేక
సినిమాహాళ్లు పకపకా
రాజబాబుతోనూ జతకట్టి ఫొటో స్టూడియోలో
ఫ్యామిలీ ఫోటోకి ఫోజిచ్చింది
స్క్రీన్ మొత్తంలో..!
ఒకటా రెండా..
వందల సినిమాలు
హాస్యానికి ఆమె చిరునామా
గయ్యాళి పాత్రలకు
ఆమే తెరనామా..
మళ్లీ పుట్టదు
అలాంటి ఓ నటి...
తెలుగు సినిమా చరిత్రలో



గుండక్కది
ఓ ప్రత్యేక సంపుటి..!
మహానటి సూర్యకాంతం
జయంతి(28.10.1924)
సందర్భంగా ప్రణామాలు అర్పిస్తూ..

ఎలిశెట్టి సురేష్ కుమార్
9948546286

# ముసురుతో జాగ్రత్త సుమా!



వర్షాకాలం ముగిసి శీతాకాలంలో కురుస్తున్న వర్షాలు ముసురును తలపిస్తున్నాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకుతోడు మరో వారంరోజులపాటు ఇలాంటి వాతావరణమే ఉంటుందని రాష్ట్ర వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజలు అప్రమత్తం కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అకాల వర్షాలతో పాటు అనారోగ్య సమస్యలనూ మోసుకొస్తుంది. మరి ఇంట్లోని పెద్దల, పిల్లల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏం చేయాలి? చిన్న చిన్న జాగ్రత్తలతో, చిట్కాలతో మనం ఏవిధంగా సన్నద్ధం కావాలి? అనేది తెలుసుకుందాంఅకాల వర్షాలు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. అసలే కొద్ది కొద్దిగా చలివాతావరణ పరిస్థితులు మొదలయ్యాయి. ఇలాంటి సమయంలో కురుస్తున్న వర్షాలు అనేక రోగాలు చుట్టుముట్టి బాధిస్తుంటాయి. వర్షాలు పడటంతో దోమలు, ఈగలు వంటి కీటకాల బెడద పెరుగుతుంది. ఇవి వైరల్ ఫీవర్లు, ఇన్‌ఫెక్షన్లు కల్గిస్తాయి. తరచూ జలుబు, దగ్గు వంటివి రావడంతో అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉంది. అసిడిటీ, ఉబ్బరం, అజీర్ణం, గ్యాస్ట్రో ఎంటెరిటిస్, అల్సర్, గ్యాస్ట్రో ఎసోఫాగియల్ రిఫ్లక్స్ డిసీజ్ వంటి గ్యాస్ట్రిక్ సమస్యలు సర్వసాధారణంగా వస్తుంటాయితల తడవకుండా చూసుకోవాలి : వర్షానికి తడిస్తే తొలుత ప్రభావం పడేది చర్మంతోపాటు వెంట్రుకల మీదే. తల తడిగా ఉన్నప్పుడు చుండ్రు అధికమవుతుంది. పేలూ పడతాయి. తలో చుండ్రు రావడం.. ఆ తర్వాత మొహంపై మొటిమలు రావడం జరుగుతుంది. ఇతర ఇన్ఫెక్షన్లు బాధించే అవకాశం కూడా ఉంది. అందుకే తల తడవకుండా గొడుగు లాంటివి ఉపయోగించాలి. తడిసి ఇంటికి వచ్చిన వెంటనే తలస్నానం చేయాలికలుషిత, కల్తీ ఆహారం తీసుకోవద్దు : వర్షాకాలంలో ఉండే అధిక తేమ జీర్ణశక్తిని తగ్గిస్తుంది. బ్యాక్టీరియా, వైరస్‌లు, పరాన్నజీవులు, విష పదార్థాల వల్ల ఆహారం, నీరు కలుషితమవటంతో వివిధ అనారోగ్య సమస్యలు చుట్టుముట్టే అవకాశం ఉంది. ఈ అనారోగ్య పరిస్థితులను వర్షాకాలంలో తప్పించుకోవటం అనివార్యమే. వైరస్ వ్యాప్తికి దోహదపడే కలుషిత ఆహారం, చల్లని పదార్థాలను తీసుకోవద్దుపరిశుభ్రతకు ప్రాధాన్యత : వర్షాలు కురిసే సమయంలో శారీరకంగా, వ్యక్తిగతంగా జాగ్రత్తలు తీసుకోవడమే కాదు. ఇంటి పరిసరాల గురించి కూడా జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడే ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ముఖ్యంగా కాలమేదైనా ఎడతెరిపి లేకుండా వర్షాలు పడటంతో ఇంట్లో కొన్ని వస్తువులు తేమగా ఉంటాయి. ఎక్కువ తడి, తేమ చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలిదోమలు, ఈగలు నుంచి రక్షణ : వానాకాలంలో దోమలు, ఈగలు పెరుగుతాయి. కొన్ని రకాల జ్వరాలు, అంటువ్యాధుల వ్యాప్తికి అవే కారణం. మనం పరిసరాల్లో నీటిని నిల్వ ఉండకుండా చూసుకోవాలి. ఇంట్లోగానీ ఇంటి పరిసరాల్లోగానీ దోమలు కనిపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలిఫంగల్ ఇన్ఫెక్షన్లు : వర్షంలో తడిస్తే ఇంటికి రాగానే పాదాలను శుభ్రంగా కడుక్కోవాలి. ఆ తరువాత తడిలేకుండా తుడుచుకోవాలి. వర్షాకాలంలో ఎక్కువగా తడవడం వల్ల ఫంగల్ ఇన్ఫెక్షన్ సోకే అవకాశం ఉంది. అంటువ్యాధులు రావడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇంటికి రాగానే కాళ్ళను గోరు వెచ్చని నీటితో కడుక్కోవాలికాచి చల్లార్చిన నీరే మేలు : ఎక్కువసార్లు బాగా కాచి వడపోసిన నీటిని తాగుతూ ఉండాలి. ఎలాంటి పరిస్థితుల్లోనూ మంచి నీటిని నేరుగా తాగటం మంచిది కాదు. జ్వరం వచ్చి రెండు రోజుల వరకు తగ్గకుండా ఉంటే వెంటనే డాక్టర్‌ను సంప్రదించండి. వేడి పదార్థాలను తీసుకోవాలి. వర్షాకాలంలో కూల్ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్ తీసుకోకూడదుఆరోగ్యంగా ఉండాలంటే : అధిక వర్షాల వల్ల ఫంగస్, బ్యాక్టీరియా, వైరస్‌లు వంటివి గాల్లో వ్యాపిస్తుంటాయి. అందువల్ల వర్షాల్లో తడిచే వారు అనారోగ్యం పాలవుతుంటారు. కొన్ని జాగ్రత్తలు పాటించటం ద్వారా వ్యాధులు రాకుండా ఉండొచ్చునని నిపుణులు సూచిస్తున్నారసమతుల ఆహారం తీసుకోవట రోజూ వ్యాయామం చేయటజంక్, స్పైసీ, జిడ్డు గల ఆహారాన్ని తక్కువగా తీసుకోవాపెరుగు లేదా మజ్జిగ వంటి ప్రోబయోటిక్స్ కలిగిన పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. అవి మన జీర్ణ వ్యవస్థకు మద్దతు ఇచ్చే బ్యాక్టీరియాను కల్గివుంటాయి పచ్చి ఆకుకూరల్లో సూక్ష్మక్రిములు లేకుండా చూసుకోవాలి ప్రేగులకు అనుకూలమైన, తేలికగా జీర్ణమయ్యే ఆహారాన్ని ఎంచుకోవాలి ముడి కూరగాయలకు బదులుగా ఆవిరి లేదా ఉడికించిన కూరగాయలను తినాలి తద్వారా బ్యాక్టీరియా, వైరస్‌లను దరిచేరకుండా చూసుకోవచ్చు కాచి చల్లార్చిన నీటినే తాగాలి.పిల్లల ఆరోగ్యమూ కీలకమేసాధారణంగా వర్షాకాలం, శీతాకాలాల్లో చిన్నారులకు తరచూ జలుబు, దగ్గు వంటి అనారోగ్య సమస్యలు వస్తాయి. వర్షంలో తడవడం వల్ల తరచూ జలుబు, దగ్గు, జ్వరం లాంటి ఆరోగ్య సమస్యలు వస్తాయి. చలి వాతావరణం ఉన్న సమయాల్లో చిన్నారులకు వేడి నీటితోనే స్నానం చేయించాలి తలంటు స్నానం చేయించేటప్పుడు వేడి నీటిలో కొన్ని చుక్కల నువ్వుల నూనె వేయాలి. దీనివల్ల పిల్లల్లో శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి కొంచెం పసుపు, ఉప్పు కలిపిన మిశ్రమాన్ని చిన్నారులతో తినిపించాలి. తర్వాత గోరు వెచ్చని నీరు తాగించాలి. ఇలా చేస్తే జలుబు, దగ్గు నుంచి త్వరగా ఉపశమనం లభిస్తుందిగొంతు నొప్పి, దగ్గు సమస్యతో బాధపడుతున్న చిన్నారులకు ఉప్పు, వాము, పసుపు కలిపి వేడి చేసి చిన్న గుడ్డలో కట్టుకోవాలి. దాంతో గొంతుపై నెమ్మదిగా కాపడం పెట్టాలి. ఇలా చేస్తే త్వరగా ఉపశమనం లభిస్తుందిపసుపు కొమ్ములు, గోధమలను సమాన మొత్తంలో తీసుకుని వాటిని నూనె లేకుండా దోరగా వేయించాలి. తర్వాత మెత్తని పొడిగా తయారు చేసుకోవాలి. ఈ పొడిని కొంత మొత్తంలో ఉదయం, సాయంత్రం పిల్లలకు ఇవ్వాలి. ఇలా చేస్తే శ్వాసకోశ సమస్యలు, దగ్గు తగ్గుతాయి.వాము ఒక టీస్పూన్, బెల్లం 4 టీస్పూన్లు తీసుకుని వాటిని మెత్తగా నూరుకోవాలి. ఈ కషాయాన్ని పిల్లలతో తాగించాలి. ఇలా చేయడం వల్ల జలుబు, దగ్గు, గొంతు నొప్పి వంటివి తగ్గుతాయిఇన్ఫెక్షన్‌తో ఇబ్బంది పడుతున్న చిన్నారులకు పసుపు, పటికబెల్లం పొడిని బొగ్గు నిప్పుపై వేసి చిన్నారులతో పట్టించాలి. ఇలా చేయడం వల్ల గొంతు ఇన్ఫెక్షన్ తగ్గుతుంది గోరు వెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె కలిపి పిల్లలతో తాగించాలి. ఇలా రోజుకు రెండు సార్లు తాగిస్తే మంచి ప్రయోజనం ఉంటుందివారానికి కనీసం మూడు నాలుగు సార్లు ఆకుకూరలు తింటే ఎంతో మంచిఉడకబెట్టిన సెనగలు, వేరుసెనగలు, అల్సందలు మొదలైన వాటిని వారానికి రెండు మూడుసార్లు స్నాక్‌లా తింటే మంచి వారానికి నాలుగసార్లు తెల్ల నువ్వుల ఉండలు, పల్లీ ఉండలు, సున్నుండలు తింటే వంటికి ఎంతోబలం సీజనల్‌గా దొరికే పండ్లను వారానికి రెండు మూడుసార్లు తింటే ఆరోగ్యం బాగా మెరుగుపడుతుం నానబెట్టిన బాదంపప్పును స్నాక్‌లాగా తినొచు జీడిపప్పు, పిస్తాపప్పు వంటివి కూడా మంచిదే. కానీ పరిమితంగా మాత్రమే తినాలి. ఉసిరికాయ, తానికాయ, కరక్కాయలను త్రిఫలాలతో త్రిఫల చూర్ణం తయారు చేస్తారు. వీటిలో విటమిన్-సి, ఫైటో కెమికల్స్, ఫైటో న్యూట్రియంట్స్, పాలీఫినాల్స్, అసెన్షియల్ ఆయిల్స్ ఉంటాయి. పోషకాల కంటే ఇందులో ఔషధ గుణాలే ఎక్కువ. ఈ చూర్ణాన్ని సమాన పరిణామంలో తీసుకుంటే ఉపయోగకరం.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం
బుధవారం 29 అక్టోబర్ 2025


# ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ సూర్యచంద్ర**



**నాతవరం, అక్టోబర్ 28,( మనసులో మాట ):**మొంథా తుపాన్ నేపథ్యంలో నర్సీపట్నం నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర కోరారు. మంగళవారం నాతవరం మండలం శరభవరం ఏలేరు కాలువను పరిశీలించి అక్కడి ప్రజలతో మాట్లాడారు. ఏలేరు కాలువ ఉధృతంగా ప్రవహిస్తున్నందున ప్రజలు సురక్షిత ప్రాంతాలకు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. తుపాన్ నేపథ్యంలో ఏ ఒక్కరికి ప్రాణహాని జరగకూడదనే సంకల్పంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికార యంత్రాంగానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారన్నారు. తుపాన్ తీరం దాటే సమయంలో దాటిన తర్వాత అత్యంత వేగంగా గాలులు వీయనున్నాయని, వర్షపాతం అత్యధికంగా నమోదు కానుండటంతో ప్రజలందరిని అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. నియోజకవర్గ ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చూడాలని, అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరూ బయటకు రాకూడదన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, గుడిసెలు, పాత శిధిల భవనాల్లో ఉన్న ప్రజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించాలని, పునరావాస కేంద్రాలలో మెరుగైన వసతులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వూడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీలు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్, నాతవరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వెలగల వెంకటరమణ, సీనియర్ నాయకులు వర్రె నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ మారుమూల గ్రామాలకు రవాణా వ్యవస్థ మెరుగుపరచాలి



**పెదబయలు మనసులో మాట అక్టోబర్ 28** : ఆదివాసీ మారుమూల గ్రామాలకు రవాణా వ్యవస్థ బాగుపడేది ఎప్పుడని గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిదే.మాధవరావు. అన్నారు. మండలంలోని బొంగరం పంచాయితీ డి.కొత్తూ రు, దోసలబంధ, రాళ్లగొంది గ్రామాలలో గిరిజన విద్యార్థి సంఘం నేతలు పర్యటించారు.సరైన రహదారి లేక గ్రామాల గిరిజనులు పడుతున్న ఇబ్బందులపై సంఘం నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనులతో కలిసి రహదారి సమస్య తీర్చాలని నిరసన చేశారు. ఈ సందర్భం గా గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి మాధవరావు మాట్లాడుతూ మూడు గ్రామాలకు 2023లో నూతన రహదారి మంజూరైన నేటికి పనులు ప్రారంభించకపోవడం అన్యాయమన్నారు. రహదారి సమస్యతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు రెండు వాగులు దాటి కుంబుర్ల పాఠశా లకు వెళ్తున్నారని, వర్షాకాలంలో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి, గిరిజనులు గ్రామాలకే పరిమితమవుతున్నారన్నారు. అత్యవసర సమయాల్లో రోగులను ఆస్పత్రికి తరలించేందుకు నానా పాట్లు పడుతున్నారని, తక్షణమే కూటమి ప్రభుత్వం స్పం దించి మంజూరైన రహదారి పనులు మొదలు పెట్టాలని, లేని పక్షన ఆయా గ్రామాల గిరిజను ఆయన హెచ్చరించారు. గ్రామస్తులు విశ్వనాథం, లతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని సత్తిబాబు, సింహాచలం, గీత, పూర్ణమ్మ, కామేశ్వరి, చంటి, మూర్తి తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలకు ఖాన్ ఎంపిక

**అభినందించిన శ్రీదేవి మహానటి సాంస్కృతిక సేవా సంస్థ**



**విశాఖపట్నం (మనసులోమాట ) అక్టోబరు 28:** ఆరు పదుల వయసులోనూ అదరగొట్టే క్రీడా నైపుణ్యం గల విపంచి అధ్యక్షులు రిటైర్డ్ ఏడీసీ ఖాన్, వచ్చే నెలలో గుంటూరులో జరుగనున్న రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో పాల్గొనడానికి ఎంపికవ్వడం మిక్కిలి ముదావహం అంటూ శ్రీదేవి మహానటి సాంస్కృతిక సేవా సంస్థ అభినందనలు తెలియచేసింది. ప్రతిదినం సూర్యుడు వచ్చినా రాకున్నా క్రమం తప్పకుండా తెల్లవారక ముందే రైల్వే గ్రౌండ్లో టెన్నిస్ ఆడుతూ దేహ ధారుఢ్యాన్ని కాపాడుకుంటూ ఎంతో క్రమశిక్షణతో పెద్దవారినైనా చిన్నవారినైనా ఒకే విధమైన వినయ పూర్వక పలకరింపుతో ఆకట్టుకోవడం ఆయన నైజం. ఏ మాత్రం భేషజం లేకుండా నేటి యువతరంతో పోటీ పడుతూ జిల్లా స్థాయిలో ఇటీవల జరిగిన జిల్లా వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో100 మీటర్ల పరుగు పందెంలో స్వర్ణ పతకం, జావెలిన్ త్రో ఈవెంట్ లో ఎంతో సునాయాసంగా సిల్వర్ మెడల్ సాధించారు. వృత్తి అయినా వ్యాపకం అయినా క్రీడలయినా వాటి పట్ల ఆయనకున్న నిబద్ధత, వాటిని సాధించాలన్న అకుంఠిత దీక్ష అటువంటిది. అలాగే విపంచి గాయనీ గాయకుల సంఘం అధ్యక్షుడుగా సంఘాన్ని కూడా అంతే క్రమశిక్షణతో, నిబద్ధతతో అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశిస్తూ జిల్లా వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీలలో స్వర్ణపతకం సాధించిన సందర్భంగా వారిని మనసారా అభినందిస్తున్నట్లు శ్రీదేవి మహానటి సాంస్కృతిక సేవా సంస్థ వెల్లడించింది.

## తుపాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**విశాఖపట్టణం(మనసులో మాట) అక్టోబర్ 28 :** నగరంలోని తుపాను ప్రభావిత ప్రాంతాలను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పరిశీలించారు. మంగళవారం ఉదయం కైలాసపురం, శాంతినగర్, కస్తూరినగర్, మాధవధార అంబేద్కర్ కాలనీల్లో తుపాను పరిస్థితిని సమీక్షించి, అధికారులను, ప్రజలను అప్రమత్తం చేశారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాలను పరిశీలించి అక్కడి పరిస్థితిని సమీక్షించారు. ఇలాంటి సమయంలో కొండవాలు ప్రాంతాల్లో ఉండటం ప్రమాదకరమని, దయచేసి సమీపంలోని నివాసితులందరూ పునరావాస కేంద్రాలకు వెళ్లాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. స్థానిక సచివాలయంలో సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎలాంటి సహాయమైనా అందిస్తారని సూచించారు. పునరావాస కేంద్రాల్లో అన్ని రకాల వసతులు కల్పించామని, పరిస్థితులు మారే వరకు అందరూ అక్కడ తలదాచుకోవాలని చెప్పారు. మాధవధార అంబేద్కర్ కాలనీలోని వాంబే గృహ సముదాయాలను సందర్శించి అక్కడ పరిస్థితులను గమనించారు. పాక్షికంగా దెబ్బతిన్న గోడను పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. ప్రమాదకర స్థితిలో ఉన్న ప్రజలందరినీ పునరావాస కేంద్రాలకు తరలించాలని స్థానిక అధికారులను, సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట జోనల్ ప్రత్యేకాధికారి మాధవి, రెవెన్యూ, ఇతర అధికారులు ఉన్నారు.

## మొంథా తుపాన్ ప్రభావం తో నీట మునిగిన వరి పంట

**చేతికొచ్చే పంట చేజారిపోతుందని అల్లాడుతున్న రైతాంగం**



**అనకాపల్లి, అక్టోబర్ 28 (మనసులో మాట):**మొంథా తుపాన్ ప్రభావం వల్ల కురుస్తున్న భారీ వర్షాలు అనకాపల్లి జిల్లా రైతాంగాన్ని అతలాకుతలం చేసాయి. జిల్లా లోని పల్లపు ప్రాంతాలలో ఇదే పరిస్థితి కన్పిస్తోంది. రైతు కంట కన్నీళ్లు పెట్టిస్తోంది. అనకాపల్లి మండలంతుమ్మపాల లో 500 ఎకరాలు పంట నీటమునిగి రైతులకు తీవ్ర నష్టం కల్గించింది. ప్రభుత్వం అదుకుంటే తప్పా రైతు కు వేరే గత్యంతరం కన్పించని పరిస్థితి తటస్థించింది. ఈ పరిస్థితులను తెలుసుకునేందుకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు, మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ బృందం రైతులతో కలిసి పంటపోలాలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో మొంథా తుఫాన్ వల్ల వేలాది ఎకరాలలో చేతి కొచ్చే వరిపంటలు మునిగిపోయాయని వారందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వెంటనే నష్టం చెల్లించి అదుకోవాలన్నారు. ఇప్పటికే గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న రైతులపై ఈ తుఫాను పిడుగులా పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం మండల కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా చెర్లోపల్లి కాలవని మూసివేసి ప్రహరీ గోడ కట్టడం ద్వారా శారద నదిలోకి నీరు వెళ్ళని పరిస్థితి ఏర్పండిందన్నారు. పంట కాలువల అక్రమణదారునిపై చర్యలు తీసుకొని పరిస్థితి ని మెరుగు పర్చాలని శ్రీరామ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.వి శ్రీనివాసరావు, అల్లు రాజు, బి ఉమామహేశ్వరరావు, చలపతి, సిరిసపల్లి అప్పలరాజు, ముత్తు నూక నాయుడు, బుదిరెడ్డి సూరిబాబు, ముత్త శ్రీనివాసరావు, బి రమణ, దాలిపోయిన వరలక్ష్మి, రైతులు పాల్గొన్నారు.

## తుఫాన్ షెల్టర్లను సందర్శించిన తహసిల్దార్



**కోటవురట్ల(మనసులో మాట) అక్టోబర్ 28:**కోటవురట్ల మండలం పాములవాక, జల్లూరు, కోటవురట్లలో ఏర్పాటుచేసిన తుఫాన్ షెల్టర్లను తహసిల్దార్ తిరుమల బాబు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు,మండల టీడీపీ అధ్యక్షుడు లింగన్నాయుడు సందర్శించారు. బాధితులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ షెల్టర్లలో భోజనం వసతి వైద్యం తదితర అన్ని సదుపాయాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. మూడు షెల్టర్లలో మొత్తం 17 మంది బాధితులు ఉన్నట్లు తెలిపారు. వారికి ఉదయం అల్పాహారం మధ్యాహ్నం, రాత్రి భోజనాలు అందిస్తామన్నారు. అలాగే పిల్లలకు పాలు బిస్కెట్లు సరఫరా చేస్తామన్నారు. తుఫాన్ ప్రభావం తగ్గేవరకు తుఫాన్ షెల్టర్లలో ఉండాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వేచలపు జనార్ధన్, మండల టిడిపి మాజీ అధ్యక్షుడు జానకి శ్రీను, పలువురు అధికారులు పాల్గొన్నారు

### కొత్తగూడెం సచివాలయం ను సందర్శించిన

## రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య



**నాతవరం, అక్టోబర్ 28,( మనసులో మాట):**నర్సీపట్నం నియోజకవర్గం నాతవరం మండలం పి. కె.గూడెం సచివాలయసిబ్బంది మెంతా తుఫాను నుండి ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరగకుండా ప్రజలకు సేవ చేయడానికి అందుబాటులో ఉన్నారు అత్యవసర వైద్య సేవలు కొరకు జనరల్ నర్సింగ్ సిబ్బంది మరియు వైద్య సిబ్బంది కూడా సచివాలయంలో అందుబాటులో ఉన్నారు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడయ్య పి.కె గుండెం సచివాలయ సిబ్బంది తో మాట్లాడారు తుఫాన్ ప్రభావం అధికమైతే ప్రమాదాలు సంభవించే అవకాశం ఉంటే వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని మరిడయ్య చెప్పారు అలాగే గెడ్డలు,వాగుల్లో అడ్డంగా ఏవైనా బలమైన దుంగ లు ఇతర చెత్త అడ్డం పడితే వాటిని తొలగించే లా చర్యలు తీసుకోవాలని సూచించారు .సచివాలయ సిబ్బంది అన్ని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు వి. ఆర్. ఏ లు గ్రామం చుట్టూ తిరిగి పరిస్థితులు గమనిస్తున్నారు కార్యదర్శి,పశు సంవర్ధక సహాయకులు ఎవరి సేవలు వారు అందిస్తున్నారు

### అంగన్వాడీ భవనం ఏర్పాటు చేయండి అని ఆందోళన



**పెదబయలు మనసులో మాట అక్టోబర్ 28:**పెదబయలు మండ లంలోని కిముడుపల్లి పంచాయతీ వంతర్భగ్రామంలో అంగన్వాడీ కేంద్రం నిర్వహణకు భవనం మంజూరు చేయాలని గ్రామ గిరిజనులు నిరసన చేశారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థి సంఘం నాయకుడు మణుగూరు బాబూజీ మాట్లాడుతూ 2005 సంవత్సరం నుంచి మెయిన్ అంగన్వాడీ కేంద్రం నిర్వహణ అద్దె భవనంలో జరుగుతుందని, 30 మంది బాలింతలు, చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంగన్ వాడీ టీచర్,ఆయాలు సరుకులు నిల్వ ఉంచేందుకు నానా అవస్థలు పడుతు న్నారని, అనేకసార్లు అధికారులకు భవన సమస్యను విన్నవించినా పట్టించు కోలేదని, తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి నూతన భవనం మంజూరు చేసి అంగన్వాడీ చిన్నారులు, బాలింతలు ఇబ్బందులు తొలగించాలని ఆయన కోరారు

## లంకెలపాలెం ఇండస్ట్రీ జోన్ లో అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక

### అధ్యక్షులుగా గండ్రెడ్డి రమణ



**లంకెలపాలెం(మనసులో మాట అక్టోబర్ 28, పరవాడ):**లంకెలపాలెం 79 వ వార్డు పరిధి లో ఇండస్ట్రీస్ లో నూతనంగా కార్యవర్గ ఎన్నిక కార్యవర్గానికి అధ్యక్షులుగా గండ్రెడ్డి రమణ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గండ్రెడ్డి రమణ మాట్లాడుతూ ఎక్కడ ఉన్నా చిన్న చిన్న ఇండస్ట్రీలకు కావలసిన మౌలిక వసతులు ( రోడ్లు) మరియు అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. 350 ప్లాట్ల యజమానులతో ఉన్న చిన్న చిన్న ఇండస్ట్రీలు వారు ఎవరికి ఏ కష్టం వచ్చినా యూనియన్ ద్వారా ముందుండి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, అందరూ కలిసికట్టుగా ఉంటే త్వరితగతిన సమస్యలు పరిష్కారం అవుతాయని రమణ తెలియజేశారు


### మెంతో తుఫాన్ పై

## ఎమ్మెల్యే అధికారులతో సమావేశం



**గాజువాక (మనసులోమాట ) అక్టోబర్ 28 :** గాజువాక జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్, ఎమ్మార్వోలు, పోలీస్ అధికారులు, ఏపీ ఎస్ ఈ బి అధికారులతో మొంథా తుఫాన్పై సమీక్ష చేస్తున్న రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు తుఫాను వలన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా అధికారులు సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలని సూచించారు.అధికారులకు పలు అదేశాలు జారీ చేసారు

## కూలిపోయిన పెంకుటిల్లు



కోటవురట్ల(మనసులో మాట) అక్టోబర్ 28:కోటవురట్ల మండలం రామన్నపాలెం గ్రామంలో మంగళవారం ఉదయం ఓ పెంకుటిల్లు కూలిపోగా మరొక ఇల్లు పాక్షికంగా దెబ్బతింది. గ్రామంలో మరో 17 గృహాలు మరమ్మతులకు గురయ్యాయి. వీటిని తహసిల్దార్ తిరుమల బాబు, జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, మండల టీడీపీ అధ్యక్షుడు లింగన్నాయుడు మంగళవారం పరిశీలించారు. బాధితులకు బియ్యం నిత్యావసర వస్తువులు అందజేశారు ఇల్లు దెబ్బ తిన్న విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు. వారందరికీ కొత్త గృహాలు మంజూరయ్యే విధంగా కృషి చేస్తామన్నారు. మండలంలో అన్ని గ్రామాలు పర్యటించి దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి ఆస్తి నష్టాన్ని తెలుసుకొని నివేదికను తయారుచేసి హోమ్ మంత్రి ద్వారా అధికారులకు అందజేస్తామన్నారు. బాధితులకు నష్టపరిహారం అందించి అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## పెదబయలు లో సూపర్ జీఎస్టీ సేవింగ్ సమావేశం




**పెదబయలు మనసులో మాట అక్టోబర్ 28**:అరకు నియోజకవర్గం పెదబయలు మండలం తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు లకే అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న అరకు పార్లమెంట్ కోశాధికారి వంతల నాగేశ్వరావు పిఏసిఎస్ చైర్మన్ నరంజి ప్రసాద్.మండల సూపర్ వైస్ ఎంపీపీ పాంగి దన్ను తెలుగు రైతు సంఘం సంఘం ఉపాధ్యక్షుడు కూడా భూషణరావు అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు బుచ్చిబాబు అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి తడబరికా ఆనంద్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకుడు సిట్టపులి సంద్ర పడాల్ నియోజకవర్గ ఎస్టీ సెల్ కార్యదర్శి చల్లంగి రవి గిన్నెలకోట మాజీ సర్పంచ్ చిన్నారావు మాజీ సర్పంచ్ రావు జనసేన నాయకుడు నాగరాజు గారు యూనిటీ భక్తి రామారావు అడ్డగుట్ట వార్డ్ నెంబర్ బాలు జాముగా టిడిపి నాయకులు కామేష్ బాబురావు సత్యారావు రమణ తిరుపతిరావు సుబ్బారావు లక్కీ రమణ దొర కూడా నర్సింగ్ రావు ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు ఎంపిటిసి సర్పంచ్లు వార్డు మెంబర్లు గ్రామ కమిటీ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు

## జలమయమైన అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణం

**అవస్థలు పడుతున్న ఆర్టీసీ ప్రయాణికులు**

**ఆదికారుల తీరుపై మండిపడుతున్న సిపిఎం, ప్రజాసంఘాలు**



**అనకాపల్లి, అక్టోబర్ 28 (మనసులో మాట):**మొంథా తుపాన్ ప్రభావం తో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు వల్ల అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ప్రాంగణమంతా జలమయమైంది. దీంతో ఆర్టీసీ ప్రయాణికులు నానా అవస్థలు పడవలసి వస్తోంది. పట్టణ నడిబొడ్డున ఉన్న ఆర్టీసీ కాంప్లెక్స్ పరిస్థితి ఇంతంటి అధ్వానంగా ఉంటే ఇటు ప్రజా ప్రతినిధులు, అటు ఆదికారులకు పట్టనట్టు నిర్లక్ష్య దొరణి కన్పిస్తుంది. పైగా కాంప్లెక్స్ చుట్టూ ఉన్న మురికి కాలువలలో మురికినీరు చేరి విపరీతమైన దుర్గాంధం వెదజల్లుతొంది. అవసర నిమిత్తం కాంప్లెక్స్ వస్తే రోగాలు బారిన పడవలసి వస్తుందేమోనని ప్రయాణికుల అందోళన వ్యక్తమవుతుంది. యలమంచిలి, పాయకరావుపేట, చోడవరం, మాడుగుల తదితర ప్రాంతాలకు నడిపే బస్సు లు నిలిపేచోట ప్లాటుఫారం నీటమునగడం తో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యే పరిస్థితి తటస్థిస్తుంది. వృద్ధులు, మహిళలు, పిల్లలు పరిస్థితయితే చెప్పనక్కర లేదు. వారిపడే ఇబ్బందులు వర్ణనాతీతం. మొంథా తుపాన్ ప్రభావం తో కురిసిన వర్షాలు వల్లే కాదు. అప్పుడప్పుడు పడుతున్న వర్షాలకు ఇదే పరిస్థితి ఎదురౌతుంది. ప్రధానంగా ఇక్కడ నీరు బయటకు పోయేందుకు సరైన అవుట్ లెట్ ఏర్పాటు చేయకపోవడం వల్లే తరుచూ ఆర్టీసీ కాంప్లెక్స్ లో నీరునిల్వడానికి కారణమైంది. గతంలో కాంప్లెక్స్ లో నీరు పోయేందుకు ఏర్పాటు చేసిన డ్రైనేజీ కాలువ నుంచి కూడా మురికి నీరు వెళ్ళని పరిస్థితి ఉంది. ఏదేమైనా అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ముంపు ప్రభుత్వ విభాగాల నిర్లక్ష్యమేనని సిపిఎం అనకాపల్లి జిల్లా కమిటీ భావిస్తోంది.మంగళవారం సిపిఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు నేతృత్వంలోని బృందం ముంపు ప్రాంతమైన ఆర్టీసి కాంప్లెక్స్ ను సందర్శించి నిరసనలు కూడా తెలియజేయడం జరిగింది. జిల్లా ప్రధాన కేంద్రమైన అనకాపల్లి ఆర్టీసి కాంప్లెక్స్ నీటి మునిగిపోవడం వల్ల వందలాది ప్రయాణికులు నీటిలో తడుస్తూ తిరగడం, వృద్ధులు, మహిళలు, పిల్లలు ఇబ్బందులు పడడం చూస్తుంటే ప్రభుత్వ, జిల్లా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని సిపిఎం జిల్లా కార్యదర్శి జి. కోటీశ్వరరావు మండిపడుతున్నారు. వర్షం కురుస్తున్నప్పుడల్లా ఇదే సమస్య పునరావృతమవుతున్నప్పటికీ, డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పర్చకపోవడం, వర్షపు నీరు వెళ్లే మార్గాలను శాశ్వతంగా సరిచేయడంలో అధికార యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, రవాణాశాఖ, మున్సిపల్ అధికారులు ఎవరూ కూడా శాశ్వత పరిష్కారం కోసం పట్టించుకోకపోవడం అన్యాయం. రవాణా అధికారులు మున్సిపల్ అధికారులపై ఈ సమస్యను నెట్టివేస్తూ కాలయాపన చేస్తున్నారే తప్పా పరిష్కారం చూపని పరిస్థితి కల్గుతుంది. కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం, ప్రజల ప్రాణాలు, ప్రయాణ సౌకర్యాల విషయంలో మాత్రం పూర్తిగా విఫలమైందని సిపిఎం విమర్శిస్తుంది.రాష్ట్ర ప్రభుత్వం, రవాణాశాఖ ఈ సమస్యను తక్షణమే పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తోంది. ఆర్టీసీ కాంప్లెక్స్ చుట్టూ సమర్థవంతమైన డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. బస్సుల రాకపోకలకు, ప్రయాణీకులకు అడ్డంకులు రాకుండా శాశ్వత ముంపు నివారణ చర్యలు తీసుకోవాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. కాగా సిపిఎం అనకాపల్లి మండల కన్వీనర్ గంటా శ్రీరామ్, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.శంకరరావు, జిల్లా కమిటీ సభ్యులు వి.వి.శ్రీనివాసరావు, అల్లు రాజు, బి. ఉమామహేశ్వరరావు, పి.చలపతి తదితరులు ఆర్టీసీ కాంప్లెక్స్ సమస్య పట్ల తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## శంకర్ ఫౌండేషన్ విద్యార్థుల ప్రతిభ



**పెందుర్తి (మనసులోమాట) అక్టోబరు 28:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న అలైడ్ అండ్ హెల్త్ కేర్ డిప్లొమా పరీక్షలలో ఉత్తరాంధ్ర జిల్లాల్లో నాణ్య మైన కంటి వైద్య సేవలు అందించడంలో పేరుగాంచిన నాయుడుతోట, శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్ అండ్ ఇన్స్టిట్యూట్ కు చెందిన 30 మంది విద్యార్థులు (2023-25 బ్యాచ్) మొదట తరగతిలో ఉత్తీర్ణులయ్యారని ఆ సంస్థ డిజిఎం (పి.ఆర్) కే. బంగార్రాజు తెలియచేసారు. రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు శంకర్ ఫౌండేషన్ కు రాష్ట్రంలో మంచి పేరుప్రఖ్యాతులు సాధించారని ఆయన వెల్లడించారు. ఈ విద్యార్థులందరికి శంకర్ ఫౌండేషన్ లోను, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఒడిశా ఆసుపత్రులలో వుద్యోగాలు తక్షణమే లభించాయని కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి కృష్ణ ప్రసాద్ చెప్పారు. శంకర్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ ఆత్మకూరి కృష్ణకుమార్, జనరల్ మేనేజర్ కే రాధాకృష్ణన్, కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి కృష్ణ ప్రసాద్ లు విద్యార్థులకు, అద్యాపకులకు అభినందనలు తెలియచేసారు. శంకర్ ఫౌండేషన్ కంటి హాస్పిటల్, ప్రభుత్వ గుర్తింపు పొందిన అలైడ్ అండ్ హెల్త్కేర్ డిగ్రీ ,డిప్లొమా కోర్సులపై దృష్టి సారించి, 12వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం ఉచిత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని డిజిఎం బంగార్రాజు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:30 గంటల మధ్య కళాశాలను సందర్శించడం ద్వారాను, 9963582130, 9121005933 నెంబర్ల ద్వారాను పూర్తి వివరాలను పొందవచ్చునని ఆయన సూచించారు.

## మేఘాద్రిగెడ్డ రహదారిని మూసేసిన పోలీసులు



**పెందుర్తి (మనసులోమాట) అక్టోబరు 28:** మొంథా తుఫాను ప్రభావంతో ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్న నేపథ్యంలో, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పెందుర్తి ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ మార్గదర్శకత్వంలో పోలీసులు అవసరమైన జాగ్రత్త చర్యలు చేపట్టారు. పెందుర్తి మండలం జెర్రిపోతులపాలెం గ్రామం నుండి మేఘాద్రిగెడ్డకు వెళ్లే ప్రధాన రహదారి ద్వారా డ్యామ్ ప్రాంతానికి ప్రజల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. డ్యామ్పై సంచరించడం వల్ల జారిపడటం లేదా నీటిలో ప్రవహించే ప్రమాదం కలగవచ్చునన్న కారణంగా, అక్కడ తాత్కాలిక అడ్డంకులు ఏర్పాటు చేసి పోలీసులు ప్రవేశాన్ని నిరోధిస్తున్నారు. తుఫాను పరిస్థితుల్లో ప్రజల ప్రాణ భద్రతను కాపాడేందుకు పోలీసులు ముందస్తు భద్రతా ఏర్పాట్లు చేయడం పట్ల స్థానిక ప్రజలు అభినందనలు తెలియచేసారు

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# ఈదురు గాలుల బీభత్సం నేలకొరిగిప చెట్లు



**ఎస్. రాయవరం, అక్టోబర్ 28,(మనసు లోమాట):**మొంథా తుఫాన్ ప్రభావం తో ఎస్. రాయవరం మంలంలో మంగళవారం మధ్యాహ్నం నుండి భారీవర్షాలుతో కూడిన ఈదురుగాలుల బీభత్సం సృష్టించాయి. పలు గ్రామాల్లో చెట్లు కూలిరోడ్డుకు అడ్డంగా పడటంతో రాక పోకలుకు అడ్డంకి గా మారాయి. ఎస్. రాయవరం నుండి ఉప్పరాపల్లి మీదుగా వాకపాడువెళ్ళే రోడ్డుకు అడ్డంగా ఉప్పరాపల్లి సమీపంలో చెట్లు కూలిపడ్డాయి. దీనితో ఈరోడ్డు పై రాకపోకలు నిలిచిపోయాయి. ఈ సమాచారం తలుసుకున్న స్థానిక ఎస్ఐ విభీషణరావు తమసిబ్బంది, స్థానికుల సహాకారంతో రోడ్డుకు అడ్డంగా పడిన చెట్లు మిషన్లుసహకారంతో కట్ చేయించి రోడ్డు పైచెట్లు ను తొలగించారు. దీనితోరాకపోకలు యధావిధిగా కొనసాగాయి. మండలంలోని రేవుపోలవరం తీరంలో తుఫాన్ ప్రభావంతో సముద్ర పు అలలు ఎగిసిపడ్తున్నాయి. సముద్రం అంతా అల్లకల్లోలంగా మారినట్లు స్థానిక మత్స్యకారులు తెలిపారు. మండలవ్యాప్తంగా వర్షాలుతో పాటు గాలులు కొనసాగుతుండటంతో విద్యుత్ సరఫరాకు అంత రాయం ఏర్పడింది. అడ్డురోడ్డు పరిసర గ్రామాలలో మధ్యాహ్నం నుండి విద్యుత్ సరఫరా నిలిచింది.

## నదీ పరివాహాక ప్రాంత ప్రజలు ను అప్రమత్తం చేసిన సిఐ రామకృష్ణ

**ఎస్. రాయవరం, అక్టోబర్28,(మనసులో మాట):** మొంథా తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న భారీవర్షాలుతో వరహానది ఉదృతంగా ప్రవహించడం తో నదిపరివాహాక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలును సి ఐ ఎల్.రామకృష్ణ,ఎస్ ఐ ఎ. విభీషణరావులు అప్రమత్తం చేసారు. సోమిదేవ పల్లి వద్ద వరహానది గట్టు బలహీనంగా ఉండటంతో ప్రమాదంజరిగే అవకాశం ఉన్నందున నదిగట్టు పై నివాసం ఉంటున్న ప్రజలును అప్రమత్తం చేసి సురక్షిత ప్రాంతానికి వెళ్ళాలని సూచించారు. ఏ క్షణం లోనైన నది ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున గ్రామంలోని రక్షిత భవనాలుకు వెళ్ళాలంటూ ఆయన కోరారు. పెనుగొల్లు గ్రామంవద్ద నివాసం వరహానది గట్టు పక్కన నివాసం ఉంటున్న వారిని కలిసి పలు సూచనలు చేసారు. అధికారులతా అందుబాటులో ఉన్నందున తక్షణ సాయం పొందవచ్చునని పోలీసులు సూచించారు. ఇదిలా ఉండగా వరహానది ప్రవాహం పెరగడం తో సోమిదేవ పల్లి వద్ద వరహాగట్టును



ఇరిగేషన్ అధికారులు పరిశీలించారు. నది గట్టు కోత కు గురి అయితే తీసుకోవలిసిన తక్షణ చర్యలు పై ఇరిగేషన్ డిఇఇ, ఎఇ లు చర్చించారు. సిబ్బందిని గట్టుపై కాపాలా ఉంచినట్లు తెలిపారు. నది పరివాహాక ప్రాంతంలో బలహీనంగా ఉన్న గట్లు ను గుర్తించారు.

## పురావాస కేంద్రంతో పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాటుచేసిన సన్యాసి దేవుడు



**నాతవరం అక్టోబర్28, ( మనసులో మాట):**తుఫాన్ ప్రభావంతో నాతవరం మండలంలో వైద్య ఆరోగ్య శాఖ తుఫాన్ నిర్మూలన కోసం పునరావాస కేంద్రం ఏర్పాటు చేసింది. తుఫాన్ కారణంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంది. గుడిసెల్లో నివసిస్తున్న ప్రజల సురక్షితార్థం పునరావాస కేంద్రాలకు తరలించి, మధ్యాహ్న భోజన ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఎంపీపీ మరియు గన్నవరం పిఏసిఎస్ చైర్‌పర్సన్ సన్యాసి దేవుడు గారు , హౌసింగ్ ఏఈ జగన్నాధరావు, జనసేన మండల యూత్ అధ్యక్షులు జైన్ మురళి, వైద్య ఆరోగ్యం టీడీపీ నాయకులు రామకృష్ణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి గంగాధర్ మురళికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మొంథ తుఫాన్ ప్రభావంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచన

**నాతవరం, అక్టోబర్ 28,( మనసులో మాట):**ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు, యువ నాయకులు మరియు కౌన్సిలర్ రాజేష్ మొంథ తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తాండవ ప్రాజెక్టును పరిశీలించారు. ఈ పర్యటనలో ఆయన తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, ప్రాజెక్ట్ అధికారులు డి ఈ, ఏ ఈ లతో సమావేశమై ప్రాజెక్టును సందర్శించారు . ఈ సందర్భంగా, ప్రాజెక్టు వద్ద ఉన్నటువంటి ప్రస్తుత నీటి నిల్వలు, వాతావరణ పరిస్థితులను రాజేష్ బాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా, అంటే వర్షాలు అధికంగా కురిసినా లేదా తక్కువగా ఉన్నా, తక్షణమే చేపట్టాల్సిన చర్యల గురించి స్పీకర్ ఆదేశాలను ఆయన అధికారులకు స్పష్టం చేశారు. ప్రాజెక్టు పరిస్థితిని నిత్యం నిశితంగా పరిశీలిస్తూ, ఈ విషయాలను ఎప్పటికప్పుడు స్పీకర్ కూడా తెలియజేయాలని ఆయన అధికారులకు సూచించారు.



ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్లు రాజేష్ తెలియజేశారు. ఈ సందర్భనలో నాతవరం మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజన్న సూర్య చంద్ర, ప్రాజెక్ట్ డైరెక్టర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మీడియాతో మాట్లాడిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు



**సబ్బవరం , అక్టోబర్ 28, (మనసులో మాట) :**ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజలకు ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా చూసేందుకు కూ టమి ప్రభుత్వం అన్ని రకాల తక్షణ చర్యలు తీసు ఉంటుందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. మెంతో తుఫాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేశామన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉండేందుకు సచివాలయ కార్యదర్శులు, వీఆర్వోలు, ఇరిగేషన్ శాఖ అధికారులను, మండల స్థాయిలో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించేందుకు మండల తహసిల్దార్, చిన్ని కృష్ణ, ఎంపీడీవో బి పద్మజలను మానిటరింగ్ అధికారులుగా నియ మించి నట్లు తెలిపారు. సబ్బవరం జూనియర్ కళాశాల, మల్లునాయుడుపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ పునరావస కేంద్రాలుగా ఏర్పాటు చేశామని ప్రకటించారు. పరవాడ మండలం మత్స్యకారక గ్రామాల్లో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. సబ్బవరం తాసిల్దార్ బి . చిన్ని కృష్ణ మాట్లాడుతూ, మండలంలో 39 పూరిల్లు లను గుర్తించామని, ఏడు కచ్చా హౌస్ లు ఉన్నట్లు గుర్తించి వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సబ్బవరం బిగుల్లేపల్లి రోడ్డులో వరమ్మ గడ్డ కాజ్వే పైనుంచి వరద నీరు ప్రవహించడంతో అక్కడ జెసిబి లు సహాయంతో లారీల కొద్దీ చెత్త తొలగించామన్నారు. పినగాడి బిమొగలి పురం మధ్య తారు రోడ్డు పైనుంచి వర్షపు నీరు ప్రవహించడంతో అక్కడ రహదారి నిర్మాణం పనులు బి అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. గ్రామాల్లో తుఫాను కారణంగా కురిసే భారీ వర్షాలకు అంటు వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించామన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు, గర్భవతులకు బాలింతలకు అవసరమైన పాలు బిస్కెట్లు ఏర్పాటు చేశామని తాసిల్దార్ వివరించారు. సబ్బవరం ఎంపీపీ బో కం. సూర్య కుమారి రామానాయుడు మాట్లాడుతూ గ్రామాల్లో అధికారులు తుఫాన్ సహాయక చర్యలు మెరుగ్గా చేయాలని, ఉన్నతాధికారులకు ఎలాంటి చెడ్డ పేరు తీసుకురావద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మంజులవాణి, పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రామచంద్రరావు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, జనసేన పార్టీ నేతలు, మండల జనసేన పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు, రాష్ట్ర కనీస వేతనాల సంఘం డైరెక్టర్ బలిరెడ్డి అప్పారావు, అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి జనసేన ఇందలి వెంకటరమణ, సీరం అప్పలరాజు, బోకం స్వామి నాయుడు, బైలపూడి దేవుడి బాబు, పల్ల రమణ లు పాల్గొన్నారు.





## మొంథా తుపాన్ వల్ల పంటల నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి రైతులను ఆదుకుంటాం

రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ లు
పీలా గోవింద సత్యనారాయణ మళ్ల సురేంద్ర




**అనకాపల్లి, అక్టోబర్ 28 (మనసు లో మాట):**మొంథా తుపాన్ ప్రభావం వల్ల నష్ట పోయిన రైతులను ప్రభుత్వం అదుకుంటుదని రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మెన్ పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర అన్నారు. అనకాపల్లి మండలం శంకరం గ్రామంలో మంగళవారం నీట మునిగిన పంట పొలాలను రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రాక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ, రాష్ట్ర గవర కార్పొరేషన్ ఛైర్మెన్ మళ్ళ సురేంద్ర పరిశీలించారు. అలాగే మండల టీడీపీ అధ్యక్షులు కర్రీ వెంకట సన్యాసి నాయుడు (బాబీ), టీడీపీ శ్రేణులు వారి వెంట ఉన్నారు. అనంతరం పంట నష్ట పోయిన రైతులను ఆదుకోవాలని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ నీ వారు కోరారు. తదనంతరం గోలగాం లోగల ఎల్లారమ్మా కాలనీలో తుఫాన్ కారణంగా కొండచరియలు ఇరిగిపడి దెబ్బతిన్న ఇంటిని పరిశీలించి, వారికీ వెంటనే నిత్యావసర వస్తువులు ఇవ్వాలని తహాశీల్దార్ కి సూచించారు. కాగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల ప్రకారం తెలుగుదేశం పార్టీ శ్రేణులు సహాయక చర్యలలో స్వచ్ఛందగా పాల్గొవాలని కోరారు. అంతేకాకుండా మాజీ మంత్రి, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ సహకారంతో 2 కోట్ల 30లక్షలతో అనకాపల్లి మండలంలో పంట కాలువలలో పూడికతీత, మరమ్మత్తులు చేయించడం వల్ల పంట నష్టాన్ని తగ్గించామన్నారు. ముఖ్యంగా శారదా నది పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు పోలారపు త్రినాధ్, కరణం పవన్ కుమార్,జనసేన నాయకులు బొండా లక్ష్మీ నారాయణ,తలారి కాశీ నాయుడు,భైరాగి, భూషణ్, మార్టూరు సాయి, తదితరులు పాల్గొన్నారు

### తుఫాన్ నేపథ్యంలో తీర ప్రాంతాల్లో అధికారులు పర్యటన



**పాయకరావుపేట అక్టోబర్ 28 మనసులో మాట:**మొంథా తుఫాన్ నేపథ్యంలో తీర ప్రాంత గ్రామాలు,వరద ప్రభావిత తాండవ నది పరివాహక ప్రాంతాలు సత్యవరం,రాజవరం, కొత్తూరు తదితర గ్రామాల్లో నర్సీపట్నం డి.ఎస్.పి శ్రీనివాసరావు,పాయకరావుపేట సి.ఐ అప్పన్న, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు,టిడిపి నాయకులు పర్యటించి అక్కడ ప్రజలను అప్రమత్తం చేశారు. లోతట్టు ప్రాంతవాసులు పునరావాస కేంద్రాలకు వెళ్లాలని,మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు.

## తుఫాను సహాయక చర్యల్లో వరూధుని నాయుడు



**పెందుర్తి (మనసులోమాట) అక్టోబరు28:** మొంథా తుఫాను సహాయక చర్యల్లో పెందుర్తి జనసేన సీనియర్ నాయకురాలు, పెందుర్తి సిహెచ్ సీ అభివృద్ధి కమిటీ సభ్యురాలు బండారు వరూధుని నాయుడు ఉత్సాహంగా పాల్గొన్నారు. జీవిఎంసీ 95వ వార్డు పరిధి, పాపయ్య రాజుపాలెం, పురుషఓత్తపురంలో గెడ్డలు క్లియర్ చేయడం, విరిగిన చెట్లను తొలగించడం వంటి సహాయక చర్యల్లో ఆమె పాల్గొన్నారు. అధికారులు, స్థానిక జనసేన నాయకులతో కలిసి సహాయక చర్యలు చేపట్టి ప్రజలకు తోడుగా నిలిచారు. ఈ సందర్భంగా వరూధుని నాయుడు మాట్లాడుతూ పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ శానిటేషన్ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. సహాయక చర్యలు చేపట్టిన జనసేన నాయకులకు కాలనీవాసులు ధన్యవాదాలు తెలియచేసారు.

### అరకు సర్కిల్ పరిధిగల అరకు వేలి,డుంబ్రిగూడ



**అరకు సర్కిల్ (మనసులోమాట) అక్టోబరు28:**పరిధిగల అరకు వేలి,డుంబ్రిగూడ మరియు అనంతగిరి మండల స్థానిక ప్రజలకు అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీ ఎల్ హిమగిరి గారు విజ్ఞప్తి మొంథా తుఫాన్ ఎక్కువ ఉన్నందున వాహనదారులు ఎవరు కూడా ఈరోజు రాత్రి 7 గంటల నుండి రేపటి ఉదయం వరకు అరకు వేలి డుంబ్రిగూడ మరియు అనంతగిరి పరిధిలో వాహనాలు ద్వారా ప్రయాణించకూడదని అధిక వర్షం మరియు గాలి ఎక్కువగా ఉన్నందున ప్రయాణికులు ఎవ్వరు కూడా ఎట్టి పరిస్థితుల్లో ప్రయాణాలు చేయకూడదని అలాగే మూడు మండల ప్రజలకు తుఫాన్ వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లోకు తెలియజేయాలని తెలియజేసిన అరుకు సీఐ శ్రీ ఎల్ హిమగిరి గారు

## లక్ష్మీ ప్రియనగర్ ప్లాట్స్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం



**(మనసులో మాట అక్టోబర్ 28 పరవాడ):**అనకాపల్లి జిల్లా పరవాడ మండలం పెదముషిడివాడ పంచాయతీ గండివానిపాలెం గ్రామంలో లక్ష్మీప్రియ లేఅవుట్ ప్లాట్ ఓనర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో లక్ష్మీ ప్రియ లేఔట్ యాజమాన్యం మరియు ప్లాట్స్ ఓనర్స్ హాజరై నూతన కార్య నిర్వహణా సభ్యులను తీసుకోవడం జరిగింది. పాత లక్ష్మి ప్రియా లేఔట్స్ ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ లో అక్రమాలను మరియు ఆర్థిక లావాదేవీలను ఉన్నాయని,లేవుట్ లో ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరుపకుండా చేశారని,ప్లాట్ ఓనర్స్ దగ్గర వసూలు చేసిన మెయింటెనెన్స్ డబ్బులను జమ ఖర్చులు ఫ్లాట్స్ యజమానులు కి తెలుపకుండా మరియు అసోసియేషన్ రెన్యువల్ చేయకుండా వాయిదా వేసుకుంటూ వచ్చారని ఆరోపించారు. ఈ విషయం పై నూతన అసోసియేషన్ ఇప్పటికే లీగల్ నోటీస్ పంపడం జరిగిందని తెలిపారు. నూతన అసోసియేషన్ ఇప్పటినుండి జరగవలసిన అభివృద్ది కార్యక్రమాలను,మరియు అక్రమ రిజిస్ట్రేషన్లను ఏ విధముగా అడ్డుకట్ట వేయాలో పూర్తిస్థాయిలో చర్చించడం జరిగిందని,ఇక పై నుండి కొత్త కార్యవర్గ సభ్యులను కలవడానికి మొబైల్ నెంబరు:7013224705 /9676528237ని సంప్రదించగలరు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కె.పైడిరాజు,కృష్ణ కుమార్ (అడ్వకేట్),డోకూరు వెంకటరెడ్డి,కందుకూరి ప్రసాద్ దేవి శంకర్,నందవరపు శ్రీనివాసరావు,పల్లా అప్పారావు,వేణుగోపాల్(అడ్వకేట్)తదితరులు పాల్గొన్నారు

## నాయకులతో హెూంమంత్రి అనిత టెలీ కాన్ఫరెన్స్

**నక్కపల్లి అక్టోబర్ 28 మనసులో మాట:**మొంథా తుఫాన్ నేపథ్యంలో పాయకరావుపేట నియోజకవర్గ అధికారులు,ప్రజాప్రతినిధులు,నాయకులతో హెూంమంత్రి వంగలపూడి అనిత టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. సముద్రతీర ప్రాంతాల్లో నివసిస్తున్న మత్స్యకార కుటుంబాలను ముందస్తుగా పునరావాస కేంద్రాలకు తరలించాలని ఆమె అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సదుపాయాల విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. తుఫాను ప్రభావంతో చెట్లు కూలిన చోట్ల వెంటనే ప్రొక్లెయిన్లు, క్రేన్ల సాయంతో తొలగించాలన్నారు. అలాగే నియోజకవర్గంలో బృందాలను సిద్ధంగా ఉంచామని చెప్పారు. బంగారమ్మపాలెం, సోమిదేవిపల్లి, రాజయ్యపేట గ్రామాల్లో తక్షణ చర్యలు



తీసుకుని సమస్యలను పరిష్కరించాలన్నారు. ఈ క్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా సహాయక చర్యల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అండగా నిలవాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రజలకు ఎలాంటి కష్టమొచ్చినా, అధికారులు, ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండాలని హెూంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు.

## వ్యవసాయ శాఖ సూచనలు పాటించాలి



**చీడికాడ, అక్టోబర్ 28 (మనసులో మాట):**మోంత తుఫాను హెచ్చరికల నేపథ్యంలో మండలంలో దిబ్బపాలెం, జైతవరం, సిరిజాం, కొండ వీధి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి కృష్ణవేణి మంగళవారం పర్యటించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముంపునకు గురి అయ్యే అవకాశం ఉన్నటువంటి పొలాలలో పర్యటించి రైతులకు ముందస్తుగా చేపట్టాల్సిన చర్యలు మరియు జాగ్రత్తలను రైతులకు సూచించడం జరిగింది అన్నారు ముంపుకు గురయ్యేటటువంటి పొలాలలో అధిక నీటిని కాలువల ద్వారా బయటకు తీసే ఏర్పాటుని చేసుకోవాలి. గాలి అధికంగా వీస్తుండడం వలన వరి పొలాలు నేలకు వాలినప్పుడు పొలాన్న బాటలుగా చేసి వాలిన దుబ్బులను నిలబెట్టాలని రైతులకు కోరారు వర్షం తగ్గిన తర్వాత తెగుళ్ళ నియంత్రణకు హెక్సా కొనజోల్ 400 మిల్లీలీటర్లు ఎకరాకు ప్రాపి కొనజోల్ 200 మిల్లీమీటర్లు ఎకరానికి పిచికారి చేసుకోవాలనిఎక్కడైనా పంట నష్టం జరిగినట్లయితే వెంటనే వ్యవసాయ సిబ్బందిని సంప్రదించాలన్నారు తుఫాను వలన నష్టం జరిగినట్లయితే పంట నష్టాలను అంచనా వేయుటకు ఇప్పటికే గ్రామాల వారీగా టీం లను నియమించడం జరిగింది. అన్నారు తుఫాను తీవ్రత తగ్గేంత వరకు రైతులెవ్వరు కూడా బయట తిరగకుండా సురక్షిత ప్రాంతాలలో ఉండవలసినదిగా సూచనలు ఇవ్వడం జరిగిందని అమె అన్నారు

## మోంత్ తుఫాను ప్రభావం రైతులు అప్రమత్తంగా ఉండాలి

**హుకుంపేట అక్టోబర్ 28 (మనసులో మాట) :**మండలంలో మోంత్ తుఫాను ప్రభావంతో వరి పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ అధికారి కె. సుధాకర్ మరియు తహసీల్దార్ శ్రీనివాసరావు మంగళవారం హుకుంపేట, సంతారి, పాతకోట, గడిపించమండ, రంగశీల తదితర పంచాయతీలను పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు అప్రమత్తంగా ఉండాలని, వర్షం సమయంలో పొలాల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కోత కోసిన పంటకు వర్షం వల్ల ఎక్కువ నష్టం సంభవించే అవకాశం ఉందని, ఇంకా కోత కోయని పంటకు అంతగా ప్రభావం ఉండదని రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ, ఉద్యాన శాఖ



సహాయకులు రైతులకు అందుబాటులో ఉండాలని, లేని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. సిబ్బంది విధుల్లో నిబద్ధతతో వ్యవహరిస్తూ, రైతులకు అవసరమైన సహాయ చర్యలు తక్షణమే చేపట్టాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## 24 గంటలూ విధుల్లో ఉండాలి

పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులు
జిల్లా తుఫాను ప్రత్యేకాధికారి రవి సుభాష్



**విజయనగరం:(మనసులో మాట ):అక్టోబరు 28 :**మొంథా తుఫానును దృష్టిలో పెట్టుకొని జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన 71 పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులను కల్పించాలని జిల్లా తుఫాను ప్రత్యేకాధికారి రవి సుభాష్ పట్టంశెట్టి ఆదేశించారు. కాల్‌సెంటర్లతో పాటు సచివాలయాలు, పునరావాస కేంద్రాల్లో కూడా ప్రభుత్వ సిబ్బంది షిఫ్టులవారీగా 24 గంటలూ విధులను నిర్వహించాలని స్పష్టం చేశారు. రేషన్ సరుకులు, త్రాగునీరు, మందులు, ఇతర అవసరమైన వస్తువులన్నటినీ సిద్దంగా ఉంచాలని ఆదేశించారు. ఆయన గుర్ల, గరివిడి మండలాల్లోని లోతట్టు ప్రాంతాల్లో ఆయన మంగళవారం విస్తృతంగా పర్యటించారు. పునరావాస కేంద్రాలను, సచివాలయాలను తనిఖీ చేశారు. అక్కడ ఏర్పాటు చేసిన వసతులను పరిశీలించారు. గుర్ల మండలం ఎస్ఎస్ఆర్‌పేటలో ముందుగా ఆయన పర్యటించారు. లోతట్టు ప్రాంతంలో నీరు చేరేటప్పుడు తగిన జాగ్రత్తలను తీసుకోవాలని ఆదేశించారు. ఆనందపురం కల్వర్టును పరిశీలించి, కల్వర్టుపైనుంచి నీరు ప్రవహించే సమయంలో రాకపోకలను నిలిపివేయాలని సూచించారు. ఆనందపురం గ్రామంలోని గురునాయుడు చెరువును పరిశీలించారు. గండిపకుండా తగిన చర్యలను చేపట్టాలని, ముందుగానే ఇసుక బస్తాలను సిద్దంచేసి ఉంచాలని ఆదేశించారు. గరివిడి బంగారమ్మ కాలనీలో ప్రత్యేకాధికారి పర్యటించారు. ఇనుప విద్యుత్ స్థంభాలను మార్చాలని, అసంపూర్తిగా వదిలేసిన కాలువను పూర్తి చేయాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేశారు. దీంతో వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. గరివిడి, చీపురుపల్లి జిల్లాపరిషత్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో జాయింట్ కలెక్టర్ ఎస్.సేధుమాదవన్, ఆయా మండలాల తాహసీల్దారులు ఆదిలక్ష్మి, బంగారాజు, ధర్మరాజు, ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పెద్దచెరువును పరిశీలించిన కలెక్టర్ అప్రమత్తంగా ఉండాలని ఆదేశం

**విజయనగరం, (మనసులోమాట ):అక్టోబరు 28 :**పట్టణంలోని పెద్దచెరువును జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. భారీ వర్షాలవల్ల పెద్దచెరువు పొంగి పొరలుతున్న కారణంగా, నీటి మట్టం పరిస్థితి, నీటిని బయటకు పంపించే కాలువల గురించి మున్సిపల్ కమిషనర్ నల్లనయ్యను అడిగి తెలుసుకున్నారు. అప్రమత్తంగా ఉండాలని, గండి పడకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని ఆదేశించారు. పెద్దచెరువు నీరు



రోడ్డుపైకి రాకుండా తగిన చర్యలను తీసుకుంటున్నామని కమిషనర్ తెలిపారు.

# గొడిచర్ల ఎస్ఎస్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం




**నక్కపల్లి అక్టోబర్ 28 మనసులో మాట**:మండలంలోని గొడిచర్ల ఎస్ఎస్ పరిధిలోని గ్రామాలలో మంగళవారం విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. ఉదయం నుంచి ట్రీ కటింగ్ మరియు మెయింటెనెన్స్ పేరుతో విద్యుత్ నిలిపివేశారు. మధ్యాహ్నం విద్యుత్ సరఫరా మెరుగుపరిచే సమయానికి ఉద్దండ పురం గ్రామంలోని ఊరకొండ ఏరియాలో 33కేవీ సంబంధించిన స్తంభం కూలిపోవడంతో పూర్తిగా విద్యుత్తు నిలిపివేశారు. మొంథా తుఫాన్ ప్రభావంతో సోమవారం నుంచి వర్షాలు కురుస్తూ ఉండగా ఎక్కడికక్కడ జలదిగ్బంధం కావడంతో పలుచోట్ల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడగా విద్యుత్తు కూడా అంతరాయం ఏర్పడింది. ఈ నేపథ్యంలోని ఉద్దండ పురం గ్రామంలో కూలిపోయిన స్తంభాన్ని పునరుద్ధరించడానికి విద్యుత్ అధికారులు శ్రమిస్తున్నారు. సాయంత్రం వరకు విద్యుత్ పునరుద్ధరణ కాలేదు. దీంతో చాలా చోట్ల ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విద్యుత్తు లేకపోవడంతో వీధి కొళాయిలు నీటి సరఫరా జరగకపోవడంతో తాగునీటికి ఇబ్బంది ఏర్పడింది. కరెంటు పునరుద్ధరణ కాకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ మేరకు విద్యుత్ అధికారులు సంప్రదిద్దామన్న ఎవరు ఫోన్ కూడా ఎత్తకపోవడంతో ప్రజల అసహనం వ్యక్తం చేస్తున్నారు.

## హుకుంపేటలో తుఫాను ప్రభావం తీవ్రం గ్రామాలు స్వచ్ఛందంగా జాగ్రత్తలు

**వంతెనలపై నీటి ప్రవాహం.**

**వర్ష ప్రభావం మార్కెట్ వెలవెలబోయి, పెట్రోల్ బంక్ ఖాళీగా.**



**హుకుంపేట అక్టోబర్ 28 (మనసులో మాట)** :మండలంలో మొంథ తుఫాను ప్రభావంతో వర్షాలు కురుస్తుండడంతో వంతెనల మీదుగా నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. హుకుంపేట మండలంలోని ఒంటిపాక, లివిటి, ఓల్డా ఉప్ప సమీప వంతెన, చీడిపుట్టు, అడ్డుమండ, పట్టాం వంతెనలపై వర్షపు నీరు సుమారు నాలుగు అడుగుల ఎత్తులో ప్రవహించడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.అధికారుల ఆదేశాల మేరకు గ్రామస్థులు స్వచ్ఛందంగా వంతెనల వద్ద అడ్డుకట్టలు వేసి సురక్షితంగా ఉన్నారు. రహదారులపై ఎవరూ కనబడకపోవడంతో హుకుంపేట పట్టణం ప్రశాంతంగా మారింది. వర్షం కారణంగా మార్కెట్‌లో దుకాణాలు ఖాళీగా, హుకుంపేట పెట్రోల్ బంక్ వద్ద కూడా జనసంచారం లేకుండా కనిపించింది.

# సహాయక చర్యలుకు కూటమి శ్రేణులు సిద్ధం కావాలి

**ఎస్. రాయవరం, అక్టోబర్ 28,(మనసులో మాట)**:పాయకరావుపేట నియోజకవర్గంలో హోంమంత్రి అనిత అదేశాలు మేరకు తుఫాన్ ప్రభావిత గ్రామాల్లో కూటమినాయుకులు సహాయక చర్యలు లో పాల్గొనడానికి సిద్ధం కావాలని పాయకరావుపేట నియోజకవర్గ టిడిపి కన్వీనర్ కొప్పి శెట్టి వెంకటేష్ కోరారు. నియోజకవర్గంలో ఉన్న అన్ని ప్రభుత్వ ఆసుపత్రి లలో 24 గంటలు సేవలు అందిస్తాయన్నారు.గ్రామాల్లో ఉన్న ఆలయాలులో ఉండే మైకులు ద్వారా ప్రజలును అప్రమత్తం చేయాలని ఆయన సూచించారు. మత్స్యకారులు చేపలు వేటకు వెళ్ళరాదని, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. పాఠశాలలకు శెలువులూ కావడంతో తల్లిదండ్రులు తమ పిల్లలు ను ఇళ్ళలో ఉండేలా చూడాలన్నారు.పశువులను సురక్షిత ప్రాంతంలో ఉంచాలని,



శిధిల స్థితిలో ఉన్న భవనాలు, ఇళ్ళలో ఉండవద్దని కోరారు. వాతావరణ శాఖ సూచనలను ప్రజలందరూ పాటించాలని, కాకినాడ,-మచిలీపట్నం మధ్య తుఫాన్ తీరందాటే అవకాశం ఉందన్నారు. హోంమంత్రి ఆదేశాలు మేరకు నియోజకవర్గ ప్రజలుకు అందుబాటులో ఉంటామని వెంకటేష్ తెలిపారు.

# తుఫాను ప్రభావ ప్రాంతాల పరిశీలన చేసిన కలెక్టర్



**హుకుంపేట అక్టోబర్ 28 (మనుసులో మాట)**:మొంథా తుఫాన్ ప్రభావం అక్టోబర్ 29 మధ్యాహ్నం వరకు ఈ పరిస్థితి కొనసాగుతుందని, ప్రజలు ఇళ్లకు పరిమితం కావాలని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ తెలిపారు. మంగళవారం తుఫాను ప్రభావ ప్రాంతాల పరిశీలనలో భాగంగా హుకుంపేట గడికించుమండ గ్రామాన్ని సందర్శించారు. పర్యటనలో కచ్చా ఇళ్లలో నివసిస్తున్న ప్రజలను హుకుంపేట గడి కించుమండ సచివాలయంలో పునరావాసం కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆ

**ప్రజలు ఇళ్లకు పరిమితం కావాలి**

**పూరి గుడెసలో ఉన్నవారికి పునరావాస కేంద్రానికి తరలింపు**

కుటుంబ సభ్యులతో మీకు స్లాబ్ గృహాలు లేవా అని అడగగా మాకు గృహాలు మంజూరూ చేయలేదని మహిళలు తెలిపారు. మీకు ఇళ్ళు మంజూరుకు సర్వే జరిగిందా అని కలెక్టర్ అడుగగా లేదని కాని మాకు ఇప్పుడు గృహం అవసరమన్నారు.తుఫాన్ ప్రభావంతో అక్టోబర్ 29 మధ్యాహ్నం వరకు అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని, ప్రజలు ఇళ్లకు పరిమితం కావాలని, పిల్లలను ఇంటి నుండి బయటకు రాకుండా చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సచివాలయంలో పునరావాస కేంద్రంలో ఉంటున్న వారికి మంచి ఆహారము, త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సంబంధిత రెవెన్యూ అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో ఇంచార్జ్ ఆర్డీఓ లోకేశ్వరరావు, రెవెన్యూ, సచివాలయ వ్యవసాయ అధికారి కె. సుధాకర్, తహసీల్దార్ శ్రీనివాసరావు,అధికారులు సిబ్బంది ఉన్నారు.

# గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు నిరసన



**పెదబయలు :( మనసులో మాట)అక్టోబర్ 28**:అల్లూరి సీతారామరాజు జిల్లా. పెదబయలు మండలం బొంగరం పంచాయతీ రాళ్లగొంది, గ్రామం లోగల మంచినీరు, సీసీరోడు, అంగన్వాడీ కేద్రం మంజూరు చేయాలని గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులు నిరసన ద్వారా డిమాండ్ చేశారు. స్వతంత్రం వచ్చి 70 సంవత్సరాలు దాటుతున్న ఇప్పటివరకు ఎటువంటి ప్రభుత్వ పథకాలు అందలేదని గ్రామస్తులు ఆవేదన చెందారు. స్వాతంత్రం వచ్చినప్పటి నుండి ఇప్పటిదాకా మాకు కనీసం మంచినీరు లేకపోవడంతో కలుషితమైనటువంటి నీరు తాగడం వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని అలాగే జ్వరాలకు బారిన పడుతున్నామని గ్రామస్తులు వాపోయారు. ఇదేకాకుండా అంగన్వాడీ కేద్రం మరియు గ్రామంలో సుమారు 30మంది పిల్లలు ఉంటారు కనీసం పాఠశాల లేకపోవడంతో పిల్లలు చదువుకు దూరమవుతున్నారు అన్ని గిరిజనవిద్యార్థి సంఘం ప్రధాన కార్యదర్శి బూడిదే మాధవరావు పాఠశాల ను ఏర్పాటు చేయాలని.. డిమాండ్ చేసారు లేదు అనుకుంటే దీన్ని తీవ్ర స్థాయి లో ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు బూడిదే మాధవరావు, ,చంటి, నాగు, మూర్తి, రాము, గ్రామస్తులు కె, బి బెసన్న, వి, బొడ్డన్న, కె. నాగేశ్వరావు, కె.కొండబాబు, కె ఆనంద్, తదితరులు పాల్గొన్నారు

# మొంతా తుఫాను గాలులకు ధ్వంసమైన ఇల్లులు

**ఎలమంచిలి (మనసులో మాట) అక్టోబర్ 28**:ఎలమంచిలి మున్సిపాలిటీ సోమలింగపాలెం వార్డులోకర్రి వరలక్ష్మి స్లాబ్ ఇళ్లు, పిల్లా అన్నపూర్ణ సిమెంట్ రేకుల షెడ్డు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. గ్రామంలో పలుచోట్ల చెట్లు పడిపోయాయి దీనివల్ల ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు గాని భారీగా ఆస్తి నష్టం జరిగింది. ఈ సంఘటన జరిగిన వెంటనే గ్రామంలో ఉన్న గ్రామ రెవెన్యూ అధికారి సచివాలయ సిబ్బంది సంఘటనా స్థలంకు వెళ్లి పై అధికారులకు సమాచారం ఇవ్వగా సమాచారం అందుకున్న ఎలమంచిలి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, ఎమ్మార్వో తదితర అధికారులందరూ హుటాహుటిన సంఘటనా స్థలంలో చేరుకున్నారు. సంఘటనా స్థలంలో ప్రమాదం జరగడానికి కారణాలు అడిగి వెంటనే చర్యలు తీసుకున్నారు ఎమ్మార్వో దగ్గరుండి ఇంటి పైన పడిన చెట్లను నరికించి ఆ ఇంట్లో ఉన్న వారిని సురక్షితమైన ప్రదేశానికి తరలించారు. మొంతా తుఫాను హెచ్చరికలు జారీ చేసినప్పటి నుంచి గ్రామ రెవెన్యూ అధికారి, సచివాలయ సిబ్బంది గ్రామంలోని ఉంటూ ఇప్పుడు ఏం జరిగినా వెంటనే స్పందిస్తూ గ్రామ ప్రజలకు సేవలు అందిస్తున్నారు. దీనిపై గ్రామ ప్రజలు



అధికారులకు అభినందనలు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కమిషనర్ ఎమ్మార్వో, గ్రామ రెవెన్యూ అధికారి సచివాలయ సిబ్బంది, కూటమి ప్రభుత్వం నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## శారద నది పరివాహక లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన ప్రగడ



**మునగపాక, అక్టోబర్ 27, మనసులో మాట**:ఎలమంచిలి నియోజవర్గం మునగపాక మండలంలో చూచుకొండ మరియు గణపర్తి గ్రామాలలో శారద నది పరివాహక ప్రాంతాలు, మైనర్ శారద ప్రాంతాన్ని రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచి నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలు మరియు రైతులకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రీ సాయికృష్ణ, రాష్ట్ర గవర కార్పోరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ కాండ్రేగుల శంకర్, యూనిట్ ఇంచార్జ్ కర్రీ రామనాగేశ్వరరావు, మండల ఐటీడీపీ అధ్యక్షులు పెంటకోట శ్రీరామ్ మూర్తి, మండల కార్యనిర్వాహక కార్యదర్శి ఎదురు రాము,బొడ్డేడ ప్రసాద్, పొన్నమల్ల కొండబాబు, కూండ్రపు వెంకు నాయుడు, కాండ్రేగుల వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

**ఒంపోలులో రోడ్డుకు**

## అడ్డుగా భారీ వృక్షం నేలకొరిగింది



**మునగపాక మండలంలో (మనసులోమాట) అక్టోబరు 28**:ఒంపోలు గ్రామ సమీపంలో తుఫాను తాకిడికి గాలులు వీచడంతో భారీ వృక్షం నేలకొరిగింది. అనకాపల్లి అచ్యుతాపురం ప్రధాన రహదారిపై ఈ వృక్షం పడడంతో ట్రాఫిక్ తీవ్రతం ఏర్పడింది. వెనువెంటనే స్థానిక ఎస్సై ప్రసాదరావు, తహసిల్దార్ సత్యనారాయణ హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందితో వెళ్లి నేలకొరిగి వృక్షాన్ని వెనువెంటనే తొలగించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టారు. దీంతో ఆ మార్గం గుండా ప్రయాణం చేసే వేలాది వాహనదారులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ తుఫానులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టడానికి సిబ్బంది రెడీగా ఉన్నారని ఎటువంటి సంఘటనలో జరిగిన తమ టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సందర్భంగా ఆయన సూచించారు.

## లోతట్టు ప్రాంతవాసులకు భోజనం ఏర్పాట్లు



**పాయకరావుపేట అక్టోబర్ 28 మనసులో మాట**:మొంథా తుఫాను నేపథ్యంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో పాయకరావుపేట పట్టణంలో లోతట్టు ప్రాంతమైన చాకలి పేటలో నివాసితులకు మధ్యాహ్నం భోజనం అందించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పెదిరెడ్డి శ్రీను,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ పల్లా విలియం కేరి, వేములపూడి అప్పారావు,గొల్లపల్లి నాగు, పెదిరెడ్డి పండు తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ వాలీబాల్ టోర్నీలో రాముడు విద్యార్థి



**పెదబయలు (మనసులో మాట) అక్టోబర్ 28:** జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల, సీతాగుంట లో 10వ తరగతి చదువుచున్న పాంగి. రాముడు అనే విద్యార్థి అండర్ 17 వాలీబాల్ లో స్టేట్ లెవెల్లో సెలెక్ట్ అయ్యి ఉన్నారు. స్టేట్ లెవెల్ మీట్ కీ రాజమండ్రి లో ఆడబోతున్నారు. ఇందుకు మా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. చిన్నయ్య మరియు సిబంది అలాగే మా జె. జగత్ రాయ్ సహాయసహకారాలు పూర్తిగా సహాయ సహకారాలు అందిస్తున్నాం. మా పాఠశాల నుండి సెలెక్ట్ అయినందుకు మాకు చాలా సంతోషంగావుంది. ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు

## తుఫానుపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే

మాడుగుల అక్టోబర్ 28 (మనసులో మాట)మాడుగుల మండల కేంద్రంలోని స్థానిక పి4 కార్యాలయంలో మొంథా తుఫాన్ గురించి అధికారులతో సమీక్ష నిర్వహించిన మాడుగుల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి ఈ సమీక్షలలో భాగంగా తుఫాన్ మరియు వరద ప్రాంత బాధితులు సురక్షిత ప్రాంతాల్లో చేర్పించాలని చెప్పారు. ఏ ప్రాంతంలో ఏదైనా సమస్య వరద, చెట్లు కోరడం కరెంటు పోవడం, ఆలస్యం చేయకుండా వెంటనే ఉన్నతాధికారులకు లేదా స్థానిక సిబ్బందికి తెలియజేయమని తెలిపారు. ఈ సమావేశంలో పలువురు అధికారులు పాల్గొనడం జరిగింది.

# మొంథా తుఫాను పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**చీటికాడ, అక్టోబర్ 28, (మనసులో మాట)** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా తుఫాన్ తో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రత్యేక మూర్తి ఎంపీడీవో హేమ సుందర్ అన్నారు. మండలంలో బైలపూడి జైతవరం దిబ్బపాలెం వరహపురం గ్రామాల్లో మంగళవారం వారు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుఫాన్ ప్రభావం కారణంగా వాతావరణ శాఖ, ప్రభుత్వ హెచ్చరికల దృష్ట్యా ప్రజలు ప్రాణ, ఆస్తి నష్టాల బారిన పడకుండా జాగ్రత్తలు వహించాలన్నారు. బుధవారం భారీ నుండి అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే తప్ప ఎట్టి పరిస్థితుల్లో బయటకు రావద్దని, ప్రధానంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. భారీ వర్షాల కారణంగా కొండ వాగులు, గడ్డవాగులు ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. అత్యవసరం అనుకుంటే కలెక్టరేట్ కార్యాలయం ద్వారా



ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ నంబర్లను సంప్రదించి పరిస్థితిని తెలుసుకున్న తర్వాతే బయటికి రావాలని వారు స్పష్టం చేశారు. విపత్తు సమయంలో ప్రజలకు అన్ని విధాల అండగా ఉండేందుకు సచివాలయం సిబ్బంది అధికార యంత్రాంగం నిరంతరం అందుబాటులో ఉండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు వెంకటేష్ చంద్రశేఖర్ పాల్గొన్నారు

# పురిటి నొప్పులతో సహాయక చర్యల కోసం ఎదురు చూసిన గర్భిణిస్త్రీ

**జిల్లా కలెక్టర్ ఆదేశాల ముద్రకు**

**వైద్య సిబ్బంది చొరవ తో సుఖ ప్రసవం**

**వైద్య సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ రాం సుందర్ రెడ్డి**



**విజయనగరం,(మనసులోమాట) అక్టోబరు 28:** నిండు గర్భిణీ ..పురిటి నొప్పులతో బాధపడుతుంటే...సహాయం కోసం కుటుంబ సభ్యులు ఎదురు చూస్తున్నారు...నదిని దాటే సాహసం చేయలేక .. రవాణా సౌకర్యం లేక..ఆందోళన చెందుతున్న కుటుంబ సభ్యులు... అంతలోనే ఏ.ఎన్.ఎం., ఆశ కార్యకర్త సురక్షితంగా గజపతినగరం ఆసుపత్రికి అంబులెన్స్ లో చేర్చగా ఆపరేషన్ చేసి డెలివరీ చేశారు. ఆ తల్లి పండంటి మగబిడ్డకు జన్మనివ్వడం తో కుటుంబ సభ్యులంతా ఊపిరి పీల్చుకున్నారు.వివరాల్లోకి వెళితే మెంటాడ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందింది గర్భిణీ మీసాల పార్వతి కి వైద్యులు నవంబర్ 20 వ తేదీని డెలివరీ తేదీ గా ఇచ్చారు. అయితే ఆమె కు మంగళవారం నొప్పులు ప్రారంభమైనయి. ఆసుపత్రికి తరలించేదుకు గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు. చంపావతి నదికి వరద ఉధృతి తాకిడి ఎక్కువుగా ఉండటంతో నదిని దాటి వెళ్ళే సాహసం చేయలేదు. గ్రామానికి 108 వాహనం వెళ్లే పరిస్థితి లేదు.సహాయక చర్యలు కోసం ఎదురు చూస్తున్న కుటుంబ సభ్యులకు వైద్య సిబ్బంది అండగా నిలిచారు. ఆంద్ర వరకు గ్రామస్తుల సహకారం తో తీసుకు రాగా. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అక్కడి నుండి 108 వాహనం లో వైద్య సిబ్బంది గజపతినగరం ఏరియా ఆసుపత్రిలో చేర్చి సిజేరియన్ చేశారు. పార్వతి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. సిబ్బందిని అభినందించిన జిల్లా కలెక్టర్ తుఫాన్ హెచ్చరికలు అందిన రోజు నుండీ డెలివరీ కి 10 రోజుల సమయం ఉన్న వారందరినీ గుర్తించి సమీప ఆసుపత్రుల్లో చేర్చాలని ఆదేశాలు ఇస్తూనే ఉన్నారు. అయితే పార్వతి కి ఇంకా 20 రోజులు సమయం ఉన్నందున తరలించలేదని ఐసిడిఎస్, వైద్య అధికారులు తెలిపారు. ప్రీ టర్మ్ వచ్చే అవకాశం ఉన్నందున గర్భిణీలను సురక్షితంగా, వైద్య సేవలు అందే విధంగా ఉంచాలని కలెక్టర్ ఆదేశించారు. పార్వతి విషయం లో సరైన సమయంలో సరైన విధంగా స్పందించి సుఖంతం చేసినందుకు కలెక్టర్ అధికారులను అభినందించారు.జిల్లాలో 10 రోజుల్లో డెలివరీ తేదీ ఉన్న వారిని 302 మందిని గుర్తించడం జరిగిందని, వీరందరినీ వెంటనే ఆసుపత్రులకు తరలించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## నీటి మునిగిన పంటపొలాలను పరిశీలించిన దేశం నేత దొడ్డి శ్రీనివాసరావు

**మునగపాక, అక్టోబర్ 27, మనసులో మాట** :ఎలమంచిలి నియోజవర్గం శాసనసభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలతో మొథా తుఫాన్ కారణ వలన నీటిమలగిన పంట పొలాలు ఎల్లమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు దొడ్డి శ్రీనివాసరావు పూర్తిగా నీటిలో మునిగిపోయిన పంటపొలాలు. చెరుకు తోటలు గాలికి విరిగిపోవడంఅన్నింటిని పరిశీలించి రై తులు సమస్యలు శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చేస్తావని శ్రీనివాసరావు చెప్పారు. రైతులెవరు ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన భరోసా పలికారు.ఈ యొక్క కార్యక్రమంలో మండలతెలుగుదేశం పార్టీ నాయకులు పలమరశెట్టి నాగు,ఉప సర్పంచ్ గోసాల గోవింద్, నీటి సంఘం అధ్యక్షులు దొడ్డి వీర వెంకటరావు,మాజీ ఉప సర్పంచ్ మొల్లేటి ఆదినారాయణ, గ్రామపంచాయతీ వార్డ్



మెంబర్లు. రంగాల మురళి, పెంటకోట శివ, రాపేటి శ్రీను,సన్నాళ్ల శ్రీను, కొణతాల రమేష్, అడపా నరేంద్ర, గుళ్ళుపెల్లి సత్తిబాబు, బొడ్డేడ రెడ్డి తదితరులు మునిగిన పంట పొలాల్లో పరిశీలించడం జరిగింది.

# తుఫాన్ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

**మునగపాక మండల టీడీపీ అధ్యక్షుడు పెంటకోట విజయ్**



**మునగపాక, అక్టోబర్ 27, మనసులో మాట**:మొంథా తుఫాన్ నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని మునగపాక మండల టిడిపి అధ్యక్షుడు పెంటకోట విజయ్ సూచించారు.తుఫాన్ తీవ్రత నేపథ్యంలో ఏపీ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయి. మచిలీపట్నం కాకినాడ తీరంసమీపంలో తుపాను తీరం దాటనున్న క్రమంలో పెంటకోట విజయ్ ఒక ప్రకటనలోతెలిపారు. విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు దగ్గర ప్రజలు ఉండకూడదని, శిథిలావస్థ భవనాల నుండి తక్షణమే తో ఖాళీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలకు సెలవుల ప్రకటించడంతో పిల్లలు ఎవరిని ఇంటి నుండి బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తల్లిదండ్రులకు పంట పొలాల్లో ఉన్న పశువుల పట్ల రైతులు జాగ్రత్తలు వహించాలని, ఎప్పటికప్పుడు భారీ వర్షాలు మూలాన జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఇప్పటికే అధికార యంత్రాంగంతో నిరంతరం పర్యవేక్షిస్తున్నారని,తుఫాను ప్రభావంతో రానున్న మూడు రోజుల్లో గంటకు 110కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేశారు.వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని కోరారు.దూర ప్రయాణాల్ని రద్దు చేసుకోవాలని సూచించారు.

## తుఫాన్‌కు ఎటువంటి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు

**రావికమతం అక్టోబర్ 28 (మనసులో మాట ):** మొంథా తుఫాన్ కు ఎటువంటి నష్టం చోటు చేసుకోకుండా మండల యంత్రాంగం జాగ్రత్తలు తీసుకున్నారు. మండల స్పెషల్ ఆఫీసర్ సుజాత, ఎండిఓ మహేష్, తాసిల్దార్ అంబేద్కర్, డిప్యూటీ ఎండిఓ ఎన్ సీతారామస్వామి , ఆర్డబ్ల్యూఎస్ ఏ ఇ భగవంతరావు కొత్తకోట ఎస్సై శ్రీనివాస్, రావికమతం ఎస్ఐ రఘువర్మ మండలంలో వివిధ గ్రామాల్లో పర్యటించారు.. చీమలపాడు పంచాయతీలో జీలుగులోవ, గిరిజనులును చీమలపాడు పునరావాస కేంద్రానికి తరలించారు. కన్నంపేట లో త్రాగునీటి సరఫరాను సమీక్షించారు, దొండపూడి లో రోడ్డుకి అడ్డంగా కూలిన చెట్టును తొలగించారు., టి. అర్జాపురం గ్రామంలో రేకులు షెడ్డుపై పడిన చెట్టును తొలగించారు. పిల్లవానిపాలెంలో రాకపోకలకు ఆటంకంగా ఉన్న రోడ్డుపై నిలిచిపోయిన నీరును దారి మళ్ళించారు. గొంప గ్రామంలో జీడిపిక్కలు ఫ్యాక్టరీ సమీపంలో ఉన్న గడ్డపై ఉధృతంగా నీరు



ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిషేధించారు. కళ్యాణపులోవ రిజర్వాయర్ నీటిమట్టాన్ని సమీక్షించారు. అన్ని గ్రామాల ప్రజలతోనూ సమావేశాలు నిర్వహించి తుఫాన్ కు ఎటువంటి నష్టం సంబంధించిన ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని భరోసా కల్పించారు. విద్యుత్ త్రాగునీరు, చెట్లు కూలడం చెరువులు గట్లు తెగడం తదితర నష్టాలు ఎదురైన పక్షంలో సంబంధిత సమాచారాన్ని గ్రామస్థాయి అధికారులకు మనస్థాయి అధికారులకు తెలియజేయాలని కోరారు.

మనసులో మాట

KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

కోస్తాంధ్ర

| తూర్పు గోదావరి | పశ్చిమ గోదావరి | కృష్ణా |
|---|---|---|
| గుంటూరు | ప్రకాశం | నెల్లూరు |

బుధవారం 29 అక్టోబర్ 2025





- ఈదురుగాలులు, ఎడతెరిపిలేని వర్షం
- కూలిపోయిన వృక్షాలు
- జలదిగ్బంధంలో లోతట్టు ప్రాంతాలు
- సురక్షిత ప్రాంతాలకు తరలించిన ప్రభుత్వ యంత్రాంగం

# అంతా అతలాకుతలం





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** మొంథా తుపాను నేపథ్యంలో గత రెండు రోజులుగా.. ప్రధానంగా మంగళవారం ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పంట చేలు ముంపునకు గురయ్యాయి. రహదారులు ఛిద్రమయ్యాయి. పల్లపు ప్రాంతాలు, లోతట్టు ప్రాంతాలు చాలా వరకు నీట మునిగాయి. సముద్ర తీర ప్రాంత నివాసితులను గత రెండు రోజులుగా సురక్షిత ప్రాంతాలకు, పునరావాస కేంద్రాలకు అధికారులు దగ్గరుండి తరలించారు. తుపాను వల్ల కలిగే నష్టాలను ఎంతో సహనంతో వారికి అర్థమయ్యేలా వివరించి కుటుంబ సభ్యులతో సహా పునరావాసాలకు తరలించారు. మంగళవారం బలమైన ఈదురుగాలులు గంటకు 10- 15 కిలోమీటర్ల వేగంతో వీచడం వల్ల ఉభయ గోదావరి జిల్లాలో అనేక వృక్షాలు నేలకూలాయి. అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మాకన్నపాలెం గ్రామంలో గూడపల్లి వీరవేణి (47) పై దురదృష్టవశాత్తు తాటి చెట్టు విరిగిపడటంతో మృతిచెందింది. ఒకటీ రెండు చోట్ల కార్ల మీద చెట్లు కూలిన సంఘటనలు కూడా నమోదయ్యాయి. మంగళవారం ఉదయం నుంచి వర్షం, గాలి తీవ్రత క్రమేణా పెరుగుతూ వచ్చింది. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వరిచేలు, అరటి, కొబ్బరి తదితర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. బలమైన ఈదురుగాలుల కారణంగా పలుచోట్ల ఇళ్ళు పాక్షికంగాను, పూర్తిగాను దెబ్బతిన్నాయి. ప్రధానంగా అధికార యంత్రాంగం తుపాను కారణంగా ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.

**అలల తాకిడికి వణికిన ఉప్పాడ..**

పిఠాపురం నియోజకవర్గం యూ కొత్తపల్లి మండలంలో సముద్రం చెంతనే ఉన్న ఉప్పాడ తదితర తీర ప్రాంత గ్రామాలు మొంథా తుపాను ధాటికి వణికాయి. ఉవ్వెత్తున ఎగసిపడుతున్న రాకాసి కెరటాలకు తీర గ్రామాలు తడిసి ముద్దయ్యాయి. కొన్ని గ్రామాలలో ఇళ్ళను వదిలి సురక్షిత ప్రాంతాలకు వెళ్ళేందుకు మత్స్యకార కుటుంబాలు ఆసక్తి చూపలేదు. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధు లు, అధికారులు.. వారిని బుజ్జగించి ఒప్పించాల్సి వచ్చింది. సముద్రానికి చెరువులో ఉన్న ఉప్పాడ తదితర తీర గ్రామాలలో ఇళ్ళు వర్షానికి, ఈదురుగాలులకు, ఉవ్వెత్తున ఎగసిపడుతున్న కెరటాల ఉధృతి కారణంగా నానిపోయి కూలుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాలకు వెళ్ళి కూలిన ఇళ్ళను పరిశీలించారు. తాము ఇళ్ళు కట్టుకునే సమయానికి సముద్రానికి చాలా దూరంగానే కట్టుకున్నామని, అయితే రానురాను సముద్రం ముందుకు చొచ్చుకు రావటం వల్ల కెరటాల తాకిడికి తమ ఇళ్ళు నానిపోయి కూలుతున్నాయని గృహ యజమానులు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్డు ఛిద్రం..**

ఉప్పాడ - కాకినాడ బీచ్ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది. అసలే అధ్వాన్నంగా ఉన్న ఈ రోడ్డు తుపాను నేపథ్యంలో వీస్తున్న ఉధృతమైన గాలుల కారణంగా మరింత ధ్వంసమైంది. సోమ, మంగళవారం..ఈ రెండు రోజులలో కురిసిన వర్షాలకు, గంటకు పది పదిహేను కిలోమీటర్ల వేగంతో వీచిన గాలులకు మంగళవారం మధ్యాహ్నానికి బీచ్ రోడ్డు తుక్కుతుక్కయింది. బీచ్ రోడ్డు పొడవునా ఉన్న బండరాళ్ళు ఎగిరి పడ్డాయి. బీచ్ రోడ్డంతా రాళ్ళతో నిండిపోయింది. ఇటీవల ఈ బీచ్ రోడ్డును పటిష్ఠంగా నిర్మించాలని మత్స్యకారులు, కొత్తపల్లి మండల ప్రజలు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కోరిన విషయం తెలిసిందే. సాధారణ రహదారిగా కాకుండా సాంకేతిక పరిజ్ఞానంతో ఈ రోడ్డును నిర్మించాలి. గతంలో జియో ట్యూబ్స్ తో బీచ్ రోడ్డు నిర్మించారు. కెరటాల ఉధృతి కారణంగా రోడ్డు పాడవటం, జియో ట్యూబ్స్ ను చాలామంది తస్కరించడంతో ఈ బీచ్ రోడ్డు యధాస్థితి రూపానికి వచ్చింది.






అంతర్వేది పల్లి పాలెం వద్ద

## తీరాన్ని తాకిన మొంథా తుఫాన్

- అంతర్వేది వద్ద భారీగా ఎగిసి పడుతున్న సముద్రపు అలలు
- ఊపిరి పీల్చుకున్న కోనసీమ ప్రజలు
- అంధకారంలో కోనసీమ





**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 28:** కోనసీమ ప్రజల హడలెత్తించిన మొంథా తుఫాన్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండలం అంతర్వేది పల్లిపాలెం వద్ద తీరాన్ని తాకింది. అంతర్వేది పల్లిపాలెం సముద్రతీరంలో ఉవ్వెత్తిన సముద్రపు అలలు ఎగిసిపడి లైట్ హౌస్ కట్టడాలను తాకుతున్నాయి. సముద్రం అల్లకల్లోలంగా మారింది. కోనసీమ ప్రజలు మంగళవారం ఉదయం నుండి ఆందోళన గురవుతూ ఒక దశలో మధ్యాహ్నం సమయంలో 80 కిలోమీటర్ల వేగంతో వీసిన గాలులకు కొబ్బరి చెట్లు భారీ వృక్షాలు విద్యుత్ స్తంభాలు నేలకొరగడంతో కోనసీమ ప్రజలు మరింత ఆందోళనకు గురయ్యారు. ఉదయం నుండి పూర్తిగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో మంగళవారం రాత్రి అంతా కోనసీమ జిల్లా పూర్తి అంధకారంలో ఉంది. తుఫాన్ దిశ మార్చుకుంటూ కాకినాడ-ఎస్ యానాం మధ్యలో తీరం దాటుతుందని అధికారులు అంచనాలను తార్మారు చేస్తూ అంతర్వేది పల్లిపాలెం నరసాపురం వైపు వెళ్లి తీరాన్ని తాగడంతో ఆ ప్రాంతంలో భారీగా ఈదురుగా లులువీస్తున్నాయి. దీంతో కోనసీమలో తుఫాన్ ప్రభావం తగ్గడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ప్రస్తుతం కోనసీమ ప్రాంతంలో ఈదురు గాలులు,వర్షం తగ్గడంతో పెను ప్రమాదమే తప్పిందని ప్రస్తుతం తుఫాన్ తీరాన్ని తాకినా ఇంకా నాలుగు గంటల పాటు దాని ప్రభావం ఉంటుందని ఈ సమయంలో గంటకు 80 నుండి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. అధికారులు చెప్పినట్లు ఈ ముంథా తుఫాను వలన పెను ప్రమాదం అయితే ఎక్కడా జరగలేదని కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మాకన్నపాలెం గ్రామంలో ఈదురు గాలులకు తాడిచెట్టు విరిగిపడి ఒక మహిళ దుర్మరణం చెందింది.ఈ ఘటన తప్ప ఎక్కడా ఆస్తి నష్టం ప్రాణం నష్టం జరగలేదు.

## మొంథా తుపానుపై అప్రమత్తంగా ఉండాలి

- మొంథా తుపాను ప్రభావం నేపథ్యంలో అత్యవసర సమీక్షా సమావేశంలో మంత్రి కందుల
- జిల్లా అధికార యంత్రాంగానికి, ప్రజలకు పల సూచనలు చేసిన మంత్రి
- రానున్న మూడు రోజుల పాటు అధికారులు 24x7 విధుల్లో ఉండాలని ఆదేశాలు జారీ
- విపత్తు నిర్వహణ ఎదుర్కొనే విషయంలో యువతకు శిక్షణ ఇచ్చి ఆ బృందాలను గ్రామాల్లో సేవలందించేలా చర్యలు తీసుకోవాలని సూచన




**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** మొంథా తుపాను ముంచుకొస్తున్న నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం, ప్రజలు అప్రమత్తతతో ఉండాలని మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. మొంథా తుపాను ప్రభావం దృష్ట్యా తూర్పు గోదావరి జిల్లా అధికారులతో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా మంత్రి కందుల దుర్గేష్, జిల్లా ప్రత్యేక అధికారి కే కన్నబాబు, జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ డీ నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ.."విపత్తు ముందు, విపత్తు తర్వాత అధికారులు పూర్తి స్థాయి సన్నద్ధతతో ఉండాలి. రహదారులపై గండ్లు పడటం, చెట్లు కూలడం, ముంపు ప్రాంతాలు వంటి సమస్యలను ముందుగానే గుర్తించి చర్యలు తీసుకోవాలి. ప్రజల్లో 'ఏమీ జరగదు' అనే నిర్లక్ష్య భావం ఉండకూడదు. స్థానిక యువత, ఎస్డీఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్ బృందాలతో సమన్వయంగా పనిచేయాలి. ఈ సందర్భంగా విపత్తు నిర్వహణ ఎదుర్కొనే విషయంలో యువతకు శిక్షణ ఇచ్చి గ్రామాల వారీగా బృందాన్ని సిద్ధం చేసుకోవాలి. పశుసంపదను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలి. ప్రతి శాఖ సమయానికి స్పందించి ప్రజల భద్రతను కాపాడాలి. రానున్న మూడు రోజుల పాటు అధికారులు 24ఐ7 విధుల్లో ఉండాలి. భవిష్యత్తులో ఇటువంటి విపత్తులు ఎదురైనప్పుడు ప్రజల్లోకి సమర్థవంతంగా అవగాహన తీసుకెళ్లేందుకు జిల్లా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం పై దృష్టి సారించాలని" మంత్రి దుర్గేష్ సూచించారు. విపత్తు సమయంలో స్పందన, సహాయక చర్యలు, పునరావాసం వంటి అన్ని అంశాలు సమన్వయంతో సాగాలన్నారు.

**అప్రమత్తంగా చర్యలు.. జిల్లా సహాయక చర్యల ప్రత్యేక అధికారి కే కన్నబాబు**

జిల్లా ప్రత్యేక అధికారి కే కన్నబాబు మాట్లాడుతూ.. "ఎర్ర కాలువ, కొవ్వాడ కాలువ, బురద కాలువలలో నీటి ప్రవాహ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలి. అవసరమైతే రిజర్వాయర్ల దిగువకు నియంత్రితంగా నీటిని విడుదల చేయాలి. రహదారులపై గండ్లు పడే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలి. వానరబుల్ ఏరియాస్ గుర్తించి, అక్కడ ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు సిద్ధం చేయాలి. రియల్‌టైమ్ గవర్నెన్స్ ద్వారా అన్ని విభాగాల సమాచారాన్ని సమీకరించి విపత్తు నిర్వహణ యంత్రాంగం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గాలి వేగంగా వీచే అవకాశం ఉన్నందున విద్యుత్తు, టెలికం శాఖలు సమన్వయంగా పనిచేయాలని సూచించారు. అవసరమైతే డ్రోన్ టెక్నాలజీ ద్వారా మందులు, ఆహార సరఫరా చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆదేశించారు."

**ప్రజల భద్రత మా ప్రాధాన్యత : కలెక్టర్ కీర్తి చేకూరి..**

"తుపాను తీరం దాటే సమయంపై కచ్చితమైన సమాచారం కోసం వాతావరణ శాఖ సూచనలను ప్రతి నిమిషం అనుసరించాలి. ఏ సమయంలోనైనా ప్రభావం ఉండే అవకాశం ఉన్నందున ఎస్ఓపీ ప్రకారం శాఖల వారీగా చర్యలు అమలు చేయాలి. ప్రతి గ్రామ సచివాలయ స్థాయిలో అప్రమత్తత సూచనలు ఇచ్చాం. పునరావాస కేంద్రాలు సిద్ధంగా ఉంచాం. మహిళలు, పిల్లలు, వృద్ధులు, దివ్యాంగుల తరలింపుపై ప్రత్యేక దృష్టి సారించాం. అవసరమైన ఆహారం, త్రాగునీరు, డ్రై రేషన్, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాం. రక్షణ చర్యలన్నీ డాక్యుమెంటేషన్ రూపంలో నిర్వహించాలని సూచించాం. పరిశుభ్రత, సీజనల్ వ్యాధుల నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి" అని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు.

**అప్రమత్తంగా ఉండాలి: ఎస్పీ డీ నరసింహ కిషోర్..**

"తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పోలీసులు పహారా విధులు కట్టుదిట్టం చేశారు. అన్ని పోలీసు స్టేషన్లకు సూచనలు జారీ చేశాం. ఎస్డీఆర్ఎఫ్, ఫైర్, పోలీస్ శాఖలు పరస్పర సమన్వయంతో పని చేయాలి. ప్రజలు అవసరం లేకుండా బయటకు వెళ్లకుండా ఉండాలి. కంట్రోల్ రూమ్ లు 24ఐ7 పనిచేస్తున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించేందుకు బృందాలు సిద్ధంగా ఉన్నాయి" అని తెలిపారు. కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ "కొత్త చెరువు వద్ద 10 ఏళ్ల క్రితం గండి పడిన ప్రాంతంలో ముందస్తు చర్యగా 1000 ఇసుక బస్తాలతో రక్షణ ఏర్పాట్లు చేశాం. క్రాప్ కోతకు సంబంధించిన ముంపు ప్రాంతాల్లో నీటి నిలువ లేకుండా చర్యలు తీసుకున్నాం" అని తెలిపారు.

రాజమహేంద్రవరం ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ "పునరావాస కేంద్రాల్లో వేడిగా ఆహారం అందుబాటులో ఉంచాం. మైనర్ ఇరిగేషన్ ప్రాంతాల్లో అధికారులు పర్యటించి, అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టీ సీతారామమూర్తి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి, ఇతర అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా ఉన్నత స్థాయి అధికారులు, ఎన్డీఆర్ఎఫ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.



## రాజమండ్రిలో బీభత్సం!



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** మరికొద్ది గంటల్లో మొంథా తుపాను తీరం దాటే ముందు తూర్పు గోదావరి జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరం నగరంలో ఈదురు గాలుల కారణంగా అనేక వృక్షాలు నేలకూలాయి. మంగళవారం రాత్రి రోడ్డు పక్క వృక్షాలు, పలు వీధుల్లో, జంక్షన్లలో భారీ వృక్షాలు జడలు విప్పిన రాకాసుల్లా ఊగి ఊగి..చివరకు నేల కూలాయి. రహదారికి అడ్డంగా వృక్షాలు పడిపోవడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వెంటనే నగర పాలక సంస్థ అధికారులు తమ సిబ్బందితో ఆ వృక్షాలను తొలగింపజేశారు.



## అంతటా హై టెన్షన్!


- -అధికార్లు, ప్రజాప్రతినిధులలో కలవరపాటు
- -ప్రజలలో ఒకటే ఉత్కంఠ, ఆందోళన



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** మొంథా తుపాను..ఎప్పుడు ఎలా ఎక్కడ తీరం దాటుతుందో తెలియక అధికారులలో ఒకటే టెన్షన్. ఒకవైపు సీఎం, డిప్యూటీ సీఎం హెూం మినిస్టర్, చీఫ్ సెక్రటరీ, మంత్రులు సమీక్షలు. ప్రతి పది పదిహేను నిమిషాలకు ఒకసారి టెలీకాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్ లతో..పరిస్థితి ఎలా ఉంది, ఎన్ని పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశారు?, ఎంతమంది పునరావాస కేంద్రాలలో ఉన్నారు, ఇంకా ఎవరైనా రావాల్సిన వారు ఉన్నారా?, ప్రమాదాలు ఏమైనా సంభవించాయా?..ఇలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రశ్నలే ప్రశ్నలు. వీరందరికీ కలెక్టర్, జేసీ, ఎస్పీ, కమిషనర్, జిల్లా ప్రత్యేక అధికారి సమాధానాలు ఇచ్చుకోవటం ఒక ఎత్తైతే, తుపాను ప్రభావిత ప్రాంతాలలో పర్యటించడం, పునరావాస కేంద్రాలలో తలదాచుకున్న వారికి సమస్త ఏర్పాట్లు ఏ లోటూ లేకుండా చూడటం మరొక ఎత్తు. ఈ లోగా కంట్రోల్ రూమ్స్ నుంచి ఏదో సమాచారం. ఎక్కడో జరగరాని సంఘటన జరిగిందని ఫోన్. వెంటనే ఆ ప్రాంత అధికారులను ఎలర్ట్ చేయడం. మొంథా తుపాను కాదు కానీ..ఎవరికీ నిద్ర లేకుండా చేస్తోంది. విశ్రాంతి లేకుండా, సమయానికి కాకపోయినా ఒక్క పది నిమిషాలు భోజనం కూడా చేయకుండా అధికారులను ఉరుకులు, పరుగులు పెట్టించేస్తోంది. ఈ తుపాను ఎప్పుడు ఎలా వస్తుందో స్పష్టంగా తెలియదు. ఎక్కడ తీరం దాటుతుందో తెలియదు. కాకినాడ వద్ద తీరం దాటుతుందని ఒకసారి, అమలాపురం వద్ద అని మరొకసారి. ఎక్కడ తీరం దాటినా..తుపాను అనే సరికి అప్రమత్తంగా ఉండాల్సిన బాధ్యత అధికారులకు తప్పదు. ఆస్తి నష్టమనేది ఎవ్వరు ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా జరగక తప్పదు. కాకపోతే ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. అదే విషయాన్ని సీఎం, డిప్యూటీ సీఎంల నుంచి ఎమ్మెల్యేల వరకూ ప్రతీ ఒక్కరూ పదేపదే సమీక్షలు నిర్వహిస్తూ చెప్పేది. అప్రమత్తంగా ఉండండి..సమన్వయంతో పనిచేయండని అధికారుల చెవిలో గూడు కట్టుకుని చెప్పేది. ఈ అర్ధరాత్రి మొంథా తుపాను తీరం దాటుతుంది. ఎంత అల్లకల్లోలం చేసి పోతుందో తెలియదు. చూడాలి. అందరిలోనూ అదే ఉత్కంఠ, ఆందోళన. ప్రజలంతా గాఢ నిద్రలో ఉన్న సమయంలో ఊళ్ళను ఊళ్ళు కుదిపేస్తూ..తడిపేస్తూ, వణికించేస్తూ తీరం దాటేస్తుంది. ఉదయం లేచి చూసే సరికి నష్టం ఎంతనేది తెలుస్తుంది.



## పుట్టకొండలో విరిగిపడ్డ రథం షెడ్ డోర్



**పెదపూడి (మనసులో మాట) అక్టోబర్ 28:** పెదపూడి మండలం పుట్టకొండ గ్రామంలో లక్ష్మీనరసింహాస్వామి రథం షెడ్ డోర్ మంగళవారం ఉదయం విరిగిపడింది. తుఫాన్ ప్రభావంతో వీచిన గాలుల ఉధృతికి డోరు విరిగిపడినట్లు స్థానికులు తెలిపారు. భక్తులు, రైతులకు కూడా త్రుటిలో పెద్ద ప్రమాదం తప్పినట్లు స్థానికులు తెలిపారు. లక్ష్మీ నరసింహ స్వామి వారి రథోత్సవం ముగిసిన అనంతరం రథాన్ని షెడ్ లో పెట్టారు. కానీ షెడ్ డోర్లు మూసి వేయకుండా, వదిలివేయడంతో గాలుల ఉధృతికి అతి బరువైన పెద్ద డోరు ఇరిగిపడింది. అధికారులు, సిబ్బంది, ధర్మకర్తల వైఫల్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. డోరు విరిగిపడిన సమయంలో ఎటువంటి ప్రమాదం సంభవించకపోవడం ఆనందదాయకమని స్థానికులు తెలిపారు. తక్షణమే రిపేర్లు చేపట్టాలని, డోర్లు మూసి, గడియ పెట్టాలని భక్తులు కోరుతున్నారు. రథం షెడ్ డోర్ విరిగిపడిన ఘటనపై ఈవో వడ్డాది సత్యనారాయణను వివరణ కోరగా సత్వర చర్యలు చేపడతామని తెలిపారు.


### విద్యార్థిని సాయి మహతికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 28 :** ఈ నెల 22, 23 తేదీలలో విజయవాడలో కళా ఉత్సవ్ 2025 పేరిట పోటీలు నిర్వహించగా, ఈ పోటీల్లో ప్రగతి కాలేజీలో చదువుకున్న విద్యార్థిని సాయి మహతి ప్రథమ స్థానంలో నిలిచింది. శాసన సభ్యులు కార్యాలయానికి పిలిచి శాసన సభ్యులు అరిమిల్లి రాధాకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి విద్యాసంస్థల డైరెక్టర్ ఎంఎస్ఆర్ ఆంజనేయులు (ప్రగతి రాజా), ప్రిన్సిపాల్ జి.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఎస్ రెడ్డి



**అనపర్తి, (మనసులో మాట) అక్టోబరు 28 :** తూర్పుగోదావరి జిల్లాను ప్రభావితం చేస్తున్న మొంథా తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పిలుపునిచ్చారు. తుఫాను సమయంలో బయటకు వెళ్ళకుండా జాగ్రత్తలు పాటించాలని, విద్యుత్ తీగలు, పెద్ద చెట్లు, నీటి ప్రవాహ ప్రాంతాల దరిదాపుల్లోకి వెళ్లకుండా, జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ప్రజల ప్రాణ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, అవసరమైతే సురక్షిత ప్రదేశాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, అవసరమైన చోట్ల సహాయక చర్యల్లో పాల్గొనాలని సూచించారు. జిల్లా పరిపాలన విభాగం విడుదల చేసే హెచ్చరికలు, సూచనలను ఖచ్చితంగా పాటించాలని కోరారు. ప్రతీ ఒక్కరూ పరస్పర సహకారంతో ఈ పరిస్థితిని ప్రశాంతంగా అధిగమించాలన్నారు.

### ఇంటిపై పడ్డ కొబ్బరి చెట్టు



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 28..** ఆత్రేయపురం మండలం ర్యాలీ గ్రామంలో మొంథా తుఫాన్ గాలులు పెరగడంతో ర్యాలీ గ్రామంలోని ఇంటిపై కొబ్బరి చెట్టు ఇంటిపై పడింది ఇంట్లో ప్రజలు అప్రమత్తమయ్యారు.

### మొంథా తుపాను వలన భారీగా ఇచ్చిన గాలులకు

# తాడిచెట్టు విరిగిపడి మహిళ మృతి



**అమలాపురం మనసులో మాట అక్టోబరు 28 :** ముంథా తుఫాన్ ప్రభావంతో మంగళవారం కోనసీమ జిల్లాలో ఉదయం నుండి భారీ ఈదురు గాలులు వీయడంతో తాడిచెట్టు విరిగిపడి వీరవేణి అనే మహిళ మృతి చెందింది .డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం మా కన్నపాలెం గ్రామంలో ఈ దురదృష్టకరమైన సంఘటన జరిగింది. మంగళవారం ఉదయం 10 గంటల సమయంలో తుఫాన్ వలన బలమైన ఈదురు గాలులు వీయడంతో గూడపల్లి వీరవేణి (47) అనే గృహిణి తన ఇంటి ఆవరణ బయట ఉండటంతో తాడిచెట్టు విరిగిపడింది. దీంతో ఆమె అక్కడకక్కడే ప్రణాలు విడిచింది.దీంతో కుటుంబ సభ్యులు కన్నీరు అవుతున్నారు. ముంథా తుఫాన్ కోనసీమ ప్రాంతంలో తీరందాటే అవకాశం ఉన్నందున భారీ గాలులు ఇస్తున్నాయి. గూడపల్లి వీరవేణి అనే మహిళ మృతి చెందిన విషయం తెలుసుకున్న పి గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సంఘటన స్థలానికి వెళ్లి వీరవేణికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి మృతి చెందిన వీరవేణి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోనసీమ ప్రాంతం లోనే ముంథా తుఫాన్ తీరం దాటి అవకాశం ఉన్నందున బలమైన గాలులు వీస్తున్నాయని ఎవరు అత్యవసరమైతే తప్ప బయట రావద్దని విజ్ఞప్తి చేసారు.

## తుపాన్ పరిస్థితిని పరిశీలించిన అనపర్తి ఎమ్మెల్యే



**పెదపూడి, (మనసులో మాట) అక్టోబర్ 28 :** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా పెదపూడి మండలం లోని పరిస్థితిని మంగళ వారం అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పరిశీలించారు. గొల్లల మామిడి వద్ద రోడ్డుకు అడ్డంగా పడిపోయిన చెట్లను వెంటనే తొలగించాలని అధికారులను, కూటమి నేతలను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి ఆదేశించారు. దగ్గరుండి మరి వాటి తొలగింపు పనులను పరిశీలించారు. మండలంలోని అచ్చుతాపురం వద్ద పశ్చిమ ఏలేరు వరద ఉధృతి, గుర్రపు డెక్క కారణంగా పంట పొలాలకు ఏర్పడి నష్టాలను పరిశీలించారు. పశ్చిమ ఏలేరు వరద ఉధృతి కారణంగా రామేశ్వరం, అచ్చుతాపురం కరకుదురు గ్రామాలకు ప్రధాన ముప్పు వాటిల్లుతుందని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ సానా శ్రీనివాస రావు, అచ్చుతాపురం సొసైటీ చైర్మన్ కోలా సత్యనారాయణ తదితర నేతలు ఎమ్మెల్యేకు వివరించారు. తక్షణమే చర్యలు చేపట్టాలని డ్రైనేజీ శాఖ అధికారులను ఎమ్మెల్యే రామకృష్ణా రెడ్డి ఆదేశించారు. తుఫాన్ గాలుల వేగానికి పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందని రైతులు వివరించారు. కరకుదురు, అచ్చుతాపురం, దోమాడ, పెదపూడి తదితర గ్రామాల్లో పంట పొలాలను ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఆత్మ కమిటీ చైర్మన్ ఆర్.నాగు, పుట్టా గంగాధర్ చౌదరి, జుత్తుక కృష్ణ, మెర్ల చినబాబు,ఆరుమిల్లి అమ్మన్న చౌదరి, కరకుదురు దత్తుడు, మామిడాడ గోపిరెడ్డి పాల్గొన్నారు

## ఇర్రిపాకలో ఏటిగట్టు పటిష్టతకు చర్యలు

**- జ్యోతుల నవీన్**



**జగ్గంపేట (మనసులోమాట) అక్టోబరు 28 :** ఏలేరు జలాశయానికి ఇన్ ఫ్లో పెరిగే అవకాశం ఉందని, కావున దిగువ ప్రాంతాల్లో అధికారులంతా అప్రమత్తంగాజగ్గంపేట నియోజకవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆదేశించారు. మంగళవారం ఇరిగేషన్, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లతోజగ్గంపేట మండలం ఇర్రిపాక లోని ఏలేరు ఏటిగట్లను ప్రతిష్ట పరిచే చర్యలను దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏలేరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల నుంచి ఎక్కువ మొత్తంలో నీరు చేరుతుండడంతో ప్రాజెక్టు నుంచి అధిక శాతం నీరు విడుదల చేసే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏలేరు, సుద్దవాగు ప్రభావిత మండలాల్లో తాహశీల్దార్లు మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. కిర్లంపూడి మండలంలోని విఆర్ఓలు హెడ్ క్వార్టర్‌లోఉండి ఎటువంటి సంఘటన జరిగిన వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎక్కడా ఏ చిన్న ఇబ్బంది జరగకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలన్నారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజలను పునరావస కేంద్రాలకు తరలించాలన్నారు. అవసరమైన చోట రిలీఫ్ కేంద్రాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని నవీన్ ఆదేశించారు. బలహీనంగా ఉన్న గట్లను ముందే గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ముంపు ప్రాంతాల పరిధిలో గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, పిల్లలను ముందుగానే ఆసుపత్రులకు తరలించడం తోపాటు ముంపు గ్రామాల ప్రజలను రిలీఫ్ కేంద్రాలకు తరలించాలని ఆయన ఆదేశించారు. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో తాగునీటికి ఇబ్బంది లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలు ఇబ్బంది పడకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను నవీన్ ఆదేశించారు.ప్రమాద స్థాయిలో ఏలేరు నీటిమట్టంఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఏలేరు రిజర్వాయర్‌కు వరద నీరు చేరడంతో నీటి మట్టం ప్రమాద స్థాయికి చేరుకుంది. అని ఏలేరు పరివాహ ప్రాంతాలని అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్, ఎస్సై రఘునాథరావు, భూ పాలపట్నం ప్రసాద్, జ్యోతుల సత్యమూర్తి, వీఆర్వో, మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం ఫీల్డ్ అసిస్టెంట్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన కాదు.. అప్రమత్తత అవసరం

**- సంఘటితంగా ఉందాం..విపత్తును జయిద్దాం**

**- ఆర్యాపురం వద్ద నల్లా ఛానల్ ను పరిశీలించిన సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** మొంథా తుపాను నేపథ్యంలో అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఎటువంటి పరిస్థితులు ఎదురైనా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) వెల్లడించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కార్పొరేషన్ అధికారులు, కూటమి నాయకులతో కలసి ఆర్యాపురం నల్లా ఛానల్ వద్ద పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు చేపట్టిన చర్యలను ఆయనకు వివరించారు. ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, తుపానును ఆషామాషీగా తీసుకుంటూ వైసీపీ నాయకులు ట్రోల్స్ చేయడం దారుణమన్నారు. నీట మునిగే ప్రాంతాల ప్రజలను సురక్షితంగా తరలించామని, 15 జేసీబీలు, నల్లా ఛానల్ వద్ద జనరేటర్లు సిద్ధం చేశామన్నారు. తుమ్మలావ, ఆర్యాపురం, లలితా నగర్, బీరువాల వీధి, రాజీవ్ గాంధీ కాలనీ, గాదిరెడ్డి నగర్, కంబాల చెరువు హైటెక్ బస్టాండు తదితర ప్రాంతాలు లోతట్టులో ఉన్నాయన్నారు. విద్యుత్తు శాఖ తరపున 10 బృందాలు వెంటనే స్థంబాలు, చెట్లు తొలగించడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. కమిషనర్, ఇతర అధికారులు కమాండు కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నారని, కూటమి నాయకులు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారన్నారు. పల్లపు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్నవారు మరింత జాగ్రత్తగా ఉండాలన్నారు. అగ్గి పెట్టెలు, బిస్కెట్లు, పాలు, మంచినీరు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అవసరమైన మందులు కూడా సిద్ధం చేసుకోవాలన్నారు. డివిజన్లలో పారిశుధ్య నిర్వహణపై కూడా ప్రత్యేకంగా దృష్టిసారించామని, మేజర్ డ్రెయినేజీల్లో సిల్టును తొలగించడం జరిగిందన్నారు. పాఠశాలలకు శెలవులు ఇవ్వడం వల్ల విద్యార్థులను జాగ్రత్తగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి రాకుండా తల్లిదండ్రులు చూడాలని కోరారు. కూటమి నాయకులతో పాటు అవసరమైతే తనకు కూడా ఫోన్ ద్వారా పరిస్థితిని వివరిస్తే వెంటనే తక్షణ చర్యలకు సిద్ధంగా ఉంటామని ప్రకటించారు. అధికార యంత్రాంగం 24 గంటల పాటు అందుబాటులో ఉంటారని ప్రజలు ఆందోళన చెందవద్దని విజ్ఞప్తి చేశారు. కూటమి నాయకులు, కార్పొరేషన్ అధికారులు ఆయన వెంట ఉన్నారు.



## పునరావాస కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** రాజమహేంద్రవరం రూరల్ నామవరం డీ-బ్లాక్‌లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం తనిఖీ చేశారు. వర్షాలు, తుపాను ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలను సురక్షిత ప్రదేశాలకు తరలించి ఏర్పాటు చేసిన వసతులను ఆమె పరిశీలించారు. కేంద్రంలో తాగునీరు, ఆహారం, విద్యుత్తు, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించి సంబంధిత అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. పునరావాస కేంద్రంలో నివసిస్తున్న కుటుంబాలతో కలెక్టర్ ముఖాముఖీ సంభాషించి, వారి అవసరాలను తెలుసుకున్నారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు సౌకర్యంగా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. అవసరమైన వైద్య సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని, పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల భద్రతకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని, అవసరమైతే అదనపు పునరావాస కేంద్రాలు కూడా ఏర్పాటు చేస్తాం అన్నారు. ప్రతి అధికారి తన పరిధిలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ఈ సందర్భనలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కే భాస్కర్ రెడ్డి, మండల స్పెషల్ అధికారి కేఎన్ జ్యోతి, ఎంపీడీవో, ఆరోగ్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### తుఫాను పట్ల అందరూ

## అప్రమత్తంగా ఉండాలి

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆత్రేయపురం (మనసులో మాట) అక్టోబర్ 28 :** డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో మోంథా తుఫాన్ తీరం దాటనున్న నేపథ్యంలో, కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు సోమవారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల రెవెన్యూ, పి.ఆర్., పోలీసు, ఎలక్ట్రికల్, ఉన్నతాధికారులతో కాన్ఫరెన్స్ కాల్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తుఫాను తీరం దాటే సమయంలో, దాటిన తర్వాత తీవ్ర గాలులు, భారీ వర్షాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలందరూ సురక్షిత ప్రాంతాల్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితులు తప్ప ఎవరూ బయటకు రాకూడదని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, గుడిసెలు లేదా పాత భవనాల్లో నివసిస్తున్న వారిని ప్రభుత్వం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలించి, అవసరమైన వసతులు కల్పించాలి. అలాగే ప్రతి రెండు గంటలకు ఒకసారి తుఫాన్ పరిస్థితిని సమీక్షించి ప్రజలను అప్రమత్తం చేయాలని, ఎటువంటి ప్రాణ నష్టం లేదా ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ యంత్రాంగంతో పాటు నియోజకవర్గ కేడర్‌ను కూడా అవసరానికి అనుగుణంగా వినియోగించుకోవాలని తాను స్వయంగా అందరికీ సూచనలు ఇచ్చానని అన్నారు. రానున్న రెండు రోజులు అత్యంత కీలకమని, సమిష్టి కృషితో తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలను రక్షించాలన్నారు.

### తుఫాన్ సహాయక చర్యల్లో ..

## కూటమి పార్టీ నాయకులు

### ప్రజలకు అందుబాటులో ఉండాలని మంత్రి సుభాష్ ఆదేశాలు

**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 28 :** తుఫాను బాధితులకు అత్యవసర సేవలు అందించేలా కూటమి పార్టీ నాయకులు అందుబాటులో ఉండి అవసరమైన వారికి తగు సేవలు అందించాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. దీంతో కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో రామచంద్రపురం నియోజవర్గంలోని రామచంద్రపురం, రామచంద్రపురం రూరల్, కాజులూరు, కె గంగవరం మండలాల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుతో మాట్లాడి సహాయక చర్యలకు సంసిద్ధం చేశారు. అవసరమైన వారికి తగు సహాయక సేవలు అందించేలా ఆయా మండలాల అధ్యక్షులు, కార్యవర్గం ముందుకు వచ్చి అందుబాటులో ఉన్నారు. అత్యవసర సమయంలో ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి సహాయం పొందాలన్నారు.

రామచంద్రపురం పట్టణ టిడిపి అధ్యక్షులు ఉండవిల్లి శివ ఫోన్ నెంబర్ : 97040 66667
రామచంద్రపురం రూరల్ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు ఫోన్ నెంబర్ 99481 46591
కె గంగవరం మండలం అధ్యక్షులు మేడిశెట్టి రవికుమార్ ఫోన్ నెంబర్: 96424 44777
కాజులూరు మండల అధ్యక్షులు: చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు) ఫోన్ నెంబర్ 98492 89999 నెంబర్లకు ఫోన్ చేసి సహాయం పొందగలరని మంత్రి సుభాష తెలిపారు.

## అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

### పవర్ గ్రిడ్ కార్పొరేషన్ డి.జి.ఎం పవన్ కుమార్






**గండేపల్లి (మనసులో మాట ) అక్టోబర్ 28 :** అవినీతి రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పవర్ గ్రిడ్, సూరంపాలెం డీజీఎం పవన్ కుమార్ అన్నారు. అవినీతి అవగాహన వారోత్సవాల ప్రారంభోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు-2025లో భాగంగా ఉద్యోగస్తులకు మరియు కళాశాల,హైస్కూల్ విద్యార్థులకు “విజిలెన్స్: మనందరి సంయుక్త భాద్యత” అనే అంశంపై వివిధ పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గ్రామస్తులకు అవగాహనా సదస్సులు నిర్వహించి జాగృతం చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు ఉద్యోగస్తులందరితో అవినీతి నిర్మూలనపై సమీకృత ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు చిత్రాలేఖనం పోటీలు నిర్వహించారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక



## అధిక వర్షాలపై రైతులకు అవగాహన సదస్సు

**రౌతులపూడి (మనసులో మాట) అక్టోబర్ 28 :** మండలంలోని గుమ్మరేకుల గ్రామంలో ముంధా తుఫాను నేపథ్యంలో పత్తి పంటలో తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి రౌతులపూడి మండల వ్యవసాయ శాఖ అధికారి రెడ్డి ఈశ్వరరావు పత్తి రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల నేపథ్యంలో పత్తి పంట పాడవకుండా ఉండాలి అంటే పొలంలో అధిక నీరు లేకుండా చూసుకోవాలని, పత్తి కాయ దశలో యూరియా ఎకరాకి 30 కిలోలు న్యూ రేట్ ఆఫ్ పొటాషియం సల్ఫేట్ 15 కేజీలతో కలిపి భూమిలోకి వేయాలని రెండు శాతం యూరియా లేదా రెండు శాతం పొటాషియం నైట్రేట్ ఒక శాతం మెగ్నీషియం సల్ఫేట్ కలిపి ఐదు నుండి ఏడు రోజులు మధ్య రెండుసార్లు పిచికారి చేయాలని ఆకుమచ్చ కాయ తెగులు నివారణకు మాంకో జెబ్ 3గ్రాములు లీటర్ నీటితో ఆక్సి క్లోరైడ్ 3 మూడు గ్రాములు లీటర్ నీటితో కలిపి మార్చి మార్చి పిచికారి చేయాలని వ్యవసాయ శాఖ అధికారి రెడ్డి ఈశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుమ్మరేగుల గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మొంథా తుపాన్ నేపథ్యంలో గ్రామాల్లో పరిస్థితులను పరిశీలిస్తున్న తహసిల్దార్ నరేష్




**రౌతులపూడి (మనసులో మాట) అక్టోబర్ 28 :** ముంధా తుఫాను నేపథ్యంలో గ్రామాల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రౌతులపూడి తాసిల్దార్ ఎస్వి నరేష్ నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ ఎస్ వి నరేష్ మాట్లాడుతూ తుఫాను సమయంలో ఎవరూ కూడా అత్యవసరం అయితే తప్ప బయటకు రాకుండా ఉండాలని శిధిలమైన భవనాల కింద చెట్లు కింద ఉండరాదని నరేష్ తెలిపారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలిగిన సంబంధిత కాల్ సెంటర్కు ఫోన్ చేయాల్సిందిగా ప్రజలకు తెలియజేశారు.

## ఏలేరు జలాశయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే సత్యప్రభ



**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 28..** తుఫాన్ ప్రభావం కారణంగా ఏలేశ్వరం పరిసర ప్రాంతాల్లో వర్షాలు కురుస్తుండటంతో, స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ ఈరోజు ఏలేరు జలాశయాన్ని సందర్శించారు. తుఫాన్ ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని, జలాశయ పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించిన ఆమె, అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ఎగువ ప్రాంతాల నుండి భారీ స్థాయిలో వరద నీరు ఏలేరు జలాశయానికి చేరుతోంది. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని, అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యగా దాదాపు 5000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉంది అన్నారు.ప్రజలు లేదా రైతులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని తెలిపారు. తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ప్రభుత్వం అన్ని విభాగాల సమన్వయంతో అప్రమత్తంగా పనిచేస్తోందని, నిరంతర పర్యవేక్షణ జరుగుతోందని ఎమ్మెల్యే వివరించారు. ఎమ్మెల్యేగా తాను స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్నప్పటికీ, అధికారులు కూడా సమయానుసారంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆమె ఆదేశాలు చేశానన్నారు. ప్రజల భద్రత, ఆస్తి రక్షణే మా ప్రభుత్వ ప్రాధాన్యత, అని సత్యప్రభ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.



# ముంథా తుఫాన్ హెచ్చరికలతో కోనసీమ ప్రజల వెన్నులో వణుకు

## 1996 చేదు జ్ఞాపకాలు గుర్తొస్తున్నాయి అంటూ ఆందోళన







**అమలాపురం (మనసులో మాట) అక్టోబర్ 28:** కోనసీమలో 1996 నవంబర్ 6వ తేదీన అప్పట్లో తుఫాను సృష్టించిన బీభత్సం అన్ని విధాలుగా కోనసీమను కుదేలు చేసింది. ఇది జరిగి 29 ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు ముంథా తుఫాన్ కోనసీమ ప్రజలు గుండెల్లో వణుకు పుట్టిస్తుంది. ప్రస్తుతం ముంథా తుఫాన్ కోనసీమ ప్రాంతంలోనే తీరం దాటే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిక ల నేపథ్యంలో కోనసీమ ప్రజలను కలవర పెట్టిస్తుంది.ముంథా తుఫాన్ ప్రభావంతో మంగళవారం ఉదయం నుండి కోనసీమ ప్రాంతంలో భారీ ఈదురుగాలతో కూడిన భారీ వర్షం పడుతుంది. ఈదురుగాళ్లకు కొబ్బరి చెట్లు భారీ వృక్షాలు నేలకొరుగుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ స్థంబాలు పడిపోయి కోనసీమ అంతా విద్యుత్ కు అంత్రాయం ఏర్పడింది. కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఎస్పీ రాహుల్ మీనా తుఫాను ప్రత్యేక అధికారి విజయరామరాజులు అధికారులను అప్రమత్తం చేశారు. కోనసీమ జిల్లా రాజోలు మండలం అంతర్వేది కాకినాడ ఈ మూడు ప్రాంతాలలో ఎక్కడో ఒక చోట ముంతా తుఫాన్ తీరం దాటే అవకాశం ఉన్నందున సముద్ర తీర ప్రాంత మండలాలైన కాట్రేనికోన, ఉప్పలగుప్తం, ఐ పోలవరం ,అల్లవరం, ముమ్మిడివరం ,సఖినేటిపల్లి, రాజోలు మండలాల్లో తీరప్రాంతాల్లో ఉన్న మత్స్యకారులకు తీవ్ర నష్టం ఏర్పడే ప్రమాదం ఉన్నందున వారందరిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు శిధిలమైన ఇళ్లలోనూ పూరి గుడిసెల్లో ఉన్న వారందరినీ ఇప్పటికే అధికారులు తుఫాను పునరావాస కేంద్రాలు తరలించి వారికి భోజన వసతి సదుపాయం ఏర్పాటు చేశారు. ఉదయం నుండి బలమైన ఈదురుగాలి వీయడంతో ఎవరు బయట తిరగవద్దని అత్యవసరమైతే తప్ప బయట రావద్దని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. అయితే బలమైన ఈదురుగాలులు వీచే క్రమంలో విద్యుత్తుకు అంతరాయం ఏర్పడే పరిస్థితిలు ఉన్న నేపథ్యంలో విద్యుత్ అధికారులు క్రేన్ల సహాయంతో విద్యుత్ స్తంభాలు వైర్లు సిద్ధం చేసుకుని ఎక్కడైనా విద్యుత్ అంతరాయం ఏర్పడితే వెంటనే పునరుద్ధరించే ఏర్పాట్లుకు సిద్ధమై ఉన్నారు. కోనసీమ ప్రాంతంలో తుఫాన్ తీరం దాటే అవకాశం పూర్తిగా ఉన్నందున ఎస్డి ఆర్ ఎఫ్ ,ఎన్డి ఆర్ ఎఫ్ బృందాలు అమలాపురం చేరుకున్నాయి. డ్రోన్ కెమెరాల ద్వారా తుఫాను ప్రభావిత ప్రాంతాలను అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ప్రాణ ఆస్తి నష్టం జరగకు ఒడా పటిష్టమైన చర్యలు అధికారులు తీసుకుంటున్నారు. కాలువలు వాగులు వంకలు ఉధృతంగా ప్రవహించే ప్రాంతాలలో ప్రజలు దాటే ప్రయత్నాలు చేయకుండా ఉండాలని కోనసీమ జిల్లాలో 149 సచివాలయ పరిధిలో తుఫాన్ షెల్టర్ జోన్లు ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ రాహుల్ మీనా తెలిపారు. ఈ పునరావాశ కేంద్రంలో బాధితులను తరలించి వారకి భోజన,వసతి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. భారీ హోల్డింగ్లు ఎత్తులో ఉన్న హోల్డింగ్లిలను వెంటనే తొలగించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎవరికైనా అత్యవసరమైతే వెంటనే 112 కు డయల్ చేయాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# అన్ని విధాలా సిద్ధంగా ఉన్నాం

- కార్పొరేషన్ అధికారులు అప్రమత్తంగా ఉన్నారు...
- కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సమీక్ష





**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28 :** మొంథా తుపాను నేపథ్యంలో ఎటువంటి విపత్కర పరిస్థితులన్నైనా ఎదుర్కొనేందుకు రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ అధికారులు సిద్ధంగా ఉన్నారని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) వెల్లడించారు. కార్పొరేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే అక్కడ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నగరంలో ఉన్న 142 కెమేరాలతో పరిస్థితిని అధికారులతో కలిసి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. ఆర్ఎంసీ హెల్ప్‌లైన్ కూడా 24X7 అందుబాటులో ఉందన్నారు. ఇప్పటి వరకు ఏడు ఫిర్యాదులు రాగా మూడు పరిష్కరించారని, మరొక 4 ప్రోగ్రెస్‌లో ఉన్నాయన్నారు. చెట్లు పడిపోవడం, నీరు నిలిచిపోవడం వంటి విషయాలపై ఈ ఫిర్యాదులు వచ్చాయన్నారు. ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్ విభాగాలతో ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటయ్యాయని, ఎటువంటి ఫిర్యాదు వచ్చినా వెంటనే పరిష్కరిస్తారన్నారు. నీట మునిగే ప్రాంతాలు గుర్తించారని, గత రెండ్రోజులుగా ఆయా ప్రాంతాల్లో డిసిల్టింగ్ ప్రక్రియ చేపట్టామన్నారు. హుద్ హుద్ తుపాను సమయంలో మురికినీరు తరలింపునకు గంట నుంచి గంటన్నర వరకు సమయం పట్టేదని, ఇప్పుడు నల్లా చానల్ వద్ద అదనపు మోటార్లు ఏర్పాటు చేయడం, కోటిలింగాల పేట వద్ద కోటిన్నర సీఎస్ఆర్ నిధులతో పంప్ హౌస్ నిర్మాణం, జనరేటర్ ఏర్పాటు చేయడం వల్ల అరగంట లోనే క్లియర్ అవుతోందన్నారు. తుపాను తీరం దాటే వరకు అధికారులతో పాటు కూటమి నాయకులు.. వారికి అందుబాటులో నేను కూడా సిద్ధంగా ఉంటానని తెలిపారు. ఇళ్లలోనే ఉంటూ సురక్షితంగా ఉండాలని సూచించారు. తుపాను తీరం దాటే సమయంలో వీచే తీవ్రమైన గాలుల వల్ల రేకులు ఎగిరిపడటం, చెట్లు, విద్యుత్తు తీగలు తెగిపడటం జరుగుతుందని, అందు వల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ బయటికి రావద్దని ప్రజలకు సూచించారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్, రజక కమ్యూనిటీ హాల్, పందిరి మహాదేవుడు సత్రాల్లో ఎంసీఆర్ ఆధ్వర్యంలో పునరావాస కేంద్రాలు అందుబాటులో ఉన్నాయన్నారు. 150 ఇళ్ల వరకు శిధిల స్థితిలో ఉన్న వాటిని అధికారులు గుర్తించి నోటీసులు ఇచ్చారని, వారు కూడా పునరావాస కేంద్రాలకు వస్తే అన్ని సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. మరొక రెండ్రోజుల వరకు ప్రజలు తమ ఇళ్లలో మంచినీరు, పాలు, బిస్కెట్లు ఇతర నిత్యావరాలు అందుబాటులో ఉంచుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట నాయకులు యాళ్ల ప్రదీప్, తంగెళ్ల బాబీ, కరగాని వేణు, కేలం శ్రీనివాస్, ఆర్ఎంసి అదనపు కమిషనర్ పీవీ రామలింగేశ్వర్ ఇతర అధికారులు ఉన్నారు.

## వినాయక మోటార్స్ బంపర్ డ్రాలో గెలుపొందిన విజేతలకు బహుమతులు



**జగ్గంపేట (మనసులో మాట) అక్టోబరు 28..** జగ్గంపేట శ్రీ వినాయక మోటార్స్, హీరో షోరూమ్ వారి దసరా మరియు దీపావళి డబుల్ ధమాకా ఆఫర్స్ లో భాగంగా వాహనాల కొనుగోలుపై మెగా బంపర్ డ్రా నిర్వహించారు. ఈసందర్భంగా నిర్వహించిన డ్రాలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు.మొదటి బహుమతి రిఫ్రిజి రేటర్ ను గంపల నాగరాజు, రెండవ బహుమతి కూలర్ ను శివకోటి చిన్న వీర్రాజు, మూడవ బహుమతిగా మూడు స్మార్ట్ వాచీలు, నాల్గవ బహుమతి నాలుగు డిన్నర్ సెట్స్, ఐదవ బహుమతిగా ఇయర్ బడ్స్ ను ముఖ్యఅతిథులు మారిశెట్టి సత్యనారాయణ, వినాయక మోటార్స్ అధినేత వెలమర్తి సూర్యచంద్రరమేష్, నక్కిన దొరబాబు, వెలమర్తి దొరబాబు, జ్యోతుల వీరబాబు అందజేశారు. బహుమతులు అందుకున్న కొనుగోలుదారులు ఆనందం వ్యక్తం చేశారు. వినాయక మోటార్స్ వారు వాహనం కొనుగోలులో క్యాష్ డిస్కౌంట్ తో పాటు ఈవిధంగా లక్కీ డ్రా నిర్వహించి ఆకర్షణీయమైన బహుమతులు ఇవ్వడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ శ్రీను, రిటైర్డు ఎస్ఐ సత్యనారాయణ, హీరో షోరూమ్ సిబ్బంది లంక వసంత్, గెద్ద దుర్గాప్రసాద్, సిరిబుల శివ, వెలమర్తి శివప్రసాద్, అయ్యప్ప, మణికంఠ తదితరులు ఉన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి (మనసులోమాట) అక్టోబర్ 28 :** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలంలో మొంథా తుఫాన్ ప్రభావ ప్రాంతాలలో జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పర్యటించారు. ఈ సందర్భంగా రాజుపాలెం వీరవరం గ్రామాలలో వరద ప్రభావం ఎక్కువ గా ఉండే పంట కాలువలను, చెరువులకు రమేష్ పరిశీలించారు. అనంతరం ముక్కొల్లు లో ఏటిపట్టు కాలవ గండి కొట్టడంతో అక్కడికి వెళ్లి పరిశీలించి అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ సైక్లోన్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఈరోజు జన సైనికులతో కలిసి తుఫాన్ ప్రభావిత ప్రాంతాలు వీరవరం రాజుపాలెం ముక్కోల్లు గ్రామాలలో ఉన్న కాలువలను చెరువులను పరిశీలించామని , ఎమ్మార్వో తో ఆర్డీవో తో మాట్లాడి పరిస్థితిని వివరించామని, ముంపు కు గురయ్యే పంట పొలాలకు ప్రభుత్వం తరఫున సాయం అందించాలని అగ్రికల్చర్ ఆఫీసర్ ని కోరామని అన్నారు. అలాగే జగ్గంపేట లో తుఫాన్ పరిస్థితిని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పర్యావేక్షిస్తున్నారు, మేము కూడా మేము పర్యటించిన ప్రాంతాల పరిస్థితిని నెహ్రూకి తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి మండల ఉపాధ్యక్షులు గంధం ప్రభాకర్, జిల్లా ప్రోగ్రామ్ ప్రోగ్రామింగ్ కమిటీ మెంబర్ దేగల విజయ్ కుమార్, రాజపురం జనసేన నాయకులు మండపాక శివ, వీరవరం జనసేన నాయకులు మాదారపు వీరబాబు, మాదార సుబ్బారావు, పులి రంగారావు, ముక్కోళ్లు జనసేన నాయకులు జువ్వల శ్రీను, కాయల మణికంఠ, నాగబోయిన శివ, చిక్కాల కల్కి భగవాన్, బోండా నంది బాబు తదితరులు పాల్గొన్నారు.

# ధైర్యం చెబుతూ.. ప్రజలతో మమేకమై



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 28 :** ముంధా తుఫాన్ కారణంగా కాకినాడకు సమీపంలో ఉన్న ఏటి మొగ దుమ్ములపేట ప్రజలకు సకాలంలో పునరావాసు కేంద్రాలకు తరలించి అధికారులు ప్రాణాపాయ పరిస్థితి నుండి అధికారులు కాపాడారు. ఈ పెను తుఫాను కాకినాడకు మచిలీపట్నం మనకు మధ్య మంగళవారం రాత్రి తీరం దాటే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలోని నివసిస్తున్న మత్స్యకారులను ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగింది. మంగళవారం ఉదయం కాకినాడ పట్టణంలోని ఏటి మొగ దుమ్ములపేట ప్రాంత తుఫాన్ నిర్వాసితులను స్థానిక సూర్య కళామందిర్ ప్రక్కన సిద్ధం చేసిన భోజన పదార్థాలను పునరావాస కేంద్రంలో ఉన్నవారికి కాకినాడ ఎస్పి బిందు మాధవ్ సిటీ ఎమ్మెల్యే కొండబాబు ఎంపీ సానా సతీష్ బాబు వెళ్లి వారందరినీ పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారందరికీ ఎస్పీ బిందు మాధవ్ సిటీ ఎమ్మెల్యే కొండబాబు కాకినాడ ఎంపీ సనా సతీష్ బాబు స్వయంగా వారికి భోజనాలను వడ్డించారు. ముంధా తుఫాన్ కారణంగా ఏ ఒక్కరికి ప్రాణ నష్టం ఉండకూడదనే ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చడంలో భాగంగా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రతి నిర్వాసిత పునరావాస కేంద్రాలను స్వయంగా పరిశీలిస్తూ ఆయా కేంద్రాల్లో ఉన్న నిర్వాసితులకు ధైర్యం చెప్పి మీ వెంట ప్రభుత్వం అండగా ఉందని భరోసా ఇస్తూ ఎటువంటి విపత్కాల పరిస్థితులైన ఎదుర్కొనడానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టిందని వారికి పేరుపేరునా పలకరిస్తూ వివరించడం జరుగుతుంది.

ఇది ఇలా ఉండగా ముంధా తుపాన్ వల్ల మరోపక్క కాకినాడ తీరం వెంబడి గంటకు 40 నుండి 55 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో పాటు అక్కడక్కడ వర్షం కురుస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తుంది. అప్పుడే వర్షం మరికొద్ది సేపట్లోనే ఎండ అలాగే మరికొద్ది సేపట్లో భారీ వర్షం ఇలా ప్రజలతో ముంధా తుఫాను దోబూచులాట ఆడు కుంటుంది. అయినా సరే పట్టు విడవని విక్రమార్కుల్లా జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి జిల్లా ఎస్పీ బిందు మాధవన్. కాకినాడ ఎంపీ సాన సతీష్ బాబు మరో ప్రక్క కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ పిఠాపురం నియోజకవర్గానికి టిడిపి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గానికి వరుకు పిఠాపురం నియోజకవర్గానికి టిడిపి మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ వర్మ అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గానికి వరుపుల సత్యప్రభ, అటు అల్లూరి సీతారామరాజు అటు అల్లూరి సీతారామరాజు నియోజకవర్గంజిల్లా రంపచోడవరం నియోజకవర్గనికి ఎమ్మెల్యేమిరియాల శిరీష ఎమ్మెల్యే జగ్గంపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పెద్దాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప తుని నియోజకవర్గంలో యనమల దివ్య తమ తమ నియోజకవర్ పరిధిలో ఉన్న ఉన్నతాధికారులతో ఆయా నిర్వాసితుల పునారవాస కేంద్రాలను పరిశీలించి వారికి తగిన సహాయ సహకారాలు పూర్తిగా అద్భుతమైన లేదో తెలుసుకుంటూ ప్రజలను ధైర్పరుస్తున్నారు.

ఇది ఇలా ఉండగా ముందా తుఫాను కారణంగా ముందా తుఫాను కారణంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా ఈదురుగాలులు విపరీతంగా వీల్చడంతో మామిడికుదురు మండలం మఖనాపల్లి గ్రామానికి చెందిన వీరమణి అనే మహిళపై తాడిచెట్టు విరిగిపడి మృతి చెందింది అలాగే ఒకటి రెండు చోట్ల చెట్లు విరిగిపడి రెండు కార్లు ధ్వంసం. వీరమణి మృతి చెందిన వార్త వినగానే పి గన్నవరం శాసనసభ్యుడు గిడ్డి సత్యనారాయణ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ హుటా హుట్టేనా ఆ ప్రాంతానికి చేరుకొని వారి కుటుంబానికి సంతాపం తెలుపుతూ ప్రభుత్వం తమకు అండగా ఉంటుందని వారికి భరోసా ఇచ్చారు. ప్రస్తుతం ఉదయం నుండి నాలుగు గంటల వరకు కాకినాడ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లా తూర్పుగోదావరి జిల్లాలలో ముందా తుఫాన్ కారణంగా వర్షంతో పాటు ఈదురు గాలులు విపరీతంగా ఈదురు గాలులు విపరీతంగా వీస్తున్నాయి. కాకినాడ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టు పంప చంద్రబాబునాయుడు సాగర్ సుబ్బారాయుడు సాగర్ తాండవ ప్రాజెక్టులను వాటిని నీటి నిలువ స్థాయిని పరిశీలిస్తూరు. అధికార యంత్రాంగం తో పాటు ప్రజాప్రతినిధులు కూడా ఆయా ప్రాంతాలను సందర్శించి అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రజలకు ధైర్యాన్ని ఇస్తున్నారు.

## తుఫాన్ ప్రభావంతో జిల్లా పోలీసులు అప్రమత్తంగా ఉండాలి

### రోడ్డు కు అడ్డంగా పడిపోయిన చెట్టును క్షణాల్లో తొలగించిన పోలీసులు



**పల్నాడు, అక్టోబర్ 28 (మనసులో మాట) :** మొంథా తుఫాన్ ప్రభావంతో జిల్లా పోలీసులు అప్రమత్తంగా ఉంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఆదేశించారు.జిల్లాలో ఉన్న ప్రధాన చెరువులు, వాగులు, వంతెనలు వద్ద ఆయా పోలీసులు పహారా ఏర్పాటు చేసుకుని గస్తీ కొనసాగించాలని,లోతట్టు ప్రాంతాలు, కృష్ణా పరివాహక ప్రాంతాల ప్రజలను ముందుగానే అప్రమత్తం చేసి. అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా సూచించాలన్నారు.వరదలు, రహదారుల పరిస్థితి, ప్రజలు చిక్కుకుపోయిన ప్రాంతాల పై నిఘా కోసం డ్రోన్ సేవలు సిద్ధంగా ఉంచుకోవాలని,రెవెన్యూ,ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, నీటిపారుదల, విద్యుత్ తదితర శాఖలతో సమన్వయం కొనసాగించాలన్నారు.పిడుగుపాట్లు సంభవించే అవకాశం ఉన్నందున చెట్ల కింద నిలబడరాదని,లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు పోలీస్, రెవెన్యూ శాఖ సూచనలను పాటించి అవసరమైతే జిల్లా యంత్రాంగం సూచనల మేరకు సురక్షిత కేంద్రాలకు వెళ్లాలన్నారు. ఈదురు గాలులు, వర్షాల కారణంగా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు కూలినప్పుడు సంబంధిత శాఖల సమన్వయంతో వెంటనే తొలగించాలని,వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని,శిథిలాలను తొలగించేందుకు జేసిబి లు, ప్రొక్లెయిన్లు... రెయిన్ కోట్లు, తాళ్లు,గొడ్డళ్లు అత్యవసర లైట్లు, బ్యాకప్ పవర్ వనరులు సిద్ధంగా ఉంచాలని, ప్రమాదకర ప్రాంతాలకు ప్రజలు వెళ్లకుండా పహారాలను బలోపేతం చేసి. రహదారులపై చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిన చో వెంటనే తొలగించాలన్నారు. వర్షపు నీరు చేరే కాలనీల లోని ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు సిద్ధంగా ఉండాలని,వర్షాల సమయంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినపుడు వెంటనే డయల్ 100/ 112 లేదా సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. నరసరావుపేట రూరల్ పిఎస్ పరిధిలో సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద రోడ్డుమీద పడిపోయిన చెట్టును క్షణాల్లో నరసరావుపేట రూరల్ ఎస్సై సిహెచ్ కిషోర్ తమ సిబ్బందితో అక్కడికి చేరుకొని జెసిబి సాయంతో ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా చెట్టును రోడ్డు మీద నుంచి తొలగించారు.మొంథా తుఫాను ముగిసే వరకు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాతావరణ శాఖ హెచ్చరికలు నేపథ్యంలో ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు తక్షణ స్పందన సహాయక చర్యలు కోసం జిల్లా యంత్రాంగంతో కలిసి జిల్లా పోలీస్ శాఖ పూర్తిస్థాయి సంసిద్ధంగా ఉందన్నారు అందుకోసం ప్రత్యేక బంధాలు కంట్రోల్ రూమ్ 24 ఐ7 విధానంలో పనిచేసేలా ఏర్పాటు చేశామన్నారు.




## తుపాను ప్రభావిత కుటుంబాల
# పునరావాస చర్యలు

- కొవ్వూరు, రాజమహేంద్రవరం డివిజన్లలో ఏర్పాటైన పునరావాస కేంద్రాలు
- వర్షపాతం, గాలి తీవ్రత వివరాల ఆధారంగా ముందస్తు ప్రణాళికలు
- గ్రామాల వారీగా ముందస్తు సమాచారం ఇప్పటికే అందజేయడం జరిగింది
- జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** మొంథా తుపాను నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 361 కుటుంబాలు, 1193 మంది పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొంథా తుపాను ప్రభావం ఎక్కువగా ఉన్న మండలాల్లో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండి, శిబిరాల్లో తాగునీరు, ఆహారం, వైద్య సేవలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు.


కొవ్వూరు డివిజన్ పరిధిలో మొత్తం 8 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మద్దూరు, కొవ్వూరు, నల్లజర్ల, దూబచెర్ల, ఖండవల్లి, పెరవలి, నిడదవోలు ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలను తాత్కాలిక శిబిరాలుగా మార్చి అవసరమైన సౌకర్యాలను సమకూర్చారు. ఈ కేంద్రాల్లో 264 కుటుంబాలకు చెందిన 912 మంది ప్రజలు ప్రస్తుతం ఆశ్రయం పొందుతున్నట్లు తెలిపారు. తహసీల్దార్లు, మండలాధికారులు వ్యక్తిగతంగా శిబిరాలను పర్యవేక్షిస్తూ అవసరమైన సహాయాన్ని అందిస్తున్నారు.

రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలోని కాతేరు, హుకుంపేట ప్రాంతాల్లో 3 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరాల్లో 97 కుటుంబాలకు చెందిన 281 మంది ప్రజలు తాత్కాలిక నివాసం పొందుతున్నారన్నారు. విద్యుత్తు, పరిశుభ్రత, వైద్య సేవలు, తాగునీటి సరఫరా వంటి సౌకర్యాలను నిరంతరంగా నిర్వహించేలా అధికారులు కృషి చేస్తున్నామన్నారు.

**వర్షపాతం, గాలి తీవ్రత పై ముందస్తు సమాచారం..**

మొంథా తుపాను ప్రభావంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 272 రెవెన్యూ గ్రామాల వారీగా 28, 29 తేదీల్లో నమోదు అయ్యే వర్షపాతం, గాలి తీవ్రత (మీటర్/సెకండ్) వివరాలను మండల స్థాయి అధికారులు ముందుగానే పట్టిక రూపంలో తెలియజేశారన్నారు. ఆ వివరాలను ఆధారంగా చేసుకుని గ్రామ స్థాయిలో తగిన ప్రణాళిక లను రూపొందించాలని కలెక్టర్ కీర్తి చేకూరి సూచించారు. గాలుల తీవ్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో వాతావరణ శాఖ హెచ్చరికలను పరిగణలోకి తీసుకుని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కీర్తి చేకూరి విజ్ఞప్తి చేశారు.

# ప్రజల భద్రతే ప్రథమ లక్ష్యం



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 28..** కాకినాడ తీరం వద్ద మొంథా తుఫాను తీరం దాటుతున్న నేపథ్యంలో నియోజకవర్గ అధికారులంతా అప్రమత్తంగా ఉండాలని తణుకు శాసనసభ్యులు ఆరమిల్లి రాధాకృష్ణ ఆదేశించారు. తుఫాను వల్ల ఎవరూ నష్టపోకూడదనే ఆలోచనతో ఎప్పటికప్పుడు సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నాం అని తెలిపారు. ప్రజల భద్రతే ప్రథమ లక్ష్యంగా పునరావాస కేంద్రాల్లో అన్ని వసతులను ప్రభుత్వం కల్పిస్తోంది. కాబట్టి ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ, అధికారులు ఇచ్చే సూచనలు పాటించవల్సిం దిగా కోరుతున్నాం అని ఎమ్మెల్యే ఆరమిల్లి రాధాకృష్ణ అన్నారు.

# రైతు భద్రతే మా ధ్యేయం

## గొర్రికండి వద్ద ఏలేరు కాలువ గట్టు పనులు పరిశీలించిన - ఎంపీ ఉదయ్ శ్రీనివాస్



**గొల్లప్రోలు (మనసులో మాట), అక్టోబరు 28:** పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు టోల్ ప్లాజా సమీపంలో ఉన్న ఏలేరు ప్రాజెక్టు కాలువ గోరికండి - పిడిందొడ్డు ప్రాంతంలో ఏలూరు ప్రాజెక్టు కాలువ అధిక నీటి ప్రవాహం వల్ల నీటి ఒత్తిడి పెరిగి లాకులు వద్ద గట్టు గండిపడే ప్రమాదం ఉన్న నేపథ్యంలో ఏలూరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ ఊట ఆది విష్ణు ఆధ్వర్యంలో స్థానిక రైతులు కలిసి తాత్కాలిక చర్యగా ఇసుక బస్తాలతో తాత్కాలిక గట్టు వేయడం జరిగింది. ఈ పరిస్థితిని ప్రత్యక్షంగా కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ , డిసిసిబి చైర్మన్ మరియు కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు తుమ్మల రామస్వామి బాబు , మాజీ శాసనసభ్యులు పెండం దొరబాబు లతో కలిసి పరిశీలించారు. కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ రైతులతో మాట్లాడుతూ... ఏలేరు ప్రాజెక్టు నుండి నీటి ప్రవాహం ఎక్కువ అవ్వడం వల్ల గోరికండి-పిడిందొడ్డు వద్ద లాకులకు గండిపడే అవకాశం ఉన్నందున తక్షణ చర్యగా ఇసుక బస్తాలతో తాత్కాలిక గట్టు వేయడం ద్వారా ప్రమాదాన్ని నివారించడానికి చర్యలు చేపట్టం అని. రైతు భద్రతే మా ప్రధాన కర్తవ్యం అని అన్నారు. త్వరలోనే రైతులు కష్టాలు తగ్గేలా, ఏలేరు ప్రాజెక్టు గట్లను శాశ్వతంగా బలపరచే దిశగా చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ ఊటా అదిష్ణు, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ జయకృష్ణ, జనసేన నాయకులు తోలేటి శిరీష, స్థానిక జనసేన నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు ప్రత్యేక ఏర్పాట్లు

## పునరావాస కేంద్రాలను పరిశీలిస్తున్న డిపిఓ రవి కుమార్ జనసేన జిల్లా నాయకుడు పంతం సందీప్



**కాకినాడ( మనసులో మాట) అక్టోబర్ 28..** కాకినాడ జిల్లా లోని కాకినాడ రూరల్ప్రాంతానికి చెందిన వాకలపూడి హై స్కూల్ పురాణవాసకేంద్రం పరిశీలించి డీ. పి. ఓ రవి కుమార్ ఎమ్ డీ ఓ. సతీష్ జనసేన పార్టీ నాయకుడు పంతం సందీప్ బిజెపి పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీ. పి. ఓ రవి మాట్లాడుతూ ముందధా తుపాన్ ప్రభావం సముద్రతీర ప్రాంతాల్లో ఎక్కువగా ఉండటం వలన సూర్యరావుపేట వలసపాకాల వాకలపూడి తూరంగి నేమం దగ్గర ఉన్నా మత్స్యకారులను పురాణవాసగృహాలకు తరలించామన్నారు. కాకినాడ రూరల్ లో 7 పురాణావాస కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు ఇప్పటివరకు మొత్తం 2వేల మందికి వైద్యం సహాయంతో పాటు భోజనాలు ఏర్పాటు చేసామని తెలిపారు. మంగళవారం రాత్రి కి తుఫాన్ తీవ్రత ఎక్కువ ఉండటం వలన మత్స్యకారుల కాలనీ మిగిలినా మత్స్యకారులను పురాణవాస కేంద్రాలకు తరలిస్తామన్నారు జిల్లా కలెక్టర్ షణ్ముఖన్ సగిలి ఇప్పటికప్పుడు ఇక్కడ పరిస్థితి లు అడిగి తెలుసుకుంటున్నారని రవి తెలిపారు. జనసేన జిల్లా నేత పంతం సందీప్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కాకినాడ రూరల్ ముంధా తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఎమ్ ఏల్ ఏ పంతం నానాజీ ఒక వైపు కొన్ని ప్రాంతాల్లో మేము సహాయ చర్యలు తో పాటు పర్యటిస్తున్నా మని చెప్పారు. ఈ తుఫాన్ కారణంగా సూర్యరావుపేట. కాకినాడ రూరల్ మండలంలో ఉన్న వలసపాకాల వాకలపూడి గ్రామాల్లో ఉన్నా మత్స్యకార కుటుంబలకు ఇక్కడ వసతి ఏర్పాటు చేసామని చెప్పారు.సుమారు 2 వేల మందికి ఆహారం వైద్య సదుపాయాలు ఏర్పాటు చేసాము. అంతేకాకుండా ముఖ్యంగా గ్రామం లో ఉన్నా గర్భిణీలకు ప్రత్యేక వసతులు ఏర్పాటు చేసామని తెలిపారు .ఎక్కడ ప్రాణ నష్టం కలుగకూడదు అనే ఉద్దేశ్యంతో కూటమి నాయకులు అందరూ సహాయ సహకారలు అందిస్తున్నామని పంతం సందీప్ పేర్కొన్నారు.

# తాండవ నదీ పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తం




**కోటనందూరు, (మనసులో మాట) అక్టోబర్ 28..** మొంథా తుఫాన్ ప్రభావితంతో తాండవ నది పరివాహక ప్రాంత ప్రజలను అధికారులు, కూటమి నాయకులు అప్రమత్తం చేశారు. తాండవ జలాశయం నుండి 2472 క్యూసెక్కులు నీరు కిందికి విడుదల చేయడం వలన కాకినాడ జిల్లా కోటనందూరు మండలం లో తాండవ నది నీ ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలను పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. మొంథా తుఫాన్ ఉధృతం అవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు వర్షాలు కురిసి మరింత వరదలు పొంగే అవకాశం ఉందని దీన్ని దృష్టిలో పెట్టుకొని గర్భిణీ స్త్రీలను, వృద్ధులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు నాయకులు మాట్లాడుతూ మండలంలో తాండవ నది పరివాహ ప్రాంతము, వెదుళ్ల గెడ్డ కే కొట్టం గ్రామంలో ఉన్న కండి వలన ప్రజలకు నష్టం కలిగే అవకాశం ఉన్నందున ప్రజలందరూ ఈ రెండు రోజులు జాగ్రత్తలు పాటిస్తూ ఉండాలని తెలియజేశారు. అనంత రం వెదుళ్ల గడ్డ, కండి, కోటనం దూరు తాండవ నది ఉధృతులను పరిశీలించారు. ఈ పర్యవేక్షణలో తాసిల్దార్ పివివి సత్యనారాయణ, ఎంపీడీవో పి వెంకటనారాయణ, ఎస్ ఐ టి రామకృష్ణ, ఆర్ఐ గీత, వీఆర్వోలు, కూటమి నాయకులు దంతులూరి చిరంజీవి రాజు, వెలగా వెంకట కృష్ణారావు, బోడపాటి సత్యనారాయణ, ఎల్ ఎస్ ఎన్ మూర్తి, చందక శ్రీను, పంపనబోయిన దొంగబాబు, పడాల సత్యనారాయణ కొరుప్రోలు రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీఓ



**ప్రత్తిపాడు (మనసులోమాట) అక్టోబరు 28...** కిర్లంపూడి మండలం లో ఏలేరు పరివాహక ప్రాంతాలలో తుఫాన్ ప్రభావంతో కాలవలు పొంగి ప్రవహిస్తున్నాయి. కిర్లంపూడి మండల అధికారి శ్రీనివాస్ రెడ్డి, పెద్దాపురం ఆర్డీవో కేసి రమణి. ఏలూరు ప్రాజెక్ట్ చైర్మన్ బస్వా వీరబాబు ఎండిఓ హరికృష్ణ, ఎమ్మార్వో చిరంజీవి ఏలేరు పరివాహక గ్రామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తుఫాన్ ప్రభావం ఏ సమయంలో ఏ విధంగా ఉంటుందో తెలియని పరిస్థితి నెలకొని ఉందని అన్నారు. తుఫాన్ తీరం దాటేటప్పుడు 90 నుండి 120 కిలోమీటర్ల వేగంతో భీకరీ గాలులు వేస్తాయి. ప్రజలందరూ అధికారులకు సహకరించి, తగిన జాగ్రత్తలు తీసుకోనీ అప్రమత్తంగ వుండాలని పెద్దాపురం ఆర్డీవో కెసి రమణి కిర్లంపూడి మండప్రజలకుసూచించారు

# ప్రజలు ఆందోళన చెందవద్దు

- అప్రమత్తంగా ఉండండి
- కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
- తుఫాను ప్రభావంపై నిరంతర పర్యవేక్షణ
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** తుపాను పరిస్థితులు దృష్ట్యా ప్రజలు ఆందోళన చెందవద్దని, అప్రమత్తంగా ఉండాలని రాజమహేంద్రవరం రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మంగళవారం ఒక ప్రకటనలో పిలుపు ఇచ్చారు. ప్రస్తుతం తుఫాను తీరం దాటే సమయంలో గంటకు 100 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తూ, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు సురక్షిత ప్రదేశాలకు వెళ్లాలని ఆయన సూచించారు. ఎమ్మెల్యే గోరంట్ల సమీప బంధువులు మృతిచెందిన కారణంగా అత్యవసరంగా హైదరాబాద్ వెళ్ళాల్సి వచ్చినప్పటికీ, ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ప్రజల భద్రతపై నిరంతర దృష్టి సారించారు. హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, సంబంధిత శాఖల అధికారులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి తుపాను ప్రభావం, వర్షపాతం, గాలుల తీవ్రత, పునరావాస కేంద్రాల ఏర్పాట్ల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజల తరలింపు, అవసరమైన సౌకర్యాలు, సహాయక చర్యలపై సమీక్షించినట్లు తెలిపారు. అందిన వివరాల ప్రకారం, తుపాను ప్రభావిత మండలాల్లో అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని, ప్రతి పునరావాస కేంద్రంలో తాగునీరు, విద్యుత్తు, ఆహారం వంటి అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. ఏవైనా అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు వెంటనే స్పందించేలా ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు, పాడైన ఇళ్లలో నివసిస్తున్న వారు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్షిత కేంద్రాలకు వెళ్లాలని ఎమ్మెల్యే గోరంట్ల ఆ ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. తుపాను సమయంలో అవసరం లేని ప్రయాణాలు చేయకూడదని, స్థానిక అధికారుల సూచనలు తప్పక పాటించాలని సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, మంత్రులు తుపాను ప్రభావాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, కూటమి ప్రభుత్వం ప్రజల భద్రత కోసం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.



# ఏలేశ్వరం అప్పన్నపాలెం వంతెనను పరిశీలించిన ఎమ్మెల్యే సత్య ప్రభ

**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 28 :** ఏలేశ్వరం అప్పనపాలెం వంతెనను ఎమ్మెల్యే సత్యప్రభ మంగళవారం పరిశీలించారు. ఏలేశ్వరం మండలంలోని అప్పనపాలెం వంతెన ఐదు సంవత్సరాల క్రితం వచ్చిన భారీ వరదలకు కూలిపోయింది. అప్పటి నుండి ఇప్పటివరకు సుమారు 50 గ్రాముల ప్రజలు రాకపోకలలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే సత్యప్రభ అసెంబ్లీ వేదికగా ప్రస్తావించడమే కాకుండా, సంబంధిత మంత్రులను స్వయంగా కలిసి వంతెన పునర్నిర్మాణం అవసరాన్ని గూర్చి వివరించారు. తుఫాన్ నేపథ్యంలో ఏలేరు జలాశయం నుండి వరద నీరు విడుదల అవుతుండటంతో, వంతెనపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రెవెన్యూ పోలీస్ అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణపాయ భద్రత అత్యంత ముఖ్యమని, పరిస్థితి పూర్తిగా అదుపులోకి వచ్చే వరకు వంతెన పై ఎటువంటి రాకపోకలను నిలిపివేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ భద్రతా చర్యలు చేపట్టాలని, వంతెన పునర్నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధికారులతో కలిసి వంతెన పరిసర ప్రాంతాలను పరిశీలించి, అవసరమైన భద్రతా ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే వెంటా కూటమి నాయకులు యాళ్ళ జగదీష్ బొద్దిరెడ్డి గోపాలకృష్ణ అలమండ చలమయ్య మూది నారాయణస్వామి చిక్కాల లక్ష్మణరావు ఇంచార్జ ఎమ్మార్వో కే కుశరాజు ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎంపీడీవో సిహెచ్ రవికుమార్ వర్మ జిల్లా ఆర్టికల్చర్ ఆఫీసర్ టీవీ సీరిల్ సిహెచ్ సి అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళన వద్దు అప్రమత్తంగా ఉండాలి

- కోలంక, గొల్లపాలెంలో కూలిన భారీ చెట్లు..
- సహాయక చర్యల్లో పాల్గొన్న మంత్రి సుభాష్



**కాజులూరు (మనసులో మాట) అక్టోబర్ 28 :** తుఫాను ప్రభావంతో ప్రజలు ఆందోళన చెందవద్దని అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం కాజులూరు మండలంలోని తుఫాన్ ప్రభావంతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు ఆయన ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రాణ, ఆస్తి నష్టాన్ని కాపాడడానికి శతవిధాల ప్రయత్నిస్తుందని యుద్ధ ప్రాతిపదికను చర్యలు తీసుకుందన్నారు .భారీగా వీచిన బలమైన గాలులకు రామచంద్రపురం నియోజకవర్గం కాజులూరు మండలం కోలంక, గొల్లపాలెం గ్రామాలతో పాటు అనేక గ్రామాలలో విద్యుత్ వైర్లపై చెట్లు పడిపోవడంతో గ్రామంల్లో భారీ వృక్షాలు నేలకూలాయన్నారు అదృష్టవశాత్తు ఆ సమయంలో అక్కడ ఎవరూ జనసంచారం లేకపోవడంతో ప్రమాదం తప్పిందన్నారు .అదే సమయంలో కోలంక రోడ్లో ప్రయాణిస్తున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అప్రమత్తమై అధికారులను పిలిపించి దగ్గరుండి, చెట్టును తొలగించే కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రి దగ్గరుండి సహాయకచర్య లో పాల్గొనడంతో ఆగ మేఘాల మీద చెట్టును యంత్రాలతో తొలగించారు. అలాగే గొల్లపాలెంలో కూడా చెట్లు కూలడంతో మంత్రి సుభాష్ అధికారులను అప్రమత్తం చేసి దగ్గరుండి సహాయక చర్యలను పర్యవేక్షించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మంత్రి మండలంలోని పలు పునరావాస కేంద్రాలను సందర్శించి ప్రజలకు ధైర్యం చెప్పారు. విపత్కర పరిస్తితులను ఎదుర్కొనేందుకు కూటమి ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని భరోసా ఇచ్చారు. తుఫానుపై అధికారులు ఎవరు నిర్లక్ష్యం వహించరారన్నారు.

## 300 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించిన తాహసిల్దార్



**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 28:** ముంథా తుఫాన్ నేపథ్యంలో అయినవిల్లి మండలం తాహసిల్దార్ విద్యాపతి ఎంపీడీవో సరోవర్లు తో పాటు ప్రత్యేక అధికారి మంగళవారం ఉదయం నుండి మండలంలో పూరి గుడిసెలు శిథిలావస్థలో ఉన్న ఇల్లుల్లో నివాసం ఉంటున్న వారిని గుర్తించి సుమారు 300 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు .మండలంలో సిరిపల్లి, నేదునూరు ,వీరవల్లి పాలెం, కొండకుదురు, తొత్తర మూడి ,పొట్టిలంక గ్రామాల్లో ఉన్న వారిని పునరావాస కేంద్రాలకు తరలించారు. వారందరికీ ఉచిత భోజనం వసతి సదుపాయం కల్పించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విద్యాపతి మాట్లాడుతూ ప్రస్తుతం ముంథా తుఫాన్ కోనసీమ ప్రాంతంలోనే తీరం దాటుతుందని అధికారుల హెచ్చరికలతో భారీ ఈదురుగాళ్లు వీస్తున్నాయన్నారు. దీంతో భారీ వృక్షాలు ,కొబ్బరి చెట్లు విద్యుత్ స్తంభాలు నెలకూలుతున్నాయన్నారు .ఎవరు బయట తిరగొద్దని బలమైన గాలులు వలన ప్రాణ ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున అందరూ జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## తుఫాన్ బాధితులకు అన్ని సదుపాయాలు కల్పించాలి



**తణుకు (మనసులో మాట) అక్టోబర్ 28..** తుఫాన్ పునరావాస బాధితులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీవీ. ప్రతాప్ పట్టణ కార్యదర్శి ఏ. అజయ కుమారి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక బాయ్స్ హైస్కూల్లో ఉన్న ముంధా తుఫాన్ బాధితులను సిపిఎం పరామర్శించి వివరాలు తెలుసుకొని, బాధితులకు బన్స్, బిస్కెట్స్, ఫ్రూటీ, వేరుశనగ ఉండలు 130 మందికి సిపిఎం పట్టణ కమిటీ పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రతాప్, అజయ కుమారి లు మాట్లాడుతూ ముంధా తుఫాన్ బాధితులు పట్ల ప్రభుత్వం అన్ని రకాలుగా జాగ్రత్త లు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి విపత్తు నేపథ్యంలో బాధితులకు ప్రతీ ఒక్కరూ అండదండలు అందించాలని అన్నారు. పునరావాస కేంద్రాలకు రాని బాధితులకు కూడా సహాయం ప్రభుత్వం చేయాలని అన్నారు.బాధితులకు రేషన్, బట్టలు, ఆర్థికంగా కూడా ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో సిపిఎం సీనియర్ నాయకులు గార రంగారావు, గుబ్బల గోపి, కె. నాగరత్నం, అంబటి రామకృష్ణ, యర్రా రాజ్యలక్ష్మి, పి. హర్షిత తదితరులు పాల్గొన్నారు.



# నేడు పాఠశాలలు, కాలేజీలకు సెలవు

**పల్నాడు, అక్టోబర్ 28,(మనసులో మాట):** పల్నాడు జిల్లాలో 29వ తేదీ బుధవారం జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు,అంగన్‌వాడీ పాఠశాలలు,కళాశాలలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ప్రకటన ద్వారా తెలిపారు.మొంథా తుఫాన్ కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా నివారించే ఉద్దేశంతో జిల్లాలోని అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు గురుకుల పాఠశాలలు,కళాశాలలు ఇతర విద్యాసంస్థలు అన్నింటికి రేపు సెలవు ప్రకటించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.

## కోలాహలంగా సుబ్రహ్మణ్యస్వామి నూతన ఆలయ ప్రతిష్ఠా మహోత్సవం



పెదపూడి, (మనసులో మాట) అక్టోబర్ 28: మండల కేంద్రమైన పెదపూడి కావమ్మ చెరువు వద్ద సుబ్రహ్మణ్యస్వామి నూతన ఆలయ పునః ప్రతిష్ఠ మహోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. స్వామి వారి ఆలయం శిథిలం కావడంతో నూతన ఆలయ ధర్మకర్తలు ధర్మ కర్తలుభక్తులు గ్రామస్తులు నిర్వహించారు. వేద పండితులు చెరుకూరి రామనాథ కాశ్యపశర్మ, అర్చకులు సత్యానంద స్వామి ఆధ్వర్యంలో శ్రీవల్లి దేవసేన సమేత కుమార సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలను ప్రారంభించారు. ధాన్యాధివాసం సయ్యాధివాసం, జలాది వాసు, హోమ పూజలతో సుబ్రమణ్య ప్రతిష్ఠ వేడుకలు ప్రారంభమయ్యాయి. కాకర సాయిబాబు, నూనె వెంకటేశ్వరరావు, కొండేటి వీరరాఘవులు, గ్రామస్తులు, పరిసర గ్రామాలు భక్తులు పాల్గొన్నారు.

## మండపేట పట్టణంలో కూలిపోయిన చెట్లు.. విద్యుత్ స్తంభాలు..



**మండపేట(మనసులో మాట) అక్టోబర్ 28...** తుఫాన్ ప్రభావం తో మండపేట లో ఈదురు గాలులకు చెట్లు పడిపోయాయి. కొన్ని చోట్ల విద్యుత్ స్తంభాలు పడ్డాయి. మరికొన్ని చోట్ల వైర్లు తెగిపడ్డాయి. దీంతో ఉదయం నుండి మొత్తం మండపేట లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.బురుగుంట చెరువు వద్ద భారీ చెట్టు కూలిపోయింది. ఇది విద్యుత్ లైన్ పై పడింది. నేలటూరు రోడ్ లో విద్యుత్ స్తంభం నెలకొరింది. ఇలా చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి. ఈ నేపద్యంలో విద్యుత్ ఉద్యోగులు విద్యుత్ పునరుద్ధరణ కు శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారు. మెయిన్ లైన్ లో కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోవడం తో ఇక విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. తుఫాన్ తీరం దాటే సమయం మరింత వేగంగా గాలులు వీచే అవకాశం ఉంది.దీంతో విద్యుత్ సరఫరా మరో 24 గంటల కు పైగా సమయం పడుతుందని అధికారులు చెబుతున్నారు.

# అన్నదాతలో తుపాను వణుకు..

- పలుచోట్ల వాలిపోయిన వరిచేలు
- పంట చేతికి వచ్చే సమయానికి ముంచుకొస్తున్న తుఫాను
- ఏలేరు వరద పెరిగితే మరింత నష్టం..





**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 28.** మొంథా తుపాను ప్రభావంతో పిఠాపురం నియోజకవర్గం లో కురుస్తున్న భారీ వర్షాలతో రైతులు వెన్నులో వణుకు పుడుతుంది. తీవ్ర వర్షం రైతులను కలవరపెడుతుంది, ఖరీఫ్ పంట చేతికొస్తున్న సమయంలో ఈదురు గాలులు తో కూడిన భారీ వర్షంతో కోత దశకు వచ్చిన వరి పొలాలు దెబ్బతింటాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, సోమవారం ఉదయం నుండి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వానలకు లోతట్టు ప్రాంతాలలో గల వరి పొలాలన్నీ పాక్షికంగా మునిగాయి, పిఠాపురం మండలం నరసింగపురం, జములపల్లి, గోకివాడ, రాపర్తి గ్రామాలలో పాక్షికంగా పొలాలు మునగడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు, రాయవరం, జగపతి రాజపురం గ్రామాలలో పలుచోట్ల ఏపుగా ఎదిగిన వరి కంకులు నేలవారాయి, మరో రెండు రోజులు వానలు కురుస్తాయి అన్న సమాచారం మరింతగా రైతులను కలవర పెడుతుంది, తుఫాను హెచ్చరికల నేపథ్యంలో కురుస్తున్న వర్షాలకు పాక్షికంగా తమ పొలాలు మునిగిపోయాయన్నారు. ఏలేరు ప్రాజెక్టు ద్వారా నీటిని దిగువకు విడుదల చేస్తే గొరిఖండి కాలవ మరింత ఉధృతంగా ప్రవహిస్తుందన్నారు, గొరిఖండి కాలువకు వరద ఉధృతి పెరిగితే పొలాలు పూర్తిగా మునిగి తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, పది పదిహేను రోజులలో వరి పంట కోతకు వచ్చే దశలో ఉందని రెండు మూడు రోజులపాటు కల్లాలలో నీరు నిల్వ ఉంటే గింజ ముదరదని కవ్వ(పొల్లుగా) మారి దిగుబడి తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు, ఒక్కొక్క ఎకరానికి 25వేలు దాకా పెట్టుబడి పెట్టామంటూ, అంతా సవ్యంగా సాగితే ఒక్కో ఎకరానికి 30 నుండి 35 బస్తాల దిగుబడి వచ్చే అవకాశం ఉందని అలా కాకుండా వరద నీరు మరింత పెరిగితే దిగుబడి సగానికి పడిపోతుందన్నారు, ఆరుగాలం కష్టపడి చేసిన వ్యవసాయం చేతికందే సమయంలో తుఫాను కారణంగా రైతుకు కన్నీరు మిగులుతుందని ఆవేదన వ్యక్తం చేశారు, తుఫాను కారణంగా పొలాలు మునిగితే ప్రభుత్వమే ఆదుకోవాలని లేకపోతే రైతులు వాపోయారు.

> ఒక్కో ఎకరానికి పాతిక (25)వేలు వరకు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేస్తున్నాం. మొదట్లో యూరియా కొరతతోతీవ్ర ఇబ్బందులు పడ్డాం, ఇప్పుడు తుఫాను ప్రభావంతో ఈదురుగాలలకు పొలాలు నేల వారుతున్నాయి, ఐదు ఎకరాల పొలానికి గాను రెండు ఎకరాల పొలం వాలిపోయింది నష్టం వచ్చేలా ఉంది, ఏలేరు వరద వస్తే మరింత ముప్పు ఉంటుంది, ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి.
>
> **రైతు : మాదేపల్లి శ్రీను,**
> **రాయవరం గ్రామం పిఠాపురం మండలం.**



# నిర్మానుష్యంగా మారిన రామచంద్రపురం

## ముందస్తు చర్యల్లో అధికార యంత్రాంగం - నిలిచిపోయిన ఆర్టీసీ బస్సులు



**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 28:** తుఫాను నేపథ్యంలో ఇటువంటి పరిస్థితులైన ఎదుర్కొనేందుకు రామచంద్రపురం డివిజన్ అధికారులు ముందస్తు చర్యలు తీసుకున్నారు దీంతో రామచంద్రపురం పట్టణంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి నిర్మాణంగా మారింది. మున్సిపల్ రెవిన్యూ పోలీస్ అధికారులు తుఫాన్ నేపథ్యంలో ఎటువంటి దుర్ఘటనలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా పట్టణం లో రోడ్డు కి ఇరువైపుల ప్రమాదకరంగా ఉన్న చెట్లు కొమ్మలను తొలగించారు. మంగళవారం మధ్యాహ్నం నుంచే షాపులు మూయించి వేశారు. ఆర్టీసీ బస్ సర్వీస్ లను సాయంత్రం నుంచి నిలిపివేశారు. రామచంద్రాపురం లో మంగళవారం సాయంత్రం నుంచి తుఫాన్ ప్రభావం మొదలయ్యింది. వీధురు గాలులతో కూడిన వర్షం కురుస్తుంది. రాత్రి చీకటి పడే సమయానికి మరింత అధికమయ్యింది. అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకోవడం తో ప్రజలు ఇళ్లకే పరిమితం అయ్యారు. పాఠశాలలు మూసివేయడం తో పాటుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు కూడా త్వరగా కార్య కార్యకలాపాలు ముగించి వేసి కార్యాలయాలు ముసి వేశారు.

# రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ లో 'అమృత సంవాద్'

## -వికసిత్ ఆత్మ నిర్భర్ లో భాగంగా..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** వికసిత ఆత్మనిర్భర్ లో భాగంగా మంగళవారం అమృత సంవాద్ కార్యక్రమాన్ని నగరంలోని ప్రధాన రైల్వే స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఎన్ ముత్యాలరావు మాట్లాడుతూ స్టేషన్ అభివృద్ధి కార్యక్రమలు, తమ దృష్టికి వచ్చిన అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. స్టేషన్ లో మెడికల్ షాప్ ఉండాలని ఈ సందర్భంగా బీజేపీ నేతలు సూచించారు. అలాగే ప్లాస్టిక్ రహిత స్టేషన్ గా ఉంచాలని ప్రతి ఒక్కరికి చేతి సంచులు అందజేశారు. కార్యక్రమంలో స్టేషన్ మాస్టర్ రంగనాథ్, సీటీఐ చంద్రమౌళి, ఎండీ కే వల్లీ, సీసీఐ కళ్యాణ్ కుమార్, హెచ్ఐ రోహిత్, డీఆర్యూసీ మెంబర్స్ విశ్వనాధ శర్మ, కొయ్యన కుమారి, రైల్వే స్టేషన్ అడ్వైజరీ బోర్డు మెంబరు నాయీబ్రాహ్మణ రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టరు యానాపు ఏసు, సభ్యులు పోతురాజు సుబ్రహ్మణ్యం, భోజి హరిరాం, బండి సత్య ప్రసాద్, కే రామకృష్ణ, చింతపల్లి సతీష్, ఎం పరశురాం, పైబోయిన సురేంద్ర కృష్ణమాచారి, తంగెళ్ళ శ్రీనివాస్, కే సురేష్ పాల్గొన్నారు.

# ఆందోళన లో ప్రజలు... అప్రమత్తం చేస్తున్న అధికారులు





**ముమ్మిడివరం (మనసులో మాట) అక్టోబరు 28 :** మొంథా తుఫాన్ కారణం గా డా. బీ. ఆర్ అంబేద్కర్.కోనసీమ జిల్లా ప్రజలు తీవ్రమైన భయందోళన లో ఉన్నారు. 1996 నాటి పెను తుపాన్‌ను గుర్తుచేసుకొని కోనసీమ వాసులు భయాందోళన చెందుతున్న పరిస్థితి. జిల్లాలోని సముద్ర తీరంలో ఉన్న 34 గ్రామాలు సహా కచ్చా ఇల్లు, పూరి గుడిసెల్లో ఉన్నవారిని తుపాన్ పునరావాస కేంద్రాలకు అధికార యంత్రాంగం తరలిస్తోంది. దాదాపు 6 వేల మందిని తరలించేందుకు 120 పునరావాసు కేంద్రాలు ఏర్పాటు చేవారు. అమలాపురం, సఖినేటిపల్లిలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు మోహరించాయి. ఎక్కడైనా ఘటన జరిగితే 30 నిమిషాల్లో చేరుకునేలా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయి. కాట్రేనికోన, అల్లవరం, ఉప్పలగుప్తం, ఐ.పోలవరం, మలికిపురం, సఖినేటిపల్లి, మండలాల్లో తీర ప్రాంత మత్స్యకారులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. అంతర్వేది పల్లిపాలెం మినీ ఫిషింగ్ హార్బర్ వద్ద బోట్లను నిలిపివేశారు మత్స్యకారులు. మలికిపురం మండలం కేశనపల్లి తుపాన్ షెల్టర్‌లో మత్స్యకారుల ఎంతా ఆశ్రయం పొందుతున్నారు. తుపాన్ సహాయక చర్యలను ప్రత్యేక అధికారి వి.విజయ రామరాజు, జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. పునరావస కేంద్రాల్లో ఆహారం తయారీ, వసతి, వైద్యశిబిరం తదితర ఏర్పాట్లు చేసి ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా చూస్తున్నారు. అలానే ముమ్మిడివరం మండలం లో 25 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయగా అందులో 13 పునరావాస కేంద్రాలలో సుమారుగా 496 మందిని తరలించారు. మండలం లో 700 తాటాకిళ్లు గుర్తించారు. భారీ గాలులు వీయడం తో సుమారుగా 15 కరెంటు స్థంభాలు నెలకొరిగాయి. ముమ్మిడివరం ప్రత్యేక అధికారి బి. గౌతమ్, తహాసీల్దార్ టీ. సుభాష్, ఎంపీడీఓ దీక్షతులు పునరావాస కేంద్రాలను పరిశీలించి, సమీక్ష చేశారు. ఆయా గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, వీఆర్ ఓ లు దగ్గరుండి మరీ తమ బాధ్యతలలో చురుగ్గా పాల్గొంటున్నారు.



# నగరంలో సిపిఎం బృందం పర్యటన

## ప్రమాదకరంగా డంపింగ్ యార్డ్ ప్రాంతం

## సిపిఎం విన్నపంతో 2 రోజులు డంపింగ్ నిలిపివేస్తామన్న అధికారులు

కాకినాడ(మనసులో మాట), అక్టోబర్ 28: తుఫాను నేపథ్యంలో కాకినాడ నగరంలో వివిధ ప్రాంతాల్లో సిపిఎం పర్యటనలో భాగంగా సంజయ్ నగర్ లో గల డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని సిపిఎం బృందం మంగళవారం ఉదయం పరిశీలించింది.

ఈ సందర్భంగా సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు మాట్లాడుతూ సంధ్యా నగర్ డంపింగ్ యార్డ్ కి ఒకే మార్గం ఉండడంవల్ల డంపింగ్ యార్డ్ చెత్త పేరుకుపోవడం వల్ల వాహనాలు రాకపోకలు చాలా ఇబ్బందికరంగా ఉన్నాయని తెలిపారు. వర్షాలకు బురదగా ఆ ప్రాంతమంతా వాహనాలు లోపలికి వెళ్లడానికి సరైన మార్గం లేక గంటల తరబడి సంజయ్ నగర్ రోడ్డులో వేచి ఉండాల్సి వస్తుందన్నారు. వాహనాల నుండి చెత్తని డప్పు చేసే సమయంలో డ్రైవర్లు వర్కర్లు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని నగన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వారు, కమిషనర్ మరియు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్లకు తెలియజేయగా వారు సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వి చరణ్ స్వయంగా పలివెల వీరబాబు కి ఫోన్ చేసి మంగళవారం , బుధవారం డంపింగ్ యార్డ్ కు వాహనాలు రాకుండా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. అధికారుల స్పందనకు ధన్యవాదాలు తెలియచేస్తూ తుఫాన్ సందర్భంగా ప్రజలు రక్షణతో పాటు ప్రజల్లో భాగమై క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న సిబ్బంది క్షేమం కూడా అధికారులు చూడాలని కోరుతున్నామన్నారు. సిపిఎం నగర కమిటీ సభ్యులు కె. సత్తిరాజు, మలక వెంకటరమణ లతో పాటు మేడిశెట్టి వెంకటరమణ, టి. రాణి తదితరులు ఈ పర్యటనలో పాల్గొన్నారు.

# మొంథా తుపాను నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- కమిషనర్ రాహుల్ మీనా
- ముందస్తు చర్యలపై యంత్రాంగానికి దిశానిర్దేశం



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** మొంథా తుపాను హెచ్చరికల నేపథ్యంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని రాజమహేంద్రవరం నగర పాలక కమిషనర్ రాహుల్ మీనా సూచించారు. మంగళవారం అన్ని విభాగాల అధికారులు, సచివాలయ సిబ్బందితో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాబోయే రెండు, మూడు రోజుల్లో తుపాను పరిస్థితిని అంచనా వేసుకుని తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలన్నారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ చిన్న సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ముఖ్యంగా విద్యుత్తు సరఫరా సహా అన్ని కీలక వ్యవస్థలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదకర హోర్డింగులను వెంటనే తొలగించాలన్నారు. కూలిన చెట్లను తొలగించడంతో పాటు అవసరమైన చోట చెట్ల కొమ్మలను కత్తిరించాలన్నారు. కంట్రోల్ రూమ్ (9494060060) నెంబరు 24 గంటలూ పనిచేయాలన్నారు. అలాగే పునరావాస కేంద్రాలలో తగిన ఆహారం, త్రాగునీరు, విద్యుత్తు, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని.. ప్రభుత్వ సహాయక చర్యలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ రాహుల్ మీనా కోరారు.

# జిల్లాలో పలు ముఖ్య ట్రైన్లు రద్దు



**సామర్లకోట, (మనసులో మాట) అక్టోబర్ 28...** బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాను ప్రభావంతో జిల్లా మీదుగా నిర్వహించే పలు ముఖ్యమైన ట్రైన్లను దక్షిణ మధ్య రైల్వే అధికారులు రద్దు చేసినట్లు సామర్లకోట స్టేషన్ సూపర్డెంట్ రమేష్ మంగళవారం తెలిపారు. జాతీయస్థాయిలో 40, ప్రధానంగా పది ట్రైన్లను రైల్వే శాఖ రద్దు చేసిందన్నారు. తుఫాన్ భారీ వర్షాల కారణంగా కొన్ని ట్రైన్లు ఏడు గంటలు, మరికొన్ని ట్రైన్లు 12 గంటలు ఆలస్యంగా నడుస్తున్నట్లు రమేష్ వివరించారు. ట్రైన్ల రద్దు, దారి మళ్లింపు, రీ షెడ్యూల్ తదితర అంశాలపై సమీప రైల్వే స్టేషన్ లో ప్రజలు ప్రయాణికులు సంప్రదించాలని కేసులు సూపర్డెంట్ రమేష్ కోరారు.

# రేపు మండపేట కౌన్సిల్ సాధారణ సమావేశం



**మండపేట (మనసుల మాట) అక్టోబర్ 28..** మండపేట పురపాలక సంఘం కౌన్సిల్ సాధారణ సమావేశం ఈ నెల 29 బుదవారం నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. బుదవారం ఉదయం 11 గంటల కు సమావేశం నిర్వహిస్తారు. ఎక్స్ అఫిషియో సభ్యులు ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఈ సమావేశానికి హాజరు కానున్నారు. మొత్తం 31 అంశాల అజెండా పై చర్చించనున్నారు. పలు అభివృద్ధి పనులు, టెండర్ లు, మునిసిపల్ షాప్ లీజు లు తదితర అంశాలపై చర్చించనున్నారు.

# ఈ నెల 30న కౌన్సిల్ సమావేశం

**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 28:** రామచంద్రపురం పురపాలక సంఘ కౌన్సిల్ సమావేశం ఈ నెల 30న 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పురపాలక సంఘ కౌన్సిల్ హాల్ నందు జరిగే ఈ సాధారణ సమావేశానికి కౌన్సిల్ సభ్యులు అధికారులు కోఆప్షన్ సభ్యులు హాజరుకావాలని కోరారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక



## సాధనాల శివ భగవాన్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ తోట

**మండపేట (మనసులో మాట) అక్టోబర్ 28..** మండపేట వైసిపి నాయకుడు సాధనాల శివ భగవాన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆయనను రాజమహేంద్రవరం స్మార్ట్ ఆసుపత్రి లో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఈ నేపద్యంలో సాధనాల శివ భగవాన్ ను రాజమండ్రి స్మార్ట్ హాస్పిటల్ లో మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, ఆయన తనయుడు తోట పృద్వి రాజ్ పరామర్శించారు. ప్రమాద వివరాలు, ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు వెంట వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### పల్నాడు జిల్లా బిజెపి అధ్యక్షులు ఏలూరి శశికుమార్



**పల్నాడు, అక్టోబర్ 28,(మనసులో మాట):** మొంథా తుఫాను ముంచు కొస్తున్న నేపథ్యంలో, తుఫాను ప్రభావిత ప్రాంతాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ఏలూరు శశికుమార్ విజ్ఞప్తి చేశారు. తుఫాను కారణంగా సంభవించే ఆస్తి, ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు అధికారులు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అవసరమైన చర్యలు తీసుకునేందుకు. టోల్ ఫ్రీ నంబర్లకి కాల్ చేసి సహాయక చర్యలు పొందాలని వర్షాలు కురిసే సమయంలో ఎవరూ బయటకు రావొద్దని శశి కుమార్ ప్రజలను కోరారు. అధికారులు, విపత్తు నిర్వహణ సిబ్బంది ఇచ్చే సూచనలను తప్పక పాటించాలని తమ ప్రయాణాలను రద్దు చేసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం స్టేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 112, 1070 ట్రోల్ ఫ్రీ నెంబర్ 18004250101 సంప్రదించాలని సూచించారు.

## పునారావాస కేంద్రాలలో 6070 మంది బాధితులు



**తాళ్లరేవు(మనసులో మాట), అక్టోబరు 28:** మొంథా తుపాను నేపథ్యంలో మండలంలో ఏర్పాటు చేసిన 25 పునరావాస కేంద్రాలలో 6070 మంది తుపాను బాధితులు చేరినట్లు తహసీల్దార్ పితాని త్రినాధరావు తెలిపారు. తీర ప్రాంత మత్స్యకార గ్రామాలతోపాటు మిగిలిన గ్రామాల్లో సైతం లోతట్టు ప్రాంతాల బాధితులను, అదేవిధంగా కచ్చా ఇల్లు, శిథిల స్థితికి చేరిన భవనాల్లో నివసించేవారిని సైతం అధికారులు పునారావాస కేంద్రాలలోకి తరలించారు. బాధితులందరికీ, అల్పాహారం, భోజన ఏర్పాట్లు చేసినట్లు డిప్యూటీ తహసీల్దార్ సూరిబాబు తెలియజేసారు. పునరవాస కేంద్రాల్లో ఏర్పాటులను అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధుర్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు స్థానిక కూటమి నాయకులు పర్యవేక్షిస్తున్నారు.

## మొంథా తుపాను తో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ప్రత్యేక చర్యలు

### ఇన్చార్జ్ మంత్రి అచ్చం నాయుడు

### తుఫాన్ ఏ ప్రాంతంలో తీరం దాటుతుందో అధికారులకే అంతు చిక్కడం లేదు





**అమలాపురం (మనసులో మాట) అక్టోబరు 28:** ప్రకృతి వైపరీత్యాలను ఎవరు ఆపలేమని అవి వచ్చిన తర్వాత ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం మే మన ముందున్న కర్తవ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖామాత్యులు జిల్లా ఇన్చార్జి మంత్రి కింజరపు అచ్చం నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ముంథా తుఫాన్ కోనసీమలోని తీరం దాటే అవకాశం ఉన్నందున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను గత మూడు రోజుల నుండి అప్రమత్తం చేస్తున్నారన్నారు. విశాఖపట్నంలో వచ్చిన ఉదుత్ తుఫాను కూడా అప్పట్లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి ఆయన ఆ విపత్తును సమర్ధవంతంగా ఎదుర్కొన్నారని ప్రస్తుతం ముత్తా తుఫాన్ ప్రభావం ఎలా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమర్థవంతంగా ఎదుర్కొంటారని మంత్రి అన్నారు. నరసాపురం -రాజోలు మధ్య రాత్రి 6 నుండి 8 గంటల మధ్యలో తుఫాన్ తీరం దాటుతుందనే వాతావరణ అధికారుల హెచ్చరికల నేపథ్యంలో అధికారులను అప్రమత్తం చేయడం జరిగిందన్నారు .తుఫాను ప్రభావం అత్యధికంగా విద్యుత్ రంగం పై ఉంటుందని దీనివలన ఎటువంటి అంతరాయం ఏర్పడినా వెంటనే విద్యుత్ ను పునరుద్ధరించడానికి ఇతర జిల్లాల నుండి 600 మంది విద్యుత్ సిబ్బందిని కోనసీమ జిల్లాకు రప్పించడం జరిగిందన్నారు .అలాగే ఎన్డీఆర్ బృందాలను కూడా సిద్ధం చేశామన్నారు. తుఫాన్ ప్రభావం వల్ల తీరప్రాంతాలలో ఉన్న మండలాల్లో ప్రజలు పునరావస కేంద్రాలకు తరలించేందుకు జిల్లాలో సుమారుగా 6వేల మందిని తరలించాలనే అంచనా వేయగా ఇప్పటికి 5వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించడం జరిగిందన్నారు. ఎవరైనా పునరావాస కేంద్రాలకు రాకపోతే వారిని పక్కనున్న భవనాలకు తరలించే ఏర్పాట్లుచేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. ఈ విషయంలో ప్రజలు కూడా సహకరించాలని మంత్రి పేర్కొన్నారు .సాయంత్రం 6 గంటల నుండి 8 గంటల లోపు నరసాపురం- రాజోలు మధ్యలో తుఫాన్ తీరం దాటుతుందనే సమాచారం మేరకు సాయంత్రం ఐదు గంటల నుండి ఎవరు బయట తిరగకుండా చర్యలు చేపట్టాలని పోలీసులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. పునరావాస కేంద్రాల వద్ద ఉచిత భోజనాలు వసతి ఏర్పాట్లు చేసామని ఆ ప్రాంతాల్లో విద్యుత్ లేకపోతే జనరేటర్ ద్వారా వారికి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేసామని మంత్రి పేర్కొన్నారు. అయితే ఈ తుఫాన్ నేపథ్యంలో జిల్లాలో దురదృష్టమైన సంఘటన ఒకటి చోటుచేసుకుందని తాడిచెట్టు విరిగిపడి ఒక మహిళ మృతి చెందడం బాధాకరమైన సంఘటన అని ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు చేపడుతున్నారని మంత్రి పేర్కొన్నారు. అదేవిధంగా తుఫాన్ ప్రభావం వలన వ్యవసాయరంగానికి నష్టం జరుగుతుందని అయితే కొంతవరకు నష్టం జరిగినా తిరిగి పంటను పండించే క్రమంలో అంచనా వేయడానికి ఆచార్య ఎన్జీరంగా విశ్వవిద్యాలయం నుండి కొంతమంది శాస్త్రవేత్తలను రప్పించడం జరిగిందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం ముంథా తుఫాన్ మచిలీపట్నానికి 70 కిలోమీటర్లు విశాఖపట్నంకి 250 కిలోమీటర్లు కాకినాడ తీరానికి 150 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృత ఉందని గంటకు 18 కిలోమీటర్లు వేగంతో కలుగుతుందని వాతావరణ అధికారులు ఇచ్చిన హెచ్చరిక నేపథ్యంలో మంగళవారం రాత్రికి తుఫాన్ తీరం దాటే అవకాశం ఉండకపోవచ్చు అని కొంతమంది అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఈ ముంథా తుఫాన్ ఏ ప్రాంతంలో తీరం దాటుతుందో ఎవరికి స్పష్టత లేకుండా అది దిశ మార్చుకుంటూ వస్తోంది. ఈ తుఫాన్ తన దిశను మార్చుకుంటూ ఏ ప్రాంతంలో తీరం దాటుతుందో పూర్తిగా అధికారులు చెప్పలేకపోతున్నారు.

## పెద్దాపురంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన



**పెద్దాపురం (మనసులో మాట) అక్టోబర్ 28:** పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప మంగళవారం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన నిర్వహించారు. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్న తరుణంలో పెద్దాపురం పరిధిలో ఏలేరు కాలువ ప్రాంతాన్ని, సామర్లకోట పట్టణంలో రాజీవ్ గృహకల్ప, జగనన్న కాలనీ, పిఠాపురం రోడ్డు టిడ్కో కాలనీ ప్రాంతాలను ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప పరిశీలించారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితి వస్తే పునరావాస కేంద్రాలకు తరలిరావాలని కోరారు. వెంకటకృష్ణరాయపురం వద్ద గోదావరి కాలువ గట్లను కూడా ఎమ్మెల్యే చినరాజప్ప పరిశీలించారు. బడుగు శ్రీకాంత్, అడబాల కుమారస్వామి, పడాల వీరబాబు, నిమ్మకాయల కిరణ్, కంటే జగదీష్ మోహన్, నిమ్మకాయల రంగనాథ్, అరుణ్ వంశి, మున్సిపల్ కమిషనర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు

## గాడిమొగ పునరావాస కేంద్రాన్ని సందర్శించిన అధికారులు



**తాళ్లరేవు (మనసులో మాట), అక్టోబరు 28:** తుపాను బాధితులను సమీపంలోని పునరావాస కేంద్రాల్లోకి చేర్చే బాధ్యత స్థానిక నాయకులు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్, జిల్లా ఎస్పీ బిందుమాధవ్ కోరారు. మంగళవారం గాడిమొగ కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని వారు రాజ్యసభ సభ్యుడు సానా సతీష్బాబుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించి బాధితులతో మాట్లాడారు. అనంతరం స్వయంగా వారు తుపాను బాధితులకు భోజనాలను వడ్డించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్స్యకార గ్రామాల్లో పలువురు పునరావాస కేంద్రాల్లోకి వచ్చేందుకు ఆసక్తి చూపడంలేదని అధికారులు చెపుతున్నారన్నారు. మొంథా తుఫాను తీవ్రత అధికంగా ఉండడంతో గ్రామాల్లో ఉండడం సురక్షితం కాదని, వారందరినీ పునరావాస కేంద్రానికి వచ్చేలా స్థానిక నాయకులు బాధ్యత తీసుకోవాలన్నారు. తుపాను పట్ల భయపడాల్సిన పనిలేదని, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉన్నారని తెలిపారు. ఏ సమస్య వచ్చినా కంట్రోల్ రూముకుగాని, స్థానిక అధికారులకు గాని తెలియజేయాలని ఎంపీ సానా సతీష్ బాబు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కామాడి గోవలక్ష్మి, మాతరాజు, ఉప సర్పంచ్ కొక్కిలిగడ్డ లోకేష్, నాయకులు ఉంగరాల వెంకటేశ్వరరావు, వాడ్రేవు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## నేలకూలుతున్న భారీ వృక్షాలు, విద్యుత్ స్థంభాలు

**తాళ్లరేవు (మనసులో మాట), అక్టోబరు 28:** మొంథా తుపాను ప్రభావం తాళ్లరేవు మండలంపై అధికంగా ఉంది. మంగళవారం ఉదయంనుంచే ఈదురుగాలుల తీవ్రత అధికంగా ఉండడంతో పలు ప్రాంతాల్లో వృక్షాలు, విద్యుత్ స్థంభాలు నేలకూలాయి. మండల కేంద్రమైన తాళ్లరేవు మార్కెట్టువీధి నుంచి జెల్లావారిపేటకు వెళ్లే రహదారిలో భారీ వృక్షం నేలకూలింది. అదేవిధంగా స్థానిక రోళ్లవారి వీధిలో సైతం మరో వృక్షం కూలిపోగా అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన వాటిని తొలగించి రహదారిని క్లియర్ చేసారు. జీ వేమవరం, పోలేకుర్రు పి. మల్లవరం, నీలపల్లి తదితర గ్రామాలలో అధిక సంఖ్యలో చెట్లు విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. జిల్లా ప్రత్యేక అధికారులు అడపా వెంకటలక్ష్మి, భారతి నేతృత్వంలో తాసిల్దార్ పితాని త్రినాధరావు, ఎంపీడీవో లక్ష్మణరావు పర్యవేక్షణలో బృందాలు ఎప్పటికప్పుడు చెట్లను తొలగించడంతోపాటు విద్యుత్ స్తంభాలను పునరుద్ధరిస్తున్నారు. విజయనగరం శృంగవరపుకోట ఫైర్ ఆఫీసర్ షేక్ మదీనా నేతృత్వంలోని 19 మంది సిబ్బంది చెట్ల తొలగింపు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు. ఇలా ఉండగా పోలేకుర్రు పంచాయతీలో రెండు విద్యుత్ స్థంభాలు పడిపోయాయి. పలుచోట్ల వృక్షాలు, విద్యుత్ స్థంభాలు నేలకూలడంతో అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేసారు.







## ఏపీలో బీసీలపై కుట్రలు

### - బీసీపై పార్టీ అధ్యక్షుడు బోడే

**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** ఈ రాష్ట్రంలో బీసీలపై అన్ని రకాల కుట్రలు జరుగుతున్నాయని, సమర్థవంతంగా ఎదుర్కొంటామని బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ తెలిపారు. రాజానగరం నియోజకవర్గం పరిధిలోని దివాన్ చెరువు గ్రామంలోని ప్రముఖుడు మార్గాని చంటిబాబు నివాసానికి బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ మంగళవారం వచ్చారు. కొద్దిసేపు అక్కడ బస చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో బీసీలను ఆర్థికంగా రాజకీయంగా ఎదగనివ్వకుండా కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. తనపై అనేక అక్రమ కేసులు పెట్టారని, అయినా తాను బీసీవై పార్టీని ఎంతో పట్టుదలగా ప్రతిష్ఠాత్మకంగా ముందుకు తీసుకు వెళుతూ రాజ్యాధికార దిశగా నా ప్రయాణం సాగిస్తున్నాని అన్నారు. ఎన్ని అవరోధాలు, అడ్డంకులు ఎదురైనా బీసీ సామాజిక ప్రజలు, తాడిత పీడిత ప్రజానీకం కోసం ఆనందంగా స్వీకరించి లక్ష్య సాధన దిశగా అడుగులు వేస్తానని రామచంద్ర యాదవ్ తెలిపారు.

## కంట్రోల్ రూమ్ తనిఖీ చేసిన ఆర్డీఓ



**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 28:** పట్టణంలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డివిజన్స్ స్థాయి కంట్రోల్ రూమ్ ను ఆర్డిఓ డి అఖిల మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండల స్థాయి నుంచి వచ్చే ఫోన్ కాల్స్ ను వెంటనే రిసీవ్ చేసుకుని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పునరావాస కేంద్రాలకు తరలించిన ప్రజలను రెండు రోజులపాటు అక్కడే ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆర్డీవో అఖిల మాట్లాడుతూ మంగళవారం అర్ధరాత్రి నుంచి తుఫాను ప్రభావం అధికంగా ఉంటుందని ఎవరు ఇళ్లలోంచి బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలో ఇప్పటికే 142 పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వెయ్యి మందిని తరలించడం జరిగిందన్నారు. తుఫాను తీరం దాటే సమయంలో 90 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వేసే అవకాశం ఉన్నందున మంగళవారం ఆరు గంటల నుంచి బుధవారం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయడం జరిగిందన్నారు. కాబట్టి ప్రజలందరూ తమ తమ ఇళ్ళలో కొవ్వొత్తులు దీపాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఇప్పటికే ఆర్టీసీ అన్ని రకాల సర్వీసులను రద్దు చేయడం జరిగిందని, ప్రజలు చెట్లు కింద బహిరంగ ప్రదేశాలలోని ఉండరాదు అన్నారు. ఎవరికైనా ఆపద సంభవించిన ఎటువంటి విపత్కర పరిస్థితి అయిన వెంటనే డివిజన్ స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నకు ఫోన్ చేసినట్లయితే అధికార యంత్రాంగం సహాయ సహకారాలను అందజేస్తామని ప్రజలందరూ ఎవ్వరికీ ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా ముందస్తుగా ప్రభుత్వం చెబుతున్న సూచనలను పాటించాలని కోరారు

## ఉప్పలంకలో తుఫాన్ పునరావాస కేంద్రం ఏర్పాట్లను పర్యవేక్షించిన టిడిపి నాయకులు

### మాజీ జెడ్పిటిసి నులుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు



**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 28..** మొంథా తుఫాన్ ప్రభావంతో ప్రమాదం ఏర్పడే అవకాశం ఉన్న కరప మండలం ఉప్పలంక గ్రామ ప్రజల సురక్షిత నివాసార్థం ప్రత్యేక పునరావాస కేంద్రం ఏర్పాటు చేయబడింది. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు నులుకుర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర శెట్టిబలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు మంగళవారం ఉప్పలంక తుఫాన్ షెల్టర్ వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని స్వయంగా పరిశీలించారు.కరప మండల తహశీల్దార్ తుమ్మల దుర్గాప్రసాద్ ఇప్పటికే తరలించిన కుటుంబాల సంఖ్య, షెల్టర్ కేంద్రానికి చేరుకున్న ప్రజల వివరాలు, ఆహారపానీయాల సరఫరా వంటి అంశాలపై పూర్తి సమాచారం సేకరించారు. ప్రస్తుతం తుఫాన్ తీవ్రత దృష్ట్యా సుమారు వందమంది ఈ పునరావాస కేంద్రంలో సురక్షితంగా నివసిస్తున్నట్లు తెలిపారు.రెవెన్యూ, పంచాయతీ, వైద్య, విద్యుత్, పోలీసు శాఖల సమన్వయంతో త్రాగునీరు, విద్యుత్, ఆరోగ్య సేవలు, ఆహారం, మరుగుదొడ్లు వంటి ప్రాథమిక సదుపాయాలు సిద్ధం చేసినట్లు నాయకులు పేర్కొన్నారు. తుఫాన్ తీవ్రత పెరిగిన సందర్భంలో మత్స్యకారులు, తీరప్రాంత ప్రజలు సురక్షితంగా ఉప్పలంక తుఫాన్ షెల్టర్ కేంద్రాలకి తరలిరావాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించింది.ప్రజలను ఆపదలో ఆదుకోవడంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరప టీడీపీ సీనియర్ నాయకులు దేవు వెంకటేశ్వరరావు (వెంకన్న), సంగాని బాలసుబ్రమణ్యం (మహేష్), గేదెల సత్తిబాబు, బోమ్మడి తాతారావు, సంగాడి శ్రీను, గేదెల కరుణ కుమార్, మల్లాడి రాంబాబు, పంతాడి దుర్గారావు, బోమ్మడి వీరబాబు, రేకాడి వీరబాబు, పంతాడి ప్రసాద్, కొల్ల ప్రసాద్, పెనుపోతుల శివ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా అయ్యప్ప స్వాములు పడిపూజ

**పిఠాపురం, (మనసులో మాట), అక్టోబర్ 28.** పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం వన్నెపూడి గ్రామంలో అయ్యప్పస్వామి లక్ష బిల్వార్చన పూజ సోమవారం రాత్రి ఘనంగా జరిగింది,అధిక సంఖ్యలో అయ్యప్ప మాలధారణ భక్తులు పూజలో పాల్గొన్నారు, ఆకొండి ప్రకాష్ గురు స్వామి స్వామి భక్తులచే లక్ష బిల్వర్చన పూజ చేయించారు, బిల్వర్చన పూజ అనంతరం అయ్యప్ప స్వాములు పడిపూజ నిర్వహించారు, సుగంధ పరిమాళ భరిత పుష్పాలు మరియు బిల్వ పత్రాలతో అయ్యప్ప స్వామి బిల్వర్చన కార్యక్రమం కనుల పండుగగా సాగింది. అరటి డొప్పలతో చేసిన అయ్యప్ప స్వామి మండపం అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది, కార్యక్రమంలో పెద్ద ఎత్తున స్వాములు పాల్గొన్నారు.

# సమన్వయంతో తుఫాన్ ను సమర్థవంతంగా ఎదుర్కొందాం

- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి వాసంశెట్టి సుభాష్
- అండగా ఉండి ఆదుకుంటామని ప్రజలకు భరోసా



**రామచంద్రపురం (మనసులో మాట) అక్టోబర్ 28 :** ప్రకృతి విపత్తు సమయాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడటమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలంలోని పామర్రు, కూళ్ల, సుందరపల్లి, మసకపల్లి తదితర గ్రామాల్లో తుఫాను ప్రభావిత ప్రాంతాలు, పునరావాస శిబిరాలను మంత్రి సుభాష్ మంగళవారం పరిశీలించారు. మంత్రి సుభాష్ వెంట కూటమి పార్టీ సీనియర్ నాయకులు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, స్వచ్ఛ భారత్ డైరెక్టర్ సలాది రమేష్, గంగవరం మండల టిడిపి అధ్యక్షులు మేడిశెట్టి వెంకటరమణ, రామచంద్రపురం పట్టణ అధ్యక్షులు ఉండవెల్లి శివ, మరివాడ సూరిబాబు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ పురావాస శిబిరంలో ఉన్న బాధితులతో మాట్లాడి అక్కడ అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. తుఫాన్ సహాయక చర్యలను స్వయంగా పరిశీలించారు. మంగళవారం రాత్రికి వాయుగుండం తీరం దాటే అవకాశం ఉన్నందున అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని అక్కడ ఉన్న అధికారులను ఆదేశించారు. ముందస్తు రక్షణ చర్యలుగా తుపాను ముప్పు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని ప్రజలకు ధైర్యం చెప్పారు. అధికారులు సమన్వయంతో పని చేసి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ పునరావాస కేంద్రంలో వైద్య శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని, ముఖ్యంగా వృద్ధులకు, పిల్లలకు, గర్భిణీ స్త్రీల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, అధైర్య పడొద్దు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా సిద్ధంగా ఉందన్నారు.

**సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రొట్టెలు, దుప్పట్లు, బిస్కెట్లు పంపిణీ**

తుఫాను పునరావాస శిబిరాల్లో ఉన్న బాధితులకు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం సమకూర్చిన దుప్పట్లు,రొట్టెలు, బిస్కెట్ ప్యాకెట్లు, తినుబండారాలు పంపిణీ చేశారు. సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా ఈ వస్తువులు పంపిణీ చేసినట్టు సత్యం తెలిపారు. ప్రజల కష్టసుఖాల్లో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ పాలు పంచుకుంటుందన్నారు. ఈ వస్తువుల కిట్టు ను మంత్రి సుభాష్, పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ నాయకుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తుఫాన్ ను సమర్థంగా ఎదుర్కొనేందుకు అధికారులు, కూటమి నాయకులు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. అపార అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు నాయుడు ముందస్తుగా ఎలాంటి నష్టం వాటిల్లకుండా తగు చర్యలు తీసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో

# మొంథా తుపాను బీభత్సం

- ఈదురు గాలులకు నేల కూలిన భారీ వృక్షాలు..
- విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం
- హుటాహుటిన చర్యలు చేపడుతున్న అధికార యంత్రాంగం





**పిఠాపురం (మనసులో మాట) అక్టోబరు 28:** పిఠాపురం పై మొంథా తుఫాను ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. గాలుల తీవ్రత విపరీతం గా పెరుగుతుండటంతో పలుచోట్ల వృక్షాలు నేలకొరుగుతున్నాయి. మంగళవారం పిఠాపురం పట్టణం చర్చి సెంటర్ లో ప్రధాన రహదారిపై వృక్షాలు నేలకొరిగాయి, స్టేట్ బ్యాంక్ కూడలి సహా పలు ప్రాంతాలలో చెట్లు విద్యుత్ స్తంభాలపై పడడంతో విద్యుత్ స్తంభాలు విరిగాయి, ప్రమాద సమయంలో సంఘటన ప్రాంతంలో ప్రజలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది, విద్యుత్ శాఖ సిబ్బంది మరియు మున్సిపల్ అధికారులు హుటాహుటిన సంఘటన ప్రాంతానికి చేరుకుని పరిస్థితులను చక్కదిద్దారు, విరిగిపోయిన వాటి స్థానంలో నూతన విద్యుత్ స్తంభాలను అమర్చి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టారు,రోడ్డుకు అడ్డంగా పడిన వృక్షాలను తొలగించారు, పిఠాపురం పట్టణంలో వంగళ వారి వీధిలో

వేప చెట్టు ఓ గోడపై కూలింది సంఘటన ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది, గొల్లప్రోలు పట్టణంలో స్థానిక బస్టాండ్ వద్ద ఒక భారీ వృక్షం నేల కూలింది, పిఠాపురం పట్టణంలో 28వ వార్డు రజక వీధి నందు వెంకటరమణ అనే వ్యక్తి యొక్క పెంకుటిల్లు మిద్దె ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కూలింది, ప్రమాదం జరుగుతున్న సమయంలో సమయంలో గమనించి వెంకటరమణ సహా భార్య ఇంటి నుండి బయటకు రావడంతో పెను ప్రమాదం తప్పింది,

పిఠాపురం నరసింగపురం గ్రామాల మధ్య రహదారిపై పలుచోట్ల భారీ చెట్లు నేలకొరిగాయి, విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి తుఫాను తీరం దాటే సమయంలో మరింత ఈదురు గాలిలో వేస్తాయని అధికారులు చెబుతున్న నేపథ్యంలో ప్రజలు బˇ యˇ ం ం గుప్పెట్లో కాలం వెల్లదీస్తున్నారు, తీవ్ర ఈదురు గాలుల నేపథ్యంలో ముందస్తు చర్యల్లో భాగంగా విద్యుత్ సరఫరా నిలిపివేసినట్లు విద్యుత్ శాఖ అధికారులు తెలియజేశారు,

పిఠాపురం మున్సిపల్ కమిషనర్ డి రాజు చెట్లు కూలిన ప్రాంతాలలో హుటాహుటిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు, ప్రజలందరూ ఆందోళన చెందకుండా ప్రభుత్వం ఇచ్చిన సూచనలు పాటించాలని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు



## ఏ ఒక్కరికి ఎటువంటి అపాయం రాకూడదు

# ప్రజల ప్రాణాలే ప్రభుత్వ లక్ష్యం...

### మొంథా తుఫాన్ ప్రభావం పై అన్ని ప్రభుత్వ శాఖలను సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



**ఏలేశ్వరం (మనసులో మాట) అక్టోబర్ 28..** మొంథా తుఫాను ప్రభావం నేపథ్యంలో ఏలేశ్వరం ఎంపీడీవో కార్యాలయంలో అన్ని ప్రభుత్వ విభాగాల అధికారులతో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా సమీక్ష సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తులు సురక్షితంగా ఉండేలా ప్రభుత్వం చేపట్టిన ప్రమాద నివారణ చర్యలను పరిశీలించి, విద్యుత్, నీరు, రోడ్లు, ఆరోగ్యం, వ్యవసాయం, పశుసంవర్ధక, రెవెన్యూ, పోలీస్ తదితర శాఖల అధికారులతో సమన్వయంగా అత్యవసర సేవలు అందించాలని సూచించారు. తుపాను కారణంగా ఏదైనా నష్టం చోటుచేసుకుంటే వెంటనే నివేదికలు అందించి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, ప్రజల భద్రతే మా ప్రాధాన్యం అని అన్నారు. ప్రభుత్వం ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు, ఎన్ డి ఎ కూటమి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి విపత్తు సంభవించినా మీకు అండగా జన సైనికులు

### కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాలతో తుఫాన్ ముంపు ప్రాంతాలలో పర్యటన



**కాకినాడ (మనసులో మాట ) అక్టోబర్ 28..** కాకినాడ రూరల్ తూరంగి గ్రామంలో గల మీసాల చిన్నయ్య పేటలో కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ వల్లూరి రాజా ప్రతి ఇంటిని సందర్శించి మొంథా తుఫాన్ ప్రభావం దృష్ట్యా వారి యొక్క యోగక్షేమాలు అడిగి తెలుసుకుని, ప్రమాదభరితంగా ఉన్న ఇండ్లలోని ప్రజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్షిత ప్రాంతాలకు చేరవేయడం జరిగింది. ఈ సందర్భంగా వల్లూరి రాజా మాట్లాడుతూ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆదేశాల మేరకు శిథిలావస్థలో ఉన్న ఇండ్లలోని ప్రజలను సురక్షిత ప్రాంతాలకు చేరవేయడం జరిగిందని, నిరంతరం నియోజకవర్గ ప్రజల గురించి ఆలోచించే వ్యక్తి నానాజీ అని తెలియజేశారు. ఆయన అండతో ఎలాంటి తుఫానునైనా ఎదుర్కొంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూరంగి జనసేన నాయకులు జల్లి శివాజీ నాయుడు, కొరారి, సత్తిబాబు, విజయబాబు, లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

# యానాం పై మొంథా తుపాను తీవ్ర ప్రభావం

### నేలకూలుతున్న భారీ వృక్షాలు, విద్యుత్ స్తంభాలు



**యానాం (మనసులో మాట ) అక్టోబర్ 28..** కేంద్రపాలిక ప్రాంతమైన యానంలో తుఫాన్ తీవ్రత అధికంగా ఉంది. మంగళవారం ఉదయం నుంచి ఈదురుగాలులు పెరగడంతో పట్టణంలోని పలు భారీ వృక్షాలు నేలకూలాయి. స్థానిక ప్రభుత్వ గెస్ట్ హౌస్ ప్రాంగణంలోని భారీ వృక్షం తో పాటు, పాత కోర్టు ప్రాంగణంలోని భారీ చెట్టు నేలకూలింది. అదేవిధంగా యానం పరిధిలో 15 చెట్లు పడిపోగా, ఒక విద్యుత్ స్తంభ%శీ% నేలమట్టమయింది. దీంతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇలా ఉండగా యానం పరిధిలో ఏర్పాటు చేసిన 18 పునరావాస కేంద్రాలకు గాను 110 మంది బాధితులు ఆశ్రయం పొందుతున్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాలలో పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు పర్యటించి బాధితులతో మాట్లాడారు. తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ విస్తృత పర్యటన మొంథా తూఫాను ప్రభావిత ప్రాంతాల్లో స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, ప్రాంతీయ పరిపాలన అధికారి అంకిత్ కుమార్ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సురక్షిత ప్రాంతాల్లోని హెల్త్ సెంటర్లు ఆయా గ్రామాల లో ఉన్న షెల్టర్ లను పరిశీలించారు. పలు ప్రాంతాల్లో నేల కూలిన చెట్లు విద్యుత్ స్తంభాల పట్ల ఎమ్మెల్యే గొల్లపల్లి తక్షణమే స్పందించి ఎన్డీఆర్ఎఫ్ బృందం, అగ్ని మాపక సిబ్బంది, విద్యుత్ శాఖ అధికారులు ను అప్రమత్తం చేశారు. సంఘటన జరిగిన ప్రాంతాలలో విరిగిపడిపోయిన చెట్లను తొలగించేలా కృషి చేయడంతో పాటు విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించే విధంగా చర్యలు చేపట్టారు.ఈ పర్యటనలో ఎస్పి వరదరాజన్, డిప్యూటీ తాసిల్దార్ జ్యోతి వెంకటేశ్వర రావు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు పర్యటన తీర ప్రాంతాలైన సావిత్రినగర్, గిరియంపేట గ్రామాలలోని లోతట్టు ప్రాంతాలనుయానాం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్దాని దినేష్, నాయకులు కాటంశెట్టి వెంకట రామ్మూర్తి నాయకులు, కార్యకర్తలు సందర్శించి బాధితులతో మాట్లాడారు. పలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు.



# ప్రజల భద్రత మా మొదటి ప్రాధాన్యత

- కాకినాడ జిల్లా మొంథా తుపాను నేపథ్యంలో డిఐజి ఆధ్వర్యంలో
- పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం....

**కాకినాడ (మనసులో మాట) అక్టోబర్ 28..** నేపధ్యంలో అధికారులు సమీక్ష నిర్వహించారు.మంథా తుఫాను దృష్ట్యా సముద్ర తీర ప్రాంతాల్లో ఏర్పడిన పరిస్థితులను పరిశీలించడానికి మంగళవారం ఏలూరు రేంజ్ ఐ.జి జీ.వి. జి అశోక్ కుమార్, గ్రేహౌండ్స్ డిఐజి అట్టాడ బాపూజీ సముద్రతీర ప్రాంతాలను మంగళవారం సందర్శించారు. తుఫాను ప్రభావం ఎక్కువగా ఉండే ఉప్పాడ, వాకలపూడి పరిసర ప్రాంతాలను వారు పరిశీలించారు.తుఫాను నేపథ్యంలో చేపల వేటకు వెళ్లకుండా చేపల వేటగాళ్లకు హెచ్చరికలు జారీ చేసారు .తీర ప్రాంత ప్రజలు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టబడ్డాయి. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా మోహరించబడ్డాయి.స్థానిక పోలీస్ స్టేషన్లు, రెవెన్యూ, గ్రామ సచివాలయ సిబ్బందితో సమన్వయం చేసి అత్యవసర సేవలు అందించే చర్యలు చేపట్టబడ్డాయి. 24 గంటల కంట్రోల్ రూమ్ ద్వారా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

**జిల్లా పోలీసు శాఖ హెచ్చరికలు సూచనలు:**

ప్రజలు అత్యవసర పరిస్థితులు తప్ప బయటకు రావద్దు.సముద్రతీర ప్రాంతాలకు వెళ్లకూడదు, మత్స్యకారులు సముద్ర యాత్రలు నిలిపివేయాలి.విద్యుత్ తీగలు తెగిపోవడం, చెట్లు కూలిపోవడం వంటి ప్రమాదాలను గమనించిన వెంటనే 100 లేదా 112 నంబర్‌కు సమాచారమివ్వాలి. తుఫాను సమయంలో పుకార్లను నమ్మకూడదు, అధికారిక సమాచారం మాత్రమే నమ్మాలి. గ్రామ, పట్టణ ప్రాంతాల్లో పోలీసులు, వాలంటీర్లు జాగ్రత్త చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అవసరమైతే తుఫాను ప్రభావిత ప్రాంతాల నుండి ప్రజలను తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించడానికి ఏర్పాట్లు చేశారు. పోలీస్, రెవెన్యూ, ఫైర్ సర్వీసు, వైద్య, విద్యుత్, ట్రాన్స్‌పోర్ట్ విభాగాలు పూర్తి అప్రమత్తంగా ఉన్నాయి. ఈ సందర్భంగా ఐజి, డిఐజి, ప్రజలను జాగ్రత్తగా ఉండమని, ప్రభుత్వ సూచనలను పాటించాలని, తుఫాను సమయంలో శాంతంగా ఉండి పోలీసు, రెవెన్యూ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రత మా మొదటి ప్రాధాన్యత కాకినాడ జిల్లా పోలీసులు

## బీసీ వెల్ఫేర్ పాఠశాలలను మంత్రి సవిత

# ఆకస్మిక తనిఖీ

- శాశ్వత భవన నిర్మాణాలకు కృషి చేస్తా
- కూటమి ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టింది
- వసతి గృహాలను పరిశీలించడానికి రావడం అభినందనీయం



**పల్నాడు, అక్టోబర్ 28,(మనసులో మాట):** ముప్పాళ్ళ రాజుపాలెం మండలాలలోని జ్యోతిబా పూలే బీసీ వెల్ఫేర్ పాఠశాలను, బీసీ వెల్ఫేర్ వసతి గృహాలను బీసీ సంక్షేమ శాఖ మంత్రి సబితా, నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు.మొంథా తుఫాను దృష్ట్యా వార్డెన్లు 24 గంటలు హాస్టల్లోనే ఉండాలని ఆదేశించారు. విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులకు కాచి చలార్చిన నీరు తాజా అహారం మాత్రమే ఇవ్వాలని విపత్కర సమయంలో హాస్టల్ విద్యార్థులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని విద్యార్థుల అనారోగ్య లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యం అందించాలని మంత్రి సవిత తెలిపారు.

**శాశ్వత భవన నిర్మాణాలకు కృషి చేస్తా**

రాజుపాలెం మండల కేంద్రంగా ఉన్న బీసీ బాలర వసతి గృహం, ముప్పాళ్ళ మండలంలోని మాదల గ్రామంలో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ బాలికల వసతి గృహాలకు శాశ్వత భవన నిర్మాణాలకు కృషి చేస్తానని బీసీ వెల్ఫేర్ శాఖ మంత్రి సవిత అన్నారు. రాజుపాలెం మండల కేంద్రంలో బీసీ బాలుర వసతి గృహాన్ని ఆమె పరిశీలించి వసత గృహంలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. 120 మంది విద్యార్థులు ఉన్నారని సమాధానం చెప్పడంతో వారందరినీ సురక్షిత భవనంలోకి తరలించాలని ఆదేశించారు. సంబంధించి శాఖ అధికారి భవన మరమ్మత్తుల నిమిత్తం నాలుగు లక్షల పైన నిధులు మంజూరయ్యాయని తెలుపుగా ఆ నిధులు వసతగృహానికి ఖర్చుపెట్టిన వృధా అవుతుందని, నూతన భవన నిర్మాణానికి కావలసిన స్థల సేకరణ చేయాలని అధికారులుకు తెలిపారు.

**కూటమి ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టింది**

కూటమి ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి విద్య ఎంతో అవసరమని, వసతి గృహాలను నిర్మించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇవ్వడం పట్ల పలువురు కృతజ్ఞతలు తెలియజేశారు.

**గృహాన్ని పరిశీలించడానికి రావడం అభినందనీయం**

ప్రస్తుతం నెలకొన్న వాతావరణ దృష్ట్యా బిసి వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి సవితకు ఆదేశించడంతో వసతి గృహాలను పరిశీలించటం , బాలికల వసతి గృహాన్ని నిర్మించేందుకు హామీ ఇవ్వడం పట్ల సత్తెనపల్లి శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## వాగులు వంకలు వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు

**పల్నాడు అక్టోబర్ 28,(మనసులో మాట):** మొంథా తుఫాను నేపథ్యంలో పల్నాడు జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆదేశాలతో వాగులు వంకలు లోతట్టు ప్రాంతాలు, కృష్ణ నది పరివాహక ప్రాంతలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు బెల్లంకొండ ఎస్సై డి ప్రవీణ్ తెలిపారు మంగళవారం మన్నే సుల్తాన్ పాలెం తదితర గ్రామాలలో తుపాను ప్రభావం వలన పలు గ్రామాలను సందర్శించి ప్రజలను అప్రమత్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో సహాయం అందించడం జరుగుతుందని,. మొంథా తుఫాను వంటి హెచ్చరికల నేపథ్యంలో, ప్రభావిత ప్రాంతాల్లోని అధికారులు ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, పనిచేస్తున్నారన్నారు. తుఫాను ప్రభావం ఉండనున్న ప్రాంతాల్లోని అధికారులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుంటూ, 24 గంటలు అందుబాటులో ఉంటామని సూచించారు. ప్రజలకు అవగాహన కల్పించడం: తుఫాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై గ్రామ ప్రజలకు అవగాహన వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు, ఆయన తెలిపారు. ఈదురుగాళ్లు వర్షాల కారణంగా చెట్లు లేదా కూలినప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేయాలని విపత్కర పరిస్థితులను ఎదుర్కోవడానికి పోలీసులు సిద్ధంగా ఉన్నామన్నారు . ప్రజలు అత్యవసర సమయంలో తప్ప బయటకు రావద్దని సూచించారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్త వహించాలని అవసరమైతే తప్ప బయటికి రావద్దని ఎస్సై తెలిపారు.

### రైతులు వరి పంటలకు తెగుళ్ల నివారణ

## చర్యలు తీసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి సత్యనారాయణ



**గొల్లప్రోలు (మనసులో మాట), అక్టోబరు 28:** మొంథా తుపాను ప్రభావంతో పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు మండలంలో భారీ వర్షాలు కురిశాయి. దీని కారణంగా వరి పంటలలో తేమ ఎక్కువై పసుపు తెగులు, మానిపండు తెగులు, మాగుడు తెగులు వ్యాపించే అవకాశం ఉందని ఆ తెగుళ్ళకు నివారణ చర్యలు చేపట్టే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు మండల వ్యవసాయాధికారి సత్యనారాయణ సూచించారు. తుఫాను ప్రభావం తగ్గిన వెంటనే వర్షాలు తగ్గిన తరువాత రైతులు తక్షణమే తెగుళ్ల నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా ట్రోఫీకోనజోల్ 400 మిల్లీలీటర్లు నీరు 200 లీటర్లలో కలిపి మందు ద్రావణం పిచికారీ చేయాలి అని తెలియజేసారు. అంతేకాకుండా నష్టం రాకుండా వరి పంటను రక్షించుకోవడానికి సరైన సమయానికి ఈ చర్యలు తీసుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు. రాబోయే రోజుల్లో వాతావరణ పరిస్థితులను పరిశీలించి తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా వరి పంట పూత, పాలు పోసుకుని, కోత దశలో ఉండడంవల్ల పొలాల్లో నీరు నిలవ ఉండిపోతే తక్షణమే అంతర్గత కాలువలు మోటర్లు ద్వారా తొలగించాలని సూచించారు, ఎక్కడైనా చేలు పడిపోతే వాటిని పైకి లేపు కట్టుకోవాలని సూచించారు.

### గోదావరి లంకలోని మత్స్యకారుల సురక్షిత ప్రాంతాలకు..



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** మొంథా తుపాన్ నేపథ్యంలో గోదావరి లంకలోని మత్స్యకారులను స్థానిక చందా సత్రం, తుమ్మలోవలోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ కు తరలించారు. ఈ సందర్భంగా చందా సత్రంలోని మత్స్యకారులను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మంగళవారం రాత్రి కలుసుకుని వారికి కల్పించిన సౌకర్యాలను పరిశీలించారు. మత్స్యకారులకు అవసరమైన ఆహార పదార్థాలు, తాగునీరు, పిల్లలకు పాలు తదితర సౌకర్యాలు అన్నీ ఇబ్బంది లేకుండా సమకూర్చాలని అధికారులకు సూచించారు. అలాగే తుమ్మలోవలోని అంబేడ్కర్ కమ్యూనిటీ హాలును సందర్శించి అధికారులు, స్థానిక నాయకులకు పలు సూచనలు చేశారు.

### తుపాను ప్రభావం దృష్ట్యా

# అన్ని శాఖలు సిద్ధంగా ఉండాలి

### కలెక్టరేట్ కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి, కలెక్టర్



**రాజమహేంద్రవరం (మనసులో మాట), అక్టోబరు 28:** జిల్లా ప్రత్యేక అధికారి కే కన్నబాబు మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ వై మెగా స్వరూప, మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా, ఎస్డీసీ కే భాస్కర్ రెడ్డి లతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా విభాగాల సమన్వయంతో పనిచేస్తున్న సిబ్బందికి కే కన్నబాబు పలు సూచనలు చేశారు. సమయానుకూల చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రత్యేక అధికారి కే కన్నబాబు స్పష్టం చేశారు. కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా జిల్లాలోని అన్ని మండలాల పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. కంట్రోల్ రూమ్‌కు వస్తున్న కాల్స్, అందుతున్న సమాచారం పట్ల వెంటనే స్పందించి, సంబంధిత మండలాధికారులను అప్రమత్తం చేయాలని సూచించారు. విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవడంలో కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది పాత్ర కీలకమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి సమాచారాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని, అవసరమైతే వెంటనే క్షేత్ర స్థాయిలో సిబ్బందిని పంపించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అత్యవసర పనులు ఉన్నప్పుడే బహిరంగ ప్రదేశాలకు వెళ్లాలని, చెట్లు, విద్యుత్తు స్తంభాల సమీపంలో ఉండరాదని ప్రజలను హెచ్చరించారు.

తుపాను సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు..
అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బహిరంగ ప్రదేశాలకు వెళ్లాలి. విద్యుత్తు తీగలు, చెట్లు లేదా నీటి మునిగిన ప్రాంతాలకు దగ్గరగా వెళ్లరాదు. వాతావరణ శాఖ హెచ్చరికలను తప్పక పాటించాలి.

అత్యవసర సహాయ నెంబర్లు:
112 - 1070 - 1800 425 0101 (24x7 సేవలు)
కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్
0883-2944455
డివిజన్ వారీగా కంట్రోల్ రూమ్ నెంబర్లు..
రాజమహేంద్రవరం డివిజన్ - కంట్రోల్ రూమ్ నెంబర్లు
ఆర్డీవో కార్యాలయం, రాజమహేంద్రవరం - 0883-2442344 / 0883-2940695
రాజమహేంద్రవరం అర్బన్ - 9849903860
రాజమహేంద్రవరం రూరల్ - 6301523482
రాజానగరం - 9494546001
రంగంపేట - 9393931667
కోరుకొండ - 9154474851
అనపర్తి - 9441386920
బిక్కవోలు - 9849903913
సీతానగరం - 9177096888
గోకవరం - 9491385060
కొవ్వూరు డివిజన్ - కంట్రోల్ రూమ్ నెంబర్లు
ఆర్డీవో కార్యాలయం,
కొవ్వూరు - 7995367797
కొవ్వూరు - 9866778416
చాగల్లు - 9441293856
తాళ్లపూడి - 7993636666
పెరవలి - 08819-232179
ఉండ్రాజవరం - 9491041474
నల్లజర్ల - 9491041451
దేవరపల్లి - 9705818045
గోపాలపురం - 7569856778
నిడదవోలు - 9440580856

# పిఠాపురంలో మొంథా తుపాను అప్రమత్తత

- పునరావాస శిబిరాల్లో ఆహారం, తాగు నీరు, పాలు, మందులతోపాటు జనరేటర్లు ఏర్పాటు
- అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు సిద్ధంగా 34 మంది సభ్యులతో ఎన్డీఆర్ఎఫ్ బృందం.
- ఉప్పాడ తీర ప్రాంతంలో సహాయక చర్యలను పర్యవేక్షించిన ఏలూరు రేంజ్ ఐజి అశోక్ కుమార్..
- గత రెండు రోజులుగా తీర ప్రాంతంలో మత్స్యకారులతో కలిసి బస చేస్తున్న కాకినాడ ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు. పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు.
- మూలపేట గ్రామంలో తుపాను పునరావాస కేంద్రంలో ఆహారం సరఫరా చేసిన మాజీ ఎమ్మెల్యే వర్మ..





**పిఠాపురం, (మనసులో మాట) అక్టోబరు 28..** మొంథా తుపాను ప్రభావం పిఠాపురం నియోజకవర్గంపై తీవ్రంగా ఉండనున్న నేపథ్యంలో స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో యంత్రాంగం తుఫాను సహాయక చర్యలు చేపడుతుంది,

పవన్ కళ్యాణ్ నిరంతరం నివేదికలు విశ్లేషించి అధికారులతో చర్చిస్తూ దిశానిర్దేశం చేస్తున్నారు. ఉప్పాడ, మూలపేట, కోనపాపపేట తదితర తీర ప్రాంత గ్రామాల్లో సహాయక చర్యల పర్యవేక్షణకు గ్రామానికి ఒకరు చొప్పున ప్రత్యేక అధికారులను నియమించారు. 34మంది సభ్యులతో ఒక ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం పిఠాపురం నియోజకవర్గంలో అప్రమత్తంగా ఉంది. 34 బోట్లు సిద్ధం చేశారు. వీరికి తోడుగా 12 మంది సభ్యుల క్విక్ రెస్పాన్స్ టీమ్ సభ్యులు, 12 మంది గజ ఈతగాళ్ళు ఉన్నారు. పిఠాపురం కేంద్రంగా ఎన్.డి.ఆర్.ఎఫ్. బృందం పని చేస్తోంది.

అనుక్షణం అప్రమత్తం

కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి శ్రీ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జిల్లా ఎస్పీ బిందు మాధవ్ తో టెలీ కాన్ఫరెన్స్ లు నిర్వహిస్తూ కాకినాడ జిల్లాలో ఉన్న తుపాను ప్రభావ పరిస్థితులను ఉప ముఖ్యమంత్రి సమీక్షిస్తూ ఉన్నారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గంట గంటకు నివేదికలు తీసుకుంటున్నారు. జిల్లాతోపాటు పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితిపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.

పిఠాపురం నియోజకవర్గంలో 25 పునరావాస శిబిరాలు ఏర్పాటు చేశారు. ఇక్కడి ఏర్పాట్లపై ఎప్పటికప్పుడు ఉప ముఖ్యమంత్రి కార్యాలయం సమీక్షిస్తుంది. ఆహారం, తాగునీరు, పాలు, అత్యవసర ఔషధాలను సమకూర్చి, వైద్య ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. ఎక్కడైనా విద్యుత్ స్తంబాలు నేల కూలితే తక్షణమే స్పందించేలా వ్యవస్థను సన్నద్ధం చేయడంతోపాటు 500 స్తంబాలను స్టాండ్ బైగా ఉంచారు. ఉప ముఖ్యమంత్రివర్యుల ఆదేశాలను అనుసరించి- ఆకస్మిక వరదల హెచ్చరిక నేపథ్యంలో జల వనరుల శాఖ సిబ్బందిని సమాయత్తం చేశారు. పోలీసు, అగ్నిమాపక, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయం చేసుకొంటున్నారు. పాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆధ్వర్యంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ముఖ్యంగా తీర ప్రాంత గ్రామాల్లో పరిస్థితులను పర్యవేక్షించేందుకు గ్రామానికి ఒకరు చొప్పున ప్రత్యేక అధికారులను నియమించారు. ఉప్పాడలో బీసీ కార్పోరేషన్ ఈడీ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. మూలపేట, కోనపాపపేటల్లో డివిజన్ లెవల్ డెవలప్మెంట్ అధికారులను నియమించారు. అమీనాబాద్, అమరవిల్లిలలోనూ ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయి సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నారు. పునరావాస శిబిరాల్లో ఉంటున్న ప్రజలకు ఆహారం ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు పెదపూడి తహసిల్దార్ లను నియమించారు. మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది మొత్తం సహాయక చర్యల్లో పాలు పంచుకుంటున్నారు. గ్రామీణ నీటి పారుదల శాఖ డి.ఇ. ఆధ్వర్యంలో రక్షిత తాగు నీరు ఏర్పాటు చేశారు. పునరావాస శిబిరాల్లో 12 వేల మందికి మధ్యాహ్న భోజనం, 15 వేల మందికి రాత్రి భోజనం ఏర్పాటు చేశారు. 5 వేల పాల ప్యాకెట్లు, 1.50 లక్షల వాటర్ ప్యాకెట్లతోపాటు వాటర్ ట్యాంకర్లను కూడా సిద్ధం చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షిస్తూ సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. నియోజకవర్గం పరిధిలో ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# తీవ్ర తుపాను లో బంగారం కోసం గాలింపు

- తుపాన్ లు అల్పపీడనాల సమయంలో సముద్ర గర్భం నుండి బంగారు రేణువులు కొట్టుకొస్తాయని తీర ప్రాంత వాసులు నమ్మకం.
- సముద్రం ఒడ్డున ఇసుకలో బంగారం కోసం తీవ్ర గాలింపు - సముద్ర తీర ప్రాంత వాసుల ప్రవర్తనతో విస్తుపోతున్న అధికారులు.



**పిఠాపురం మనసులో మాట అక్టోబర్ 28.** పిఠాపురం నియోజకవర్గం పై మోంథా తుఫాను ప్రభావం అంతకంతకూ పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు తీర ప్రాంత వాసులను పునరావస కేంద్రాలకు తరలించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు, ఉప్పాడ గ్రామంలో దొంగల దిబ్బ అను సముద్ర తీర ప్రాంతంలో కొందరు ప్రజలు బంగారం కోసం అన్వేషణ చేపడుతున్నారు , అల్పపీడనాలు తుఫానుల సమయంలో సముద్ర గర్భం నుండి బంగారం కొట్టుకొస్తుందని భారీ తుఫాను లో ఈదురు గాలుల మధ్య ఎగసిపడుతున్న కెరటాల సైతం లెక్కచేయకుండా బంగారం కోసం గాలింపు చేపడుతున్నారు , తీర ప్రాంతంలో గల పలువురు వ్యక్తులు చిన్నారులతో సహా బంగారం కోసం గాలింపు చేపట్టడం పట్ల పలువురు విచారం వ్యక్తం చేస్తున్నారు, తీర ప్రాంత వాసుల బంగారం కోసం గాలింపు చేపడుతున్న తీరుపై అధికారులు విస్తుపోతున్నారు, అయితే మత్స్యకారులు మాత్రం తమకు తుఫాన్ లు కొత్త ఏమీ కాదని బంగారం అన్వేషణ సాగిస్తున్నారు, సముద్ర తీర ప్రాంత ప్రజలు ఆలయాలు మరియు రాజుల కోటలు సముద్రంలో కలిసిపోయాయని అలనాటి బంగారం నిల్వలు తుఫానులు మరియు అల్పపీడనాల సమయంలో బయట పడతాయని చెప్పుతుండడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది, ఏదేమైనా అధికార యంత్రాంగం అంతా ప్రజల యొక్క భద్రతకు మరియు రక్షణకు ఎంతో శ్రమిస్తుంటే తీర ప్రాంత ప్రజలు మాత్రం అధికారుల ఆదేశాలను పెడచెవున పెడుతూ బంగారం కోసం గాలింపు చర్యలు చేపట్టడం పట్ల పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు.



## తడిచిన వరి పంటపై ఉప్పు నీరు

# పిచికారి చేయాలి

- వ్యవసాయ అధికారి అమృత
- మండలంలో ముంపుకు ముంపుకు గురైన పొలాలు పరిశీలన

**ప్రత్తిపాడు ( మనసులోమాట) అక్టోబరు 28..** ప్రత్తిపాడు మండలంలోతుఫాన్ కారణంగా తడిసి నేలకొరిగిన వరి పంటల ను మండల వ్యవసాయ అధికారి జోకా అమృత పరిశీలించారు తడిసిన వరి పంటపై రైతులు 5 శాతం ఉప్పునీరు పిచికారి చేయాలనిఅమృత రైతులకుసూచించారు. మంగళవారం మండలంలోని పలు ప్రాంతాల్లో వరి పొలాలను ఆమె పరిశీలించారు. నేల కు వరిగిన పంటల పొలాలకు రైతులను ఉద్దేశించి పలు సూచనలు చేశారు. ప్రధానంగా పొలంలో నీటిని అంతర్గత కాలువల ద్వారా తొలగించాలని అలాగే పొలంలో కాలువలు ఏర్పాటు చేసి నీటిని వెంటనే బయటకు పంపే మార్గాలు ఏర్పాటు చేయాలని అన్నారు. వరి పంట పడిపోయిన చోట్ల నిలబెట్టి కట్టాలని తడిసినవరి కంకులు పై 5 శాతం ఉప్పు ద్రావణం (50గ్రా కళ్ళు ఉప్పు / లీటరు నీటికి) కోసిన పనలపై పిచికారి చేయడంతో పంట పాడవకుండా ఉంటుందని ఆమె పంటను కాపాడుకునే విధానాలను వివరించారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎర్ర కాలువ పటిష్టతపై మంత్రి కందుల దుర్గేష్ దృష్టి



**నిడదవోలు( మనసులో మాట) అక్టోబర్ 28...** ఎర్ర కాలువ పటిష్టతపై మంత్రి కందుల దుర్గేష్ చర్యలు చేపట్టారు. ఎర్ర కాలువ ఉధృతి పెరగనున్న నేపథ్యంలో గట్ల వెంబడి రెండు లారీల లోడ్ తో కూడిన ఇసుక బస్తాలు పెట్టి ముందస్తు చర్యగా ముంపును అరికట్టేందుకు శ్రీకారం చుట్టారు. ఎర్రకాలువ ముంపుకు గురి కాకుండా కంసాలి పాలెం వద్ద ఆయకట్టు కట్టేందుకు మంత్రి దుర్గేష్ ఆదేశాలతో రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు రంగంలోకి దిగి పనులు ప్రారంభించారు. మొంథా తుఫాన్ ప్రభావం ధాటికి ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూడాలని అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. ఎర్ర కాలువ ప్రవాహాన్ని నిరంతరం పర్యవేక్షిస్తుండాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించాలని అధికారులకు మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. క్రమం తప్పకుండా ఎర్ర కాలువ పరివాహక గ్రామాల రైతులకు, ప్రజలకు తాజా పరిస్థితిని వెల్లడించాలని ఆదేశించారు. ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికార యంత్రాంగం, నాయకులు అప్రమత్తతతో ఉన్నామని ఏ చిన్న సమస్య వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి కందుల దుర్గేష్ ప్రజలకు భరోసానిచ్చారు.

## తుపాన్ నేపథ్యంలో ప్రజలు, అధికారులూ అప్రమత్తంగా ఉండాలి

### పునరావాస కేంద్రాల పరిశీలన...



కపిలేశ్వరపురం (మనసులో మాట) అక్టోబర్ 28. మొంథా తుఫాన్ నేపథ్యంలో కపిలేశ్వరపురం మండలం, వల్లూరు, టేకి,కేదార్లంక తదితర అన్ని గ్రామాలలో ప్రభుత్వం వారు ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను అవసరమైన ప్రజలందరూ. ఉపయోగించుకో వాలని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు.రాష్ట్ర నీటి పారుదల అభివృద్ధి చైర్మన్ వెగుళ్ళ లీలా కృష్ణలు అన్నారు. వల్లూరు, టేకి గ్రామాలలో ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలను మంగళవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా అక్కడి ప్రజలతో మాట్లాడి ఆందోళన చెందనవసరం లేదని, తుఫాను ప్రభావం తగ్గేవరకు ఈ పునరావాస కేంద్రంలో సురక్షితంగా ఉండవచ్చునన్నారు. ఇళ్ళు సరిగా లేని వారు, ముంపు ప్రాంతాల ప్రజలు, అవసరమైన వారంతా ఈ పునరావాస కేంద్రాలను ఉపయోగించుకోవాలన్నారు. ఎక్కడా ఎటువంటి నష్టం జరగకుండా కూటమి ప్రభుత్వం ముందస్తు జాగ్రత్తలు తీసుకోవటమే కాకుండా అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చెయ్యటం జరిగిందన్నారు. తుఫాన్ ప్రభావంతో భారీ నుంచి అతి భారీ వర్షాలు, బలమైన ఈదులు గాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రతీ ఒక్కరూ మంచినీటి ఇబ్బంది లేకుండా చూసుకోవాలన్నారు. అందుకు సంబంధించి అధికారులకు ఆదేశాలు ఇవ్వటం జరిగిందన్నారు. అనంతరం పునరావాస కేంద్రాలలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంప్ లను ఎమ్మెల్యే వేగుళ్ళ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు మచ్చా నాగు, వల్లూరి వీరబాబు, ముత్యాల శ్రీధర్, గుణ్ణం సుబ్బరాజు, వేగుళ్ళ ప్రసాద్, దాసి మీనాకుమారి, దామిన వీర్రాఘవులు, మేడిశెట్టి శ్రీనివాస్, చింతా సత్యనారాయణ, కడలి పనసరామన్న, మేడిశెట్టి మణికంఠస్వామి, కొత్తపల్లి కృపావరం, తీగిరెడ్డి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# మనసులో మాట

KANCHARLA

సంచలన తెలుగు దిన పత్రిక

## రాయలసీమ

కర్నూలు | అనంతపురం | చిత్తూరు | కడప




## ఫ్యాక్టరీ ర్యాంప్ లు రు: 8 చొప్పున రైతుల అకౌంట్లో జమ చేయాలి

**ప్రభుత్వం సిండికేట్ కు జడిస్తే దివాళా కోరు తనమే**
**40 మంది, గుజ్జు యజమానులా, 40 వేల మంది మామిడి రైతులా. తేల్చుకోండి.**
**మామిడి రైతు సంఘం**



**పలమనేరు అక్టోబర్ 28 ( మనసులో మాట) :**ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మామిడి రైతులకు గుజ్జు ఫ్యాక్టరీలు, ర్యాంపుల నిర్వాహకులు, కిలోకు రు :8 చొప్పున చెల్లించాల్సిన బకాయిలు సత్వరం చెల్లించాలని లేనిచో ఉద్యమం తీవ్ర తరం చేయాలని మామిడి రైతు సంఘం కార్యవర్గం తీర్మానించింది. మంగళవారం చిత్తూరు ఎస్టియు కార్యాలయంలో టి.జనార్ధన్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో పలు తీర్మానాలను చేసింది. ప్రభుత్వం తొలుత ఇచ్చిన ప్రకటన మేరకు (8o4) రు :12 లో, 8 కి ద్వితీయ ప్రాధాన్యత ఇవ్వడం తీవ్ర అభ్యంతరకరమని రైతు ప్రయోజనం దెబ్బ తీసిందని కార్యవర్గం అభిప్రాయపడింది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మొదట సిండికేట్ మెడలు వంచి రైతుల అకౌంట్లో రు :8 చొప్పున జమ చేసి ఉండే వారిని పేర్కొనింది. మామిడి రైతుల ఆక్రందన సభ ముందు రోజున రు :4 చొప్పున ప్రభుత్వ ప్రోత్సాహకం రు :170 కోట్లు విడుదల చేయడం హర్షదాయకమేనని భావించింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 40 వేల మంది రైతులకు ఇంకనూ రు :300 కోట్లు పైగా ఫ్యాక్టరీలు, రాంపుల నుండి చెల్లింపులు జరగాలని వీటికి ప్రభుత్వమే కఠిన చర్యలు తీసుకుని విడుదల చేసేలా కృషి చేయాలని కమిటీ విజ్ఞప్తి చేసింది. ఇప్పటికే మామిడి సరఫరా చేసి ఐదు నెలలు కావస్తున్న నేపథ్యంలో రైతులు అప్పుల బారినబడి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొనింది.తొలుత రైతులతో జరిగిన సమావేశంలో రు :12 కు సమ్మతించి తదుపరి నాలుగు రూపాయలు సబ్సిడీ అందిన నేపథ్యంలో సైతం ఎనిమిది రూపాయలు చెల్లించడానికి కూడా సిండికేట్ ససేమిరా అనడం వీరిపై ప్రభుత్వం నియంత్రణ లేనట్టుగా భావించాల్సి వస్తుందని కమిటీ అభిప్రాయబడింది.కనుక రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం 40 వేల మంది రైతుల క్షేమం కోసం కఠినంగా వ్యవహరించి వారి నుండి రైతుల అకౌంట్లో డబ్బు జమ చేసేటట్టు చూడాలని కోరింది. లేనిచో నవంబర్ చివరివారంలో ఉద్యమం తీవ్రతరం చేయాల్సి వస్తుందని పేర్కొనింది. కార్పొరేట్ సామాజిక బాధ్యత, పి4 వంటివి గుజ్జు యజమానులకు ఎందుకు వర్తింప జేయరో రైతాంగానికి బోధపడడం లేదని భావించింది..ప్రభుత్వ దివాళాకోరు తనంగా భావించకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరింది.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, టి. జనార్ధన్,సి.మునీశ్వర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్.కె. సురేంద్రన్, ఉపాధ్యక్షులు,పి.హేమలత, కె. మునిరత్నంనాయుడు,బి. మురళి,ఎ.ఉమాపతి నాయుడు, కార్యదర్శులు, శ్రీనివాస్, త్యాగరాజులరెడ్డి,ఎల్ మోహన్ రెడ్డి, కోశాధికారి, ఎల్ సంజీవ్ రెడ్డి లు పాల్గొన్నారు.

## కృష్ణాపురం ప్రాజెక్టును పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి గిరిషా

**నీరు వృధా కానివ్వకుండా, ప్రాజెక్టులో నీరు నిల్వ చేయండి**



**కార్వేటినగరం, అక్టోబర్ 28 ( మనసులో మాట ):**మొంథా తుఫాన్ ప్రభావంతో గంగాధరనెల్లూరు నియోజకవర్గం కార్వేటినగరం మండలం కృష్ణపురం జలాశయం కు వచ్చే వర్షపు నీరును వృధా కానీయకండి నీరును నిల్వ చేయాలని జిల్లా ప్రత్యేక అధికారి గిరీషా పేర్కొన్నారు, మంగళవారం కృష్ణాపురం జలశయమును ప్రత్యేక అధికారి పరిశీలించారు. రహదారి నిర్మాణం పనుల కొరకు నివేదికలు సిద్ధం చేయాలని పటిష్టమైన నిర్మాణం పనులు చేపట్టాలని ఆదేశించారు, ఈ ప్రాజెక్టుకు సామర్థ్యం 0.199 టీఎంసీలు నీరు నిల్వ, ఆయకట్టు 6125 ఎకరాలు సాగునీరు అందజేయడం జరుగుతూ ఉందని జిల్లా ప్రత్యేక అధికారికి ఇంజనీర్లు వివరించారు. ఈ నెలలో డాం ఏడుసార్లు నిండినది,7 సార్లు దిగువకు నీరు విడుదల చేయడమైనదని ప్రత్యేక అధికారికి ఇంజనీర్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనుపమ, ఇంజనీర్ భాస్కర్ రాజు, ఎమ్మార్వో నాగరాజు, ఎంపీడీవో విద్యావతి, ఈ మురళి కుమార్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయ సెస్ బకాయిలు చెల్లించుకునే విధంగా కృషి చేయండి

**ధర్మవరం అక్టోబర్ 28 (మనసులో మాట):** గ్రంథాలయ సెస్ బకాయిలు చెల్లించుకునే విధంగా కృషి చేయాలని గ్రంధాలయ శాఖ ముఖ్య కార్యదర్శి పి.రమా తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ నగర్ లో గల ప్రధాన పౌరశాక గ్రంథాలయాన్ని వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను వారు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం కాసేపు పాఠకులతో గ్రంథాలయం అందిస్తున్న సేవలు గూర్చి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. పాఠకుల మెంబర్షిప్ ను పెంచుకోవాలని సూచించారు. పాఠకులకు కావలసిన పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, స్టడీ మెటీరియల్ అన్ని కూడా సమకూర్చుకోవాలని, వీలైతే దాతలు ద్వారా మరిన్ని పుస్తకాలను సేకరించే విధంగా ప్రయత్నం చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ అధికారిని



అంజలి సౌభాగ్యవతి, సిబ్బంది రాము, గంగాధర్, ముకుంద, రమణ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరులపై అవగాహన శిక్షణ ప్రారంభం




**ధర్మవరం అక్టోబర్ 28 (మనసులో మాట):**మండల పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు జరగనున్న మండల స్థాయి "స్వంత ఆదాయ వనరులుపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి రోజున ఈ శిక్షణ కార్యక్రమానికి డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ జనార్ధన్ రావు, ఉప మండల అభివృద్ధి అధికారి వెంకటేష్, పరిపాలనా అధికారి అబ్దుల్ నబీ హాజరయ్యారు అని తెలిపారు.ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు , డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పూర్తి అవగాహన దిశలో శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అధికారులు శిక్షణలో పన్నులు, ఫీజులు సక్రమంగా వసూలు చేయడం, వసూలు వివరాలను ప్రజా ప్రదర్శన బోర్డుపై ప్రదర్శించడం ద్వారా పారదర్శకతను పాటించడం వంటి అంశాలపై సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243 జి, 243 హెచ్ ప్రకారం పంచాయతీలకు కల్పించిన అధికారాలు, సీసీ చార్జెస్ వంటి అంశాలపై కూడా వివరణాత్మకంగా వివరించామని తెలిపారు. అంతేకాక, ఆర్గానిక్ కిచెన్ గార్డెన్, సోక్ పిట్స్ వంటి వినూత్న కార్యక్రమాలతో పాటు, గ్రామ స్థాయిలో పిల్లల పార్కులు, షాపింగ్ కాంప్లెక్స్లు, కమ్యూనిటీ సెంటర్లు వంటి ప్రాజెక్టులను అభివృద్ధి చేయడం ద్వారా గ్రామ పంచాయతీల స్వంత ఆదాయ వనరులను పెంపొందించుకోవచ్చని తెలిపారు. గ్రామ పంచాయతీలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా మారేందుకు స్థానిక వనరుల సమర్థ వినియోగం, ప్రణాళికా దృష్టితో ఆదాయ వనరుల పెంపు అవసరమని, అధికారులు ప్రాధాన్యతతో ఉండాలన్నారు. అదేవిధంగా, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఈ అభివృద్ధి కార్యక్రమాలతో అనుసంధానం చేయడం ద్వారా గ్రామ స్థాయి అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చని అధికారులు సూచించారు.

## తుఫాన్ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై రామకృష్ణ



**ముంచింగి పుట్టు అక్టోబర్ 28, (మనసులో మాట) :**తుఫాన్ నేపథ్యంలో ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని మండల ప్రజలకు ఎస్సై జే రామకృష్ణ సూచించారు.ఈ నేపథ్యంలో మంగళవారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఎస్సై మాట్లాడుతూ,తుఫాన్ ప్రభావంతో రెవిన్యూ ఆరోగ్య పోలీస్ శాఖలు మండలంలో సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.ఎక్కడైనా చెట్లు కూలడం విద్యుత్ స్తంభాలు విరగడం,కొండ చరియలు జారిపడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటే వెంటనే తమకు సమాచారం అందించాలని,ప్రజల సురక్షిత గృహాలలోనే ఉండాలని, అవసరమైతే మాత్రమే బయటకు రావాలని,తుఫాన్ సమయంలో చెట్లు విద్యుత్ స్తంభాలు, బలహీనతమైన గోడల వద్దకు వెళ్లరాదని మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళద్దని,ఎటువంటి సంఘటనలు జరిగిన ముంచింగి పుట్టు స్థానిక పోలీస్ స్టేషన్ ఫోన్ నెంబర్ 9440904233 కు సాంప్రదించాలని ప్రజలకు ఎస్సై కోరారు.

## తాసిల్దార్ కే రమాదేవి 3 పునరావాసు కేంద్రాలు ఏర్పాటు

**మాడుగుల అక్టోబర్ 28 (మనసులో మాట):** మాడుగుల మండలంలో మొంథా తుఫాన్ కారణంగా 28. 29 తేదీల్లో వరద బీభత్సం ఎక్కువగా ఉండే అవకాశం నేపథ్యంలో మాడుగుల మండలంలో తాసిల్దార్ కే రమాదేవి సోమవారం మూడు పునరావస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొండయ్య పాలెం, బొమ్మలి ,సాగరం, గ్రామాల్లో ఈ కేంద్రాల ఏర్పాటు చేశారు. బాధితులు కు ఆహారం అందించేందుకు అంగన్వాడి సిబ్బంది నీ అప్రమత్తం చేశారు. అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనేందుకు చెరువులు కాలవలు ఉప్పొంగేటప్పుడు అప్రమత్తం అవ్వాలని ట్రాక్టర్లో జెసిపి లతో నిర్మూలన చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు,

## పలమనేరులో పునరావస్తు కేంద్రాలు ఏర్పాటు



**పలమనేరు అక్టోబర్ 28 ( మనసులో మాట):** పురపాలక సంఘపరిధిలోమొంధా తుఫాను రిత్య ముందస్తు చర్యల్లో భాగంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల దృష్ట్యా పలమనేరు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి వర్షా బావ ప్రభావిత ప్రాంతాలైన నటువంటి లోతట్టు ముంపు ప్రాంతాలు అయినటువంటి పెద్ద చెరువు బాలాజీ సూపర్ మార్కెట్ ఏరియా ఎద్దుల చెరువు తదితర ప్రాంతాలను తనిఖీ చేయడం జరిగింది. పలమనేరు శాసనసభ్యులు అమర్నాథరెడ్డి ఆదేశాల మేరకు గాంధీనగర్ ఎంపీపీ స్కూల్, బజారు వీధిలో ఉన్న బృందావన్ స్కూల్, జడ్పీ బాలికున్నత పాఠశాల నందు పునరావస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పెద్ద చెరువు మేజర్ డ్రైవ్, మదనపల్లె రోడ్డు మేజర్ డ్రైవ్, రఘువీరా రెడ్డి కాలనీ, ఎద్దుల చెరువు,తక్షణ చర్యల్లో భాగంగావెట్ మిక్స్ ద్వారా గుంతలను ఉచ్చడం జరిగిందన్నారు. జెసిబి సహాయంతో రోడ్లకు మరమ్మత్తులు చేయడం జరిగిందన్నారు. ముంపు ప్రాంతాల్లోని ప్రజలకు సురక్షత ప్రాంతాలకు చేరవలసినదిగా కోరారు. మారుతున్న వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ప్రజలందరూ కాచిన వడపోసిన నీటిని త్రాగాలన్నారు. పట్టణంలోని ఎద్దుల సంత పంప్ హౌస్ ను ఈ ఎల్ ఎస్ ఆర్ ట్యాంకును సందర్శించడం జరిగిందన్నారు. నేటి సరఫరా క్లోరినేషన్, హెల్త్ డిపార్ట్మెంట్ వారితో కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా నీరు నిల్వ ఉన్న కొబ్బరి చెప్పలు టైర్లు, నీటి తొట్టెలు డ్రమ్ములు ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.మొంథా తుపాను దృష్ట్యా రానున్న28,29 రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పురపాలక సంఘం నందు టోల్ ఫ్రీ నెంబర్7337388215కు వెంటనే సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మోహిద్దీన్,ఆర్వో అనిల్ కుమార్, టి.పీ.ఓ ఇందిరా, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, పురపాలక సిబ్బంది సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎవరెస్ట్ శిఖరంలో సత్యసాయి లోగోను ఆవిష్కరించిన శ్రీ సత్య సాయి పూర్వ విద్యార్థులు




**ధర్మవరం అక్టోబర్ 28 (మనసులో మాట):**ఎవరెస్ట్ శిఖరంలో శ్రీ సత్య సాయి జిల్లా పూర్వ విద్యార్థులు పుట్టపర్తి బాబా జన్మదినం సందర్భంగా వారి లోగోను అక్కడ ఆవిష్కరించారు. అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ1990-1993 బిఎస్సి అండ్ ఎం ఎస్ సి విద్యార్థులు 1993-1995 పుట్టపర్తి బాబా లోగోను ఆవిష్కరించడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమం చేసినందుకు మాకు ఎంతో సంతోషాన్ని, మనశ్శాంతిని ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం శ్రీ సత్య సాయి జిల్లా బాబా దేశ, విదేశ భక్తాదులు హర్షం వ్యక్తం చేశారు

## పాము కాటుకు గురై మృతి చెందిన దళిత మహిళ

**మృతదేహానికి నివాళులర్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు**



**కౌతాళం అక్టోబర్ 28 (మనసులో మాట):**కౌతాళం టౌన్ ఎస్సీ కాలనీకి చెందిన సంకబేరి బీమమ్మ నిన్నటి రోజు పాముకాటు గురై మృతి చెందారు. ఈ విషయం తెలుసుకుని బీమమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కౌతాళం సింగిల్ విండో డైరెక్టర్, టిడిపి కౌతాళం మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్, తెలుగుదేశం పార్టీ కౌతాళం టౌన్ అధ్యక్షులు డాక్టర్ నీలి రాజానంద్ ,సీనియర్ నాయకులు సులేకేరి గిరి ,టీడీపీ యూనిట్ ఇంచార్జ్ నబి ,టీడీపీ ఎస్సి సెల్ నాయకులు నరసప్ప, శివ తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ సహాయ చర్యలకు కూటమి నాయకులు కార్యకర్తలు అందుబాటులో ఉండాలి




**మాడుగుల అక్టోబర్ 28 (మనసులో మాట):**మొందా తుఫాన్ పరిస్థితుల కారణంగా వాతావరణం లో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడడంతో మాడుగుల మండలంలోని అధికారులతో పాటు టిడిపి కార్యకర్తలు నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలని మండల టిడిపి నాయకుడుఉండూరి దేముడు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ తుఫాన్ కారణంగా జలాశయాలు చెరువులు పొంగు ప్రవహించడంతోపాటు వీదురుగాలులు ఎక్కువగా వస్తున్నాయని వీటి వల్ల తాగునీరు విద్యుత్ రహదారులు వంటి సమస్యలు ఉత్పన్నమైతే వాటిని వెంటనే అధికారులు దృష్టికి తీసుకువెళ్లే సహాయక చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు ప్రాంతాలలో ఉన్న వారిని సహాయక శిబిరాలకు తరలించాలని పశువులను సురక్ష ప్రాంతాలకు తరలించాలని దేముడు పేర్కొన్నారు. ప్రభుత్వం కూడా అన్ని రకాల సహాయ చర్యలు చేపడుతుందని రేషన్ డిపోల ద్వారా బియ్యం కూడా అందించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రమాణ స్వీకారోత్సవానికి ముమ్మరంగా ఏర్పాట్లు



**పలమనేరు అక్టోబర్ 28 ( మనసులో మాట):**పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఏర్పాట్లను ముమ్మరంగా చేయనున్నారు. ఆ మేరకు స్థానిక మార్కెట్ కమిటీ ఆవరణలో జరగనున్న సభ స్థలాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్నతో పాటు అధికారులు మంగళవారం పరిశీలించారు.ఈ నెల 31న ప్రమాణోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నామని నియోజకవర్గం నుంచే గాక జిల్లా నుంచి సైతం పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి విచ్చేయనున్నారని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అందులో భాగంగా భారీ భహిరంగ సభా ప్రాంగణంతో పాటు పెద్ద ఎత్తున భోజన ఏర్పాట్లను చేపట్టనుండడంతో అనువైన స్థలాలను ఎంపిక చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రతి ఒక్కరు విచ్చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చైర్మన్ రాజన్న కోరారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డిపల్లి మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు కిషోర్ గౌడ, బయప్పగారి పల్లి సింగిల్ విండో చైర్మన్ వెంకటముని రెడ్డి, పలమనేరు ఏఎంసి సెక్రటరీ సంజీవ్ కుమార్, నాయకులు రెడ్డి శేఖర్,గిరిధర్ గోపాల్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన రిషి విద్యాలయ పాఠశాల విద్యార్థులు

**ధర్మవరం అక్టోబర్ 28 (మనసులో మాట):** జిల్లా స్థాయి పోటీలకు పట్టణంలోని రుషి విద్యాలయ పాఠశాల విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల స్థాయి ఎస్జీఎఫ్ ఆటల పోటీలలో జిల్లా సాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. మండల స్థాయిలో యోగా చేస్తూ కోకో ఆటల పోటీలు నిర్వహించగా, మా విద్యార్థులు ప్రతిభ కనబరచడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు క్రీడల యొక్క ప్రాముఖ్యతను కూడా వివరించడం జరిగిందని తెలిపారు చదువుతోపాటు ఆటలు ఆడటం వల్ల వచ్చే ఆరోగ్య ప్రయోజనాలు కూడా



వివరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కళ్యాణి ,ఏవో రంగారెడ్డి, పి ఈ టి గణేష్, ముత్తు, పాఠశాల ఉపాధ్యాయ బృందం తోటి విద్యార్థులు అభినందన శుభాకాంక్షలు ఎంపికైన వారికి తెలియజేశారు.


## మతిస్మితం కోల్పోయిన వారి మీద మానవతను చూపించండి



**ధర్మవరం అక్టోబర్ 28 (మనసులో మాట):** మతిస్థిమితం కోల్పోయిన వారి మీద మానవతను చూపించాలని మనో బంధు ఫౌండేషన్ నిర్వాహకులు సురేష్ ,అనూష తెలిపారు. ఈ సందర్భంగా వారు కడప నుంచి అంబులెన్స్ తో పాటు ధర్మవరానికి చేరుకున్నారు. పట్టణములో వివిధ చోట్ల మతిస్థిమితం లేని వారిని గుర్తించి, ఇద్దరినీ అంబులెన్స్ ద్వారా వారి ఆరోగ్య నిమిత్తం బాగుపరచడానికి తీసుకువెళ్లారు. అనంతరం నిర్వాహకులు మాట్లాడుతూ మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై తిరుగుతున్న వారి జాడ మాకు తెలియజేయండి, తాము ఆసుపత్రిలో చేర్పించడానికి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాల్లో గాని పట్టణాలలో గాని నగరాలలో గాని మానసిక రుగ్మతలతో బాధపడుతూ ఆదరించే వారు ఎవరు లేక, నిరాశ్రయలై రోడ్లపైన తిరుగుతున్న మనుషులను తప్పక గుర్తించి మాకు సమాచారం అందించాలని తెలిపారు. మా సంస్థ 2021లో స్థాపించబడిందని తెలిపారు. తాము రెడ్ క్రాస్ సంస్థతో మా బంధాన్ని ఏర్పరచుకుందామని తెలిపారు. మతిస్థిమితం లేని వారు ఎక్కడైనా కనపడితే సెల్ నెంబర్ 9246563738కు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు బోనాల శివయ్య పాల్గొన్నారు.

## ధర్మవరం పట్టణంలో ఐక్యతా యాత్రకు వేగంగా సన్నాహాలు

**సత్యకుమార్ యాదవ్ నాయకత్వంలో ధర్మవరం ఐక్యతా యాత్రకు సన్నాహాలు పూర్తి**
**భారత దేశ ఉక్కుమనిషి సర్దార్ వల్లభభాయి పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా**
**దేశవ్యాప్తంగా ఐక్యతా యాత్రలు ప్రారంభం.**
**ధర్మవరం పట్టణంలో కూడా ఐక్యతా యాత్ర ఘనంగా నిర్వహించనున్నారు.**
**విద్యాసంస్థల సమన్వయంతో ఐక్యతా యాత్ర విజయవంతం చేయాలని హరీష్ బాబు పిలుపు**



**ధర్మవరం, అక్టోబర్ 28: (మనసులో మాట):** భారతదేశ ఉక్కుమనిషి, జాతీయ ఐక్యతకు ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయి పటేల్ గారి 150వ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా ఐక్యతా యాత్ర కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో ధర్మవరం పట్టణంలో కూడా జాతీయ ఐక్యతకు సంకేతంగా ఐక్యతా యాత్రను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రధాన అతిథిగా పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో ప్రభుత్వ మరియు ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో హరీష్ బాబు మాట్లాడుతూ ః సర్దార్ వల్లభభాయి పటేల్ గారు భారతదేశాన్ని ఏకతా బంధంతో కట్టిపడేసిన మహానేత. ఆయన జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా జరగబోయే ఐక్యతా యాత్ర రాజకీయాలకు అతీతమైన జాతీయ కార్యక్రమం. ధర్మవరం పట్టణంలో జరగబోయే ఈ యాత్రలో ప్రతి ఒక్కరూ ః విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, వ్యాపారవేత్తలు, సామాజిక సంస్థలు ః అందరూ ఐకమత్యంతో పాల్గొని దేశభక్తి భావనను ప్రదర్శించాలి, అన్నారు. హరీష్ బాబు ఈ సందర్భంగా ప్రతి విద్యాసంస్థలో జాతీయ ఐక్యత ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించాలని, యువతలో దేశభక్తి మరియు ఐక్యతా స్ఫూర్తిని పెంపొందించేలా చేయాలని సూచించారు.

## ఘనంగా యువనాయకులు చింతకాయల రాజేష్ జన్మదిన వేడుకలు

**జోరు వర్షంలోనూ తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు, నాయకులు**



**నర్సీపట్నం, అక్టోబర్ 28: (మనసులో మాట):**ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయులు, యువనాయకుడు, మునిసిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం నర్సీపట్నంలో అత్యంత వైభవంగా జరిగాయి.మొంథా' తుఫాన్ ప్రభావంతో ఉదయం నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా అభిమానులు, పార్టీ కార్యకర్తలు,నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు.నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పెద్ద ఎత్తున ఈ వేడుకలకు హాజరయ్యారు. రాజేష్ కి పుష్పగుచ్చాలు అందజేసి, కేక్‌లు కట్ చేయించి, మిఠాయిలు పంచిపెట్టి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానుల తాకిడితో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం నెలకొంది.

## తుఫాన్ ప్రభావం కారణంగా ప్రజలు ఎవరూ అనవసరంగా బయట తిరగొద్దు

**చింతాలమ్మ ఘాట్ రోడ్డు పరిశీలన, ప్రజలకు అవగాహన ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కొయ్యూరు సిఐ, ఎస్ఐ సూచన**



**కొయ్యూరు, అక్టోబర్ 28 (మనసులో మాట):** మంతా తుఫాన్ ప్రభావం కారణంగా అల్లూరి జిల్లా లోని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ కిషోర్ వర్మ కొయ్యూరు పరిసర ప్రాంతాల్లో గస్తీ తిరుగుతూ చింతాలమ్మ ఘాట్ ను సందర్శించారు.అనంతరం రాజేంద్రపాలెం గ్రామంలో అవగాహన సమావేశం నిర్వహించి తుఫాన్ సమయంలో అవసరం లేకుండా ఎవరూ బయట తిరగొద్దని ప్రజలకు సూచించారు. తుఫాన్ ప్రభావం ఇంకా ఉన్న నేపథ్యంలో కొయ్యూరు మండల ప్రజలు అందరూ కొయ్యూరు పోలీస్ వారికి సహకరించాల్సిందిగా కొయ్యూరు సీఐ,ఎస్ఐ మీడియా ద్వారా కోరారు.తుఫాను తీరం దాటే సమయం దగ్గరకు వచ్చింది కాబట్టి ప్రజలు అనవసరంగా ప్రయాణాలు ఏమీ చేయకూడదని, రోడ్లపై తిరగరాదని ప్రజలకు సూచించారు. అనవసరమైన ప్రయాణాలు చేయడం వల్ల ఏదైనా జరగరాని నష్టం జరిగితే తిరిగి దానిని పూడ్చుకోలేమని ప్రజలకు,ఆటో డ్రైవర్లకు,ఆటో యూనియన్ వారికి, జీప్ యూనియన్ వారికి ఇతరత్రా అందరికీ తెలియజేయడం జరుగుతుందని అన్నారు. తుఫాన్ తీరం దాటి ప్రభావం తగ్గేంతవరకు ఆటోలు గాని జీపులు గాని ఏమీ కూడా నడపకుండా మీరు తప్పకుండా ఇంట్లో ఉండవలసిందిగా కోరుకుంటున్నామన్నారు. ఎవరికైనా సరే ఎక్కడైనా ఎటువంటి సమస్యలు వచ్చినా సరే వెంటనే తమకు తెలియజేయాలని సిఐ,ఎస్ఐ తెలిపారు. అదేవిధంగా కొయ్యూరు పరిసర ప్రాంతంలో ఎక్కడైనా కొండ చరియలు విరిగిపడడం గాని, ఎక్కడైనా రోడ్డుకు అడ్డంగా చెట్లు పడిపోవడం గాని తెలిసిన వెంటనే పోలీస్ వారికి సమాచారం తెలియజేయాలని పోలీసులు కోరారు. అదే రకంగా గ్రామాల్లో ఎవరైనా ప్రజలు పాడుబడ్డ ఇళ్ళలో గానీ, పడిపోయే దశలో ఉన్న ఇళ్లలో ఉన్నటువంటి, శిధిలావస్థలో ఉన్నటువంటి ఇళ్లలో ఉన్నవారు ఎవరైనా సరే అక్కడ దగ్గర్లో ఉన్నటువంటి సెంటర్లకు వెళ్లాలని సూచించారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలందరూ పోలీసు వారికి సహకరించాలని కోరారు.

## ప్రజల భద్రతే ప్రధమ కర్తవ్యం పల్లా శ్రీనివాసరావు



**గాజువాక (మనసులోమాట)అక్టోబర్ 28:**మొంథా తుఫాన్ ముంచుకోస్తున్న తరుణంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు గాజువాక లో గల లోతట్టు పలు ప్రాంతాలు, యారాడ తీర ప్రాంతంలో, మరియు తుఫాన్ ప్రభావిత ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి బాధితులను పరామర్శించారు. పరిశీలించిన ప్రాంతాల్లో సమస్యలు తెలుసుకొని, స్థానికంగా ఉన్న ప్రజలకు సమస్యలు త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. అలాగే అధికారులకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.ముందుగా గాజువాక జోనల్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా నిర్వహించి, నియోజకవర్గ ప్రజలు మెంథా తుఫాను ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదురుకోకుండా చూసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూతుఫాన్ ఉగ్రరూపం దాల్చబోతున్నందున, రాబోయే 24 గంటలు అత్యంత కీలకమైనవిగా మారాయని. తీరప్రాంతాల్లో బలమైన గాలులు, భారీ వర్షాలు విస్తరించే అవకాశం ఉన్నందున ప్రజలంతా అప్రమత్తంగా ఉండి, అవసరం లేని బయటకు వెళ్లడాన్ని నివారించాలని కోరారు. ఇలాంటి సమయంలో రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అధికారులు నాయకులు ప్రజలకు అండగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ పర్యటనలో డిప్యూటీ మేయర్ దల్లి గోవింద్ రెడ్డి, గాజువాక జోనల్ కమిషనర్ బి ఆర్ ఎస్ శేషాద్రి, సౌత్ ఏసిపి శ్రీనివాస్, ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంటిరాజు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### మొంథా తుఫాన్ నేపథ్యంలో

## జిల్లా స్థాయి కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి పర్యవేక్షణ

**జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి సమీక్ష**



**అనకాపల్లి (మనసులో మాట), అక్టోబర్28:** మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా వర్షాలు, గాలులు కొనసాగుతున్న సందర్భంలో, తుఫాన్ పరిస్థితిని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి సమీక్షించారు.జిల్లాలోని తీరప్రాంత, లోతట్టు ప్రాంతాల పరిస్థితి, ముంపు ప్రభావిత గ్రామాలు, తుఫాన్ పునరావాస కేంద్రాల ఏర్పాట్లు, రవాణా, విద్యుత్, తాగునీరు, ఆరోగ్య సదుపాయాలపై అధికారులు సమగ్రంగా సమాచారం అందించారు. జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ మాట్లాడుతూ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ మండల స్థాయిలో నియమిత ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయాలని, ప్రతి పునరావాస కేంద్రంలో తగిన ఆహారం, తాగునీరు, వైద్య సేవలు నిరంతరం అందుబాటులో ఉంచాలని సూచించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి మాట్లాడుతూ తుఫాన్ సమయంలో సహాయక బృందాలు, ఎమర్జెన్సీ సర్వీసులు 24 గంటలు సిద్ధంగా ఉండాలని, విభాగాధికారులు సంబంధిత గ్రామాల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, మానిటరింగ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా అందిన సమాచారం, పునరావాస కేంద్రాల స్థితి, అవసరమైన చర్యలను ఈ కేంద్రం ద్వారా నిరంతరం సమీక్షిస్తున్నారు.

### మొంథాతుపాన్ ప్రభావిత ప్రాంత

## గ్రామాలను పర్యటించిన సబ్బవరం మండల అధికారులు



**సబ్బవరం, అక్టోబర్ 28, (మనసులో మాట)** :మొంథాతుపాన్ సబ్బవరం మండలం గ్రామాలలో సబ్బవరం మండల స్పెషల్ ఆఫీసర్ మంజులవాణి, తాసిహిల్దార్ బి. చిన్నికృష్ణ, ఎంపీడీవో బి. పద్మజ, సర్కిల్ ఇన్స్పెక్టర్ లుమంగళవారం పర్యటించారు., గుల్లేపల్లిలో ఎంపీపీ బాకు రామినేని సూర్యకుమారీ సర్పంచి బండారు శ్రీను నుప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఆయా గ్రామాలకు చెందిన .ప్రజలకు తుఫాన్ వల్ల వాటిల్లే పరిస్థితులను తెలియజేసి అప్రమత్తం చేశారు.లోతట్టు ప్రాంత ప్రజలంతా వారికి ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు వెళ్లాలని తెలియచేసారు.సబ్బవరం వయా గుల్లేపల్లి ఆదిరెడ్డిపాలెం గ్రామం వద్ద బ్రిడ్జినీ పరిశీలించారు. అనంతరం బ్రిడ్జిపై నీరు ఎక్కువగా ప్రవహించడంతో వాహనం దారులు అందర్నీ రూట్ మార్చి దగ్గరుండి పంపిస్తున్నారు, ప్రజలు తదితర గ్రామాల్లో అక్కడ పరిస్థితులు ప్రత్యక్షంగా సమీక్షించారు. తుఫాన్ పరిస్థితులు చక్కబడేంతవరకు ప్రజలు ఎట్టి పరిస్థితులలోను బయటకు వెళ్లరాదని తెలియజేశారు.

### మొంథా తుఫాను కారణంగా ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలు తాత్కాలిక వాయిదా



**పెదబయలు (మనసులో మాట)అక్టోబర్ 28 :** ఈనెల 30వ తేదీన మారేడుమిల్లిలో జరగవలసిన,ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలు మొంథా తుఫాను కారణంగా తాత్కాలిక వాయిదా పడిందని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ తెలిపారు. రాష్ట్ర, జిల్లా నాయక త్వంతో మాట్లాడి,తదుపరి ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా మహాసభలు ఉంటుందని వారు తెలిపారు

## ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన అధికారుల బృందం



**నక్కపల్లి, అక్టోబర్ 28 మనసులో మాట:**రాష్ట్ర హెూం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మండల స్థాయి అధికారులు పలు గ్రామాల్లో మంగళవారం పర్యటించారు. మొంథా తుఫాన్ ప్రభావంతో నక్కపల్లి వివర్స్ కాలనీతో పాటు పలు గ్రామాల్లో ముంపు గుర్తై ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. ఈ మేరకు తహశీల్దార్ నరసింహమూర్తి, ఎంపిడివో దెందుకూరి సీతారామరాజు, సీఐ జె మురళీ నక్కపల్లి వీవర్స్ కాలనీలో ఇళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో అధికారులు మాట్లాడుతూ తుఫాన్ తీరం దాటే సమయంలో తుఫాన్ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. ముంపుకు గురైన కాలనీలలో భోజన సౌకర్యం కల్పించాలని అధికారులకు వెంకటేష్ సూచించారు. ఉద్దండ పురం గ్రామంలో తాసిల్దార్ నరసింహామూర్తి టిడిపి నాయకుడు కోప్పిసెట్టి వెంకటేష్ పర్యటించి గ్రామస్తులను జాగ్రత్తలు తీసుకోవాలని అవసరం అయితే కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేస్తే సహాయ సహకారాలు అందిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పలువురు అదికారులు పాల్గొన్నారు.

## తుపాన్ దృష్ట్యా జిల్లాల్లో రేషన్ పంపిణీ

**జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి**



**అనకాపల్లి, అక్టోబర్ 28(మనసు లో మాట):**తుపాను దృష్ట్యా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు జిల్లాలో రేషన్ డిపోల ద్వారా మంగళవారం నుంచే నవంబర్ నెల రేషన్ సరకులు అందిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి తెలిపారు. జిల్లాల్లోని కార్డు దారులందరికీ ఈ సరకులు పంపిణీ చేస్తామని తెలిపారు. జిల్లా పరిధిలో అయిదు లక్షల ముప్పై అయిదు వేల నాలుగు వందల తొంబైరెండు మంది కార్డుదారులకు ముందుగానే రేషన్ సరకులు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆయా రేషన్ డిపోలకు బియ్యం, పంచదార తదితరాలు తరలించామన్నారు. జిల్లాలో మంగళవారం 30789 మంది కార్డుదారులకు సుమారు 382 మెట్రిక్ టన్నులు బియ్యం, 27719 మంది కార్డుదారులకు సుమారు 30 మెట్రిక్ టన్నులు పంచదార పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే మూడు రోజుల పాటు జిల్లాలో పెట్రోలు, డీజిల్ కొరత రాకుండా పెట్రోల్ బంక్ లలో తగినంత నిల్వలు సిద్ధం చేసినట్లు జాయింట్ కలెక్టర్ జాహ్నవి తెలిపారు.

### తుఫాను ప్రభావంతో

## రెండు పెంకుటిల్లు ధ్వంసం

**పడిపోయిన ఇళ్లను పరిశీలించిన సర్పంచ్ దిమ్మల అప్పారావు**



**మునగపాక , అక్టోబర్ 27, మనసులో మాట** :మండల కేంద్రం మునగపాక గొల్ల పేటలో గత రెండు రోజులుగా తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాలకు రెండు పెంకుటిల్లు ధ్వంసం అయ్యాయి. సమాచారం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు పంచాయతీ సిబ్బందితో కలిసి వెళ్లి పడిపోయిన ఇళ్ళను పరిశీలించారు. ఉండడానికి నివాసం లేని మాకు షెల్టర్ కల్పించాలని ఇంటి యజమానులు కోరారు. ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేస్తానని అప్పారావు భరోసా పలికారు

### రోడ్డుపై పడిపోయిన చెట్టును తొలగించిన పోలీసులు



**నర్సీపట్నం అక్టోబర్ 28 (మనసులో మాట):**నర్సీపట్నం మున్సిపాలిటీ బలిఘట్టం పెట్రోల్ బంక్ వద్ద నర్సీపట్నం తుని ప్రధాన రహదారిలో గత రాత్రి 2 గంటల సమయంలో భారీ చెట్టు పడిపోయింది. ఈ నేపథ్యంలో నర్సీపట్నం టౌన్ సీఐ జీ.గోవిందరావు తక్షణమే స్పందించి పోలీస్ సిబ్బందిని అక్కడకు పంపించారు. నాతవరం ఎస్సై వై.తారకేశ్వరరావు పర్యవేక్షణలో చెట్టును తొలగించి రహదారిని క్లీయర్ చేశారు. దీంతో వాహనాల రాకపోకలకు సజావుగా సాగుతున్నాయి. తుపాన్ నేపథ్యంలో ఎక్కడైనా చెట్లు లేదా విద్యుత్ స్తంభాలు రోడ్లపై పడిపోతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ గోవిందరావు కోరారు.

### విద్యుత్ షాక్‌తో

## మహిళకు తీవ్ర గాయాలు



**నర్సీపట్నం అక్టోబర్ 28 (మనసులో మాట):**నర్సీపట్నం మున్సిపాలిటీ 28వ వార్డు అయ్యన్నకాలనీలో సోమిరెడ్డి రామలక్ష్మి (రాము) మహిళకు విద్యుత్ షాక్కు గురై తీవ్ర గాయాలపాలైంది. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ సహాయంతో నర్సీపట్నం ఏరియా హాస్పిటల్కు తరలించగా అక్కడ నుంచి మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ కు తరలించారు. ఇళ్ల మధ్యలో నుంచి 11 కేవీ వైర్లు ఉండటంతో ఈ ప్రమాదం జరిగిందని కుటుంబ సభ్యులు అంటున్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## తుఫాన్ బాధితులకు అండగా నిలిచిన టీడీపీ నాయకుడు



**ఎలమంచిలి (మనసులో మాట) అక్టోబర్ 29:**ముంత తుఫాన్ కారణంగా తీవ్ర నష్టం జరిగిన ప్రాంతాల్లో సహాయక కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గ్రామ టీడీపీ నాయకుడు కర్రి శివ శంకర్ గణేష్ బాధితుల పట్ల మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. ఆయన స్వయంగా గ్రామంలోని తుఫాన్ ప్రభావిత కుటుంబాలను కలసి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తుఫాన్ వల్ల ఇళ్లను, పంటలను కోల్పోయిన కుటుంబాలకు ఆయన తరపున ఆర్థిక సాయం అందించారు. అదనంగా, బియ్యం, పప్పు, నూనె, కాయగూరలు, త్రాగునీటి సీసాలు వంటి నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. అంతేకాకుండా గ్రామంలో ఉన్న పేద కుటుంబాలకు కూడా ఈ నిత్యావసర వస్తువులను అందించారు. బాధితులకు తక్షణ సాయం అందించేందుకు ప్రభుత్వం చర్యలు వేగవంతం చేయాలని ఆయన కోరారు. గ్రామ ప్రజలు ఆయన సహాయాన్ని అభినందిస్తూ, తమ బాధలో తోడుగా నిలవడం విలువైనది అని అన్నారు. ఇటువంటి కష్టతరమైన సమయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో వేగి ఆదినారాయణ, పిల్లా గోవింద, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయం ఏర్పడితే "1912" టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయండి

**నర్సీపట్నం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి త్రినాధరావు.**



**నర్సీపట్నం, అక్టోబర్ 28, (మనసులో మాట):** "మొంథా" తుఫాను కారణంగా నర్సీపట్నం, మాకవరపాలెం, రోలుగుంట మండలాల ప్రజలందరూ విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని నర్సీపట్నం విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వి త్రినాధరావు తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ, తుఫాను సమయంలో ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే "1912"టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేయాలన్నారు. ఈదురు గాలుల వల్ల చెట్లు రహదారుల మీద, విద్యుత్ లైన్ల మీద పడిపోవడం వంటివి తరచుగా జరుగుతూ ఉంటాయని, ఇటువంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సమాచారం అందించాలని ఆయన కోరారు. తుఫాను ప్రారంభం నుండి ఇప్పటివరకు 18 చోట్ల చెట్లు పడిపోవడం జరిగిందని, వాటిని వెంటనే తొలగించి, లైన్లకు మరమ్మతులు చేసి పునరుద్ధరించడం జరిగిందన్నారు. సింహాచలం నుండి ముందు జాగ్రత్త చర్యగా క్రేన్ లు, జనరేటర్లు, ట్రాన్స్ఫార్మర్లు తదితర మెటీరియల్ తీసుకొని వచ్చి అందుబాటులో ఉంచుకోవడం జరిగిందన్నారు. 24 గంటలు మేము అందుబాటులో ఉండి మీ సమస్యలను పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ మనోజ్, సిబ్బంది పాల్గొన్నారు.

### వరద ప్రాంత బాధితులను

## సురక్షితప్రాంతాలకు తరలించాలని సమీక్ష

**మాడుగులు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి**



**కె.కోటపాడు, అక్టోబర్28, మనసులో మాట:**మొంథా తుఫాన్ నేపథ్యంలో మాడుగులు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మంగళవారం ఎంపీడీఓ కార్యాలయంలో అధికార్లతో సమీక్షనిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తుఫాన్, వరద ప్రాంత బాధితులను సురక్షితప్రాంతాలకు చేర్పించాలని చెప్పారు. ఏ ప్రాంతంలో ఏదైనా వరద సమస్య , చెట్లు కూలి పోవడం, విద్యుత్ సరఫరాలో అంతరాయం, ఆస్థి నష్టం, పంట నష్టం. డ్రైనేజ్, శానిటేషన్ సమస్యలుంటే ఆలస్యం చేయకుండా వెంటనే తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేయబడిన కంట్రోల్ రూమ్ నకు, ఉన్నతాధికారులకు, స్థానిక సిబ్బందికి తెలియచేయాలని ప్రజలను కోరారు. ఈదురు గాలులు 100 నుండి 110 కిలో మీటర్లు వీస్తాయని ఎవరూ బయటకు తిరగరాదని తెలిపారు. ఈ సమీక్షలో మండల ప్రత్యేకాధికారిణి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పీడీ ఆర్.పూర్ణిమాదేవి, ఎంపీడీఓ సాంబశివరావు, తహసీల్దార్ ఎం.భుజంగరావు. కె.కోటపాడు పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ అర్.ధనుంజయ్, టీడీపీ మాడుగుల నియోజకవర్గం పోల్ మేనేజ్ మెంట్ ఇంచార్జి జూరెడ్డి రాము, క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ, మాజీ సర్పంచ్ లు దోకల లక్ష్మీనరసింహమూర్తి, రొంగలి సత్యవతిఅప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావంతో ఈదురు గాలులకు నేలమటమైన మామిడి చెట్టు



**ముంచింగి పుట్టు అక్టోబర్ 28:** (మనసులో మాట)మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ సుత్తిగుడ గ్రామంలో రోడ్డుకు అడ్డంగా పడిన మామిడి చెట్టు లక్ష్మీపురం నుంచి బుంగపుట్టు పంచాయతీల మధ్య నిలిచిన రాకపోకలు సంబంధిత అధికారులు స్పందించి చెట్టును తొలగిస్తారని బుంగపుట్టు ప్రజలు సంబంధిత అధికారులను కోరారు.

### మొంథా తుఫాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రాలను సందర్శించిన పోలీసు అధికారులు



**అనకాపల్లి, అక్టోబర్ 28:(మనసులో మాట):**జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, ఐపీఎస్ ఆదేశాల మేరకు కొత్తకోట సీఐ జి.కోటేశ్వరరావు , రోలుగుంట ఎస్సై పి.రామకృష్ణరావు, శరభవరం గ్రామంలోని తుఫాన్ పునరావాస కేంద్రాన్ని సందర్శించారు.ఈ పునరావాస కేంద్రంలో లోవడింగి, పెద్దగరువు, పెతురుగెడ్డ, నీలబంద గ్రామాల ప్రజలు నివసిస్తున్నారు. అధికారులు అక్కడ ప్రజలతో మాట్లాడి, వారికి అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజల భద్రత కోసం సిబ్బందిని నియమించి, పిల్లలకు తినుబండారాలు పంపిణీ చేశారు. అదనంగా, ప్రజల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించేందుకు వైద్య శిబిరాన్ని కూడా ఏర్పాటు చేశారు.మొత్తం 135 మంది ప్రజలు ఈ పునరావాస కేంద్రంలో తాత్కాలికంగా ఉండగా, వారికి అవసరమైన అన్ని సహాయాలను పోలీసులు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో అందజేస్తున్నారు.

## మొంథా తుఫాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రాల పరిశీలన



**అచ్యుతాపురం అక్టోబర్ 28 మనసులో మాట:**మొంథా తుఫాన్ నేపథ్యంలో పునరావాస కేంద్రాల పరిశీలన అనకాపల్లి జిల్లా ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్ పూడిమడక పర్యటనఅన**కాపల్లి,** మొంథా తుఫాన్ ప్రభావం నేపథ్యంలో అచ్చుతాపురం మండలం పూడిమడక గ్రామంలో ఏర్పాటు చేసిన తుఫాను పునరావాస కేంద్రాన్ని అనకాపల్లి జిల్లా ప్రత్యేక అధికారి వి. వినయ్ చంద్ మంగళవారం సందర్శించారు.పునరావాస కేంద్రంలో ప్రజల కోసం ఏర్పాటు చేసిన వసతి, ఆహారం, తాగునీరు, వైద్య సదుపాయాలను పరిశీలించి, అవసరమైన చోట్ల తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.తుఫాను కారణంగా ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రజల భద్రతకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. అదేవిధంగా, అంచనా ప్రకారం గాలి, వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండే తీర ప్రాంత గ్రామాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

మనసులో మాట
KANCHARLA
సంచలన తెలుగు దిన పత్రిక
తెలంగాణ
హైదరాబాద్ | రంగారెడ్డి | మహబూబ్ నగర్ | మెదక్ | నల్గొండ
నిజామాబాద్ | ఆదిలాబాద్ | కరీంనగర్ | వరంగల్ | ఖమ్మం
బుధవారం 29 అక్టోబర్ 2025



# హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం

- తండ్రి తన్నీరు సత్యనారాయణ కన్నుమూత

**హైదరాబాద్/సిద్దిపేట, అక్టోబర్ 28 (మనసులో మాట)**

మాజీ మంత్రి, భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ముఖ్య నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ఇంట తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆయన తండ్రి తన్నీరు సత్యనారాయణ వయోభారం సమస్యలతో మంగళవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. సత్యనారాయణ స్వస్థలం కరీంనగర్ జిల్లా కొత్తపల్లి. ఆయన పార్థివ దేహాన్ని హైదరాబాద్‌లోని కోకాపేట్‌లోని హరీశ్‌రావు నివాసం క్రిన్స్ విల్లాస్‌లో సందర్శనార్థం ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒక్కొక్కరుగా హరీశ్‌రావు ఇంటికి చేరుకుని నివాళులర్పిస్తున్నారు.

**ప్రముఖుల సంతాపం**

తన్నీరు సత్యనారాయణ మరణం పట్ల రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్ తోపాటు బీఆర్ఎస్ ముఖ్య నేతలు సత్యనారాయణ మృతి పట్ల సంతాపం తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాపం తెలియజేశారు. వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడిని ప్రార్థిస్తూ హరీశ్‌రావు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్



కుమార్ కూడా సత్యనారాయణ మృతి పట్ల తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఇతర పార్టీల నేతలు, రాజకీయ ప్రముఖులు కూడా హరీశ్‌రావుకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నారు.

# నగరంలో ఆక్రమణలు తొలగించిన హైడ్రా

- హస్తినాపురంలో కబ్జాల చెర వీడిన 1.27 ఎకరాల పార్కు
- చందానగర్ సర్కిల్లో 500 గజాల ప్రజావసరాల స్థలానికి విముక్తి



**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

నగరంలోని వేర్వేరు ప్రాంతాల్లో ఆక్రమణలను హైడ్రా మంగళవారం తొలగించింది. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో క్షేత్ర స్థాయిలో సంబంధిత అధికారులతో పరిశీలించిన అనంతరం హైడ్రా కమిషనర్ శ్రీ ఏవీ రంగనాథ్ గారి ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంది. రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్ మండలం కర్మన్ ఘాట్ విలేజ్‌లోని హస్తినాపురం నార్త్ ఎక్స్ టెన్షన్ కాలనీలో 1.27 ఎకరాల పార్కు కబ్జా చేశారంటూ అసోసియేషన్ ప్రతినిధులు హైడ్రాకు ఫిర్యాదు చేశారు. పార్కు స్థలాన్ని లేఔట్‌లో చూపించి తర్వాత ప్లాట్లుగా విక్రయిస్తున్నారనే ఫిర్యాదును క్షేత్రస్థాయిలో విచారించి ఆక్రమణలను హైడ్రా తొలగించింది. చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా కాపాడినట్టు పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేసింది. అలాగే శేరిలింగంపల్లి జోన్ చందానగర్ సర్కిల్ పరిధిలోని గంగారాం కాలనీలో సుభాష్‌నగర్ పేరిట 1974లో సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ వాళ్లు లే ఔట్ వేశారు. ఇందులో 700 గజాల స్థలాన్ని ప్రజావసరాలకు కేటాయించారు. పేదలకు ఉద్దేశించిన లే ఔట్‌లో బడాబాబు పాగా వేశారు. ఆ లేఔట్‌లో ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాన్ని ప్లాట్లుగా మార్చాడు. ఇలా ఆక్రమణలకు గురైన స్థలాన్ని కాపాడాలని అక్కడి నివాసితులు ప్రజావాణిలో ఫిర్యాదు చేయగా ఆక్రమణలు తొలగించి హైడ్రా ఫెన్సింగ్ వేసింది.

# తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు నీటి తరలింపు

- 80టీఎంసీల నీటిని తరలించేందుకు ప్రణాళికలు
- చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష

**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

తుమ్మిడిహట్టి నుంచి సుందిళ్ల వరకు 80టీఎంసీల నీటిని తరలించే దుకు.. ప్రణాళికలు సిద్ధం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సాగు, తాగు నీరు అందించాలని మార్గనిర్దేశం చేశారు. తుమ్మిడిహట్టి దగ్గర పాత పనులను ఉపయోగించుకుంటూ.. అంచనాలను తయారు చేయాలని సీఎం సూచించారు. సుందిళ్లకి రిపేర్ చేసి వినియోగంలోకి తీసుకొచ్చి శ్రీపాద ఎల్లంపల్లికి నీటిని తీసుకువచ్చేందుకు అవసరమైన ప్రణాళికలు, అంచనాలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తుమ్మిడిహట్టి దగ్గర చేపట్టాల్సిన ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం రాష్ట్ర సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో అధికారులకి సీఎం పలు కీలక సూచనలు చేశారు. అలాగే, కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్‌కి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల లేఖ రాశారు. ఈ లేఖపై మంగళవారం జరిగిన సమీక్షలో ఉన్నతాధికారులతో రేవంత్‌రెడ్డి చర్చించారు. సీఆర్ పాటిల్‌కి తాను రాసిన లేఖలో ప్రస్తావించిన అంశాలను



అధికారులకు వివరించారు. తుమ్మిడిహట్టిపై ఏ విధంగా ముందుకెళ్లాలనే అంశంపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ లేఖలో పేర్కొన్న ప్రాజెక్టులకు సంబంధించి ప్రాజెక్టుల వారీగా అధ్యయనం చేసి పూర్తిస్థాయి నివేదికలను తయారు చేయాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని డ్యామ్‌లపై స్టేటస్ రిపోర్ట్ తయారు చేయాలని సూచించారు. సుందిళ్ల, అన్నారం, మేడిగడ్డ బ్యారేజీల పరిస్థితిపైనా సీఎం చర్చించారు. బ్యారేజీల రిపేర్లకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని, ఇందుకు సంబంధిత ఏజెన్సీలే బాధ్యత వహించేలా చూడాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఆయా ప్రాజెక్టుల వారీగా పూర్తిస్థాయి నివేదికల ఆధారంగా తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై నవంబర్ రెండో వారంలో మరోసారి సమీక్షా సమావేశం నిర్వహించాలని

# నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క
- మధిర లో భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణానికి శంకుస్థాపన



**ఖమ్మం, అక్టోబర్ 28 (మనసులో మాట):**

భారీ వర్షాలు, తుపాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా దిశగా చర్యలు చేపట్టామని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన, ప్రణాళిక శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. డిప్యూటీ సి.ఎం. మంగళవారం మధిర పట్టణంలో పర్యటించి 27.76 కోట్ల వ్యయంతో చేపట్టిన భూగర్భ విద్యుత్ కేబుల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యం నెరవేరాలంటే విద్యుత్ శాఖ చాలా కీలకమని, ప్రతి రంగ అభివృద్ధికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కీలకమని అన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా రాష్ట్రం ఎదగాలని పాలసీలను రూపొందించుకొని ప్రభుత్వం సీరియస్ గా పని చేస్తుందని తెలిపారు.పట్టణ ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అందించాలని లక్ష్యంతో భూగర్భ విద్యుత్ కేబుల్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపట్టామని అన్నారు. మధిర పట్టణ పరిధిలో ముందస్తుగా 27 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ 3.5 కిమీ 33 కేవి లైన్, 17.3 కిలో మీటర్ల 11కేవి లైన్, 15 కిలోమీటర్ల ఎల్.టీ. లైన్ భూగర్భంలో వేయడం జరుగుతుందని అన్నారు. మధిర సబ్ స్టేషన్ నుంచి ఆత్కూరు రింగ్ రోడ్డు, విజయవాడ రోడ్డు లోని హెచ్.పి. గ్యాస్ గోడౌన్ (రెండు వైపులా), వైయస్సార్ విగ్రహం నుండి అంబర్ పేట చెరువు వరకు ప్రస్తుత 11 కేవి ఓవర్ హెడ్ లైన్లను భూగర్భంలో మార్చుటకు ప్రతిపాదించామని, నందిగామ బైపాస్ రోడ్డు హెచ్.పి. పెట్రోల్ బంకు నుండి డంప్ యార్డ్ వరకు భూ గర్భ విద్యుత్తు లైన్ పనులు ప్రతిపాదించామని అన్నారు. భూగర్భ విద్యుత్ లైన్లు వేయడం వల్ల మధిర పట్టణంలో వైర్లు వేలాడకుండా అందంగా కనపడుతుందని, కాలుష్యం, విద్యుత్ ప్రమాదాలు తగ్గుతాయని, రోడ్ల పక్కన మంచి చెట్లు పెంచుకోవచ్చని అన్నారు. భారీ వర్షాలు, తుఫాన్ల సమయంలో కూడా మధిర పట్టణంలోని ప్రజలకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా ఉంటుందని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ అంబులెన్స్ లను ట్రాన్స్ ఫార్మర్ తో సహా అవసరమైన సామాగ్రి, టెక్నిషియన్స్ తో ఏర్పాటు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కనీసం ఒక విద్యుత్ అంబులెన్స్ అందుబాటులో ఉండాలని అన్నారు. విద్యుత్ సమస్యలపై 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే హాజరు కావడం జరుగుతుందని అన్నారు. ఇందిరా గిరి జల వికాసం క్రింద సోలార్ పంప్ సెట్ల ద్వారా సాగు నీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గ్రీన్ ఎనర్జీ పెంపు లక్ష్యంగా ప్రత్యేక పాలసీ తీసుకొని వచ్చామని, మహిళా సంఘాలతో రూరల్ ప్రాంతాల్లో విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్పిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, రాష్ట్ర హస్తకళల సంస్థ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, ఎన్పిడిసిఎల్ ఎస్ఇ శ్రీనివాసాచారి, ఆర్ అండ్ బి ఇఇ తానేశ్వర్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ విజయ యాత్రలో
# శృంగేరి జగద్గురువులు



- స్వామివారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- వేములవాడ ఆలయ అభివృద్ధిపై వివరణ

**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట)**

హైదరాబాద్ ఇంటర్నెట్‌డెస్క్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. శృంగేరి శారదా పీఠాధిపతులు జగద్గురువులు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామి వారిని ఆయన నేడు (మంగళవారం) హైదరాబాద్‌లో దర్శించుకున్నారు. శంకర మఠంలో దర్శనం: 'ధర్మ విజయ యాత్ర'లో భాగంగా హైదరాబాద్‌కు విచ్చేసిన జగద్గురువులు నల్లకుంటలోని శంకర మఠంలో బస చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మఠానికి చేరుకుని, స్వామివారిని మర్యాదపూర్వకంగా సందర్శించి, ఆశీస్సులు అందుకున్నారు. వేములవాడ అభివృద్ధిపై వివరణ: ఈ సందర్భంగా, దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారి ఆలయ అభివృద్ధి వివరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగద్గురువు శ్రీశ్రీశ్రీ విధుశేఖర భారతీస్వామి వారికి ప్రత్యేకంగా వివరించారు. ప్రభుత్వం వేములవాడ క్షేత్రాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు చేపడుతున్న ప్రణాళికలు, భక్తుల సౌకర్యార్థం అమలు చేయనున్న పథకాల గురించి ఆయన స్వామివారికి తెలియజేశారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, రాష్ట్రంలో ధర్మం వర్ధిల్లాలని ముఖ్యమంత్రికి శృంగేరి జగద్గురువులు ప్రత్యేక ఆశీర్వచనం చేశారు. స్వామివారి ఆశీర్వాదం తీసుకోవడం తమకు దైవబలాన్ని ఇచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలియజేశారు.

## పత్తి రైతుల సమస్యలపై
# సీసీఐ చైర్మన్‌కు వినతి

**అనేక అంశాలపై చర్చించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి**



**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్ర పత్తి రైతులు ఎదుర్కొంటున్న తీవ్రమైన ఇబ్బందులపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముంబైలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) దృష్టికి తీసుకెళ్లారు. ముంబైలోని సీసీఐ కార్యాలయంలో సంస్థ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ లలిత్ కుమార్ గుప్తాను మంత్రి మంగళవారం కలిసి, రాష్ట్ర రైతుల సమస్యలను వివరిస్తూ ఒక లేఖను అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 45 లక్షల ఎకరాలకు పైగా పత్తి పంట సాగు విస్తీర్ణం ఉంది. అయితే, ఈ సీజన్‌లో అకాల వర్షాలు, తుఫాను ప్రభావం, పురుగుల దాడులు, అలాగే పెరిగిన ఉత్పత్తి ఖర్చులు రైతులను ఆర్థికంగా తీవ్రంగా కుంగదీశాయని మంత్రి వివరించారు. ముఖ్యంగా, కేంద్రం కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి) ప్రకటించినప్పటికీ, మార్కెట్‌లో దళారుల కారణంగా రైతులు ఆ ధరను పొందలేకపోతున్నారని ఆయన తెలిపారు.

**చర్చకు వచ్చిన ప్రధాన అంశాలు**

తీవ్ర సంక్షోభం నుంచి రైతులను గట్టెక్కించేందుకు సీసీఐ వెంటనే జోక్యం చేసుకోవాలని మంత్రి కోరారు. పత్తికి ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి)ని తక్షణమే పెంచాలని కోరారు. పత్తి సాగు జరిగే ప్రతి జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు అండగా నిలవాలన్నారు. గత సీజన్లలో పత్తి విక్రయాలకు సంబంధించిన బకాయిలను వెంటనే విడుదల చేయాలన్నారు. పంట నష్టపోయిన రైతులకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలన్నారు. పురుగు నిరోధక విత్తనాలపై పరిశోధన, వాటి పంపిణీని బలోపేతం చేయాలన్నారు. తెలంగాణ పత్తి రైతుల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తక్షణ చర్యలు తీసుకుంటాయని ఆశిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జడ్చర్ల ఎమ్మెల్యే శ్రీ జనంపల్లి రెడ్డి గారు కూడా మంత్రి వెంట పాల్గొన్నారు.

# కేసులు నిజమైతే హైదరాబాద్ వీడుతా

- లేదంటే కెటిఆర్, హరీష్ రావు వీడుతారా
- జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ సవాల్



**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీఆర్ఎస్ నేతల మధ్య సవాళ్లు, ప్రతి సవాళ్లు నడుస్తున్నాయి. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ పై బీఆర్ఎస్ నేతలు సంచలన ఆరోపణలు చేశారు. దీనికి ప్రతిగా నవీన్ యాదవ్ బీఆర్ఎస్ నాయకులకి గట్టి సవాల్ విసిరారు. తన మీద పెట్టిన కేసులు నిజమైతే తాను రాజకీయాలని వదిలి.. హైదరాబాద్ విడిచి వెళ్లిపోతానని ఛాలెంజ్ చేశారు. కానీ ఆ కేసులు ఫాల్స్ అని తేలితే మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధమా..? అంటూ సవాల్ విసిరారు. కేసీఆర్ ప్రభుత్వం తనపై, తన కుటుంబ సభ్యులపై, అనుచరులపై ఒకే సంవత్సరంలో 20 నుంచి 30 తప్పుడు కేసులు పెట్టిందని ధ్వజమెత్తారు. తన మీద రౌడీ అని ప్రచారం చేయడంపై బీఆర్ఎస్ నేతల కుట్ర ఉందని విమర్శించారు నవీన్ యాదవ్. తనకు న్యాయవ్యవస్థ నమ్మకం కలిగించిందని.. తనను కాపాడిందని ఉద్ఘాటించారు. అలాగే, కాంగ్రెస్ ప్రచార రథాన్ని తగులబెట్టే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ కార్యకర్తలపై కూడా కేసు నమోదైందని తెలిపారు. పోలీసులు ఈ విషయంపై చర్య తీసుకుంటారని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్‌పైన విశ్వాసం ఉంచారని నవీన్ యాదవ్ నొక్కిచెప్పారు. జూబ్లీహిల్స్ అభివృద్ధి కాంగ్రెస్ గెలుపుతోనే సాధ్యమవుతుందని నవీన్ యాదవ్ స్పష్టం చేశారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికపై కాంగ్రెస్ వ్యూహం

## డివిజన్ల వారీగా మంత్రులకు బాధ్యతలు

**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో విజయం సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా ముందుకెళ్తోంది. ప్రతి డివిజన్ వారీగా మంత్రులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఉప ఎన్నికలో ప్రతి ఓటు కీలకమని భావించిన సీఎం, బలమైన మంత్రులను రంగంలోకి దింపారు. ఈ క్రమంలో రహమత్‌నగర్ డివిజన్‌కు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను నియమించారు. బోరబండ డివిజన్ బాధ్యతలు సీతక్క, మల్లు రవికి అప్పగించారు. వెంగళ్ రావునగర్ డివిజన్‌లో తుమ్మల నాగేశ్వరరావు, వాకిటి శ్రీహరి సమన్వయం చేస్తారు. సోమాజిగూడ డివిజన్ పర్యవేక్షణ బాధ్యతలు శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్ వహించనున్నారు. షేక్‌పేట డివిజన్ బాధ్యతలు కొండా సురేఖ, వివేక్ తీసుకుంటారు. ఎర్రగడ్డ డివిజన్‌ను దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు చూసుకుంటారు. అలాగే యూసుఫ్‌గూడ డివిజన్ పర్యవేక్షణ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నంలకు అప్పగించారు. ఉప ఎన్నికలో సమన్వయం, ప్రచార వ్యూహం, స్థానిక సమస్యల పరిష్కారం వంటి అంశాలను ప్రతి మంత్రి స్థాయిలో పర్యవేక్షించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలుపు కాంగ్రెస్ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

# సొంత జిల్లాకు అన్యాయం చేస్తున్న రేవంత్

## ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు చెల్లించాలి

## జాగృతి జనంబాటలో కవిత డిమాండ్



**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

సొంత జిల్లాకు సీఎం రేవంత్ రెడ్డి తీరని అన్యాయం చేస్తున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగమైన కరివెన రిజర్వాయర్‌ను సందర్శించి కవిత మాట్లాడారు. మహబూబ్‌నగర్ జిల్లాకు చారిత్రక అన్యాయం చేస్తున్నారని.. జిల్లా ప్రజలు ముఖ్యమంత్రిని, కాంగ్రెస్ పార్టీని క్షమించరని అన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్‌లను సుప్రీంకోర్టు సస్పెన్షన్‌లో పెట్టినా.. రివ్యూ పిటిషన్ వేయకపోవటం దారుణమని మండిపడ్డారు. సీడబ్ల్యూసీ ప్రాజెక్ట్‌ల పర్మిషన్ ఆపేసి లిస్ట్ లోంచి తీసేసినా కాంగ్రెస్ పార్టీ పట్టించుకోవటం లేదన్నారు. వెంటనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహబూబ్ నగర్ జిల్లాకు వచ్చిన కవిత ప్రజలతో మాట్లాడారు. మహబూబ్ నగర్ జిల్లాకు నీరిచ్చే వరప్రదాయని కృష్ణానది అని కొనియాడారు. తెలంగాణ సిద్ధించిన తర్వాత అలాంటి కృష్ణానదిపై పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ డిజైన్ చేసుకోవటం జరిగిందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పనులు 80 శాతం పూర్తి అయ్యాయని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లైనా సరే ప్రాజెక్ట్ ఒక్క అడుగూ ముందుకుపడలేదని విమర్శించారు. ఉదండాపూర్, కరివెనలో ఒక తట్టెడు మట్టి కూడా ఎత్తిపోయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నార్లపూర్- ఏదుల టన్నెల్ పనులను చేయటం లేదన్నారు. ఒక పక్క ఉన్న నీళ్లను వాడుకోవటం లేదని.. మరో పక్క ఆల్మట్టి ఎత్తు పెంచితే మాట్లాడటం లేదని దుయ్యబట్టారు. తక్షణమే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్ట్ పెండింగ్ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఉదండాపూర్ నిర్వాసిత రైతులకు ఎకరాకు రూ. 25 లక్షలు ఇవ్వాలనికవిత డిమాండ్ చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ ను మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఉదండాపూర్ నిర్వాసిత రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కవిత పాల్గొని మాట్లాడారు. భూ నిర్వాసితులకు ఏ రోజు ప్రభుత్వం పరిహారం చెల్లిస్తుందో ఆనాటి రేటు కట్టి ఇవ్వాలని చెప్పారు. 2021 నాటికే కటాఫ్ పెట్టటం సరికాదని.. పరిహారం ఇచ్చే నాటికి 18 ఏళ్లు నిండిన వారందరికీ ఇవ్వాల్సిందేనని అన్నారు. తప్పు బీఆర్ఎస్ చేసిందా? కాంగ్రెస్ చేసిందా? అని కాదని.. ఇక్కడ ప్రజలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు మంచి జరగాలని మాత్రమే తాను ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇప్పటికే 80 శాతం పనులు పూర్తయ్యాయని.. మిగతా పనులు ఈ ప్రభుత్వం చేస్తుందా? లేదా? చెప్పాలని ప్రశ్నించారు. జనంబాటలో భాగంగా పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులతో మాట్లాడారు. తెలంగాణ రాకముందు మహబూబ్ నగర్ లో నీళ్ల కరువు ఎలా ఉండేదో అందరికీ తెలుసని చెప్పారు.

# సినీ కార్మికులకు ప్రభుత్వం అండ

- టిక్కెట్ల రేట్లలో కార్మిక సంక్షేమం కోసం 20శాతం
- ఆరోగ్యశ్రీ, ఇళ్ల స్థలాలు, పిల్లలకు ప్రత్యేక స్కూలు
- సినీకార్మిక సంఘం సన్మాన సభలో సిఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

ప్రపంచ సినీ పరిశ్రమకు హైదరాబాద్ నగరం వేదిక కావాలనేది తన సంకల్పమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సినీ కార్మికుల సమాఖ్య ఆధ్వర్యంలో యూసుఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డికి సన్మాన సభ జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. యూసుఫ్‌గూడలో నిర్వహించిన సినీ కార్మికుల అభినందన సభలో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సినీ కార్మికుల సంక్షేమంపై సీఎం పలు కీలక హామీలు ఇచ్చారు. కృష్ణా నగర్‌లో మూడు నుంచి నాలుగు ఎకరాల్లో కార్మికుల పిల్లల కోసం కార్పొరేట్ స్థాయి పాఠశాల నిర్మిస్తాం. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం లంచ్ కూడా అందిస్తాం. రాజీవ్ ఆరోగ్యశ్రీతో పాటు ఉచిత వైద్యం కూడా అందిస్తాం అని చెప్పారు. తన మాటకు కట్టుబడి కృష్ణానగర్‌కు వచ్చానని గుర్తుచేసిన రేవంత్.. కార్మికుల కోసం ప్రభుత్వం చేయాల్సిన పనులు చేస్తాం. వెల్ఫేర్ ఫండ్‌కు 10 కోట్లు ఇస్తున్నాం. కష్టాల్లో ఉన్న కార్మికుల కోసం ఆ నిధులు వినియోగించండని అన్నారు. అంతేకాకుండా, సినిమా టికెట్ రేట్లు పెంచాలంటే కార్మికులకు 20 శాతం వాటా తప్పనిసరి ఇవ్వాల్సిందేనని అన్నారు.. ఆ వాటా వెల్ఫేర్ ఫండ్‌కు బదిలీ అవ్వాలి. లేదంటే టికెట్ ధరల పెంపుకు జీఓ ఇవ్వం అని స్పష్టం చేశారు. నిర్మాతలు, కార్మికులు కుటుంబ సభ్యుల్లా ఉండాలని సూచించారు. ఫైటర్స్, టెక్నీషియన్ల నైపుణ్యం పెంచేందుకు ఫ్యూచర్ సిటీలో భూమి కేటాయిస్తామని తెలిపారు. మీకు అవసరం ఉన్నప్పుడు మీకు అందుబాటులో ఉంటా. ప్రభుత్వం ఎల్లప్పుడూ మీ వెన్నంటి ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. సినీ కార్మికుల శ్రమ నాకు బాగా తెలుసు. మీ కష్టాలు తెలుసుకోలేనంతగా నా కళ్లు మూసుకోలేదని పేర్కొన్నారు. సినీ పరిశ్రమకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని సీఎం హామీ ఇచ్చారు. ఒకప్పుడు సినీ పరిశ్రమ అంటే మద్రాసే అనుకునే వారు. కానీ, నేడు తెలుగు సినిమా ఆస్కార్ అవార్డుల వరకు వెళ్లగలిగింది. ఈ గౌరవం తెర వెనుక కష్టపడే కార్మికుల శ్రమ ఫలితమే అని రేవంత్ అభినందించారు. నిలిచిపోయిన నంది అవార్డులను ప్రజాయుద్ధ నౌక గద్దర్ పేరుతో అవార్డులను ఇస్తున్నామని సీఎం తెలిపారు. హాలీవుడ్ కూడా తెలంగాణకు వచ్చి షూటింగ్ చేసుకునేలా మారాలి. చిన్న సినిమాలను తక్కువ చేసి చూసే ప్రసక్తే లేదు. ఐటీ రంగానికి ఎంత ప్రాధాన్యత ఇస్తామో, సినిమా పరిశ్రమకూ అంతే ప్రాధాన్యత ఇస్తాం అని ఆయన అన్నారు. ఐటీ, ఫార్మా పరిశ్రమలు ఎలాగో.. ఫిల్మ్ ఇండస్ట్రీ కూడా అంతే. మీరు అండగా ఉంటే హాలీవుడ్‌ను హైదరాబాద్‌కు తీసుకువస్తా. హాలీవుడ్ సినిమాలు రామోజీ ఫిల్మ్‌సిటీ, హైదరాబాద్‌లో షూటింగ్‌లు జరిగేలా బాధ్యత తీసుకుంటాం. ప్రభుత్వం చేయగలిగిన పనులు చేస్తాం. సినిమా టికెట్ల పెంపు ద్వారా వచ్చిన ఆదాయంలో 20శాతం కార్మికులకు ఇవ్వాలి. కార్మికులకు లాభాల్లో 20శాతం ఇస్తేనే టికెట్ల ధరలు పెంచుకునేందుకు జీవో ఇస్తాం. త్వరలోనే సినీ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇస్తాం అని సీఎం తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు సినీ పరిశ్రమ అభివృద్ధి కోసం కృషి చేసినట్లు చెప్పిన సీఎం రేవంత్. 1964లో నంది అవార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెప్పారు. హైదరాబాద్ కు సినీ పరిశ్రమ రావడంలో మర్రిచెన్నారెడ్డి పాత్ర కీలక పాత్ర పోషించారని చెప్పారు. ఎంతో మందిని సంప్రదించి పరిశ్రమను తెచ్చారని గుర్తుచేశారు. డాక్టర్ ప్రభాకర్ రెడ్డి సినీ కార్మికులను ఆదుకున్నారని.. కార్మికుల కోసం పది ఎకరాలు ఇచ్చారని తెలిపారు. పరిశ్రమను ప్రోత్సహించేందుకు కార్యక్రమాలు చేస్తున్నట్లు చెప్పారు సీఎం. సినీ కార్మికులకు ఉచిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు , పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పుల్లూరి, బండిప్రకాశ్ లొంగుబాటు

- డీజీపీ ఎదుట లొంగిపోయిన పలువురు మావోయిస్టు అగ్రనేతలు
- పూర్తిస్థాయిలో ఆదుకుంటామన్న శివధర్ రెడ్డి



**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**


మావోయిస్టులకు మరో దెబ్బతగిలింది. పలువురు అగ్రనేతలు లొంగిపోయారు. జనజీవన స్రవంతిలో కలవాలని తెలంగాణ ప్రభుత్వం పిలుపునిచ్చిన క్రమంలో రాష్ట్ర సర్కార్ పిలుపు మేరకు మావోయిస్టులు అజ్ఞాతం వీడారు. డీజీపీ శివధర్ రెడ్డి ఎదుట మంగళవారం మావోయిస్టు అగ్రనేతలు లొంగిపోయారు. మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న , చంద్రన్నా, మావోయిస్టు స్టేట్ కమిటీ మెంబెర్ బండి ప్రకాష్ అలియాస్ ప్రభాత్ లొంగిపోయారు. అయితే, పుల్లూరి ప్రసాద్ రావుపై రూ.25 లక్షలు రివార్డు ఉంది. బండి ప్రకాష్ అలియాస్ ప్రభాతలపై రూ.20 లక్షలు రివార్డు ఉంది. అయితే, అజ్ఞాతంలో 64 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. ఇప్పటి వరకు 427మంది లొంగిపోయారు. అందులో 8 మంది స్టేట్ కమిటీ, 2 సెంట్రల్ కమిటీ మెంబెర్లు లొంగిపోయారు. 9 మంది మాత్రమే తెలంగాణలో, మిగిలిన వారు వేరే రాష్ట్రాల్లో ఉన్నారు. సెంట్రల్ కమిటీలో 5 మంది తెలంగాణ మావోయిస్టులు ఉన్నారు. 10 మంది స్టేట్ కమిటీ మొంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 20 మంది డిస్ట్రిక్ కమిటీ, 14 మంది ఏరియా కమిటీల్లో, 10 మంది తెలంగాణ కమిటీలో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల ఎదుట లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టులపై ఎలాంటి చర్యలు ఉండవని డీజీపీ శివధర్‌రెడ్డి స్పష్టం చేశారు. మావోయిస్టు తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ ప్రకాశ్‌తో కలిసి మరో కీలక నేత పుల్లూరి ప్రసాదరావు అలియాస్ చంద్రన్న తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయారు. మావోయిస్టుల లొంగుబాటు వివరాలను డీజీపీ మీడియా సమావేశంలో వెల్లడించారు. 1980లో పుల్లూరి ప్రసాదరావు కిషన్‌జీకి అనుచరుడిగా మారారు. 1981లో పీపుల్స్‌వార్‌లో చేరి.. 1983లో కమాండర్ అయ్యారు. 1992లో ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. 2008లో మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడయ్యారు. 17 ఏళ్ల పాటు మావోయిస్టు పార్టీ సెంట్రల్ కమిటీ సభ్యుడిగా ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి పిలుపుతో పుల్లూరి ప్రసాదరావు లొంగిపోయారని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. మావోయిస్టు మరో నేత బండ ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.. 45 ఏళ్లు వివిధ స్థాయిల్లో పనిచేశారు. అతని స్వస్థలం తెలంగాణలోని మందమర్రి. ఏడో తరగతి చదువుతున్నప్పుడే నక్సలిజం వైపు ఆకర్షితులయ్యారు. 2004లో జరిగిన శాంతి చర్చల్లో ప్రకాశ్ పాల్గొన్నారు. 2019లో స్టేట్ కమిటీ సభ్యుడ య్యారు. నేషనల్ పార్క్ ఏరియా కీలక ఆర్గనైజర్‌గా బాధ్యతలు నిర్వహించారు. బండ ప్రకాశ్‌పై ఉన్న రూ.20లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. పుల్లూరి ప్రసాదరావుపై ఉన్న రూ.25లక్షల రివార్డు ఆయనకు ఇస్తాం. తెలంగాణకు చెందిన ఇంకా 64 మంది మావోయిస్టులు కొనసాగుతున్నారు. పోలీసుల ఎదుట లొంగిపోయిన మావోయిస్టు నేతలపై చర్యలు తీసుకోవాలనే డిమాండ్ కరెక్ట్ కాదు. అవసరమైతే.. వారికి రక్షణ కల్పిస్తాం అని డీజీపీ తెలిపారు. మావోయిస్టులు చంద్రన్నా, బండి ప్రకాశ్ అజ్ఞాతం వీడారని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం పిలుపు మేరకు అజ్ఞాతం నుంచి బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. పుల్లూరి ప్రసాద్ రావ్ అ చంద్రన్నది పెద్దపల్లి మండలమని తెలపారు. చంద్రన్న15 ఏళ్ల కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నారని గుర్తుచేశారు. మొదట రాడికల్ స్టూడెంట్‌గా తన ప్రస్థానాన్ని ప్రారంభించారని వెల్లడించారు. 1980లో కిషన్‌జీకి కొరియర్‌గా చేశారని గుర్తుచేశారు. 2008లోనే కేంద్ర కమిటీ మెంబర్‌గా చంద్రన్న ఉన్నారని తెలిపారు. 2024 డిసెంబర్ వరకు తెలంగాణ స్టేట్ కమిటీ సెక్రటరీగా ఉన్నారని వివరించారు. అక్టోబరు 21వ తేదీన సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు చంద్రన్న జన జీవన స్రవంతిలో కలిశారని చెప్పుకొచ్చారు. చంద్రన్న ఆరోగ్యం కూడా సహకరించకాపోవడంతో అజ్ఞాతం వీడారని పేర్కొన్నారు. మావోయిస్టు పార్టీలో చీలిక వచ్చిందని లొంగిపోయిన మావోయిస్టు సెంట్రల్ కమిటీ మెంబర్ పుల్లూరి ప్రసాద్ రావు అలియాస్ శంకరన్న తెలిపారు. తీవ్ర అనారోగ్య కారణాలతో తాను జనజీవన స్రవంతిలో కలిశానని చెప్పుకొచ్చారు. ఇప్పటి నుంచి ప్రజలతో కలిసి పోరాటాలు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టు భావజాలానికి తానెప్పుడూ కూడా విజ్ఞుడేనని స్పష్టం చేశారు. మావోయిస్టు పార్టీలో వచ్చిన విభేదాలు, చీలికల వల్లనే ఈ పరిస్థితి ఏర్పడిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నక్సలైట్లు తమ సోదరులని.. లొంగిపోవాలని సీఎం పిలుపునిచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి పిలుపుమేరకు తాము ప్రజలతో కలిసి పని చేయాలని భావించామని పేర్కొన్నారు. అలాగే, తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి పిలుపు మేరకు సరెండర్ అయ్యామని పుల్లూరి ప్రసాద్ రావు స్పష్టం చేశారు.

# డీప్‌ఫేక్ మోసాలతో జాగ్రత్త

- సేఫ్‌వర్డ్ టెక్నిక్ సూచించిన సీపీ సజ్జనార్

**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇప్పుడు మన జీవితంలో కీలకంగా మారింది. ఈ టెక్నాలజీ ఎంత శక్తివంతమైందో, అంతే ప్రమాదకరంగా కూడా మారుతోంది. ముఖ్యంగా డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా మన ముఖం, మన గొంతును కూడా కచ్చితంగా నకిలీగా సృష్టించడం సాధ్యమైంది. ఇప్పుడు ఎవరికైనా మీ వీడియో లేదా వాయిస్‌ను వాడి, మీరు మాట్లాడుతున్నట్టుగా నకిలీ సందేశాలు పంపడం, వీడియోలు తయారు చేయడం లేదా కాల్స్ చేయడం సాధ్యమవుతోంది. దీంతో వ్యక్తిగత, ఆర్థిక మోసాలు విపరీతంగా పెరుగుతున్నాయి. తాజాగా పలు దేశాల్లోనే కాకుండా మన దేశంలో కూడా డీప్‌ఫేక్ ఆధారంగా మోసాలు జరుగుతున్నాయి. కొంతమంది మోసగాళ్లు మీ స్నేహితులు, బంధువులు, సహచరులు లేదా అధికారులుగా నటిస్తూ డబ్బు లేదా వ్యక్తిగత సమాచారం తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి మోసాలను గుర్తించడం చాలా కష్టంగా మారింది, ఎందుకంటే అవి నిజంగా ఉన్నట్లే కనిపిస్తాయి. ఇలాంటి మోసాల నుంచి రక్షణ పొందేందుకు ఒక సులభమైన కానీ అత్యంత ప్రభావవంతమైన పద్ధతి 'సేఫ్ వర్డ్'. అది మీరు మీ కుటుంబ సభ్యులు, స్నేహితులు లేదా సహచరులతో మాత్రమే పంచుకునే ఒక ప్రత్యేక పదం లేదా సంకేతం. ఏదైనా అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వస్తే, ఆ వ్యక్తి నిజమా కాదా తెలుసుకోవడానికి ఆ 'సేఫ్ వర్డ్' అడగాల్సి ఉంటుంది. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ ఈ విషయంలో ప్రజలకు హెచ్చరిక చేశారు. ఇలాంటి విషయాల్లో జాగ్రత్త అవసరమని అన్నారు. సేఫ్ వర్డ్ ఎలా ఉపయోగించాలంటే.. మీకు అత్యంత నమ్మకమైన వారితో ఒక ప్రత్యేక సేఫ్ వర్డ్ నిర్ణయించుకోండి. అనుమానాస్పద కాల్ లేదా మెసేజ్ వచ్చినప్పుడు ఆ వర్డ్ అడిగి ధృవీకరించండి. ఆ సేఫ్ వర్డ్‌ను బయట ఎవరితోనూ పంచుకోకండి. బ్యాంక్ వివరాలు, క్షిఖలు లేదా వ్యక్తిగత సమాచారం ఎట్టి పరిస్థితుల్లోనూ ఇవ్వకండి. ౦ఎ మన జీవితాన్ని సులభతరం చేస్తుంది, కానీ అదే మన భద్రతకు ప్రమాదం కావచ్చు. టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండటం, కొత్త మోసాలపై అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం. 'సేఫ్ వర్డ్' వంటి చిన్న జాగ్రత్త ? పెద్ద ప్రమాదాల నుంచి మిమ్మల్ని కాపాడగలదన్నారు.



ఇలాంటి మోసాలపై అవగాహన పెంచే ప్రయత్నంగా హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఎక్స్ లో ఒక హెచ్చరిక పోస్టు చేశారు. ఎఐ టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందుతుందో, అంతే జాగ్రత్త అవసరం అని ఆయన పేర్కొన్నారు. ప్రజలు తమ భద్రత కోసం 'సేఫ్ వర్డ్' విధానం తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఒక చిన్న జాగ్రత్త ? పెద్ద మోసాల నుండి కాపాడుతుంది అంటూ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# నిజాయితీతో కూడిన సేవలు అందించాలి

- కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉండాలని, ప్రభుత్వ శాఖల ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో, అవినీతి రహితంగా, పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెట్ డీజీ శిఖా గోయల్ ఆదేశానుసారం.. హైదరాబాద్ రూరల్ యూనిట్ ఆధ్వర్యంలో మంగళవారం వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతీక్ జైన్ మాట్లాడుతూ అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. "విజిలెన్సు – అందరి బాధ్యత" అనే నినాదాన్ని ఉద్యోగులు గుర్తించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్‌లో చేరినప్పుడు 'కోడ్ ఆఫ్ కండక్ట్' ప్రకారం పని చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా, ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని, ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని గుర్తు చేశారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖ యొక్క ఉద్దేశాలను



ప్రతి మండలంలో, ప్రతి గ్రామంలోని పౌరులకు చేరే విధంగా అవగాహన కల్పించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. విధి నిర్వహణలో నిజాయితీతో కూడిన సేవలను అందించడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతయుతంగా వ్యవహరించడం, ప్రజల హక్కులను కాపాడుతూ న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టుబడి ఉంటామని ఉద్యోగులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సుధీర్, ఆర్డీఓ మంగీ లాల్, విజిలెన్స్ అధికారులు రఘు రామ్, శ్రీనివాస్ రావు, వెంకట్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ ఫర్హీన బేగం, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రాధాన్యం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్
- సదరం క్యాంపును పరిశీలన

**కొత్తగూడెం, అక్టోబర్ 28 (మనసులో మాట):**

ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమాన్ని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుంటుందని, ప్రతి దివ్యాంగుడికి అవసరమైన గుర్తింపు మరియు సర్టిఫికేషన్ అందేలా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహిస్తున్న దివ్యాంగుల వైకల్యం నిర్ధారణ సదరం క్యాంపును జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన క్యాంపులో దివ్యాంగుల వైద్య పరీక్షలు, ఆన్‌లైన్ దరఖాస్తుల ఎంట్రీ విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించారు. దివ్యాంగులు ఆసుపత్రికి వచ్చిన క్రమంలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను, సేవల లభ్యతను, నిర్ధారణకు ఉపయోగిస్తున్న పరికరాల పనితీరును కలెక్టర్ సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న యూనిక్ డిసెబిలిటీ ఐడెంటిటీ కార్డులు తెలంగాణ రాష్ట్రంతోపాటు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో కూడా గుర్తింపు పొందుతాయని ఆయన తెలిపారు. ఈ కార్డుల ద్వారా దివ్యాంగులు ఆరోగ్య, విద్య, ఉపాధి, రవాణా వంటి రంగాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందగలరని పేర్కొన్నారు. ప్రతి దివ్యాంగుడు సమాజంలో సమాన హక్కులు, అవకాశాలు పొందేలా ప్రభుత్వ యంత్రాంగం సత్వర చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కొత్తగా యూడీఐడీ కార్డుల కోసం దరఖాస్తు చేసిన దివ్యాంగులకు ఆసుపత్రిలో వైకల్యం



నిర్ధారణ కోసం సదరం స్లాట్ బుకింగ్ చేయాలని, ముందుగానే దరఖాస్తుదారులకు సమాచారం అందించి సమయానికి పరీక్షలు జరిగేలా చూడాలని ఆయన సూచించారు. వైద్య పరీక్షల సమయంలో అవసరమైన వైద్య నిపుణులు, పరీక్షా పరికరాలు, మరియు సాంకేతిక సిబ్బంది పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే క్యాంపు ప్రాంతంలో దివ్యాంగులు ఇబ్బంది పడకుండా రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ, తాగునీరు, టాయ్‌లెట్స్, ర్యాంప్, వీల్‌చెయిర్ వంటి ప్రాథమిక వసతులు కల్పించాలని సూచించారు. దివ్యాంగులకు అనుకూలమైన వాతావరణం కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా భావించాలని ఆయన అన్నారు. పరీక్షల అనంతరం ప్రతి దివ్యాంగుడి వైకల్యం శాతం, వ్యక్తిగత వివరాలు మరియు వైద్య నిపుణుల సర్టిఫికేషన్ వివరాలను సమగ్రంగా యూడీఐడీ పోర్టల్‌లో నమోదు చేయాలని, ఎటువంటి లోపాలు లేకుండా డేటా ఎంట్రీ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల సమాచారం డిజిటల్ రూపంలో భద్రపరచడం వల్ల భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు అది బలమైన ఆధారంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, వైద్య నిపుణులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణదాత బేతి మహేందర్ రెడ్డి

## గుండె ఆపరేషన్ కోసం 67వ సారి 'ఓ నెగెటివ్' రక్తదానం

**కరీంనగర్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

ప్రాణాలను కాపాడేందుకు రక్తదానం చేయడంలో నిత్యం ముందుండే బీజేపీ నేత, న్యాయవాది బేతి మహేందర్ రెడ్డి మరోసారి తన గొప్ప మనసు చాటుకున్నారు. అత్యంత అరుదైన 'ఓ నెగెటివ్' రక్తం అవసరమైన ఓ వృద్ధుడి గుండె ఆపరేషన్ కోసం ఆయన తక్షణమే రక్తదానం చేసి, ఆ వ్యక్తికి ప్రాణదాతగా నిలిచారు. ఈ దానంతో కలిపి ఆయన ఇప్పటివరకు 67 సార్లు రక్తదానం చేశారు.




### గుండె ఆపరేషన్ కోసం తక్షణ స్పందన

జగిత్యాల జిల్లా మల్యాల మండలం మ్యాడంపల్లి గ్రామానికి చెందిన 70 ఏళ్ల గుర్రం ఆగయ్య అనే వ్యక్తి తీవ్రమైన గుండె నొప్పితో కరీంనగర్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. ఆయనకు అత్యవసరంగా గుండె ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. ఈ ఆపరేషన్ కోసం అత్యంత అరుదైన 'ఓ నెగెటివ్' రక్తం అవసరం కావడంతో, పేషెంట్ బంధువులు నగరంలోని ఒక ప్రైవేట్ బ్లడ్ బ్యాంక్ ద్వారా బేతి మహేందర్ రెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించారు. విషయం తెలుసుకున్న మహేందర్ రెడ్డి వెంటనే ఆసుపత్రికి వెళ్లి, ఓ నెగటివ్ రక్తాన్ని దానం చేసి, ఆగయ్య ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషించారు.

### 31 ఏళ్లుగా కొనసాగుతున్న సేవ

ఈ సందర్భంగా బేతి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ... తాను ప్రమాదకర పరిస్థితిల్లో అత్యంత అరుదైన "ఓ నెగటివ్" రక్తాన్ని గత 31 ఏళ్లుగా దానం చేస్తున్నానని తెలిపారు. రక్తదానంతో పాటు ప్లేట్‌లెట్స్, ప్లాస్మా దానం కూడా చేయడం జరిగిందని, ఈ సేవ ద్వారా ఎంతోమంది రోగుల ప్రాణాలను కాపాడగలిగానని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. నేటి తాజా దానంతో కలిపి ఇది 67వ సారి రక్తదానమని తెలిపారు.

### ప్రాణదాతలుగా నిలవండి: మహేందర్ రెడ్డి పిలుపు

"రక్తదానం చేయడం ద్వారా రోగి ప్రాణాలు కాపాడడంతో పాటు వారి కుటుంబాన్ని కూడా రక్షించినవారమవుతాం. అలాగే రక్తదానం చేయడం ద్వారా మన శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి అవుతుంది, మనం ఆరోగ్యంగా ఉంటాం. అందుకే, ఎలాంటి భయాలు లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి" అని బీజేపి నేత బేతి మహేందర్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజలకు పిలుపునిచ్చారు. నిస్వార్థంగా 67 సార్లు రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుతున్న బేతి మహేందర్ రెడ్డిని బీజేపీ శ్రేణులు, న్యాయవాదులు, 40వ డివిజన్ వాస్తవ్యులు, శ్రేయోభిలాషులు అభినందించారు.



# ఎంజెపి గురుకుల పాఠశాల తనిఖీ

## వసతులను గురించి ఆరా తీసిన కలెక్టర్ స్నేహ శబరీష్

**ఆత్మకూరు, అక్టోబర్ 28 (మనసులో మాట):**

హనుమకొండ జిల్లా గూడెప్పాడ్ వద్ద ఉన్న ఆత్మకూరు మండలం పెద్దాపూర్ కు సంబంధించిన మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 8, 9, 10వ తరగతుల విద్యార్థినులతో కలెక్టర్ ప్రత్యేకంగా మాట్లాడారు. వారి విద్యా ప్రగతిని, పాఠశాల వసతులను గురించి విద్యార్థినులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. అదేవిధంగా గురుకుల పాఠశాలలోని కిచెన్ షెడ్ ను పరిశీలించి వంట నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆత్మకూరు తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులతో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహబూబ్‌నగర్ జిల్లాకు కవిత 'జాగృతి జనంబాట'

## షాద్‌నగర్ వద్ద ఘన స్వాగతం



**షాద్‌నగర్/మహబూబ్‌నగర్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత చేపట్టిన 'జాగృతి జనంబాట' కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లాకు మంగళవారం విచ్చేసారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టులో భాగమైన ఉద్దండాపూర్ రిజర్వాయర్‌ను సందర్శించడానికి ఆమె బయలుదేరారు. ఈ సందర్భంగా, బెంగళూరు – హైదరాబాద్ జాతీయ రహదారిలోని షాద్‌నగర్ వద్ద కవితకు తెలంగాణ జాగృతి శ్రేణులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. రంగారెడ్డి జిల్లా జాగృతి నియోజకవర్గ ఇంచార్జ్ సీమల రమేశ్ కురుమ ఆధ్వర్యంలో... రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోళ శ్రీనివాస్, మైనారిటీ రాష్ట్ర అధ్యక్షుడు ముస్తపా, రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యదర్శి రాం కోటీ, రాష్ట్ర యంబిసి అధ్యక్షుడు రాచమల్ల బాలకృష్ణ, అందుగుల సత్యనారాయణ, ఉదయ బాను, షాద్‌నగర్ పట్టణ అధ్యక్షుడు మహేష్, కేశంపేట్ మండల అధ్యక్షుడు వెంకటయ్య, కొత్తూరు మండల అధ్యక్షుడు వీరయ్య, చౌదర్ పల్లి మండల అధ్యక్షుడు అంజీ కురుమ, ఫారూక్ నగర్ మండల అధ్యక్షుడు మల్లేశ్, నరేందర్, గోపు వర్ష తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలు మంగళ హారతులతో కవితకు స్వాగతం పలికారు.

### ఉప ఎన్నికల కంటే ప్రజల సమస్యలే ముఖ్యం

ఈ సందర్భంగా కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ... తెలంగాణలో ప్రస్తుతం జరుగుతున్న జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల గెలుపు ఓటముల వల్ల ప్రజలకు ఒరిగేది ఏమీ లేదన్నారు. రాజకీయాల కంటే ప్రజల సమస్యలు, హక్కులే ముఖ్యమని స్పష్టం చేశారు. అందుకే, తెలంగాణ జాగృతి ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవడానికి ఈ 'జాగృతి జనంబాట' యాత్రను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టు, ఉద్దండాపూర్ రిజర్వాయర్ సందర్శన ద్వారా ఆ ప్రాంత ప్రజల సాగు, తాగునీటి అవసరాలు, స్థానిక సమస్యలపై దృష్టి సారించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

- బీరంగూడ గుట్టపై అయ్యప్ప స్వామి ఆలయం నిర్మాణానికి కసరత్తులు ప్రారంభం
- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి



**పటాన్ చెరు, అక్టోబర్ 28 (మనసులో మాట):**

ఆలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని బీరంగూడ గుట్టపై అయ్యప్ప స్వామి ఆలయాన్ని నిర్మించేందుకు మంగళవారం ఆయన బీరంగూడ గుట్టను సందర్శించి స్థల పరిశీలన నిర్వహించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు, అయ్యప్ప భక్తుల విజ్ఞప్తులపై బీరంగూడ గుట్టపై వెంకటేశ్వర స్వామి ఆలయం సమీపంలో అయ్యప్ప స్వామి దేవాలయాన్ని నిర్మించేందుకు నిర్ణయించామని తెలిపారు. విశాలమైన విస్తీర్ణంలో, అన్ని రకాల వసతులతో ఆలయాన్ని రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. త్వరలోనే పనులు ప్రారంభించేందుకు అవసరమైన అనుమతులు, సాంకేతిక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ ఆలయం నిర్మాణం పూర్తి అయితే బీరంగూడ ప్రాంతం ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా మారుతుందని, భక్తుల రాకపోకలు పెరుగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కొల్లూరి మల్లేష్, స్థానిక నాయకులు, అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లలో సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్

**హన్మకొండ, అక్టోబర్ 28 (మనసులో మాట):**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలులో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోజిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి ధాన్యం మిల్లుకు చేరేవరకు పర్యవేక్షణపై ఫిర్యాదుల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ ఉదయం 8 నుండి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదుల స్వీకరణకు అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ధాన్యం కొనుగోలు, లారీలు, గోనె సంచులు, కొనుగోళ్ల ప్రక్రియ మానిటరింగ్, తదితర సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూమ్ నెంబరు 7330751364 ను సంప్రదించవచ్చునని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు సంబంధిత అంశాలపై ఫిర్యాదుల కోసం ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ సేవలను జిల్లా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, పౌరసరఫరాల శాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎంఆర్ సరఫరా వేగవంతం చేయాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

జిల్లాలో కస్టమ్ మిల్లింగ్ రైస్ సరఫరా ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజార్షి షా అధికారులు, రైస్ మిల్లర్లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సి.ఎం.ఆర్ సరఫరా పురోగతిపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సన్నబియ్యం మిల్లింగ్, సరఫరా పనులను నిర్దిష్ట గడువుల్లో పూర్తి చేయాలని సూచించారు. సివిల్ సప్లై కమిషనర్ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం మిల్లర్లు సి.ఎం.ఆర్ సరఫరా చేయకపోతే ఆర్ఆర్ చట్టం కింద చర్యలు తప్పవని హెచ్చరించారు. 2023%-%24 సీజన్‌కు సంబంధించిన మిగిలిన నాన్ అకౌంటెడ్ మిల్లర్ల వద్ద ఉన్న సన్న బియ్యాన్ని తక్షణం సరఫరా చేయాలని ఆదేశించారు. డిసెంబర్ చివరి నాటికి వందశాతం సి.ఎం.ఆర్ సరఫరా పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి వారం మిల్లర్లు తమ సరఫరా పురోగతిపై యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసి నివేదికలు సమర్పించాలనీ ఆదేశించారు. బ్యాంకు రుణ సౌకర్యాల వినియోగంలో మిల్లర్లు తమ మిల్లింగ్ సామర్థ్యం, ఎఫ్ సి ఐ మార్గదర్శకాల మేరకే రుణాలను వినియోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హేచ్చరించారు. మిల్లర్లు సక్రమంగా సన్నబియ్యం మిల్లింగ్ చేసి, సమయానికి సివిల్ సప్లై గోదాములకు అందజేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామల దేవి, జిల్లా సివిల్ సప్లై అధికారి నందిని, డిఎం సుధారాణి, అధికారులు, పలు రైస్ మిల్లర్ల సంఘ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ ఓపెన్ హౌస్ ప్రారంభం



**ఖమ్మం అక్టోబర్ 28 (మనసులో మాట):**

ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులు ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతోనే నేరాలు నియంత్రణలో ఉన్నాయని ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. పోలీస్ అమరవీరులసంస్మరణ దినోత్సవాలను (ఫ్లాగ్ డే) పురస్కారించుకొని సిటీ ఆర్మడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ "ఓపెన్ హౌస్" కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ ప్రారభించారు. పోలీసులు వినియోగించే ఫింగర్ ప్రింట్ యూనిట్, బాంబ్ డిస్పోజల్, పోలీస్ జగిలాలు శ్రమించే తీరు, పనివిధానం, సైబర్ నేరాలను పసిగట్టే విధానాలు, బ్రీత్ ఎనలైజర్స్ తదితరాలపై విద్యార్థులకు క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. చోరీలు, హత్యలు మాదకద్రవ్యాలను జాగిలాలు నేరగాళ్లను గుర్తించే విధానం, బాంబులు కనిపెట్టే తీరు తదితరాల ప్రదర్శన విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. డాగ్ స్క్వాడ్ విన్యాసాలు అలరించాయి. నేరస్తులను, బాంబులను గుర్తించటం, క్రమశిక్షణతో డాగ్ హ్యాండీలర్స్ ఆదేశాలు పాటించే తీరు విద్యార్థులను ఆకర్షించాయి. పోలీస్ అధికారులు విద్యార్థులతో మమేకమయ్యారు. ఈ సందర్బంగా అమరవీరుల సంస్మరణ దినం ఔన్నత్యాన్ని వివరించారు. పోలీస్ శాఖ వినియోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, క్లూస్ టీం, కమ్యూనికేషన్స్, డాగ్ స్క్వాడ్ విన్యాసాలు, పనితీరును వివరించారు. కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏసీపీలు నర్సయ్య, సుశీల్ సింగ్,ఆర్ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, సాంబశివరావు, క్లూస్ టీమ్ ఇన్స్పెక్టర్ నరేష్,ఐటి కోర్ టీమ్ హేమనాథ్ పాల్గొన్నారు.

# అవినీతి నిర్మూలనకు కృషి చేయాలి

## ప్రావీణ్య కలెక్టర్



**సంగారెడ్డి, అక్టోబర్ 28 (మనసులో మాట):**

ఉద్యోగులు, నిజాయితీ, నిష్పక్షపాతముగా, బాధ్యతాయుత భావనలతో విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న విజిలెన్స్ అవగాహన వారోత్సవాలలో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాల్గొని, అధికారులతో కలిసి విజిలెన్స్ ప్రతిజ్ఞ చేయించి, విజిలెన్స్ అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ వృత్తికి విలువతెచ్చేది నైతికత అని, విధినిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాతత, నిజాయితీ విలువలను కాపాడడం ప్రతి ప్రభుత్వ ఉద్యోగి యొక్క బాధ్యత అని అన్నారు. పారదర్శకతతో మంచి పాలన సాధ్యమవుతుందని, సమగ్రతతో సేవలందించడం ద్వారా ప్రజల నమ్మకాన్ని గెలుచుకోవచ్చని ఆమె సూచించారు. ప్రతి శాఖాధికారి తన కార్యాలయంలో అవగాహన కార్యక్రమాలు, ప్రతిజ్ఞా కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందిలో బాధ్యత, సమగ్రత విలువలను పెంపొందించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సిహెచ్ శ్రుత కీర్తి, ఎస్పి, రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, ఆర్‌సీపురం యూనిట్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మాధురి, సతీష్ రెడ్డి, డీఎస్పి, వివిధ శాఖల అధికారులు, ఆర్‌సీపురం యూనిట్‌కు చెందిన విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

- -జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం, అక్టోబర్ 28 (మనసులో మాట):**

జిల్లా వ్యాప్తంగా తుపాను ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో విస్తారమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని పల్లెలు, పట్టణాలు, నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని, తక్కువ ఎత్తు ప్రాంతాల్లో వర్షపు నీరు చేరే అవకాశం ఉండటంతో అటువంటి ప్రాంతాల్లో నివసించే వారు ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రహదారులు, వంతెనలు, చెరువులు, వాగులు దాటే సమయంలో జాగ్రత్తగా ఉండాలని, పిల్లలు, వృద్ధులు అవసరమైతే బయటకు వెళ్లకుండా ఇంట్లోనే ఉండాలని సూచించారు. విద్యుత్ తీగలు తెగిపోయిన చోట్ల, చెట్లు కూలిన ప్రదేశాల్లో ప్రజలు చేరరాదని కలెక్టర్ హెచ్చరించారు. ముఖ్యంగా వ్యవసాయ రంగంలో తు-పాను ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉన్నందున రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో విస్తారంగా సాగు చేసిన వరి పంట కోతలకు సిద్ధంగా ఉన్న నేపథ్యంలో రైతులు రాబోయే రెండు మూడు రోజులపాటు కోతలను వాయిదా వేసుకోవాలని ఆయన తెలిపారు. ఇప్పటికే కోసిన పంటను సురక్షిత ప్రదేశాలకు తరలించి, ఎత్తయిన ప్రదేశాల్లో నిల్వ చేయాలని సూచించారు. కోసిన పంటపై టార్పాలిన్ లేదా ఇతర కవర్‌లతో కప్పి వర్షపు నీరు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.పంటను నష్టపోకుండా రైతులు ముందస్తు చర్యలు తీసుకోవడం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించుకోవచ్చని కలెక్టర్ చెప్పారు. పంట నిల్వ కేంద్రాల వద్ద నీరు చేరకుండా మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాలలో అవసరమైన రక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం

- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 28 (మనసులో మాట):**

రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రాల పాత్ర కీలకం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం లోని కృషి విజ్ఞాన కేంద్రం ను సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ఆయన కేంద్రంలో చేపడుతున్న నూతన వ్యవసాయ సాంకేతిక పద్ధతులు, భూసార పరీక్షా కేంద్రం కార్యకలాపాలు, సమగ్ర వ్యవసాయ నమూనా యూనిట్లను సమీక్షించారు. కేంద్రంలోని పరిశోధన, శిక్షణా కార్యక్రమాలు, రైతు అవగాహన కార్యక్రమాలపై శాస్త్రవేత్తలతో చర్చించి, రైతు సంక్షేమానికి కృషి విజ్ఞాన కేంద్రం అందిస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ టి. భరత్ జిల్లా వ్యాప్తంగా రైతులకు అందిస్తున్న సాంకేతిక మార్గదర్శకత, పంటల విస్తరణ కార్యక్రమాలు, వివిధ ప్రభుత్వ పథకాల అనుసంధానం, మరియు శిక్షణా కార్యక్రమాలపై కలెక్టర్ కి సమగ్రంగా వివరించారు. అనంతరం గిరిజన ఉపాధి పథకం కింద కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఇల్లందు మండలంలోని పోపెల్లి గ్రామానికి చెందిన రైతులతో ముచ్చటించి, పట్టుపురుగుల పెంపకం, విప్పపువ్వు సాగు, సమగ్ర వ్యవసాయం పద్ధతులు వంటి ఆధునిక వ్యవసాయ విధానాలపై వారికి అవగాహన కల్పించారు. రైతులు ఆధునిక పద్ధతులను అవలంబిస్తే పంటల దిగుబడి పెరుగుతుందని, ఆదాయం కూడా పెరుగుతుందని కలెక్టర్ సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. రైతులకు శాస్త్రీయ అవగాహన, సాంకేతిక సహాయం, మరియు సమగ్ర వ్యవసాయ పద్ధతుల ప్రచారం ద్వారా రైతు ఆదాయాన్ని పెంచడంలో ఈ కేంద్రాల పాత్ర అత్యంత ప్రాముఖ్యమైనది అని పేర్కొన్నారు. కృషి విజ్ఞాన కేంద్రంలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, భవిష్యత్ ప్రణాళికలు, విత్తనోత్పత్తి క్షేత్రాలు, మరియు రైతు మద్దతు సేవలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన భూసార పరిశీలన సదుపాయాలు విస్తరించాలి, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా పంట రకాలను అభివృద్ధి చేయాలి, మరియు రైతులకు సాంకేతికత చేరే విధంగా డిజిటల్ అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.అనంతరం కలెక్టర్ చేతులమీదుగా గిరిజన రైతులకు తార్పాలిన్లు మరియు వ్యవసాయ ఉపయోగ సామగ్రిని అందజేశారు.

# రైతులు అప్రమత్తంగా ఉండాలి

- మూడు రోజులు తుపాను ప్రభావం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

రానున్న మూడు రోజులు తుపాను ప్రభావంతో జిల్లాలో వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. రైతులు ధాన్యం, ఇతర పంటల రక్షణ కోసం ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కౌడిపల్లి మండలం మహమ్మద్ నగర్ గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆర్డీఓ మహిపాల్ రెడ్డి, డీఎస్ఓ నిత్యానంద్, డీఎంసీఎస్ జగదీష్, తాసిల్దార్, ఎంపీడీవో, మండల వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పకడ్బందీ 'టీమ్ వర్క్'తో రైతులకు ఎలాంటి ఇబ్బంది రాకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఆయన రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు కింది సూచనలు చేశారు: తుపాను తీవ్రత తగ్గే వరకు ధాన్యం కోతలను వాయిదా వేయడం వల్ల పంట పాడవకుండా ఉంటుందని, తద్వారా కోసిన ధాన్యం త్వరగా ఆరడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఆరుబయట ఉన్న ధాన్యం తడవకుండా ఉండేందుకు రక్షణ చర్యలు తీసుకోవాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని తక్షణమే రవాణా చేయాలని ఆదేశించారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో టార్పలిన్లు రైతులకు అందుబాటులో ఉంచాలని, మౌలిక సౌకర్యాలను కల్పించాలని సెంటర్ నిర్వాహకులను ఆదేశించారు. ఇప్పటివరకు జిల్లాలో 8,442 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. రానున్న వర్షాల నేపథ్యంలో కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

జిల్లాలో పత్తి పంట కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో సంబంధిత శాఖాధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోళ్లు జరిగేలా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. సిసిఐ సంస్థ సమయానికి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల నుండి పత్తి పంటను మద్దతు ధరకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ స్లాట్ బుకింగ్ సౌకర్యం కోసం అందుబాటులోకి తీసుకువచ్చిన కపాస్ కిసాన్ యాప్ ద్వారా రైతులు పత్తి అమ్మకానికి సంబంధించిన స్లాట్‌లను బుక్ చేసుకోవచ్చని తెలిపారు. యాప్ వినియోగంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించేందుకు కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రైతు వేదికల ద్వారా, గ్రామాల్లో ఎవోలు, ఎఈవోలు రైతులకు కపాస్ కిసాన్ యాప్ వినియోగం గురించి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. రైతులు తేమ శాతం కారణంగా నష్టపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, వారి పంటకు ఖచ్చితంగా మద్దతు ధర అందేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, కాటన్ పర్చేసింగ్ ఆఫీసర్స్ ఓం బూట్లే, ఈరన్నతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య, నర్సింగ్ కళాశాలల నిర్మాణ పనులు వేగవంతం

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

జిల్లా కేంద్రంలో వైద్య కళాశాల, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు పకడ్బందీగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో, ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో జరుగుతున్న ఈ పనులు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. మొత్తం 25 ఎకరాల విస్తీర్ణంలో కళాశాల భవనాలు, రహదారులు, ఇతర మౌలిక వసతుల పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. కళాశాల ప్రధాన భవనం, రోడ్డు నిర్మాణం, బాలక, బాలికల వసతి గృహాలు, ప్రిన్సిపల్, సూపరింటెండెంట్ వసతి గృహాలు, అతిథి గృహం, ఇతర విభాగాల పనులు ప్రస్తుతం ప్రగతిలో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించడానికి, అన్ని సదుపాయాలతో కూడిన ఆధునిక కళాశాలను రూపుదిద్దుతున్నామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

# అంతర్జాతీయంగా ట్రేడ్ మార్పులు

- పెరిగిన బంగారం ధరల్లో తగ్గుదల
- మరింతగా తగ్గుతుందన్న అంచనాలు



**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట)**

దీపావళి సమయంలో ఉవ్వెత్తున ఎగసిన పసిడి ధర దిగొచ్చింది. అంతర్జాతీయ పరిణామాలు, పసిడి పెట్టుబడుల్లో లాభాల స్వీకరణ వంటి కారణాలతో దిద్దుబాటుకు గురైంది. అంతర్జాతీయ విపణిలో ఔన్సు బంగారం ధర 4 వేల డాలర్ల స్థాయి దిగువకు చేరింది. అమెరికా- చైనా మధ్య త్వరలో ట్రేడ్ డీల్ కుదరొచ్చన్న అంచనాలు ఈ కరెక్షన్‌కు కారణమని నిపుణులు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మధ్య అక్టోబర్ 30న జరిగే భేటీలో ఆ మేర కీలక ప్రకటన వెలువడే అవకాశం ఉందన్న అంచనాలతో పుత్తడికి డిమాండ్ తగ్గినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయ ధరలను అనుసరించి దేశీయంగానూ బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. ఈ క్రమంలో ఇటీవలి వరకూ చుక్కలనంటిన పసిడి ధరలు క్రమంగా దిగొస్తున్నాయి. మంగళవారం కూడా పసిడి, వెండి ధరల్లో తగ్గుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర నిన్నటితో పోలిస్తే రూ. 820 మేర తగ్గి రూ. 1,22,460కు చేరుకుంది. ఇక ఆర్నమెంటల్ బంగారం ధర రూ.750 మేర తగ్గి 1,12,250కు చేరుకుంది. వెండి ధరల్లో కూడా భారీ కోత పడింది. కిలో వెండి ధర సుమారు రూ.4 వేల మేర తగ్గి రూ.1,51,000కు చేరుకుంది. ఇక హైదరాబాద్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర రూ.1,22,460గా ఉంది. ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. కిలో వెండి ధర మాత్రం రూ.1.65 లక్షలుగా ఉంది. ఇక అంతర్జాతీయ మార్కెట్ లోనూ పసిడి ధరల్లో భారీ తగ్గుదల కనిపిస్తోంది. ఔన్స్ 24 క్యారెట్ బంగారం 3986 డాలర్ల వద్ద కొనసాగు తోంది. నిన్నటితో పోలిస్తే సుమారు 3 శాతం మేర ధరల్లో కోత పడింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో గోల్డ్ డిసెంబర్ ఫ్యూచర్స్ ధర కూడా 2.35 శాతం మేర తగ్గి రూ.1,20,546 వద్ద కొనసాగుతోంది. మలేషియా వేదికగా అమెరికా, చైనా ప్రతినిధుల మధ్య జరిగిన చర్చలు సానుకూల ఫలితాలను ఇచ్చాయి. ఎగుమతుల పై నియంత్రణలు, డ్రగ్స్ కట్టడి, షిప్పింగ్ లెవీల వంటి వాటిపై ఇరు దేశాల మధ్య ప్రాథమిక స్థాయిలో ఏకాభిప్రాయం కుదరడంతో బంగారానికి డిమాండ్ తగ్గింది. టిక్‌టాక్ విక్రయంపై భేదాభిప్రాయాలు తొలగిపోయాయని, చైనాపై 100 శాతం సుంకం కూడా ఉండబోదని అమెరికా ట్రెజరీ సెక్రటరీ బెసెంట్ ప్రకటించడంతో మళ్లీ స్టాక్ మార్కెట్ పెట్టుబడులు ఆకర్షణీయంగా మారాయి. అమెరికాలో ద్రవ్యోల్బణం తగ్గడం కూడా మదపర్లకు కొత్త ఊపునిచ్చింది.

# దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు

- కపట ప్రేమను ప్రదర్శిస్తున్న ప్రభుత్వాలు.
- అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే



**ఆదిలాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట):**

అధిక వర్షాలతో నాణ్యత ప్రమాణాలు పంట దిగుబడి తగ్గిపోయి దిక్కుతోచని స్థితిలో రైతన్న ఉంటే కాస్తో కూస్తో పండించిన పంట అమ్ముదామని సోమవారం 27న మొదటి రోజు మార్కెట్ యార్డుకు పత్తి తీసుకెళ్తే తేమశాతం పేరుతో పత్తి రైతులను 12% దాటి తేమ ఉందని చెప్పి కొనుగోలు చేయకుండా నట్టేట ముంచారని పైగా రైతులకు ఏదో మేలు చేస్తున్నట్లు నటించి కపట ప్రేమను ప్రదర్శిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నట్టేట ముంచేస్తున్నాయని అఖిల భారతీయ మాలీ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ పెట్కులే అన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని పూలే గెస్ట్ హౌస్ లో మంగళవారం మీడియాతో మాట్లాడుతూ తేమ శాతం 20 వరకు ఉన్న పత్తిని కొనుగోలు చేయాలని సాక్షాత్తు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని కోరినప్పటికీ అది అమలు చేయాల్సిన అధికారులు అలా అమలు చేయకుండా 12 శాతం దాటి ఒక్క శాతం అంటే 13 శాతం ఉన్నా మార్కెట్కు తీసుకు వచ్చిన మొదటి రోజే బండ్లను రిజెక్ట్ చేయడం దిక్కుతోచని స్థితిలో క్వింటాలికి 8110/- మద్దతు ధరతో సీసీఐకి అమ్మాల్సిన పత్తిని గత్యంత రం లేక ప్రైవేట్ వ్యాపారులకు 6950/- కి అమ్మడం అంటే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి అన్నం పెట్టే రైతన్నకు ఆదుకున్నట్లుగా నటించడమే తప్ప అసలైన ప్రేమను చూపడం లేదు. కనీసం ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడైనా మానవత్వాన్ని ప్రదర్శించకుండా అటు అధికారులు ఇటు రాజకీయ నాయకులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల పేరిట పత్తి రైతుల పట్ల కర్కాశంగా వ్యవహరించి రైతుల పాలిట అశని పాతంగా మారుతున్నారని అన్నారు. నూటికి పదిమందికి మాత్రమే కేంద్రం ప్రకటించిన మద్దతు ధర 8110/- లభిస్తుందని ఎమ్మెస్పి లభించని రైతులకు మిగతా వారికి కనీస పెట్టుబడి కూడా వెళ్ళని పరిస్థితి ఉందని ఇకనైనా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి కనీసం 20% తేమ ఉన్నా పత్తిని కొనుగోలు చేయాలని అలాగే సోయా, మొక్కజొన్నను వెంటనే ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని సుకుమార్ పెట్కులే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం సిసిఐ కొనుగోలు చేసినప్పుడు నోటికి 10% రైతుల పత్తి మాత్రమే రిజెక్ట్ అయ్యేవని ఈ సంవత్సరం దానికి వ్యతిరేకంగా నూటికి 90 శాతం పత్తి రైతుల బండ్లు రిజెక్ట్ చేయబడి ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరకు అమ్మాల్సి వస్తుందని అన్నారు.

### స్లాట్ బుకింగ్ తేమశాతం ఏఈవోలే గ్రామాల్లో చేయాలి

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఉన్న రైతులు దాదాపుగా 50 శాతం మంది గిరిజన గ్రామాల్లో ఉంటారు. అక్కడ వారికి స్మార్ట్ ఫోన్స్ సౌకర్యం కానీ సరియైన నెట్వర్క్ సిగ్నల్స్ గాని ఉండవు. కాబట్టి కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుకింగ్ ప్రభుత్వమే ఏఈఓ ల చేత చేయించాలని అలాగే మార్కెట్కు తరలించే ముందు పత్తి తేమ 12 శాతం లోపు ఉంది లేనిది ఏ ఈ ఉలచేత మిషిన్ తో నిర్ధారణ రైతు ఇంటి వద్దనే గ్రామాల్లో చేయించిన తర్వాతనే పత్తిబండ్ల లోడింగ్ చేయించి మార్కెట్కు తరలించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని సుకుమార్ పెట్కులే ప్రభుత్వానికి సూచించారు. అలా చేయడం వల్ల రిజెక్ట్ కావడం అనే సమస్య రాదని, ఆరబెట్టిన పత్తిని 12 శాతం లోపు తేమ ఉన్నప్పుడే రైతు అమ్ముకుంటాడని అప్పుడు ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రైతుకు లభించి ఎంతో కొంత మేలు జరుగుతుందని అన్నారు.

# 'క్వాలిటీ ఇన్వెస్టిగేషన్' ద్వారా న్యాయం అందించాలి

- ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 28 (మనసులో మాట):**

కేసుల విచారణలో జాప్యాన్ని సహించేది లేదని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హెచ్చరించారు. జిల్లా పోలీస్ అధికారులతో తమ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఏర్పాటు చేసిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' (దర్యాప్తు నాణ్యత) ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా చేసి, బాధితులకు న్యాయం చేకూర్చాలని ఎస్పీ సూచించారు. పోలీస్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను సత్వరం పరిష్కరించాలని ఆదేశించారు. గంజాయిపై కఠిన చర్యలు: "చైతన్యం - డ్రగ్స్ పై యుద్ధం" కార్యక్రమంలో భాగంగా గంజాయి అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. నిషేధిత గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు, గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. డ్రగ్స్ కు బానిసలై యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేస్తూ, జిల్లా వ్యాప్తంగా 'హాట్ స్పాట్స్'ను గుర్తించి నిఘా పెంచాలని సూచించారు. మట్కా జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనం కేసుల పరిష్కారం: సాంకేతికతను ఉపయోగించి దొంగతనం కేసుల్లో నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరగా అందేలా చూడాలని సూచించారు. సైబర్ నేరాలు, ట్రాఫిక్: సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను (బ్లాక్ స్పాట్స్) గుర్తించి, వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్, డీసీఆర్బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, ఇల్లందు డీఎస్పీ చంద్ర భాను, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డితో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం పరిశీలన

మహబూబ్ నగర్, అక్టోబర్ 28 (మనసులో మాట):

వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజొన్న (మక్కలు) కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం సందర్శించారు. మక్కలు ఎండబెట్టుకొని శుభ్రముగా తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని రైతులకు సూచించారు. అనంతరం అప్పాయిపల్లి గ్రామంలో మెసర్స్ బాలాజీ ఇండస్ట్రీస్ కాటన్ జిన్నింగ్ మిల్లును ఆమె సందర్శించారు. పత్తి రైతులతో కలెక్టర్ మట్లాడుతూ తమ పత్తిని కపాస్ కిసాన్ యాప్ లో స్లాట్ బుక్కింగ్ చేసుకొని వస్తే సీసీఐ పత్తి కొనుగోలు చేస్తుందని తెలిపారు. పత్తిని ఆరబెట్టుకొని తీసుకువస్తే.. తేమ శాతం 8 నుండి 12 శాతం ఉన్నట్లయితే మద్దతు ధరలు లభిస్తుందని రైతులకు ఆమె తెలిపారు. రైతులు తెచ్చిన పత్తిని తేమ శాతం పరిశీలించేటప్పుడు ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా పారదర్శకంగా సీసీఐ కొనుగోళ్ళు జరగాలని సూచించినారు. మొంథా తు-పాన్ కారణంగా రేపు, ఎల్లుండి వర్షం పడే అవకాశం ఉన్నందున రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చేటప్పుడు తమ సరుకులను ఆరబెట్టుకొని తీసుకురావాలని, లేకుంటే మద్దతు ధర లభిస్తుందని సూచించారు.



## అంతర్జాతీయ వేదికలపై రాణించినందుకు అభినందనలు

### మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, అక్టోబర్ 28 (మనసులో మాట)**

శ్రమించే, సాహసించే, ఎప్పుడూ లొంగిపోని వారికే విజయము లభిస్తుంది ఈ మాటలను నిజం చేశారు తెలంగాణ యువ బ్యాడ్మింటన్ క్రీడాకారిణులు కె. సహస్ర మరియు పి. అన్య. హైదరాబాద్‌లో జరిగిన ఆల్ ఇండియా సబ్‌జూనియర్ నేషనల్ ర్యాంకింగ్ (అండర్%-%13) బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో కె. సహస్ర గర్ల్స్ సింగిల్స్ విభాగంలో జాతీయ కాంస్య పతకం, పి. అన్య గర్ల్స్ డబుల్స్ విభాగంలో సువర్ణ పతకం సాధించి తెలంగాణ రాష్ట్ర కీర్తిని దేశవ్యాప్తంగా ప్రతిధ్వనింపజేశారు. క్రీడాకారుల విజయంపై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి మరియు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు దుద్దిల్ల శ్రీధర్ బాబు హర్షం వ్యక్తం చేశారు. "తెలంగాణ నుంచి వెలుగులోకి వస్తున్న ఈ యువ క్రీడాకారిణులు భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ వేదికలపై మరిన్ని విజయాలను సాధిస్తారని నమ్మకం ఉంది," అని మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాజీ అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు మరియు తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సలహాదారు లక్ష్మణ్, డిపిఎస్, పిజిఓఎస్ సీఈఓ మల్క యశస్వి, బ్యాడ్మింటన్ కోచ్ పి. వికాస్ హర్ష తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ "సహస్ర, అన్య వంటి ప్రతిభావంతుల క్రీడాకారిణులు తెలంగాణ గర్వకారణం. రాష్ట్ర స్థాయిలో పెరుగుతున్న ఈ ప్రతిభ రాబోయే రోజుల్లో భారత జెండాను అంతర్జాతీయ వేదికలపై ఎగురవేస్తుంది" అని పేర్కొన్నారు.

## రిజర్వేషన్లు, హక్కుల సాధనకై 'ఛలో పరిగి'

### నవంబర్ 1న బీసీ సంఘాల రిలే నిరాహార దీక్ష



**పరిగి, అక్టోబర్ 28 (మనసులో మాట):**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ (వెనుకబడిన తరగతుల) హక్కుల సాధనకై పరిగి బీసీ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో భారీ ఆందోళనకు పిలుపునిచ్చారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, చట్టసభలు, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ రిలే నిరాహార దీక్షను చేపట్టనున్నారు. నవంబర్ 1, శనివారం, ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వికారాబాద్ జిల్లా పరిగి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌరస్తా, ధర్నా చౌక్ వద్ద నిరసనతెలపనున్నట్లు బీసీ సంఘాల జేఏసీ తెలంగాణ రాష్ట్ర నాయకులు ముకుంద నాగేశ్వర్ తెలియజేశారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలన్నారు. "రాజ్యాధికారానికి రాని జాతులు అంతరించిపోతాయి" మరియు "పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప" అనే నినాదాలతో బీసీల చైతన్య కార్యక్రమాలను నిర్వహించుకోవాలని, రిలే దీక్షను విజయవంతం చేసి రాజ్యాంగబద్ధ హక్కులను సాధించుకుందామని ముకుంద నాగేశ్వర్ ఈ సందర్భంగా బీసీ సోదరులకు పిలుపునిచ్చారు. ఈ దీక్షలో బీసీ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## విద్యా వ్యవస్థ బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలి

### మండల విద్యాధికారి శంకర్ నాయక్



**కోస్గి, అక్టోబర్ 28 (మనసులో మాట):**

పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ, విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి శంకర్ నాయక్ అన్నారు.మంగళవారం స్థానిక మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో మాట్లాడారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ,పచ్చదనం పరిశుభ్రత కొరకు పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రతి తరగతి లో వుండే విద్యార్థుల సామర్థ్యాలను గుర్తించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. పాఠశాలల లో వుండే విద్యార్థుల వివరాలను ఆన్ లైన్ లో పొందుపర్చాలని అన్నారు.అదే విదంగా డ్రాపౌట్స్ విద్యార్థుల వివరాలను,పదవ తరగతి తరువాత వారు ఎక్కడ చదువుతున్నారనే విషయాలను తెలియజేయాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు.యూ డైస్ లోని నిబంధనలను ప్రకారం ప్రధానోపాధ్యాయులు అందరూ మధ్యాహ్న భోజన వివరాలు,హాజరు శాతం మూల్యాంకనం తరువాత విద్యార్థుల మార్కుల వివరాలను వెబ్ సైట్లో నమోదు చేయాలని ఆయన తెలిపారు.ఆపార్ ఐడి,యూ డైస్, డ్రాపౌట్స్ నమోదు వేగవంతం చేయాలని ఆయన సూచించారు.డ్రాపౌట్స్ ను తగిస్తూ విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తూ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరమ్మ, రామ శర్మ, వినోద కుమారి, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మనసులో మాట
KANCHARLA సంచలన తెలుగు దిన పత్రిక

# రష్యా నుంచి చమురు బంద్!

## కొత్త ఆర్డర్లు నిలిపివేసిన భారత రిఫైనరీలు



ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, రష్యా చమురు సంస్థలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆంక్షలు విధించడం భారత రిఫైనరీల కొనుగోళ్లపై ప్రభావం చూపుతోంది. ఈ పరిణామాల నేపథ్యంలో, భారత రిఫైనరీలు రష్యా నుంచి కొత్త చమురు కొనుగోలు ఆర్డర్లను తాత్కాలికంగా నిలిపివేశాయి. ఆంక్షలపై మరింత స్పష్టత కోసం వేచిచూసే ధోరణిని అనుసరిస్తున్నాయి. ప్రస్తుతం స్పాట్ మార్కెట్ల నుంచి కొనుగోలు చేయడం ద్వారా చమురు అవసరాలను తీర్చుకుంటున్నట్లు రిఫైనరీల కీలక వ్యక్తులు మంగళవారం వెల్లడించినట్లు ఎకనామిక్ టైమ్స్ కథనం తెలిపింది.

బిజినెస్, అక్టోబర్ 28 (మనసులో మాట):

### ఆంక్షల అమలు, ప్రభావం

రష్యా సంస్థలైన రాస్‌నెఫ్ట్, లుకాయిల్‌తో పాటు వాటి అనుబంధ సంస్థల నుంచి అమెరికా కంపెనీలు, వ్యక్తులు చమురు కొనకుండా అగ్రరాజ్యం అక్టోబరు 22న నిషేధం విధించింది. అమెరికాయేతర సంస్థలు కొనుగోలు చేసినా, జరిమానా ఎదుర్కోవాల్సి వస్తుందని స్పష్టం చేసింది. ఈ రెండు సంస్థలతో కొనసాగుతున్న లావాదేవీలను నవంబర్ 21 నాటికి ముగించాలని గడువు విధించింది. ప్రస్తుతం భారత ముడి చమురు దిగుమతుల్లో దాదాపు మూడో వంతు రష్యా నుంచే వస్తోంది. 2025లో ఇప్పటివరకు సగటున రోజుకు 1.7 మిలియన్ బారెళ్ల (ఎంపీడీ) చమురును దిగుమతి చేసుకోగా, ఇందులో 1.2 ఎంపీడీ రాస్‌నెఫ్ట్, లుకాయిల్ నుంచే రావడం గమనార్హం. పశ్చిమాసియా, అమెరికా వైపు దృష్టి: ఈ దిగుమతుల్లో ఎక్కువ భాగాన్ని రిలయన్స్, నయారా వంటి ప్రైవేటు సంస్థలే కొనుగోలు చేశాయి. పాశ్చాత్య దేశాల నుంచి ఆంక్షలు పెరగడంతో, ముడిచమురు కొనుగోలు కోసం భారత కంపెనీలు ఇప్పుడు పశ్చిమాసియా వైపు దృష్టిసారించినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై రిలయన్స్ ఇండస్ట్రీస్ స్పందిస్తూ.. రిఫైనరీ ఉత్పత్తుల దిగుమతులపై ఈయూ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకుంటామని తెలిపింది. అమెరికా, బ్రిటన్, ఈయూ ప్రకటించిన ఆంక్షల ప్రభావాన్ని అంచనా వేస్తున్నామని, ఆంక్షల అమలు, నియంత్రణ చట్టాలకు కట్టుబడి ఉంటామని స్పష్టం చేసింది. మరోవైపు, అమెరికాకు సహకరిస్తామనే సంకేతాలను ఇచ్చేందుకు, భారత రిఫైనరీలు అమెరికా కంపెనీల నుంచి చమురు బుకింగ్‌లను పెంచుకున్నట్లు వాణిజ్య, ప్రభుత్వ వర్గాల సమాచారం. రష్యాపై అమెరికా ఆంక్షలు భారత్ చమురు దిగుమతుల భౌగోళిక రాజకీయాల్లో కీలక మార్పులకు కారణమవుతున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# కొత్త యూజర్ల కోసం చాట్‌జీపీటీ గో ఉచితం!

## ఏడాది పాటు సేవలు వినియోగించుకునే అవకాశం

బిజినెస్, అక్టోబర్ 28 (మనసులో మాట):

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో సంచలనం సృష్టించిన ఓపెన్ ఏఐ సంస్థ, తమ అధునాతన సేవలను మరింత మంది భారతీయులకు చేరువ చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ఆగస్టులో భారత్‌లో అందుబాటులోకి వచ్చిన 'చాట్‌జీపీటీ గో' సేవలను కొత్త యూజర్లకు ఏడాది పాటు ఉచితంగా అందిస్తున్నట్లు ప్రకటించింది.

### 'చాట్‌జీపీటీ గో' ప్రత్యేకతలు:

సాధారణ ఉచిత ప్లాన్‌తో పోలిస్తే, 'చాట్‌జీపీటీ గో' అనేక అధునాతన ఫీచర్లను అందిస్తుంది. సందేశాలు, ఉచిత ప్లాన్‌తో పోలిస్తే, సందేశాల పంపకం, ఇమేజ్ జనరేషన్ పరిమితి 10 రెట్లు అధికంగా ఉంటుంది. ఫైల్ లేదా ఇమేజ్ అప్‌లోడ్ చేసుకునే అవకాశం కూడా 10 రెట్లు ఎక్కువగా ఉంటుంది. యూజర్లతో జరిగిన సంభాషణలను గుర్తుంచుకునే (మెమొరీ) సామర్థ్యం ఉచిత ప్లాన్‌తో పోలిస్తే రెండింతలు అధికంగా ఉండనుంది. సేవలు ప్రారంభించిన సమయంలో 'చాట్‌జీపీటీ గో'కు నెలకు రూ.399 ఛార్జీలను ఓపెన్ ఏఐ ప్రకటించింది. అయితే, మరింత మంది యూజర్లను ఆకట్టుకుని, తమ సేవలను విస్తరించడంలో భాగంగా తాజాగా ఏడాది పాటు ఉచిత ఆఫర్‌ను ప్రకటించింది.

### ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న ఇతర ప్రీమియం ప్లాన్లు:

చాట్‌జీపీటీ ప్లస్ ప్లాన్ నెలకు రూ.1999తో కొనసాగుతోంది. నిపుణులు, పెద్ద సంస్థల కోసం ఉద్దేశించిన ప్రో ప్లాన్ లో మరింత అడ్వాన్స్ డ్ ఫీచర్లు ఉంటాయి. దీని




నెలవారీ ఛార్జీ దాదాపు రూ.19,900గా ఉంది. ఏఐ టెక్నాలజీని సామాన్య ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి, పోటీని తట్టుకోవడానికి ఓపెన్ ఏఐ ఈ ఉచిత ఆఫర్‌ను తీసుకొచ్చినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ ఆఫర్ ద్వారా భారత్‌లో 'చాట్‌జీపీటీ గో' వినియోగదారుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది.

# అమెజాన్‌లో మరో భారీ లేఆఫ్స్!

- 30 వేల మంది ఉద్యోగులపై వేటుకు సిద్ధమైన సంస్థ




బిజినెస్, అక్టోబర్ 28 (మనసులో మాట):

ప్రముఖ అంతర్జాతీయ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి పెద్ద ఎత్తున ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమవుతోంది. ఈసారి ఏకంగా 30 వేల మంది కార్పొరేట్ ఉద్యోగులపై వేటు వేయాలని యోచిస్తున్నట్లు సమాచారం. ఇది కంపెనీ చరిత్రలోనే అతిపెద్ద తొలగింపు కానుందని తెలుస్తోంది. రాయిటర్స్ వార్తా సంస్థను ఉటంకిస్తూ ఈ మేరకు మీడియా కథనాలు వెలువడుతున్నాయి.

### చరిత్రలోనే అతిపెద్ద తొలగింపు

కంపెనీ వ్యయాలను తగ్గించుకోవడంలో భాగంగా అమెజాన్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. 2022 చివరి నుంచి అమెజాన్ ఇప్పటికే దాదాపు 27 వేల మంది ఉద్యోగులను తొలగించింది. ప్రస్తుతం అమెజాన్‌లో దాదాపు 3,50,000 మంది కార్పొరేట్ ఉద్యోగులు ఉన్నారు. తాజాగా తొలగించబోయే 30 వేల మంది ఉద్యోగులు, కంపెనీ మొత్తం ఉద్యోగుల్లో 10 శాతం వాటాకు సమానం. గత రెండేళ్లుగా పరికరాలు, కమ్యూనికేషన్లు, పాడ్‌కాస్టింగ్ సహా పలు విభాగాల్లో ఉద్యోగులను తగ్గిస్తూ వచ్చిన అమెజాన్, తాజా కోతల్లో మానవ వనరులు, పరికరాలు, సేవల విభాగాలతో పాటు మరికొన్ని విభాగాలు ప్రభావితం కానున్నట్లు తెలుస్తోంది.

### ఉద్యోగులకు శిక్షణ, నోటీసులు

తొలగింపు ప్రక్రియలో భాగంగా, ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా ఎలా కమ్యూనికేట్ చేయాలనే విషయంపై ఆయా విభాగాల నిర్వాహకులకు కంపెనీ ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చింది. వచ్చే వారం దాదాపు వెయ్యి మంది ఉద్యోగులకు తొలగింపు నోటీసులు అందే అవకాశం ఉందని కంపెనీ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. ప్రభావితమైన ఉద్యోగులలో కంపెనీ ప్రధాన కార్యాలయం అయిన మిన్నియాపోలిస్‌లో పనిచేస్తున్నవారే ఎక్కువమంది ఉన్నారని వెల్లడించారు.

### ఏఐ శకంపై సీఈఓ దృష్టి

అమెజాన్ సీఈఓగా యాండీ జెస్సీ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ఈ లేఆఫ్‌ల పర్వం కొనసాగుతూనే ఉంది. ప్రస్తుతం ఉన్నది 'ఏఐ (కృత్రిమ మేధస్సు) శకం' అని జెస్సీ పలుమార్లు పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో వస్తున్న వేగవంతమైన మార్పులు, ఆర్థిక అనిశ్చితి నేపథ్యంలో సంస్థలు ఖర్చులు తగ్గించుకునే చర్యల్లో భాగంగా ఈ భారీ తొలగింపు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు.

# 16 ఏళ్లలోపు పిల్లలకు సోషల్ మీడియా నిషేధం

- ఆస్ట్రేలియా చట్టంపై టెక్ దిగ్గజాల ఆందోళన!




బిజినెస్, అక్టోబర్ 28 (మనసులో మాట):

సోషల్ మీడియా వేదికల ద్వారా పిల్లలపై పడుతున్న దుష్ప్రభావాలను అరికట్టేందుకు ఆస్ట్రేలియా ప్రభుత్వం ప్రపంచంలోనే అత్యంత కఠినమైన చర్యలకు శ్రీకారం చుట్టింది. 16 ఏళ్లలోపు వినియోగదారులను తమ ప్లాట్‌ఫామ్‌ల నుంచి తప్పనిసరిగా తొలగించాలని ఆదేశిస్తూ ఆస్ట్రేలియా పార్లమెంట్ ఇటీవల ఒక చారిత్రక చట్టాన్ని ఆమోదించింది.

### చట్టం అమలు, జరిమానాలు:

ఈ కొత్త నిబంధనలను పాటించడానికి సోషల్ మీడియా సంస్థలకు 2025 డిసెంబర్ 10 వరకు గడువు ఇవ్వబడింది. ఈ గడువులోగా నిబంధనలను పాటించడంలో విఫలమైతే, టెక్ కంపెనీలకు భారీ జరిమానాలు విధించనున్నట్లు ఆస్ట్రేలియా ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ చట్టం ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ (మెటా), స్నాప్‌చాట్, టిక్‌టాక్ వంటి ప్రధాన ప్లాట్‌ఫామ్‌లకు వర్తించనుంది.

### టెక్ దిగ్గజాల స్పందన - సంక్లిష్టతపై ఆందోళన:

ఆస్ట్రేలియా పార్లమెంట్ విధించిన ఈ 'అండర్-16 సోషల్ మీడియా నిషేధం' చట్టానికి కట్టుబడి ఉంటామని మెటా, టిక్‌టాక్, స్నాప్‌చాట్ వంటి దిగ్గజ సంస్థలు ప్రకటించాయి. అయితే, ఈ చట్టాన్ని ఆచరణలో అమలు చేయడం ఎంత కష్టమనే దానిపై అవి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి.

మెటా పాలసీ డైరెక్టర్ మియా గార్లిక్ మాట్లాడుతూ, "డిసెంబర్ 10 నాటికి 16 ఏళ్లలోపు లక్షలాది మంది వినియోగదారులను గుర్తించడం, వారిని తొలగించడం అనేది చాలా పెద్ద సవాలు. దీనిని పరిష్కరించడం అంత సులభం కాదు" అని అభిప్రాయపడ్డారు. వయసుకు సంబంధించిన సోషల్ మీడియా నిషేధం అనేది తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశం ఉందని టిక్‌టాక్ ఆస్ట్రేలియా పాలసీ లీడ్ ఎల్లా వుడ్స్ జాయిస్ పేర్కొన్నారు. ప్రత్యేకించి, ఆన్‌లైన్ సపోర్ట్ నెట్‌వర్క్‌లను ఆశ్రయించే మానసికంగా సున్నితమైన యువతపై ఇది ప్రతికూల ప్రభావం చూపవచ్చని వారు ఆందోళన చెందుతున్నారు. ఆస్ట్రేలియా పార్లమెంట్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని టెక్ కంపెనీలు 'అస్పష్టం, సమస్యాత్మకం, తొందరపాటు చర్య'గా విమర్శించాయి. 16 ఏళ్లలోపు వారిపై సోషల్ మీడియా నిషేధం విధించడం అనేది ప్రపంచంలోనే అత్యంత కఠినమైన నిషేధాలలో ఒకటిగా పరిగణించబడుతుందని ఆ కంపెనీలు అంటున్నాయి. పిల్లల మానసిక ఆరోగ్యం, భద్రత కోసం తీసుకున్న ఈ చట్టం, సాంకేతిక సంస్థలకు పెద్ద సవాలుగా మారింది. వయస్సు ధృవీకరణ కోసం బయోమెట్రిక్స్ వంటి అధునాతన వ్యవస్థలను తీసుకురావాల్సిన అవసరం ఉందని నిపుణులు చెబుతున్నప్పటికీ, గోప్యతా సమస్యల కారణంగా దాని అమలుపై ఇంకా స్పష్టత లేదు. ప్రపంచవ్యాప్తంగా పిల్లల ఆన్‌లైన్ భద్రతపై జరుగుతున్న చర్చలో ఆస్ట్రేలియా చట్టం ఒక కీలక మైలురాయిగా నిలవనుంది.

# 'గ్రోకిపీడియా' లైవ్

- వికీపీడియాకు ఏఐ ప్రత్యామ్నాయం
- అందుబాటులోకి తీసుకువచ్చిన ఎలాన్ మస్క్

బిజినెస్, అక్టోబర్ 28 (మనసులో మాట):

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ సారథ్యంలోని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్ 'ఎక్స్‌ఏఐ' టెక్నాలజీ ప్రపంచంలో మరో సంచలనానికి తెరలేపింది. వికీపీడియాకు ప్రత్యామ్నాయంగా, పూర్తిగా ఏఐ ఆధారిత 'గ్రోకిపీడియా'ను రూపొందించింది. ఇది మంగళవారం నుంచి ప్రజలకు అధికారికంగా అందుబాటులోకి వచ్చింది. ప్రారంభంలో సర్వర్ సమస్యల కారణంగా కొంత సమయం డౌన్ అయినప్పటికీ, వెంటనే స్థిరంగా పనిచేయడం మొదలుపెట్టింది. ఏఐ ఆధారిత నిష్పక్షపాత వేదిక: గ్రోకిపీడియా యొక్క ముఖ్య లక్షణం ఏఐ ఆధారంగా పనిచేయడం. ఇది విస్తృత వనరుల నుంచి సేకరించిన వాస్తవ సమాచారాన్ని ప్రాసెస్ చేసి, వినియోగదారులకు అందిస్తుంది. ప్రారంభించిన కొద్ది సమయంలోనే గ్రోకిపీడియాలో ప్రస్తుతం 8,85,000 వ్యాసాలు అందుబాటులో ఉన్నాయి.

### కీలక ఫీచర్లు, మస్క్ వివరణ:

చాట్‌జీపీటీ లేదా మస్క్ సొంత ఏఐ మోడల్ 'గ్రోక్' వంటి సంభాషణాత్మక ఏఐ మోడళ్లలా కాకుండా, గ్రోకిపీడియా ప్రస్తుతం కీవర్డ్ సెర్చ్ విధానంలో పనిచేస్తుంది. ఉదాహరణకు, 'బార్సిలోనా' అని టైప్ చేస్తే దానికి సంబంధించిన సంక్షిప్త సమాచారాన్ని అందిస్తుంది. ప్రస్తుతం ఉన్న వికీపీడియా వంటి వేదికల్లో 'ఎడిటోరియల్, పక్షపాత ధోరణులు' ఉన్నాయని, గ్రోకిపీడియా వాటికి ప్రత్యామ్నాయంగా నిష్పక్షపాతంతో, ధ్రువీకరించిన సమాచారాన్ని మాత్రమే అందిస్తుందని ఎలాన్ మస్క్ తెలిపారు. గ్రోకిపీడియా కంటెంట్‌లో లోపాలు, అసమానతలపై యూజర్ల నుంచి విమర్శలు వచ్చినప్పటికీ, మస్క్ వాటిపై సానుకూలంగా స్పందించారు. గ్రోకిపీడియా ప్రారంభదశలో ఉందని, భవిష్యత్తులో తీసుకొచ్చే అప్‌డేట్స్‌తో కచ్చితత్వం, నమ్మకాన్ని మరింతగా అందిస్తామని తెలిపారు. ప్రస్తుత ఉన్న వెర్షన్ కంటే రాబోయే 1.0 వెర్షన్ పది రెట్లు మెరుగ్గా పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు.

### ఉపయోగించే విధానం, హెచ్చరిక

వినియోగదారులు గ్రోకిపీడియా వెబ్‌సైట్‌లోకి వెళ్లి, తమ ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాతో లాగిన్ అవ్వడం ద్వారా దీన్ని ఉపయోగించవచ్చు. ప్రస్తుతం ఈ ప్లాట్‌ఫామ్‌కు అధికారిక మొబైల్ యాప్స్ లేనందున, ఎటువంటి థర్డ్ పార్టీ యాప్స్‌ను వాడొద్దని మస్క్ ప్రత్యేకంగా సూచించారు. వికీపీడియా వంటి సుదీర్ఘకాలంగా ఉన్న దిగ్గజానికి ఏఐ ఆధారిత ప్రత్యామ్నాయాన్ని తీసుకురావడం ద్వారా మస్క్ మరోసారి టెక్నాలజీ రంగంలో తన ఆధిపత్యాన్ని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారు.



# నేటి నుంచి భారత్ - ఆస్ట్రేలియా టీ20 సిరీస్

## ప్రధాన ఆకర్షణగా నిలవనున్న అభిషేక్, హెడ్

భారత్ – ఆస్ట్రేలియా మధ్య ఐదు మ్యాచ్‌ల టీ 20 సిరీస్ అక్టోబర్ 29 నుంచి ప్రారంభం కానుంది. కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. యువ సంచలనం అభిషేక్ శర్మ, ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ ఈ సిరీస్‌లో ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారు. వీరిద్దరూ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున అద్భుత ప్రదర్శన చేశారు. మిచెల్ మార్ష్, టిమ్ డేవిడ్ వంటి ఆటగాళ్ల ప్రదర్శన కూడా ఆసక్తికరంగా ఉంటుంది.ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడేందుకు భారత్ – ఆస్ట్రేలియా జట్లు సిద్ధమయ్యాయి. వన్డే సిరీస్‌తో ఆస్ట్రేలియా ఫ్యాన్స్‌తో పాటు భారత అభిమానులకు కూడా ఓ మంచి బ్రేక్‌ఫాస్ట్ అందించిన ఆసీస్ – ఇండియా జట్లు.. టీ20లతో ఫుల్ మీల్స్ అందించేందుకు సిద్ధమయ్యాయి. అక్టోబర్ 29 నుంచి ప్రారంభమయ్యే ఈ సిరీస్ నవంబర్ 8తో ము-ుగియనుంది. ఈ టీ20 సిరీస్‌లో టీమిండియా నుంచి అభిషేక్ శర్మ, ఆస్ట్రేలియా నుంచి ట్రావిస్ హెడ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగనున్నారు.

అక్టోబర్ 29న భారత్ – ఆస్ట్రేలియా మధ్య తొలి టీ20 మ్యాచ్ జరగనుంది. కాన్‌బెర్రా వేదికగా మొదటి మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇక రెండో మ్యాచ్ అక్టోబర్ 31న మెల్‌బోర్న్ వేదికగా సాగనుంది. మూడో మ్యాచ్‌లో హెూబర్ట్‌లోని బిలీవర్ ఒవల్ మైదానం వేదికగా నవంబర్ 2న, నాలుగో మ్యాచ్ గోల్డ్ కోస్ట్‌లోని బెల్ పిప్పెన్ ఒవెల్ వేదికగా నవంబర్ 6న.. ఇక చివరి మ్యాచ్ బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా నవంబర్ 8న జరగనుంది. ఈ మ్యాచ్‌లన్నీ భారత కాలమాన ప్రకారం మధ్యాహ్నం 1:45 నిమిషాలకు ప్రారంభం అవుతాయి. మ్యాచ్ లైవ్‌లను జియో హాట్ స్టార్, స్టార్ స్పోర్ట్స్ వేదికగా వీక్షించొచ్చు. ఆస్ట్రేలియా, భారత జట్లలోని ఓపెనర్ల వీరంగం కోసం ఇరు జట్ల అభిమానులు ఎదురుచూస్తున్నారు. టీమిండియా యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఇటీవల సృష్టించిన సంచలనాలు అన్నీ ఇన్నీ కావు. ఆసియా కప్‌లోనూ తన బ్యాటింగ్‌తో టీమిండియాను ఒంటిచేత్తో గెలిపించాడు. మరి ఆసీస్ పిచ్‌లపై ఎలాంటి ప్రభావం చూపుతాడోనని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇక ఆసీస్ ఓపెనర్ ట్రావిస్ హెడ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. టీమిండియా అంటేనే విరుచుకుపడే హెడ్, ఈ సిరీస్‌లో ఏ రేంజ్‌లో ఆడతాడో చూడాలి. ట్రావిస్ హెడ్ – అభిషేక్ శర్మ ఇద్దరూ ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ ఇద్దరూ కలిసి ఓపెనింగ్ పార్టనర్‌షిప్‌తో ఐపీఎల్‌లో రికార్డులు బద్దలుకొట్టారు. వీళ్లిద్దరితో పాటు టీమిండియా నుంచి తిలక్ శర్మ, ఆసీస్ కెప్టెన్ మిచెల్ మార్ష్, టిమ్ డేవిడ్ ఇన్నింగ్స్‌లు కూడా ప్రత్యేకం కానున్నాయి.



### టీమిండియా స్క్వాడ్

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభమన్ గిల్, తిలక్ వర్మ, నితీష్ కుమార్ రెడ్డి, శివమ్ దుబే, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, సంజూ శాంసన్, రింకూ సింగ్, వాషింగ్టన్ సుందర్.

### ఆస్ట్రేలియా స్క్వాడ్

మిచెల్ మార్ష్ (కెప్టెన్), సీన్ అబాట్, జేవియర్ బార్ట్‌లెట్, మాహ్లీ బియర్డ్‌మన్, టిమ్ డేవిడ్, బెన్ ద్వార్షిస్, నాథన్ ఎలిస్, జోష్ హేజెల్‌వుడ్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కూహ్నెమన్, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టాయినీస్, ఆడమ్ జాంపా.

# ఫామ్ కంటే జట్టు గెలుపే నాకు ముఖ్యం

### టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్



తన పేలవ ఫామ్‌పై టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. తన వ్యక్తిగత ఫామ్ కంటే జట్టు గెలుపే తనకు ముఖ్యమని తెలిపాడు. అయితే ఈ ఏడాది తాను ఆశించిన రీతిలో రాణించలేకపోయానని అంగీకరించాడు. ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ కోసం బాగా కష్టపడ్డానని, నెట్స్‌లో బాగా సన్నదమయ్యానని తెలిపాడు. ఈ ఏడాది 11 టీ20లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 11.11 సగటుతో 100 పరుగులు మాత్రమే చేశాడు. ఇందులో ఒక ఇన్నింగ్స్‌లో 75 పరుగులు చేయడం గమనార్హం. ఆస్ట్రేలియాతో ఐదు టీ20ల సిరీస్‌లో భాగంగా బుధవారం కాన్‌బెర్రా వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్ నేపథ్యంలో మంగళవారం సూర్యకుమార్ యాదవ్ మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా తన పేలవ ఫామ్‌పై స్పందించాడు.'ఫామ్‌లోకి రావడానికి నేను చాలా కష్టపడుతున్నాను. గతంలో కూడా బాగానే హార్డ్ వర్క్ చేశాను. ఈ సిరీస్ కోసం ఇక్కడికివచ్చే ముందు భారత్‌లో బాగా ప్రాక్టీస్ చేశాను. ఇక్కడ కూడా నెట్స్‌లో తీవ్రంగా కష్టపడ్డాను. ఈ సిరీస్‌లో మెరుగ్గా రాణిస్తానని ఆశిస్తున్నా. పరుగులది ఏం ఉంది. ఈ రోజు కాకపోతే రేపు వస్తాయి. కానీ జట్టు విజయం కోసం కష్టపడటం ముఖ్యం. విభిన్నమైన పరిస్థితుల నుంచి జట్టు మీ నుంచి ఏం కోరుకుంటుందనేది కీలకం. నేను ఒక్కో మ్యాచ్‌ను లక్ష్యంగా తీసుకుంటాను. శుభారంభం దక్కితే మంచి విషయం అవుతుంది.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు.ఆస్ట్రేలియాతో తీవ్రంగా గాయపడిన శ్రేయస్ అయ్యర్ గురించి సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. అంతర్జాతీయ టీ20ల్లో ఇప్పటి వరకు 85 టీ20లు ఆడిన సూర్య 37.08 సగటుతో 2670 పరుగులు చేశాడు. ఇందులో 21 హాఫ్ సెంచరీలతో పాటు 4 శతకాలు ఉన్నాయి. అయితే 2021–2023 మధ్యలోనే అతను మెజార్టీ పరుగులు చేయడం గమనార్హం. ఈ మధ్య కాలంలో 57 ఇన్నింగ్స్‌లు ఆడిన సూర్యకుమార్ యాదవ్ 45.55 సగటుతో 2141 పరుగులు చేశాడు. ఇందులో 4 శతకాలతో పాటు 17 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. సూర్యకుమార్ యాదవ్ పేలవ ఫామ్‌పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఎలాంటి ఆందోళన చెందడం లేదు. టీమిండియా స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ ప్రాణాంతక గాయంపై టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ కీలక అప్‌డేట్ ఇచ్చాడు. శ్రేయస్ అయ్యర్ క్షేమంగానే ఉన్నాడని, ఫోన్‌లో మాట్లాడటంతో పాటు మెసేజ్‌లకు రిప్లే ఇస్తున్నాడని తెలిపాడు. ఐసీయూ నుంచి జనరల్ వార్డ్‌కు కూడా షిఫ్ట్ చేశారని చెప్పాడు. ఆస్ట్రేలియాతో మూడో వన్డేలో ఫీల్డింగ్ చేస్తూ శ్రేయస్ అయ్యర్ తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. అలెక్స్ క్యారీ ఇచ్చిన క్యాచ్‌ను వెనక్కి పరుగెత్తుతూ అందుకునే క్రమంలో కిందపడిపోయాడు. దాంతో అతని పక్కటెముకలు నేలను బలంగా తాకడంతో అతని ప్లీహానికి గాయమైంది.ప్లీహంలో చీలిక ఏర్పడి అంతర్గత రక్త స్రావం జరిగింది. దాంతో అతన్ని ఐసీయూలో చేర్చి చికిత్స అందించారు. రక్త స్రావం ఆగిపోవడంతో జనరల్ వార్డ్‌కు షిఫ్ట్ చేశారని సూర్య తెలిపాడు. ఆస్ట్రేలియాతో బుధవారం జరగనున్న తొలి టీ20 నేపథ్యం మంగళవారం మీడియాతో మాట్లాడిన సూర్యకుమార్ యాదవ్.. శ్రేయస్ అయ్యర్ గాయానికి సంబంధించి కీలక విషయాలు వెల్లడించాడు.'శ్రేయస్ గాయపడ్డాడని తెలిసిన వెంటనే నేను అతనికి ఫోన్ చేశాను. కానీ మొబైల్ అతని దగ్గరలేదని తెలిసింది. దాంతో ఫిజియో కమలేష్ జైన్‌కు ఫోన్ చేసి మాట్లాడాను. కానీ గత రెండు రోజులుగా శ్రేయస్ అయ్యర్‌తో నేను మాట్లాడుతున్నాను. ఫోన్‌తో మాట్లాడుతున్నాడంటే అతని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లే కదా..? ప్రస్తుతం అతను బాగానే ఉన్నాడు. డాక్టర్లు అతనితో ఉన్నారు. కొన్ని రోజులు పర్యవేక్షణలో ఉంచుకోనున్నారు. ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్ అందరికి స్పందిస్తున్నాడు. మాట్లాడుతున్నాడు. ఇది మంచి విషయం.'అని సూర్యకుమార్ యాదవ్ చెప్పుకొచ్చాడు. టీమిండియా ఫిజియోలను బీసీసీఐ చీఫ్ డాక్టర్ దిన్షా పార్ధివాలా ప్రత్యేకంగా అభినందించారు. వారి వేగవంతమైన స్పందన కారణంగానే శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పిందని బీసీసీఐకి తెలియజేశారు.అదృష్టవశాత్తు శ్రేయస్ అయ్యర్‌కు ప్రాణాపాయం తప్పినా.. మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చేందుకు సుదీర్ఘ సమయం పట్టనుంది. ప్లీహం గాయం నుంచి పూర్తి కోలుకునేందుకు అయ్యర్‌కు కనీసం 3 నెలల సమయం పట్టనుంది. ఈ లెక్కన అతను ఐపీఎల్ 2026 సీజన్‌తోనే మైదానంలోకి రీఎంట్రీ ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. వచ్చే ఏడాది మార్చిలో ఐపీఎల్ జరగనున్న సంగతి తెలిసిందే.

## టీ20లో ఆసక్తికర ఘటన



బంగ్లాదేశ్ వర్సెస్ వెస్టిండీస్ మధ్య జరిగిన తొలి టీ20లో ఆసక్తికర ఘటన చోటు చేసుకుంది. బంగ్లాదేశ్ బ్యాటర్ టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాగా అంపైర్ ఔటిచ్చాడు. దాంతో అంతా అవాక్కయ్యారు. కానీ బ్యాటర్ హిట్ వికెట్ అయ్యాడని తెలిసి నోరెళ్లబెట్టారు. సోమవారం జరిగిన తొలి టీ20లో ఈ ఘటన చోటు చేసుకుంది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. షై హెూప్ హిట్‌వికెట్‌తో బంగ్లాదేశ్ ఇన్నింగ్స్ ముగియగా.. వెస్టిండీస్ 16 పరుగుల తేడాతో గెలుపొందింది. రొమారియో షెఫర్డ్ వేసిన ఆఖరి ఓవర్ నాలుగో బంతిని టస్కిన్ అహ్మద్ భారీ సిక్సర్ బాదాడు. కానీ ఈ షాట్ ఆడే క్రమంలో స్టంప్స్‌ను తొక్కేసాడు. దాంతో అంపైర్ ఔటవ్వగా.. టస్కిన్ అహ్మద్ నవ్వుకుంటూ వెళ్లిపోయాడు.ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లకు 165 పరుగులు చేసింది. అలిక్ అథనాజే(34), బ్రాండన్ కింగ్(33), షైహెూప్(46 నాటౌట్), రోవ్‌మన్ పోవెల్(44 నాటౌట్) రాణించారు. బంగ్లాదేశ్ బౌలర్లలో టస్కిన్ అహ్మద్(2/36) రెండు వికెట్లు తీయగా.. రిషద్ హెుస్సేన్ ఒక వికెట్ పడగొట్టాడు. అనంతరం బంగ్లాదేశ్ 19.4 ఓవర్లలో 149 పరుగులకు ఆలౌటైంది. తంజిమ్ హసన్ సకిబ్(27 బంతుల్లో 3 ఫోర్లతో 33), టౌహిడ్ హృదయ్(28) రాణించినా ఫలితం లేకపోయింది. బంగ్లాదేశ్ బౌలర్లలో జైడన్ సీల్స్, జాసన్ హెూల్డర్ మూడేసి వికెట్లు తీయగా.. అకీల్ హెూస్సేన్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఖారీ పిర్రే, రొమారియో షెఫర్డ్ తలో వికెట్ తీసారు.



## దుమ్మురేపిన స్మృతి మంధాన!

ఐసీసీ మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో టీమిండియా వైస్ కెప్టెన్ స్మృతి మంధాన దుమ్మురేపింది. కెరీర్ బెస్ట్ రేటింగ్ పాయింట్స్‌తో తన అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ప్రస్తుతం భారత్ వేదికగా జరుగుతున్న వన్డే ప్రపంచకప్ 2025లో స్మృతి మంధాన అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న సంగతి తెలిసిందే. న్యూజిలాండ్‌తో జరిగిన గత లీగ్ మ్యాచ్‌లో మంధాన సెంచరీతో చెలరేగిన విషయం విదితమే. ఈ టోర్నీలో ఇప్పటి వరకు 6 ఇన్నింగ్స్‌లు ఆడిన మంధాన 365 పరుగులతో టాప్ స్కోరర్‌గా కొనసాగుతోంది. ఇదే టోర్నీలో ఆస్ట్రేలియాపై 80, ఇంగ్లండ్‌పై 88 పరుగులు చేసింది. దాంతో స్మృతి మంధాన ఖాతాలో 828 రేటింగ్ పాయింట్స్ చేరాయి. స్మృతి మంధాన కెరీర్‌లో ఇదే అత్యుత్తమ రేటింగ్ పాయింట్స్. మంధాన తర్వాత ఆష్లీన్ గార్డ్‌నర్(731) రేటింగ్ పాయింట్స్‌తో రెండో స్థానంలో నిలిచింది. ఆమె ఆరు స్థానాలు ఎగబాకింది. మంధానకు ఆమెకు 97 పాయింట్ల వ్యత్యాసం ఉంది. లారా వోల్వార్ట్ రెండు స్థానాలు మెరుగుపర్చుకొని రెండో స్థానంలో నిలిచింది. భారత్ నుంచి మరే బ్యాటర్ టాప్–10లో లేకపోవడం గమనార్హం. హర్మన్ క్రౌత్ కౌర్ మూడు స్థానాలు దిగజారి 18వ స్థానంలో నిలవగా.. జెమీమా రోడ్రిగ్స్ 8 స్థానాలు ఎగబాకి 19వ స్థానానికి చేరింది. న్యూజిలాండ్‌పై సెంచరీతో చెలరేగిన ప్రతికా రావల్ 12 స్థానాలు ఎగబాకి 27వ ర్యాంక్ అందుకుంది. బౌలింగ్ విభాగంలో ఆస్ట్రేలియా బౌలర్ అలాన కింగ్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. ఆ దేశానికే చెందిన ఆష్లీ గార్డ్‌నర్ రెండో స్థానంలో నిలిచింది. సౌతాఫ్రికా బౌలర్ మరిజన్నే కాప్ నాలుగు, దీప్తి శర్మ ఐదో స్థానంతో సరిపెట్టుకుంది.గురువారం జరగనున్న సెమీఫైనల్లో ఆస్ట్రేలియాతో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్‌కు టీమిండియాకు బిగ్ షాక్ తగిలింది. ఓపెనర్ ప్రతీకా రావల్ గాయంతో జట్టుకు దూరమైంది. ఆమె స్థానంలో షెఫాలీ వర్మ జట్టులోకి వచ్చింది. సమష్టిగా రాణిస్తేనే ఆస్ట్రేలియాపై టీమిండియాకు విజయం దక్కనుంది.

## టీ20ల్లో అత్యధిక సెంచరీలు బాదిన బ్యాటర్లు



టీ20 ఇంటర్నేషనల్ ఫార్మాట్ వచ్చాక క్రికెట్‌లో వేగం పెరిగింది. ఒకప్పుడు వన్డేలో సెంచరీ అంటే ప్రత్యేకంగా ఉండేది. కానీ పొట్టి పార్మాట్లో 20 ఓవర్ల ఆటలో సెంచరీ సాధించడం చాలా మంది దిగ్గజాలకు ఇప్పటికీ ఒక సవాలుగా మారింది. కేవలం 120 బంతుల ఈ మ్యాచ్‌లో భారీ స్కోరు చేయడానికి బ్యాటర్లకు క్లీన్ హిట్టింగ్, నిలకడ, టెక్నిక్ అవసరం. ఇటీవల కాలంలో టీ20 క్రికెట్‌లో అనేక విధ్వంసకర బ్యాటర్లు తెరపైకి వచ్చారు. వారు పరుగులు సాధించడమే కాకుండా, మెరుపు సెంచరీలు సాధించి బౌలర్లకు ముప్పు తెచ్చారు. ఈ జాబితాలో ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ గ్లెన్ మాక్స్‌వెల్, రోహిత్ శర్మ సంయుక్తంగా అగ్రస్థానంలో ఉన్నారు. భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ టీ20 అంతర్జాతీయ క్రిటకెట్లో 5 సెంచరీలతో గ్లెన్ మాక్స్‌వెల్‌తో కలిసి అగ్రస్థానంలో ఉన్నాడు. 2007లో టీ20 ఇంటర్నేషనల్‌లో అరంగేట్రం చేసిన రోహిత్ ఇప్పటివరకు 159 మ్యాచ్‌లలో 4,231 పరుగులు చేశాడు. హిట్ మ్యాన్ అత్యధిక స్కోరు 121 పరుగులు. 140 స్ట్రైక్ రేట్, 32 కంటే ఎక్కువ సగటుతో రోహిత్ చాలాసార్లు టీమిండియాకు ఎన్నో విజయాలు అందించాడు. ఆస్ట్రేలియా ఆల్ రౌండర్, విధ్వంసకర బ్యాటర్ గ్లెన్ మాక్స్‌వెల్ ఇంటర్నేషనల్‌లో అత్యధిక సెంచరీలు సాధించిన బ్యాటర్లలో ఒకడు. 2012 నుండి 2025 వరకు ఆడిన 124 ౦20 మ్యాచ్‌లలో మాక్సీ 5 అద్భుతమైన సెంచరీలు చేశాడు. అతడి అత్యుత్తమ స్కోరు 145 పరుగులు కాగా, ఫార్మాట్లో మొత్తం 2833 పరుగులు చేశాడు. 156 స్ట్రైక్ రేట్‌తో పరుగులు సాధిస్తూ మాక్స్‌వెల్ ఫార్మాట్‌లో ప్రత్యర్థి జట్ల బౌలర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాడు. ఇంగ్లాండ్ స్టార్ క్రికెటర్ ఫిల్ సాల్ట్ ఇటీవల అద్భుతమైన ప్రదర్శన చేస్తున్నాడు. ఫిల్ సాల్ట్ కేవలం 50 మ్యాచ్‌లలోనే 4 సెంచరీలు సాధించాడంటే అతడు ఏ స్థాయిలో చెలరేగుతాడో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. సాల్ట్ స్ట్రైక్ రేట్ 168 కంటే ఎక్కువ. ఇది ఈ ఫార్మాట్‌లో కనీసం 50 మ్యాచ్‌లాడిన ఏ బ్యాట్స్‌మెన్‌కైనా అత్యధికం. ఫిల్ సాల్ట్‌ను ఇంగ్లాండ్ జట్టుకు టీ20 స్పెషలిస్ట్ అని భావిస్తారు. టీమిండియా 'మిస్టర్ 360 డిగ్రీ' ఆటగాడిగా పిలుచుకునే సూర్యకుమార్ యాదవ్ ఈ జాబితాలో నాల్గవ స్థానంలో ఉన్నాడు. టీమిండియా కెప్టెన్ సూర్య ఇప్పటివరకు 90 మ్యాచ్‌లలో 2670 పరుగులు చేయగా, ఇందులో 4 సెంచరీలు ఉన్నాయి. 164 స్ట్రైక్ రేట్, 37 సగటుతో సూర్య క్రికెట్‌లోని అత్యంత ప్రమాదకరమైన బ్యాటర్లలో ఒకడిగా కొనసాగుతున్నాడు. సమోవాకు చెందిన డేరియస్ విస్సర్ కూడా ఈ జాబితాలో చోటు దక్కించుకున్నాడు. విస్సర్ కేవలం 17 మ్యాచ్‌లలో 3 సెంచరీలు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. పొట్టి ఫార్మాట్‌లో విస్సర్ ఇప్పటివరకు 578 పరుగులు చేశాడు. అతని సగటు 41 కంటే ఎక్కువ, కాగా స్ట్రైక్ రేట్ 150 పైగా ఉంది.

# ఫౌజీ మూవీలో యంగ్ ప్రభాస్‌గా దర్శన్

సూపర్ స్టార్ కృష్ణ చిన్నల్లుడు, మహేశ్ బాబు బావ సుధీర్ బాబు ప్రస్తుతం తెలుగు సినిమా రంగంలో హీరోగా తనకంటూ ఓ గుర్తింపును సంపాదించుకున్నాడు. కృష్ణ చిన్నకూతురు ప్రియదర్శిని భర్త అయిన సుధీర్ బాబు తన కొడుకులనూ సినిమా రంగంలోకే తీసుకొస్తుండటం విశేషం. ప్రియదర్శిని, సుధీర్ బాబు జంటకు ఇద్దరు కొడుకులు. పెద్దబ్బాయి చరిత మానస్. ఇతను గతంలో 'భలే భలే మొగాడివోయ్' చిత్రంలో చిన్నప్పటి నానిగా నటించాడు. అలానే చిన్న కొడుకు దర్శన్ కూడా కొన్ని సినిమాల్లో నటించాడు. 2018లో వచ్చిన 'గూఢచారి'లో చిన్నప్పటి అడివి శేష్ గానూ, 2022లో వచ్చిన 'సర్కారు వారి పాట'లో చిన్నప్పటి మహేశ్ బాబు గానూ దర్శన్ నటించాడు. తాజాగా సుధీర్ బాబు తనయుడు దర్శన్ 'ఫౌజీ' మూవీలో యంగ్ ప్రభాస్‌గా నటిస్తున్నట్టు తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా అతని తండ్రి సుధీర్ బాబు తెలిపాడు. సుధీర్ బాబు నవంబర్ 7న విడుదల కాబోతున్న తన తాజా చిత్రం 'జటాధర' ప్రమోషన్స్ సమయంలో ఈ విషయాన్ని వెల్లడించాడు. ఈ సినిమాలో భారీ సంస్కృత సంభాషణలు ఉన్నాయని, వాటిని చాలా సులువుగా, సునాయాసంగా దర్శన్ చెప్పేశాడని యూనిట్ సభ్యులు అంటున్నారు. 'ఫౌజీ' చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న 'ఫౌజీ'తో ప్రభాస్ సరసన ఇమాన్వీ హీరోయిన్ గా నటిస్తోంది.








# ఉగాదికి అడవిశేష్ డెకాయిట్

అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న రొమాంటిక్ యాక్షన్ మూవీ 'డెకాయిట్' . తాజాగా కొత్త రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. 2026 ఉగాదిని పురస్కరించుకుని మార్చి 19న ఈ సినిమాని విడుదల చేయనున్నారు. సంబంధిత పోస్టర్‌ను అడివి శేష్ సోషల్ మీడియాలో పంచుకుంటూ.. 'ఈసారి మామూలుగా ఉండదు. ముందుకు వెళ్లడమే తప్ప వెనక్కి చూడాల్సిన అవసరం లేదు' అని క్యాప్షన్ పెట్టారు. షానీల్ డియో దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని సుప్రియ యార్లగడ్డ నిర్మిస్తున్నారు. బాలీవుడ్ దర్శక, నటుడు అనురాగ్ కశ్యప్ కీలక పాత్రలో కనిపించనున్నారు. ఆయన నటిస్తున్న తొలి తెలుగు చిత్రమిదే. విభిన్న ప్రేమకథతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తొలుత హీరోయిన్‌గా శ్రుతిహాసన్ ఎంపికైన సంగతి తెలిసిందే. కానీ, ఆమె స్థానంలో ఇప్పుడు మృణాల్ ఠాకూర్ నటిస్తున్నారు. డిసెంబరు 25న విడుదల చేయనున్నట్టు చిత్ర బృందం గతంలో వెల్లడించగా.. ఇప్పుడు వాయిదా వేసింది. అడివిశేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్‌లో వస్తోన్న చిత్రం డెకాయిట్ ముందుగా వచ్చిన వార్తల ప్రకారం క్రిస్మస్‌కు ప్రేక్షకుల ముందుకు రావాల్సింది. అయితే ఎవరూ ఊహించని విధంగా కొత్త తేదీ ప్రకటిస్తామంటూ తెలిపారు మేకర్స్. ఈ మూవీని ఉగాది కానుకగా మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త పోస్టర్ విడుదల చేశారు మేకర్స్. అడివి శేష్, మృణాళ్ ఠాకూర్ జీప్‌లో ఉండగా.. ఈ ఇద్దరూ గన్‌తో శత్రువులను ఎదుర్కొంటూ తమను తాము రక్షించుకుంటున్న కొత్త పోస్టర్ నెట్టింట వైరల్ అవుతోంది. అన్నపూర్ణ స్టూడియోస్ సమర్పణలో తెరకెక్కుతున్న ఈ మూవీని సుప్రియా యార్లగడ్డ నిర్మిస్తుండగా.. సునీల్ నారంగ్ కో ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నాడు. అడివిశేష్ హీరోగా నటించిన క్షణం, గూఢచారి చిత్రాలకు సినిమాటోగ్రఫర్‌గా పనిచేసిన షనీల్ డియో ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేస్తుండటంతో అంచనాలు పెరిగిపోతున్నాయి.

# మీకేమి అనిపిస్తుందో అదే నిజం..

## ఎంగేజ్‌మెంట్‌పై రష్మిక ఆసక్తికర సమాధానం

## ఎప్పుడు చెప్పలో అప్పడే చెబుతానంటూ రిప్లై

విజయ్ దేవరకొండతో తన ఎంగేజ్‌మెంట్‌పై నటి రష్మిక ఆసక్తికర సమాధానం చెప్పి తప్పించుకున్నారు. రష్మిక తాజాగా ఓ ప్రెస్‌మీట్‌లో రష్మికను ఓ అభిమాని విజయ్‌తో నిశ్చితార్థం గురించి అడిగారు. దానికి ఆమె ఆసక్తికర సమాధానం ఇచ్చారు. ఎప్పుడు చెప్పాలో అప్పుడే చెబుతాను. ఈ విషయంలో మీకు ఏమనిపిస్తుందో అదే నిజం' అని అన్నారు. ప్రస్తుతం రష్మిక 'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమా ప్రచారంలో బిజీగా ఉన్నారు. నవంబర్ 7న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మీడియా సమావేశాల్లో పాల్గొంటూ జోష్ పెంచుతున్నారు. తనకెంతో ఇష్టమైన 'డియర్ కామ్రేడ్' గురించి మాట్లాడారు. అలాగే విజయ్‌తో ఎంగేజ్‌మెంట్ పైనా స్పందించారు. సినిమా రిలీజ్ అయినప్పుడు కాకుండా కొన్నేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే ఉపయోగం లేదని ఆమె అన్నారు. విజయ్ దేవరకొండ, ఆమె జంటగా నటించిన ప్రేమకథా చిత్రం 'డియర్ కామ్రేడ్'. భరత్ కమ్మ దర్శకుడు. 2019లో విడుదలైన ఈ చిత్రం అనుకున్న స్థాయిలో అలరించలేకపోయింది. ఈ సినిమా తమకెంతో ప్రత్యేకమని విజయ్, రష్మిక ఎన్నో సందర్భాల్లో వెల్లడించారు. తాజాగా రష్మిక దీనిపై స్పందిస్తూ.. అప్పుడు ఆదరణ దక్కలేదని.. కానీ, ఇప్పుడు యూట్యూబ్‌లో అందరూ దీని గురించే మాట్లాడుకుంటున్నారని అన్నారు. డియర్ కామ్రేడ్'ను థియేటర్‌లో ఆడియన్స్‌తో పాటు చూశాను. కానీ, మేం ఆశించిన ఫలితం రాలేదు. నా దృష్టిలో ఇప్పటికీ అది ఒక గొప్ప చిత్రమే. ఆ సినిమాకు సంబంధించిన టాక్ బయటకు వచ్చిన తర్వాత కూడా 'దీన్ని ప్రేక్షకుల్లోకి తీసుకువెళ్ల డానికి మనం ఇంకా ప్రయత్నిద్దాం' అని చిత్ర బృందానికి చెప్పాను. కానీ, అది ఫలించలేదు. ఇన్నేళ్ల తర్వాత ఇప్పుడు ఆ సినిమా గురించి మాట్లాడుకుంటున్నారు. సోషల్ మీడియాలో, యూట్యూబ్‌లో 'డియర్ కామ్రేడ్' గురించి పోస్ట్‌లు పెడుతున్నారు. ఇది ప్రేక్షకులకు నచ్చుతుందని నేను అప్పుడు చెబితే ఎవరూ వినలేదు. ఒక సినిమా కోసం దర్శకనిర్మాతలు ఎంతో కష్టపడతారు. దానికి తగిన ఫలితం రాకపోతే నిజంగా బాధగా ఉంటుంది. ఆ సమయంలో ఆదరించకుండా రెండు, మూడేళ్ల తర్వాత దాన్ని ప్రశంసిస్తే బాధగా ఉంటుందని తెలిపారు.



# శ్రీలీలలో మార్పు.. ఇష్టం లేకపోయినా సరే అలా..!

స్టార్ హీరోయిన్ శ్రీలీల నెక్స్ట్ మాస్ జాతరతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ధమాకా తర్వాత రవితేజ తో కలిసి శ్రీలీల చేసిన సినిమా ఇది. అందుకే ఈ సినిమా మీద చాలా హైప్ ఉంది. ఐతే మాస్ జాతరలో తనది ఒక ప్రత్యేకమైన పాత్ర అంటుంది అమ్మడు. మాస్ పాత్రలు చేయాలని ఉంటుంది కానీ తనకు అలాంటి రోల్స్ రావట్లేదని చెబుతుంది శ్రీలీల. ఇక ఈమధ్య తన లుక్ లో మార్పుల వెనక సీక్రెట్ బయట పెట్టింది శ్రీలీల. వరుస స్టార్ సినిమాలతో బిజీ అయిన శ్రీలీల సరైన డైట్ పాటించక కాస్త బొద్దుగా మారింది. అంతేకాదు ఆమెకు అమ్మమ్మ వాళ్లు చేసే అరిసెలు అంటే చాలా ఇష్టమట. ఒంగోలు నుంచి అరిసెలు వస్తే మొత్తం ప్యాకెట్ తినేదాకా లేచేది కాదట శ్రీలీల. ఐతే ఇప్పుడు అలా తినడం మానేసి తన లుక్ మీద చాలా ఫోకస్ చేస్తున్నట్టు చెప్పుకొచ్చింది శ్రీలీల. అందుకే ఈమధ్య అమ్మడు పూర్తిగా స్లిమ్ లుక్ అయ్యింది. ఫుడ్ విషయంలో కండీషన్స్ అప్లై చేసుకుంటున్నా.. ఒక డాక్టర్ గా ఎలాంటి ఫుడ్ తీసుకుంటే బెటర్ అని తెలుసు కాబట్టి అలాంటి ఫుడ్ తోనే మెయింటైన్ చేస్తున్నా అంటుంది శ్రీలీల.

తనను చూడటానికి థియేటర్ కి వచ్చే ఆడియన్స్ కి బాగా కనిపించాలి కదా అంటూ తనలో ఈ మార్పు వెనక రీజన్ చెప్పింది శ్రీలీల. రవితేజ మాస్ జాతరలో శ్రీలీల నిజంగానే ప్రేక్షకులను ఇంప్రెస్ చేసేలా ఉంది. తెలుగులోనే కాదు బాలీవుడ్ లో శ్రీలీల తెరంగేట్రం చేసింది. కార్తీక్ ఆర్యన్ తో ఆమె చేస్తున్న సినిమా ఇప్పటికే మంచి బజ్ క్రియేట్ చేసింది. తెలుగులో టాప్ స్టార్స్ తో నటిస్తున్న శ్రీలీల తనకు పోటీగా వస్తున్న భామలకు టఫ్ ఫైట్ ఇచ్చేందుకు ఇక మీదట గ్లామర్ రోల్స్ మాత్రమే కాదు అభినయానికి ప్రాధాన్యత ఉన్న రోల్స్ కూడా చేయాలని ఫిక్స్ అయ్యింది. ఐతే శ్రీలీల అనగానే ఆడియన్స్ అందరికీ ఆమె డాన్స్ మాత్రమే గుర్తొచ్చేలా చేసిన ఈ అమ్మడు లేటెస్ట్ స్లిం లుక్ తో మరింత సర్ ప్రైజ్ చేస్తుంది. సౌత్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన హీరోయిన్స్ చాలా తక్కువ ఉన్నారు. ఐతే శ్రీలీల మాత్రం తనకంటూ ఒక సెపరేట్ మార్క్ ఉండేలా చూస్తుంది. కార్తీక్ ఆర్యన్ తో తొలి సినిమా సైన్ చేసిన అమ్మడు మరో రెండు సినిమాలు డిస్కషన్ స్టేజ్ లో ఉన్నట్టు తెలుస్తుంది. శ్రీలీల అటు తమిళ్ లో కూడా పరాశక్తి సినిమాలో ఛాన్స్ అందుకుంది. శివ కార్తికేయన్ హీరోగా నటించిన ఈ సినిమాలో రవి మోహన్, అథర్వ మురళి కూడా నటించారు.

# ఖైదీ మూవీకి 42 ఏళ్లు

అగ్ర కథానాయకుడు చిరంజీవి కెరీర్‌లోని హిట్ సినిమాలు అనగానే గుర్తొచ్చే మొదటి పేరు 'ఖైదీ' . 1983లో విడుదలైన ఈ చిత్రం చిరంజీవిని స్టార్ హీరో చేసింది. 'ఖైదీ' విడుదలై నేటికి 42 ఏళ్లు పూర్తయిన సందర్భంగా చిరంజీవి టీమ్ ఓ స్పెషల్ వీడియోను పంచుకుంది. తెలుగు సినిమా చరిత్రలో మార్పు తీసుకువచ్చిన పేరు 'ఖైదీ అని పేర్కొంది. ఈ సినిమా అప్పట్లో సూపర్ డూపర్ హిట్‌గా నిలిచింది. ఇందులో చిరు సరసన మాధవి నటించింది. మిగతా పాత్రల్లో రావుగోపాలరావు, నూతన్ ప్రసాద్, రంగనాథ్, సంగీత తదితరులు నటించారు.

